అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదివారం 10-9-2023

సంపుటి : 9 | సంచిక : 251 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు + సోపతి (వెబ్‌లో) | వెల : 8.00

నేడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట

వార్షికోత్సవ సభ

- హాజరుకానున్న బృందాకరత్
- ఐలమ్మ ఆర్ట్ గ్యాలరీలో ఫోటో ఎగ్జిబిషన్



వివరాలు 13లో



మొరాకోలో తీవ్ర భూకంపం

1037 మంది మృతి

ఉత్తరాఫ్రికా దేశమైన మొరాకోలో శుక్రవారం రాత్రి సంభవించిన పెను భూకంపంలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 1037కి పెరిగింది. వేలాదిమంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరగవచ్చునని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి 11.11 గంటలకు రిక్టర్ స్కేలుపై 6.8 తీవ్రతతో భూమి కంపించింది. ఆ తర్వాత సుమారు 20 నిమిషాలకు మరోసారి భూప్రకంపనలు సంభవించాయి. మర్రాకేచ్ నగరానికి దక్షిణంగా 70 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఏర్పడింది. భూకంపం ధాటికి అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పలు ప్రాంతాలలో గాఢాంధకారం అలముకొంది. కోస్తా ప్రాంతంలోని రాబట్, కసబ్లన్కా, ఎస్సావోయురా నగరాలలో కూడా భూమి కంపించింది.



రాబట్ : భూకంప కేంద్రానికి సమీపంలో ఉన్న మర్రాకేచ్ నగరంలో భవనాలు పేకమేడల్లా కూలిపోయాయి. రెస్టారెంట్ల నుండి పర్యాటకులను ఖాళీ చేయించారు. ఆ దృశ్యాలు సామాజిక మాధ్యమాలలో వైరల్ అయ్యాయి. నగరంలోని యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడం, కొన్ని ఇతర భవనాలు కూడా ధ్వంసమయ్యాయి. మృతదేహాలు, కుప్పకూలిన భవనాల శిథిలాలు వీధుల్లో చెల్లాచెదురుగా పడిపోవడంతో భయానక వాతావరణం కన్పిస్తోంది. కొన్ని భవంతులు కూలకపోయినా వాటికి భారీగా పగుళ్లు ఏర్పడ్డాయి.
వివిధ ప్రాంతాలలో మహిళలు, చిన్నారులు సహా ప్రజలు రాత్రంతా రోడ్ల పైనే బిక్కుబిక్కుమంటూ ప్రాణభయంతో కాలక్షేపం చేశారు. కొన్ని చోట్ల సాధారణ పరిస్థితులు నెలకొన్నప్పటికీ మరిన్ని ప్రకంపనలు సంభవిస్తాయేమోనన్న అనుమానంతో ప్రజలు తిరిగి తమ నివాసాలకు వెళ్లేందుకు ఇష్టపడలేదు. ఇప్పటి వరకూ ఇలాంటి భారీ భూకంపం సంభవించలేదని స్థానిక మీడియా తెలిపింది. 'భూమి కంపిస్తోన్న సమయంలో నిద్రలో ఉన్నాం. గాల్లోకి ఎగిరిపోతున్నట్టు మాకు అనిపించింది. దాంతో వెంటనే ఇంట్లో నుంచి బయటకుపరిగెత్తాము. మా ప్రాంతమంతా ఏడుపులు, కేకలతో నిండిపోయింది' అని మర్రాకేశ్ స్థానికులు వాపోయారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గాయపడిన వారితో సమీప ఆస్పత్రులు కిక్కిరిసి పోయాయి. ఈ ప్రకంపనల ప్రభావం పొరుగున ఉన్న అల్జీరియాలోనూ కనిపించింది. అయితే, అక్కడ ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. 1980లో అల్జీరియాలో 7.3 తీవ్రతతో తీవ్ర భూకంపం సంభవించింది. ఆ దుర్ఘటనలో 2500 మంది మరణించగా.. 3 లక్షల మంది నిరాశ్రయులుగా మారారు. ఈ ఏడాది తుర్కియే సైతం ప్రకృతి ప్రకోపానికి గురైన ...13లో

చంద్రబాబు అరెస్ట్

నంద్యాల నుంచి విజయవాడకు రోడ్డుమార్గంలో తరలింపు



- భగ్గుమన్న టీడీపీ శ్రేణులు
- ఎక్కడికక్కడ అడ్డుకునే యత్నం.. దారిపొడవునా ఉద్రిక్తత
- పలు జిల్లాల్లో ఆర్టీసీ బస్సుల నిలిపివేత
- సిట్ సుదీర్ఘ విచారణ..వాట్సాప్ చాటింగ్‌పైనా వివరణ కోరిన అధికారులు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ అవినీతికి సంబంధించిన కేసులో శనివారం తెల్లవారుజామున నంద్యాలలో ఆయనను అదుపులోకి తీసుకున్న పోలీసులు రోడ్డు మార్గంలో విజయవాడకు తరలించారు. ముందు జాగ్రత్త చర్యగా రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ నాయకులను తెల్లవారుజామునే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చంద్రబాబు అరెస్ట్ వార్త తెలియడంతో టీడీపీ శ్రేణులు భగ్గుమన్నాయి.

అరెస్టు తీరు తీవ్ర అభ్యంతరకరం : సీపీఐ(ఎం)

అమరావతి : మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిన తీరు పట్ల సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కమిటీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అర్ధరాత్రి చంద్రబాబు వసతిపై దాడిచేసి, జనాన్ని భయభ్రాంతులకు గురిచేసి తెల్లవారుజామున అరెస్టు చేయడాన్ని సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. చంద్రబాబును తక్షణమే విడిచిపెట్టి స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్‌లో జరిగిన ...13లో

నంద్యాల,విజయవాడ : హైవేలో జాతీయ రహదారిపై ఎక్కడికక్కడ బాబు తరలింపును అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో దారిపొడవునా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పలుచోట్ల అడ్డుకుంటున్న వారిని అరెస్ట్ చేశారు. రెండు, మూడు చోట్ల లాఠీఛార్జీ చేశారు. అయినా, టీడీపీ కార్యకర్తలు వెనక్కి తగ్గలేదు. దీంతో చంద్రబాబునాయుడే వారికి సర్దిచెప్పాల్సివచ్చింది. నంద్యాల, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో జాతీయ రహదారి పొడవునా ఈ పరిస్థితి కనిపించింది. బాబును తరలించే మార్గంలోనే కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాలోనూ టీడీపీ శ్రేణులు ఆందోళనకు దిగాయి. దీంతో అనేకచోట్ల ఆర్టీసీ బస్సులను నిలిపివేశారు. తెల్లవారు జామున 6.30 గంటలకు బాబును అరెస్ట్ చేసిన పోలీసులు ఉదయం 8 గంటలకు నంద్యాల నుంచి విజయవాడకు బయలుదేరారు. బాబును ఆయన సొంత వాహనంలోనే రావడానికి అనుమతిచ్చారు. నంద్యాల నుంచి విజయవాడకు సాధారణంగా ఆరు ఏడు గంటల ప్రయాణం. ప్రత్యేక కాన్వాయ్ కావడంతో ఇంకా త్వరగా వచ్చే ...13లో

ప్రపంచంలో అత్యంత ప్రభావితం చూపే దేశాల కూటమి అయిన గ్రూప్ 20 శిఖరాగ్ర సదస్సు భారత్ అధ్యక్షతన శనివారం ఘనంగా ప్రారంభమైంది. న్యూఢిల్లీలోని ప్రగతిమైదాన్‌లో 'భారత మండపం'లో నిర్వహిస్తున్న ఈ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభోత్సవ ప్రసంగం చేశారు. అంతకుముందు ఆయన సభ్యదేశాల అధినేతలందరినీ సాదరంగా ఆహ్వానిస్తూ స్వాగతం పలికారు. సదస్సు ప్రారంభోత్సవానికి ముందు మొరాకో భూకంపంలో చనిపోయిన ప్రజలకు ప్రధాని మోడీ సంతాపం తెలిపారు. కష్ట సమయంలో మొరాకో ప్రజలకు భారత్ అండగా నిలుస్తుందని ఆయన చెప్పారు. అనంతరం జి20ని తొలిసారి విస్తరణ చేస్తున్నట్లుగా ప్రకటించారు.



జీ-20 శిఖరాగ్ర సదస్సును ప్రారంభిస్తున్న మోడీ...

జి-20 కాదు 21

ఆఫ్రికన్ యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం

- యుద్ధాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ న్యూఢిల్లీ డిక్లరేషన్
- ఆమోదం పొందినట్టు ప్రధాని ప్రకటన
- ఘనంగా ప్రారంభమైన శిఖరాగ్ర సదస్సు

న్యూఢిల్లీ : ఆఫ్రికన్ యూనియన్‌కు జి20లో శాశ్వత సభ్యత్వం కల్పిస్తున్నట్టు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారు. జి20 శాశ్వత సభ్యదేశం హోదాలో కేటాయించిన కుర్చీలో ఆసీనులు కావాల్సిందిగా ఆఫ్రికన్ యూనియన్ చైర్ పర్సన్ అజలి అసోమనిని మోడీ ఆహ్వానించారు. అజలి తన కుర్చీలో ఆసీనులు కాగా శాశ్వత సభ్యదేశాలన్నీ చప్పట్లతో స్వాగతం పలికాయి. ప్రధాని మోడీ ఆయనను ఆలింగనం చేసుకున్నారు. జి20లో అమెరికా, అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, ఇండియా, బ్రిటన్, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, తుర్కియే కలిపి 19 దేశాలున్నాయి. యూరోపియన్ యూనియన్ ఈ గ్రూపులో 20వ మెంబర్‌గా ఉంది. ఇప్పుడు ఆఫ్రికన్ యూనియన్ కూడా ...5లో

మోడీ ఎదుట భారత్ కార్డు

జి20 శిఖరాగ్ర సదస్సులో అధ్యక్ష స్థానంలో కూర్చున్న ప్రధాని మోడీ ఎదుట 'ఇండియా' బదులుగా 'భారత్' అని రాసివున్న కార్డు కనిపించింది. ఇప్పటికే ఆహ్వాన పత్రాలపై ఇండియా స్థానంలో భారత్ అని ముద్రించడంపై వివాదం నెలకొన్న నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. అయితే జి20 మొత్తంగానే 'ఇండియా' స్థానంలో 'భారత్' అనే పదాన్ని ...5లో

పేదరికాన్ని దాచిన మోడీ

- రాహుల్ విమర్శ



న్యూఢిల్లీ : జి-20 సదస్సుకు హాజరయిన ప్రపంచ నేతలకు మురికివాడలు, వీధి జంతువులు కనిపించకుండా వుండేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనేక పాట్లు పడిందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. ప్రస్తుతం విదేశాల్లో వున్న రాహుల్ ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. భారతదేశ ...5లో

కాంగ్రెస్‌ను ఎదుర్కొనేందుకు

బీజేపీ, బీఆర్ఎస్ కుట్ర

90 లక్షల ఓట్లు తెచ్చుకుంటే...90 సీట్లు సాధిస్తాం



- వంద రోజులు కష్టపడండి... ఇందిరమ్మ రాజ్యం వస్తుంది
- కాంగ్రెస్ మండల అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో రేవంత్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుట్ర చేస్తున్నాయని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ గడ్డపై ...13లో

రాజద్రోహచట్టంపై

12న సుప్రీం విచారణ



న్యూఢిల్లీ : వలసవాదుల కాలం నాటి రాజద్రోహ చట్టం చెల్లుబాటును ప్రశ్నిస్తూ దాఖలైన పలు పిటిషన్లను సుప్రీంకోర్టు ఈ నెల 12న విచారిస్తుంది. మే 1న కేసు విచారణ సందర్భంగా కేంద్రం తన వాదనలు వినిపిస్తూ రాజద్రోహ చట్టానికి సంబంధించిన నిబంధనలపై సంప్రదింపుల ప్రక్రియ కొనసాగుతోందని, అందువల్ల విచారణను వాయిదా వేయాలని కోరింది. బ్రిటీష్ పాలన నాటి ఐపీసీ, సీఆర్‌పీసీ, ఇండియన్ ఎవిడెన్స్ చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో మూడు బిల్లులు ప్రవేశపెట్టిన విషయం విదితమే. రాజద్రోహ చట్టాన్ని రద్దు చేసి, నేరానికి విస్తృత నిర్వచనం ఇస్తూ నూతన నిబంధనలు రూపొందించాలని కూడా కేంద్రం ప్రతిపాదించింది. ఈ నేపథ్యంలో రాజద్రోహ చట్టం రాజ్యాంగ చెల్లుబాటును ప్రశ్నిస్తూ అత్యున్నత న్యాయస్థానంలో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. ఐపీసీలోని సెక్షన్ 124-ఏ (రాజద్రోహం) చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి ...13లో

తెలంగాణ

కీర్తి పతాక కాళోజీ

మంత్రి శ్రీనివాస్ గౌడ్

కవి జయరాజ్‌కు కాళోజీ పురస్కారం ప్రదానం



కవి జయరాజ్‌కు కాళోజీ పురస్కారాన్ని అందచేస్తున్న దృశ్యం

వివరాలు 5లో..

మ్యాన్‌హోల్స్ తెరిస్తే క్రిమినల్ కేసులు

జలమండలి పరిధిలోని అన్నింటికీ సేఫ్టీ గ్రిల్స్ బిగింపు



- క్షేత్ర స్థాయిలో ఎమర్జెన్సీ బృందాల పర్యటన
- పర్యవేక్షణకు సెక్షన్‌కు ఒక ప్రత్యేక బృందం

జీహెచ్ఎంసీ, పోలీసు శాఖ అధికారుల సమన్వయంతో పనులు

హైదరాబాద్ నగరంలో చిన్నపాటి వర్షం కురిసినా అతలాకుతలమవుతోంది. కాలనీలు, అపార్టుమెంట్లు మురుగునీటితో మునిగిపోతు న్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమవుతు న్నాయి. ఈ క్రమంలో ఎక్కడ ప్రమాదం పొంచివుందో తెలియని పరిస్థితి నెలకొంది. వరద ఉన్నప్పుడు ఎక్కడ మ్యాన్‌హోల్ ఉందో, ఏ ప్రాంతంలో తెరిచి ఉన్నాయోనని నిత్యం జనం భయంతో రోడ్లపై ప్రయాణం చేయాల్సి వస్తోంది.

నవతెలంగాణ-సిటీబ్యూరో

జంట నగరాల్లో జనం ప్రాణాలు అర చేతిలో పెట్టుకోని బతకాల్సివస్తోంది. ఇక వర్షాలు పడితే మాత్రం ఎక్కడ మునిగి.. ఎక్కడ తేలుతామో...తెలియని పరిస్థితి. సాఫీగా నీరు వెళ్లేందుకు కొందరు మ్యాన్‌హోల్స్ తెరుస్తుండటంతో అమాయకులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. గత ఆదివారం నగరంలో భారీ వర్షాలకు గాంధీనగర్‌కు చెందిన లక్ష్మీ నాలాలో కొట్టుకుపోయి మృతిచెందిన సంఘటన మర్చిపోకముందే బాచుపల్లిలో బాలుడు ప్రాణం కోల్పోయిన ఘటన విషాదాన్ని నింపింది. కాలనీ అసోసియేషన్ ప్రతినిధి, అపార్టుమెంట్ వాచ్‌మెన్ ...13లో

పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల..

ప్రజల కష్టాలను తీర్చే ప్రాజెక్టు

గొప్ప సంబురాలు చేయాలి : మంత్రి కేటీఆర్ వ్యాఖ్య



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి- హైదరాబాద్

పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల సాగునీటి పథకం ప్రజలు పడిన కష్టాలను తీర్చే గొప్ప ప్రాజెక్టు అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు స్పష్టం చేశారు. ఈ నెల 16వ తేదీన నిర్వహించే ...13లో

హైదరాబాద్‌లో భారీ వర్షం

రోడ్లన్నీ జలమయం

- అధికారులను అప్రమత్తం చేసిన మేయర్
- మ్యాన్‌హోల్స్ తెరవొద్దని ప్రజలకు సూచన



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లో శనివారం మరోసారి భారీ వర్షం కురిసింది. దాంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, బోరబండ, మోతినగర్, సికింద్రాబాద్, ఉప్పల్, నాగోల్, ఎల్బీనగర్, హయత్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్, కేపీహెచ్బీ, కూకట్ పల్లి, మదాపూర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీలో వర్షం కురిసింది. రోడ్ల పైకి నీరు రావడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దాంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

వర్షాల నేపథ్యంలో మేయర్ గద్వాల్ విజయ లక్ష్మీ జీహెచ్ఎంసీ అధికారులను అప్రమత్తం చేశారు. శనివారం టెలీకాన్ఫరెన్స్‌లో జోనల్ కమిషనర్లతో మాట్లాడారు. కూకట్‌పల్లి, ఖైరతాబాద్, శేరిలింగంపల్లి, చందానగర్, మాదాపూర్, చార్మినార్, ఎల్బీనగర్ తదితర ప్రాంతాల్లో కాలనీలు, రోడ్లపై నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నగరంలో మ్యాన్ హెూల్, క్యాచ్ పిట్ కవర్లను తెరువొద్దని నగర వాసులకు సూచించారు.

వరదలు వచ్చి రోడ్డుపై నీరు నిలిచినప్పుడు మాన్ హెూల్స్ మూతలు తెరిచి ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అనధికార వ్యక్తులు మాన్ హెూల్స్ మూతలను తెరిచినా, తొలగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జీహెచ్ఎంసీ సిబ్బంది మ్యాన్ హెూల్స్ క్యాచ్ ఫిట్స్ మూతలు ఓపెన్ చేసి దానిని క్లీన్ చేసి మళ్లీ మూసేస్తారని, ప్రయివేటు వ్యక్తులు ఓపెన్ చేసి వదిలి వేయడం వల్ల తెలియనివారు మాన్ హెూల్స్‌లో పడిపోయి ప్రాణం కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. వరద నీటి సమస్యలు ఉంటే జీహెచ్ఎంసీ హెల్ప్ లైన్ నంబర్ 040- 2111 111లో సమాచారమివ్వాలన్నారు.

ప్రజల కష్టాలు తెలుసుకునేందుకే...భట్టి పీపుల్స్‌మార్చ్

పుస్తకావిష్కరణ సభలో మాణిక్‌రావు ఠాక్రే



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ పేదలతోపాటు అన్ని వర్గాల ప్రజల కష్టాలను తెలుసుకునేందుకే సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేపట్టారని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే చెప్పారు. ప్రజాక్షేత్రంలోకి వెళ్లిన ఆయన...వారి సమస్యలు చూసి చలించిపోయారని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వాటిని ఎలా పరిష్కరిస్తుందో ప్రజలకు వివరించి ఒక భరోసా కల్పించారని తెలిపారు.

బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టారని కొనియాడారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో తిరుమలగిరి సురేందర్ రచించిన 'మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర డైరీ' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, చిన్నారెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్, మాజీ పార్లమెంటు సభ్యులు సిరిసిల్ల రాజయ్య, ఖైరతాబాద్, రంగారెడ్డి డిసిసి అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి, రోహిన్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఠాక్రే మాట్లాడుతూ మండు టెండలను సైతం లెక్కచేయకుండా 110 రోజులపాటు ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేశారని తెలిపారు. భట్టి విక్రమార్క చేపట్టిన సాహసోపేతమైన పాదయాత్ర తెలంగాణలో ఇంతకు ముందు ఏ రాజకీయ పార్టీ నాయకులు చేయలేదన్నారు. సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఏఐసీసీ ఆదేశాల మేరకు సీఎల్పీ నేతగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశానని తెలిపారు.

నేను పాదయాత్ర చేసినప్పటికీ అంతా తానై నన్ను నడిపించింది ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి అని గుర్తు చేశారు. పాదయాత్ర విజయ వంతం కోసం ఏఐసీసీ కార్యదర్శి శ్రీధర్ బాబు, మాజీ ఎంపీ వి హను మంతరావు, ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు వివిధ జిల్లాలో ఉన్న కాంగ్రెస్ నాయకుల తో తన ఆలోచనలను పంచుకొం టూ సమన్వయం చేశారని వివరిం చారు. పాదయాత్ర కు పీపుల్స్ మార్చ్ అని నామ కరణం చేసింది ప్రజాయుద్ధ నౌక గద్దర్ అని గుర్తు చేశారు.ఈ సందర్భంగా గద్దర్ అన్నకు నివాళులర్పించారు.

ఇక ప్రతిదీ ప్రచారమే

- ఎన్నికల తరుణంలో ప్రజల్లోకి చొచ్చుకెళ్లేందుకు అడుగులు
- గులాబీ సర్కారు వ్యూహారచన

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాదేదీ కవితకు అనర్హం అన్నాడు శ్రీశ్రీ. ఇప్పుడు కాదేదీ ప్రచారానికి అనర్హం అన్నట్టుగా వ్యవహరిస్తున్నది బీఆర్ఎస్ సర్కారు. ప్రతి ప్రభుత్వ పథకాన్ని ఎన్నికల ప్రచారానికి ఉపయోగించుకోవాలని భావిస్తున్నది. ఆమేరకు గతంలో చేపట్టిన పథకాలు, మంజూరు ప్రాజెక్టు లకు సంబంధించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ అధికార యంత్రాంగానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. సెప్టెంబరు నుంచి సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేవరకు ఉత్సవాల మాదిరిగా నిర్వహించాలంటూ మౌఖిక ఆదేశాలు జారీ చేసింది. భారత ఎన్నికల సంఘం(సీఈసీ) ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్ రెండోవారం తర్వాత ఎప్పుడైనా రావచ్చనే ప్రచారం నేపథ్యంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం శరవేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నది. ఒకవైపు రాజకీయంగా ప్రతిపక్షాలను ఇరుకున పెడుతూనే, మరోవైపు పథకాలు, ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల పేరుతో ప్రజల్లోకి చొచ్చుకెళ్లే వ్యూహారచన చేస్తోంది. పాలమూరు రంగారెడ్డి సాగునీటి ఎత్తిపోతల ప్రాజెక్టుకు ఈనెల 16న నార్లాపూర్‌లో వెట్‌రన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆసంద్భంగా బహిరంగ సభ నిర్వహించనున్నారు. జిల్లాకో మెడికల్ కాలేజీ మంజూరు చేసిన గులాబీ ప్రభుత్వం, ఇప్పటికే ఆయా జిల్లాల్లో సగం కళాశాలలను ప్రారంభించింది. ఈనెల మిగిలిన ఎనిమిది జిల్లాల్లో తరగతులు ప్రారంభించడం ద్వారా ప్రజల దృష్టిలో పడేలా కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నది. దాదాపు అన్నింటికీ సీఎం కేసీఆర్‌ను ఆహ్వానించేందుకు మంత్రులు రంగం సిద్ధం చేశారు. ఆయనకు వీలుకాకపోతే వర్చువల్‌గానైనా ముఖ్యమంత్రిని బాగస్వాములను చేయాలని నిర్ణయించారు. ఈనెల 15న కొత్త మెడికల్ కాలేజీల్లో మొదటి సంవత్సరం తరగతులను వర్చువల్ పద్ధతిలో ప్రారంభించడానికి ఏర్పాట్లు చేశారు. ఈవిషయాన్ని ఇప్పటికే మంత్రులు టి.హరీశ్‌రావు, కె.తారకరామారావు ప్రకటించారు. మహిళా సెంటిమెంట్‌ను క్యాష్ చేసుకునేందకు కొత్తగా మరో వంద మహిళా ఆరోగ్య కేంద్రాలను సీఎం మంజూరు చేశారు. అలాగే ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కార్యక్రమానికి సరిగ్గా ఎన్నికల ముందే శ్రీకారం చుట్టారు. ఐదు వేలకుపైగా పోస్టులతో రెండో డీఎస్సీ నిర్వహించేందుకు సర్కారు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈమారు టీఎస్‌పీఎస్సీ ద్వారా కాకుండా నేరుగా జిల్లా ఎంపిక కమిటీ(డీఎస్సీ)లే నియామకాలు చేసేలా ఆదేశాలు ఇచ్చింది. డీఎస్సీని విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రా రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. ఇకపోతే పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ విస్తరణలో భాగంగా భారీగా కొత్త కార్యాలయాలను, పోస్టులను ముఖ్యమంత్రి మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ కార్యాలయాల ప్రారంభోత్సవాలను శనివారం నుంచే చేపట్టారు. ఆయా జిల్లాలకు చెందిన మంత్రులు దాదాపు 87 కార్యాలయాలకు రిబ్బన్ కట్ చేయనున్నారు. ఈ కార్యక్రమం ఈనెల 12 వరకు మంత్రుల వీలును బట్టి ప్రారంభోత్సవాలను చేసేలా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు వెళ్లాయి. దీంతో ఆ శాఖ భారీగా సంబరాలు నిర్వహించేందుకు రాష్ట్రస్థాయిలో సన్నాహాలు చేసింది. ఈ ప్రతీ సందర్భాన్ని ఎన్నికల కోసం వినియోగించుకునేలా మంత్రులు, ఎమ్మెల్యేలకు మార్గదర్శకాలు వెళ్లాయి. ఇలా ప్రతి అంశాన్ని ఎన్నికల తరుణంలో బీఆర్ఎస్‌కు ఉపయోగపడేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ముఖ్యకార్యదర్శులు, ఆయా జిల్లాల కలెక్టర్లకు సమాచారం పంపినట్టు బీఆర్ఎస్ శ్రేణులే చెబుతున్నాయి.

KASTURI MULTISPECIALITY MEDICARE PVT LTD.,
D.NO: 10-3-167/A, ST.JOHN'S ROAD, SECUNDERABAD - 500025
PHONES: 040-27830534/27831534,
CELL: 7207375534
E-mail: acckasturi@gmail.com

PUBLIC NOTICE

This is to inform that as per the code of ethics Regulations 2002 under section 20A of the Indian Medical Council Act, 1956 under chapter 1.3.1 we are hereby shredding the inactive Medical Records of the patients who were discharged upto 31-12-2017 and did not attend from last 6years for the review. If anybody, the patients/ relatives , third party administrators (TPA) desiring a copy of the medical Records, Should contact the Medical Superintendent of the Hospital on or before 30th September 2023 with Valid proof. After which no records referred to will be available.

Secunderabad
Dt: 10-09-2023

For KASTURI MULTI SPECIALITY MEDICARE PVT LTD
Sd/-
Director

ELECTION NOTICE

The Election to the (7) Seven Managing Committee Members of the **Roudri Cooperative Housing Society Ltd., Regd No.TAB. 287, Hyderabad.**

ELECTION PROGRAMME

DATE	TIME	PROGRAMME	PLACE
12-09-2022 13-09-2022 14-09-2022	From 11:00 AM to 3:00 PM	Filing of Nominations for the Post of Managing Committee Members	At the Seat of the Society
15-09-2022	From 11:00 AM onwards	Scrutiny of Nominations & Publication of valid list of Nominations	At the Seat of the Society
16-09-2022	From 11:00 AM to 5:00 PM	Withdrawal of Nominations Publication of Final list of valid Nominations & Allotment of Symbols	At the Seat of the Society
21-09-2022	From 10:00 AM to 3:00 PM	POLLING	Food Hall, Ground Floor, Sril Laxmi Lodge, 5-8-94, Nampally, Station Road Hyderabad.
	From 3:30 PM onwards	Counting of votes and Declaration of results	

For further Details Contact Election Officer. Ph: 9059114208

Place : Hyderabad
Date : 09-09-2023

Sd/- P. Sumalatha
Assistant Registrar/ Election Officer.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గ్విండి, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరుం క్యూ పార్క్, జెన్ 4/1, టీటీసి, థాణే బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవి ముంబయి-400710.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అనునది శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనమై, తదుపరిగా, శ్రీరామ్‌ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది 13.11.2022 ఆధారంగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు పొందినది, ఇండియన్ కంపెనీల చట్టం, 1956 క్రింద కంపెనీగా ఇన్‌కార్పొరేట్‌అయిన మరియు కార్పొరేట్ బాడీ రిజిష్టర్డుగల మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నది దీని రిజిష్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం చిరునామా: 6వ అంతస్తు, (లెవెల్2), భవనం నెం.క్యూ2, అరం క్యూ పార్క్, జనరల్4/1, టీటీసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710 వద్ద కలిగియున్న ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు దీ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరాలు ఏదైతే దిగువ పట్టికలో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని 8 సెప్టెంబర్, 2023 తేదీన లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1) బుచ్చి యాదవ్ పాశం, తండ్రి అశన్న యాదవ్, అలియాస్ అశన్న, వయస్సు 51 సం॥లు, వృత్తి: స్వయంత ఉపాధి, నివాసం: ఇ.నెం. 3-121, వివేకానంద నగర్, ప్రభుత్వ పాఠశాల దగ్గర, మేడిపల్లి, రంగారెడ్డి-500098, బి/ఓ: ప్రొప్రైటర్ ఆఫ్ "పాశం బుచ్చి యాదవ్ డైరీ ఫామ్ మరియు వాటర్ ప్లాంట్", ప్లాట్ నెం.07, చెంగిచెర్ల, మేడిపల్లి, మేడ్చల్-మల్కాజిగిరి, ఫోన్: 9676785126. 2) పాశం శశిరేఖ, తండ్రి రాములు, భర్త బుచ్చి యాదవ్, వయసు 47 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం:ఇ.నెం.3-121, వివేకానంద నగర్, ప్రభుత్వ పాఠశాల దగ్గర, మేడిపల్లి, రంగారెడ్డి-500098, ఫోన్: 9957039286. 3) సంకూరి మురళీ మోహన్,తండ్రి ప్రకాష్, వయసు 43 సం॥లు, వృత్తి: స్వయం ఉపాధి, నివాసం: ఇ.నెం.5-3/1, పంచావతి కాలనీ, రోడ్ నెం.1, మేడిపల్లి, మేడ్చల్-మల్కాజిగిరి-500098, బి/ఓ: "సివిల్ కాంట్రాక్టర్", ఫోన్: 9908332732. .....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/ చట్టబద్ధ వారసులు	రూ. 34,10,527/- (రూపాయలు ముప్పైనాలుగు లక్షల పదివేల ఐదువందల ఇరవైఏడు మాత్రమే)

DLSKNTF2012280002- స్థిరాస్తి యొక్క వివరణ: (నారపల్లి వద్ద సబ్-రిజిస్ట్రార్ కార్యాలయపు ఫైల్‌లో పత్రంనెం.5935/2020గా రిజిష్టర్డులుయిన ఆస్తి యజమాని పేరు: పాశం బుచ్చియాదవ్, మోర్టిగేజ్ డీడ్ తేది.28.12.2020): ఎస్ఆర్‌ఓ, నారపల్లి పరిధిలోని చెంచిచర్ల గ్రామం, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, మేడిపల్లి మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వద్దగల (ఆర్‌సిసి యొక్క 1100చ.అ.ల ప్లింత్ ఏరియాతో) 167చ.గ.లు లేదా 139.61చ.మీ.ల విస్తీర్ణపు సర్వే నెం.78లోని ప్లాట్ నెం.73 పార్ట్‌లోని (పిటిఐఎన్ నెం.1000015930) ఇంటి నెం.3-110/73 మొత్తం భాగం మరియు సరిహద్దులు: తూర్పువైపు: 25అ.వెడల్పురోడ్డు, పడమర వైపు: ప్లాట్ నెం.18, ఉత్తరంవైపు: ప్లాట్ నెం.72, దక్షిణం వైపు: ప్లాట్ నెం.74.

ఇందుమూలంగా ప్రకటన ద్వారా సర్వజనులను హెచ్చరించడమేమనగా, ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి, ఇందు పై పేర్కొన్న స్థిరాస్తిని చట్టబద్ధమైన లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి ఈ నోటీసు స్వీకరించిన తరువాత ఎస్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా, ఈ ప్రకటనలో పేర్కొన్న పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా లావాదేవీలు జరుపుటకు బదలాయింపు చేయరాదని గమనించగలరు.

ప్రదేశం: మేడిపల్లి,
తేది: 08-09-2023

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ముగిసిన టీఎస్ఎంసీ ఎన్నికల నామినేషన్ల గడువు

- బరిలో 103 మంది

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ (టీఎస్ఎంసీ)లో 13 మంది సభ్యుల ఎన్నికకు గానూ 103 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఆగస్టు 18 నుంచి సెప్టెంబర్ 2వ తేదీ వరకు నామినేషన్ పత్రాలను పంపిణీ చేశారు. ఆగస్టు 21 నుంచి సెప్టెంబర్ 4 వరకు నామినేషన్లను స్వీకరించారు. ఈ నెల 8న నామినేషన్లను పరిశీలించారు. కాగా ఈ నామినేషన్లలో 103 నామినేషన్లు అర్హమైనవిగా నిలిచాయని టీఎస్ ఎంసీ ఎలక్షన్స్ -2023 రిటర్నింగ్ ఆఫీసర్ వి.శ్రీహరిరావు తెలిపారు. నామినేషన్లను ఉపసంహరించుకునే గడువు ఈ నెల 11న సాయంత్రం 5 గంటలకు ముగియనున్నది. 12న సాయంత్రం 5 గంటలకు బరిలో నిలిచే అభ్యర్థుల తుది జాబితా ఖరారు వెల్లడించనున్నారు. బ్యాలెట్ పేపర్లను ఈ నెల 30 నుంచి నవంబర్ 15 వరకు పంపిణీ చేయనున్నారు. కాగా వాటిని నవంబర్ 30 సాయంత్రం 5 గంటల వరకు స్వీకరిస్తారు. డిసెంబర్ ఒకటిన ఓట్ల లెక్కింపును మొదలు పెడతారు. ఈ ఎన్నికల్లో అర్హత కలిగిన ఓటర్లు 48,405 మంది ఉన్నారు.



కాళోజీకి నివాళి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"చావు నీది పుటక నీది.... బతుకంతా దేశానిది" అన్న ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ భాషోద్యమకారులు, పద్మభూషణ్ కాళోజి నారాయణరావు గొప్ప దేశభక్తులని... వారి మార్గంలో నవ, యువ కవులు ప్రయాణించాలనీ, పలుక బడుల భాషతో ప్రజా జీవనాన్ని సాహిత్యం ద్వారా అందించాలని తెలంగాణ సాహితి సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి అన్నారు. తెలంగాణ సాహితీ ఆధ్వర్యంలో ఎంహెచ్ భవన్‌లో కవులు, రచయితలు, పాత్రికేయుల సమక్షంలో తెలంగాణ సాహితి అధ్యక్షులు వల్లభా పురం జనార్ధన్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సభలో సీపీఎం రాష్ట్ర సెక్రెటరియట్ సభ్యులు బి.రవికుమార్, నవతెలంగాణ ఇన్‌చార్జి ఎడిటర్ రాంపల్లి రమేష్, తెలంగాణ సాహితి ఉపాధ్యక్షులు తంగిరాల చక్రవర్తి, మోహన్ కృష్ణ, సలీమా, వహీద్ ఖాన్, ఖాజా మొయినుద్దీన్, గంగాధర్, రేఖ, మహేష్ దుర్గే, వెన్నెల సత్యం, ఏభూషి నర్సింహ, హథీరామ్ తదితరులు పాల్గొని కాళోజీకి నివాళులర్పించారు.

ఫారం నెం.ఐఎన్‌సి-25 A

పబ్లిక్ కంపెనీ నుండి ప్రైవేట్ కంపెనీగా మార్చుట కొరకు దినపత్రికలో ప్రచురించబడు ప్రకటన
రీజనల్ డైరెక్టర్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ,
సౌత్ ఈస్ట్ రీజియన్ వారి సమక్షంలో

కంపెనీల చట్టం, 2013, కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 14 మరియు ఇతర వర్తించు నియమాలు మరియు కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 41 విషయంలో

మెసర్స్ నామా ప్రాపర్టీస్ లిమిటెడ్, రిజిష్టర్డు ఆఫీసు: 1-7-70, మధుకాంప్లెక్స్, జూబ్లీపుర, ఖమ్మం, తెలంగాణ-507003, ఇండియా వద్ద కలిగియున్న విషయంలో

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, సదరు మార్పిడికి సంబంధించి కంపెనీ అమలుపరుచుటకు వీలు కల్పించేందుకు 04.08.2023న నిర్వహించబడిన వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన ప్రత్యేక తీర్మానం యొక్క నియమాలను అనుసరించి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్పిడి చేయాలనే ఉద్దేశ్యంతో మరియు పై చెప్పిన రూల్స్‌తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 14 క్రింద కేంద్ర ప్రభుత్వం వారికి దరఖాస్తు చేయుటకు కంపెనీ ఉద్దేశిస్తున్నది.

కంపెనీ యొక్క ప్రతిపాదిత మార్పు/ స్టేటస్‌కు సంబంధించి ప్రభావితం అయ్యే అవకాశంఉన్న ఎవరైనా వ్యక్తి, అతని ఆసక్తి స్వభావం మరియు అభ్యంతరాలకుగల కారణాలను చూపుతూ అఫిడవిట్ మద్దతు ద్వారా అతని ఆక్షేపణలను దిగువ పేర్కొన్న దరఖాస్తుదారైన కంపెనీకి దీని రిజిష్టర్డు ఆఫీసు చిరునామాకు ఒక కాపీతో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి పద్నాలుగు రోజుల్లోగా సంబంధిత రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ వారికి రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపవచ్చును లేదా బట్వాడా చేయవచ్చును.

1-7-70, మధుకాంప్లెక్స్, జూబ్లీపుర, ఖమ్మం, తెలంగాణ-507003, ఇండియా.

నామా ప్రాపర్టీస్ లిమిటెడ్ తరపున
క్రిష్ణ కుందూరు
డైరెక్టర్
డిఐఎన్: 09286475

తేది: 09-09-2023
ప్రదేశం: ఖమ్మం

ఫారం నెం.ఐఎన్‌సి-25 A

పబ్లిక్ కంపెనీ నుండి ప్రైవేట్ కంపెనీగా మార్చుట కొరకు దినపత్రికలో ప్రచురించబడు ప్రకటన
రీజనల్ డైరెక్టర్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ,
సౌత్ ఈస్ట్ రీజియన్ వారి సమక్షంలో

కంపెనీల చట్టం, 2013, కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 14 మరియు ఇతర వర్తించు నియమాలు మరియు కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 41 విషయంలో

మెసర్స్ నామా ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్, రిజిష్టర్డు ఆఫీసు: 1-7-70, జూబ్లీపుర, ఖమ్మం, తెలంగాణ-507003, ఇండియా వద్ద కలిగియున్న విషయంలో

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, సదరు మార్పిడికి సంబంధించి కంపెనీ అమలుపరుచుటకు వీలు కల్పించేందుకు 04.08.2023న నిర్వహించబడిన వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన ప్రత్యేక తీర్మానం యొక్క నియమాలను అనుసరించి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్పిడి చేయాలనే ఉద్దేశ్యంతో మరియు పై చెప్పిన రూల్స్‌తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 14 క్రింద కేంద్ర ప్రభుత్వం వారికి దరఖాస్తు చేయుటకు కంపెనీ ఉద్దేశిస్తున్నది.

కంపెనీ యొక్క ప్రతిపాదిత మార్పు/ స్టేటస్‌కు సంబంధించి ప్రభావితం అయ్యే అవకాశంఉన్న ఎవరైనా వ్యక్తి, అతని ఆసక్తి స్వభావం మరియు అభ్యంతరాలకుగల కారణాలను చూపుతూ అఫిడవిట్ మద్దతు ద్వారా అతని ఆక్షేపణలను దిగువ పేర్కొన్న దరఖాస్తుదారైన కంపెనీకి దీని రిజిష్టర్డు ఆఫీసు చిరునామాకు ఒక కాపీతో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి పద్నాలుగు రోజుల్లోగా సంబంధిత రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ వారికి రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపవచ్చును లేదా బట్వాడా చేయవచ్చును.

1-7-70, జూబ్లీపుర, ఖమ్మం, తెలంగాణ-507003, ఇండియా.

నామా ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ తరపున
వీరయ్య మారెడ్డి
డైరెక్టర్
డిఐఎన్: 09289876

తేది: 09-09-2023
ప్రదేశం: ఖమ్మం

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గ్విండి, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరుం క్యూ పార్క్, జెన్ 4/1, టీటీసి, థాణే బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవి ముంబయి-400710.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అనునది శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనమై, తదుపరిగా, శ్రీరామ్‌ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది 13.11.2022 ఆధారంగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు పొందినది, ఇండియన్ కంపెనీల చట్టం, 1956 క్రింద కంపెనీగా ఇన్‌కార్పొరేట్‌అయిన మరియు కార్పొరేట్ బాడీ రిజిష్టర్డుగల మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నది దీని రిజిష్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం చిరునామా: 6వ అంతస్తు, (లెవెల్2), భవనం నెం.క్యూ2, అరం క్యూ పార్క్, జనరల్4/1, టీటీసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710 వద్ద కలిగియున్న ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు దీ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరాలు ఏదైతే దిగువ పట్టికలో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని 8 సెప్టెంబర్, 2023 తేదీన లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1) పడమటి మోహన్‌రెడ్డి, తండ్రి నర్సిరెడ్డి, వయసు 49 సం॥లు, వృత్తి:స్వయం ఉపాధి, చిరునామా1: నివాసం: ఇ.నెం.3-14-116/89, చిత్రసీమా కాలనీ, ఎంఆరెడ్డి ఫంక్షన్ హాల్ దగ్గర, ఆటోనగర్, మన్సూరాబాద్, హైదరాబాద్- 500068, చిరునామా 2: ఇ.నెం.4-68, చౌటుప్పల్ (మం), పెద్దకొండూరు, నల్గొండ-508252, బి/ఓ: ప్రొప్రైటర్ ఆఫ్ 'మెసర్స్ కారుణ్య ఆరెస్ అండ్ బ్రిక్ మేటిరియల్స్, నివాసం: ఇ.నెం.3-14-116/89, చిత్రసీమా కాలనీ, ఎం ఆరెడ్డి ఫంక్షన్ హాల్ దగ్గర, ఆటోనగర్, మన్సూరాబాద్, రంగారెడ్డి, సెల్: 9393450659. 2) పడమటి సరిత, భర్త మోహన్‌రెడ్డి, వయసు 41 సం॥లు, వృత్తి: గృహిణి, చిరునామా1: నివాసం: ఇ.నెం. 3-14-116/89, చిత్రసీమా కాలనీ, ఎం ఆరెడ్డి ఫంక్షన్ హాల్ దగ్గర, ఆటోనగర్, మన్సూరాబాద్, హైదరాబాద్-500068, చిరునామా 2: ఇ.నెం.4-68, చౌటుప్పల్ (మం), పెద్దకొండూరు, నల్గొండ-508252, సెల్: 8978811783. 3) రిక్కల మల్లారెడ్డి, తండ్రి ముట్టారెడ్డి, వయసు 57 సం॥లు, వృత్తి: స్వయం ఉపాధి, నివాసం: ఇ.నెం. 3-14-116/111, చిత్రసీమా కాలనీ, ఎంఆరెడ్డి ఫంక్షన్ హాల్ దగ్గర, ఆటోనగర్, మన్సూరాబాద్, హైదరాబాద్-500068, బి/ఓ: "బోర్‌వెల్ బిజినెస్", ఇ.నెం.3-14-116/111, చిత్రసీమా కాలనీ, ఎంఆరెడ్డి ఫంక్షన్ హాల్ దగ్గర, ఆటోనగర్, మన్సూరాబాద్, హైదరాబాద్, సెల్: 9391010616. .....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/ చట్టబద్ధ వారసులు	రూ. 48,98,551/- (రూపాయలు నలభైఎనిమిది లక్షల తొంభైఎనిమిది వేల ఐదువందల యాభై ఒకటిమాత్రమే)

BSRBGTF1812310012- స్థిరాస్తి యొక్క వివరణ: (సరూర్‌నగర్ వద్ద సబ్-రిజిస్ట్రార్ కార్యాలయపు ఫైల్‌లో పత్రంనెం.14/2019గా రిజిష్టర్డులుయిన ఆస్తి యజమాని పేరు: పడమటి మోహన్‌రెడ్డి & పడమటి సరిత, మోర్టిగేజ్ డీడ్ తేది.02.01.2019): ఐటం నెం.1: (పడమటి మోహన్‌రెడ్డి): చిత్రసీమకాలనీ, మన్సూరాబాద్, సరూర్‌నగర్ మండలం, రంగారెడ్డి, జిహెచ్ఎంసి ఎల్‌బి నగర్ సర్కిల్ పరిధి వద్దగల బ్లాక్ నెం.14, వార్డు నెం.3, సర్వే నెం.30, 36/1, 40 మరియు 41లోని 352చ.గ.లకుగాను 166చ.గ.లు లేదా 138.79చ.మీ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.88 వెస్ట్‌పార్ట్‌పై (కూల్చివేసిన) ఇంటి నెం.3-14-116/88 మొత్తం భాగం మరియు సరిహద్దులు: తూర్పువైపు: ప్లాట్ నెం.88ఈస్ట్ పార్ట్‌పై ఇ.నెం.3-14-116/88 (కూల్చివేసి)యొక్క ఈస్ట్‌పార్ట్, పడమర వైపు: ప్లాట్ నెం.89, ఉత్తరం వైపు: ప్లాట్ నెం.87, దక్షిణం వైపు: 30' వెడల్పు రోడ్డు (మన్సూరాబాద్ నుండి సుష్మరోడ్).
ఐటం నెం.2: (పడమటి సరిత): చిత్రసీమకాలనీ, మన్సూరాబాద్, సరూర్‌నగర్ మండలం, రంగారెడ్డి, జిహెచ్ఎంసి ఎల్‌బి నగర్ సర్కిల్ పరిధి వద్దగల బ్లాక్ నెం.14, వార్డు నెం.3, సర్వే నెం.30, 36/1, 40 మరియు 41లోని 352చ.గ.లకుగాను 186చ.గ.లు లేదా 155.51చ.మీ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.88 వెస్ట్‌పార్ట్‌పై (కూల్చివేసిన) ఇంటి నెం.3-14-116/88 మొత్తం తూర్పు భాగం మరియు సరిహద్దులు: తూర్పు వైపు: ప్లాట్ నెం.లు 61 మరియు 62, పడమర వైపు: ప్లాట్ నెం.88వెస్ట్‌పార్ట్‌పై ఇ.నెం.3-14-116/88 (కూల్చివేసి)యొక్క పార్ట్, ఉత్తరం వైపు: ప్లాట్ నెం.87, దక్షిణం: వైపు: 30' వెడల్పు రోడ్డు (మన్సూరాబాద్ నుండి సుష్మ రోడ్).

ఇందుమూలంగా ప్రకటన ద్వారా సర్వజనులను హెచ్చరించడమేమనగా, ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి, ఇందు పై పేర్కొన్న స్థిరాస్తిని చట్టబద్ధమైన లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి ఈ నోటీసు స్వీకరించిన తరువాత ఎస్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా, ఈ ప్రకటనలో పేర్కొన్న పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా లావాదేవీలు జరుపుటకు బదలాయింపు చేయరాదని గమనించగలరు.

ప్రదేశం: సరూర్‌నగర్,
తేది: 08-09-2023

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

11నుంచి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు : కూనంనేని

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు సెప్టెంబర్ 11నుంచి 17 వరకు రాష్ట్ర వ్యాపితంగా అన్ని జిల్లాల్లో ఉన్న సాయుధ పోరాట కేంద్రాల్లో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబ శివరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 17న ముగింపు వారోత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాల్లో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శులు పాల్గొంటారని తెలిపారు.

ఫారం నెం.ఐఎన్‌సి-25 A

పబ్లిక్ కంపెనీ నుండి ప్రైవేట్ కంపెనీగా మార్చుట కొరకు దినపత్రికలో ప్రచురించబడు ప్రకటన
రీజనల్ డైరెక్టర్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ,
సౌత్ ఈస్ట్ రీజియన్ వారి సమక్షంలో

కంపెనీల చట్టం, 2013, కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 14 మరియు ఇతర వర్తించు నియమాలు మరియు కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 41 విషయంలో

మెసర్స్ ఎంబిఎస్-యాంకర్స్ ఎర్త్ లిమిటెడ్, రిజిష్టర్డు ఆఫీసు: మధుకాన్ హౌస్, 8-2-272/82/ఎ/1129/ఎ, రోడ్ నెం.36, హైటెక్ సిటీ, రంగారెడ్డి, తెలంగాణ-500033, ఇండియా వద్ద కలిగియున్న విషయంలో

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, సదరు మార్పిడికి సంబంధించి కంపెనీ అమలుపరుచుటకు వీలు కల్పించేందుకు 04.08.2023న నిర్వహించబడిన వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన ప్రత్యేక తీర్మానం యొక్క నియమాలను అనుసరించి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్పిడి చేయాలనే ఉద్దేశ్యంతో మరియు పై చెప్పిన రూల్స్‌తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 14 క్రింద కేంద్ర ప్రభుత్వం వారికి దరఖాస్తు చేయుటకు కంపెనీ ఉద్దేశిస్తున్నది.

కంపెనీ యొక్క ప్రతిపాదిత మార్పు/ స్టేటస్‌కు సంబంధించి ప్రభావితం అయ్యే అవకాశంఉన్న ఎవరైనా వ్యక్తి, అతని ఆసక్తి స్వభావం మరియు అభ్యంతరాలకుగల కారణాలను చూపుతూ అఫిడవిట్ మద్దతు ద్వారా అతని ఆక్షేపణలను దిగువ పేర్కొన్న దరఖాస్తుదారైన కంపెనీకి దీని రిజిష్టర్డు ఆఫీసు చిరునామాకు ఒక కాపీతో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి పద్నాలుగు రోజుల్లోగా సంబంధిత రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ వారికి రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపవచ్చును లేదా బట్వాడా చేయవచ్చును.

మధుకాన్ హౌస్, 8-2-272/82/ఎ/1129/ఎ, రోడ్ నెం.36, హైటెక్ సిటీ, రంగారెడ్డి, తెలంగాణ-500033, ఇండియా.

ఎంబిఎస్-యాంకర్స్ ఎర్త్ లిమిటెడ్ తరపున
గోద గణేష్
డైరెక్టర్
డిఐఎన్: 09286059

తేది: 09-09-2023
ప్రదేశం: హైదరాబాద్

ఫారం నెం.ఐఎన్‌సి-25 A

పబ్లిక్ కంపెనీ నుండి ప్రైవేట్ కంపెనీగా మార్చుట కొరకు దినపత్రికలో ప్రచురించబడు ప్రకటన
రీజనల్ డైరెక్టర్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ,
సౌత్ ఈస్ట్ రీజియన్ వారి సమక్షంలో

కంపెనీల చట్టం, 2013, కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 14 మరియు ఇతర వర్తించు నియమాలు మరియు కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 41 విషయంలో

మెసర్స్ మధుకాన్ ప్రాపర్టీస్ లిమిటెడ్, రిజిష్టర్డు ఆఫీసు: మధుకాన్ హౌస్, ప్లాట్ నెం.1129/ఎ, రోడ్ నెం.36, హైటెక్ సిటీ రోడ్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033, తెలంగాణ, ఇండియా వద్ద కలిగియున్న విషయంలో

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, సదరు మార్పిడికి సంబంధించి కంపెనీ అమలుపరుచుటకు వీలు కల్పించేందుకు 05.08.2023న నిర్వహించబడిన వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన ప్రత్యేక తీర్మానం యొక్క నియమాలను అనుసరించి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్పిడి చేయాలనే ఉద్దేశ్యంతో మరియు పై చెప్పిన రూల్స్‌తో చదవగల కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 14 క్రింద కేంద్ర ప్రభుత్వం వారికి దరఖాస్తు చేయుటకు కంపెనీ ఉద్దేశిస్తున్నది.

కంపెనీ యొక్క ప్రతిపాదిత మార్పు/ స్టేటస్‌కు సంబంధించి ప్రభావితం అయ్యే అవకాశంఉన్న ఎవరైనా వ్యక్తి, అతని ఆసక్తి స్వభావం మరియు అభ్యంతరాలకుగల కారణాలను చూపుతూ అఫిడవిట్ మద్దతు ద్వారా అతని ఆక్షేపణలను దిగువ పేర్కొన్న దరఖాస్తుదారైన కంపెనీకి దీని రిజిష్టర్డు ఆఫీసు చిరునామాకు ఒక కాపీతో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి పద్నాలుగు రోజుల్లోగా సంబంధిత రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ వారికి రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపవచ్చును లేదా బట్వాడా చేయవచ్చును.

మధుకాన్ హౌస్, ప్లాట్ నెం.1129/ఎ, రోడ్ నెం.36, హైటెక్ సిటీ రోడ్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033, తెలంగాణ, ఇండియా.

మధుకాన్ ప్రాపర్టీస్ లిమిటెడ్ తరపున
గోద గణేష్
డైరెక్టర్
డిఐఎన్: 09286059

తేది: 09-09-2023
ప్రదేశం: హైదరాబాద్

ఫారం నెం.ఐఎన్‌సి-25 A

పబ్లిక్ కంపెనీ నుండి ప్రైవేట్ కంపెనీగా మార్చుట కొరకు దినపత్రికలో ప్రచురించబడు ప్రకటన
రీజనల్ డైరెక్టర్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ,
సౌత్ ఈస్ట్ రీజియన్ వారి సమక్షంలో

కంపెనీల చట్టం, 2013, కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 14 మరియు ఇతర వర్తించు నియమాలు మరియు కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 41 విషయంలో

మెసర్స్ మధుకాన్ ల్యాండ్ డెవలపర్స్ లిమిటెడ్, రిజిష్టర్డు ఆఫీసు: మధుకాన్ హౌస్, ప్లాట్ నెం.1129/ఎ, రోడ్ నెం.36, హైటెక్ సిటీ రోడ్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033, తెలంగాణ, ఇండియా వద్ద కలిగియున్న విషయంలో

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, సదరు మార్పిడికి సంబంధించి కంపెనీ అమలుపరుచుటకు వీలు కల్పించేందుకు 05.08.2023న నిర్వహించబడిన వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన ప్రత్యేక తీర్మానం యొక్క నియమాలను అనుసరించి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్పిడి చేయాలనే ఉద్దేశ్యంతో మరియు పై చెప్పిన రూల్స్‌తో చదవగల కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 14 క్రింద కేంద్ర ప్రభుత్వం వారికి దరఖాస్తు చేయుటకు కంపెనీ ఉద్దేశిస్తున్నది.

కంపెనీ యొక్క ప్రతిపాదిత మార్పు/ స్టేటస్‌కు సంబంధించి ప్రభావితం అయ్యే అవకాశంఉన్న ఎవరైనా వ్యక్తి, అతని ఆసక్తి స్వభావం మరియు అభ్యంతరాలకుగల కారణాలను చూపుతూ అఫిడవిట్ మద్దతు ద్వారా అతని ఆక్షేపణలను దిగువ పేర్కొన్న దరఖాస్తుదారైన కంపెనీకి దీని రిజిష్టర్డు ఆఫీసు చిరునామాకు ఒక కాపీతో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి పద్నాలుగు రోజుల్లోగా సంబంధిత రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ వారికి రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపవచ్చును లేదా బట్వాడా చేయవచ్చును.

మధుకాన్ హౌస్, ప్లాట్ నెం.1129/ఎ, రోడ్ నెం.36, హైటెక్ సిటీ రోడ్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033, తెలంగాణ, ఇండియా.

మధుకాన్ ల్యాండ్ డెవలపర్స్ లిమిటెడ్ తరపున
గోద గణేష్
డైరెక్టర్
డిఐఎన్: 09286059

తేది: 09-09-2023
ప్రదేశం: హైదరాబాద్

కోబో బయోటెక్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: ప్లాట్ నెం.121ఏ/1, వెస్టర్న్ హిల్స్, అడ్డగుట్ట సొసైటీ, జెఎన్‌టియు ఎదురుగా, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072
Tel. No.:- 022-42871012; E-mail: info@kobobiotech.com

వాటాదారులకు ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా **కోబో బయోటెక్ లిమిటెడ్** (ది కంపెనీ)యొక్క సభ్యుల 30వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం లేదా సమావేశం) వీడియో కాన్ఫరెన్సింగ్/ ఇతర ఆడియో విజువల్ మీన్స్ ("వీసీ/ ఓఏవిఎం") ద్వారా శనివారం, 30 సెప్టెంబర్, 2023న ఉ.10.00గం.లకు (ఐఎస్‌టి) నిర్వహించబడును. ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు వార్షిక రిపోర్టును మరియు ఏజీఎం నిర్వహణ నోటీసును 9 సెప్టెంబర్, 2023న సభ్యులకు ఇమెయిల్ పంపబడినది. 22 సెప్టెంబర్, 2023 (కటాఫ్ తేది) నాటికి డిపాజిటరీలచే నిర్వహించబడిన సభ్యుల రిజిష్టర్ లేదా బెనిఫిషియల్ ఓనర్స్ రిజిష్టర్‌లో పేరు రికార్డుబడినవ్యక్తి, రిమోట్ ఇ-ఓటింగ్‌కు అనుమతి ఉంటుంది. వాటాదారులు మాత్రమే, వీసీ/ ఓఏవిఎం వసతిలో హాజరవుతున్న మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తీర్మానాలపై ఓటును వినియోగించని వారు లేదా అలాచేయుట నుండి నిషేధించబడిన వారు, ఏజీఎం సమయంలో లభించు ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా ఓటును పొందుటకు అర్హులు.

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఏ) మరియు ది సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ)చే జారీచేసిన సర్క్యులర్స్‌ను అనుసరించి, ఉమ్మడి వేదిక వద్ద సభ్యులు భౌతిక హాజరు లేకుండా వీసీ/ఓఏవిఎం ద్వారా ఏజీఎం నిర్వహించుటకు కంపెనీకి అనుమతించబడింది, కంపెనీ యొక్క 30వ ఏజీఎం వీసీ/ఓఏవిఎం ద్వారా నిర్వహించబడును.

వాటాదారులు, నోటీసు/వార్షిక రిపోర్టును స్వీకరించని వారు, కంపెనీ వెబ్‌సైట్: www.kobobiotech.com నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును లేదా కంపెనీ యొక్క పై పేర్కొన్న ఇమెయిల్ ఐడి వద్ద కంపెనీ సెక్రటరీ వారికి వ్రాయుటచే దాని కాపీని కోరవచ్చును లేదా కంపెనీ రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్‌ను కోరవచ్చును. పై పేర్కొన్న నోటీసు/ వార్షిక రిపోర్టు సిడిఎస్ఎల్ యొక్క వెబ్‌సైట్: www.evotingindia.com పై మరియు కంపెనీ యొక్క సెక్యూరిటీలు లిస్ట్‌చేయబడిన బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్: https://www.bseindia.com పై కూడాను లభించును. భౌతిక విధానంలో వాటాలను కలిగియున్న మరియు కంపెనీతో వారి ఇమెయిల్ అడ్రస్‌లను అప్‌డేట్‌చేయని వాటాదారులు, ఫోలియో నెంబరు మరియు వాటాదారు పేరు పేర్కొంటూ కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్, మెసర్స్ ఎక్స్‌ఎల్ సాఫ్ట్‌టెక్ సిస్టమ్స్ లిమిటెడ్ వారికి తగిన సంతకంచేయబడిన అభ్యర్థన లేఖ పంపించుటచే వారి ఇమెయిల్ అడ్రస్‌ను అప్‌డేట్ చేసుకోవచ్చును. డీమెటీరియలైజ్డ్ రూపంలో వాటాలను కలిగియున్న సభ్యులు సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో వారి ఇమెయిల్ అడ్రస్‌లను అప్‌డేట్/ రిజిస్టర్ చేసుకోవాలి.

ఏజీఎం నోటీసులో పేర్కొన్నట్టుగా అన్ని తీర్మానాలపై వారి ఓటును ఎలక్ట్రానికల్లీ వారి ఓటును వినియోగించుటకు వీలుగా దీని సభ్యులకు రిమోట్ ఇ-ఓటింగ్ వసతిని (ఇ-ఓటింగ్) కంపెనీ కల్పిస్తున్నది. ఇ-ఓటింగ్ సూచనల వివరాలు ఏజీఎం నోటీసులో పేర్కొనబడినవి. ఇ-ఓటింగ్ వ్యవధి బుధవారం, 27 సెప్టెంబర్, 2023న ఉ09.00గం.కు (ఐఎస్‌టి) ప్రారంభమగును మరియు శుక్రవారం, 29 సెప్టెంబర్, 2023న సా.5.00గం.లకు (ఐఎస్‌టి) ముగియును. ఈ వ్యవధి సమయంలో, కంపెనీ యొక్క వాటాదారులు, కటాఫ్ తేది నాటికి ఈక్విటీ వాటాలను కలిగియున్న వారు, ఎలక్ట్రానికల్లీ ఓటును వియోగించవచ్చును. సదరు తేది& సమయం తరువాత ఇ-ఓటింగ్ అనుమతించబడును. కటాఫ్ తేది నాటికి వాటాలను కలిగియున్న మరియు నోటీసు/ వార్షిక రిపోర్టు యొక్క డిస్పాచ్ తరువాత కంపెనీ యొక్క వాటాలను కొనుగోలు వ్యక్తి, ఇ-ఓటింగ్ కొరకు లాగిన్ & పాస్‌వర్డ్ కొరకు కార్పొరేట్ ఆఫీసు వద్ద కంపెనీ పంపబడును. ఇ-ఓటింగ్ ద్వారా అనతి ఓటును వియోగించిన తరువాత ఏజీఎంలో సభ్యుడు పాల్గొనవచ్చున కానీ సమావేశం సమయంలో మళ్లీ ఓటుకు అనుమతి ఉండదు. న్యాయమైన మరియు పారదర్శక విధానంలో రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియను నిర్వహించుటకు స్క్రూటీనైజర్‌గా శ్రీ.మెహుల్ పిట్రోడా ఆఫ్ మెసర్స్ ఎం.ఎస్.పిట్రోడా & కంపెనీ ప్రాక్టీసింగ్ కంపనీ సెక్రటరీని కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లు నియమించారు.

సిడిఎస్ఎల్ ఇ-ఓటింగ్ సిస్టమ్ నుండి ఇ-ఓటింగ్ &ఏజీఎంకు హాజరుకు సంబంధించి ఏదేని ప్రశ్నలు లేదా సమస్యల విషయంలో, మీరు, helpdesk.evoting@cdslindia.comకు మెయిల్ చేయవచ్చును లేదా 022-23058738 మరియు 022- 23058542/43 పై సంప్రదించండి.

For Kobo Biotech Limited
జిగ్నేష్ పటేల్
కంపెనీ సెక్రటరీ

9 సెప్టెంబర్, 2023
ముంబయి

సాయుధ పోరాటంలో ఊరికో చరిత్ర


ఒకే చితిపై 8 మంది వీరులు

- చెరగని గోవిందాపురం గాథ
- స్ఫూర్తి నింపే స్మృతి గీతాలు మీనవోలు అమరులు
- వీరుల త్యాగాల నెలవు బ్రాహ్మణపల్లి
- బరిగీసి నిలిచిన సిరిపురం యోధులు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

(కె.శ్రీనివాసరెడ్డి)





నేటి నుంచి సాయుధ పోరాట వారోత్సవాలు

'ఉద్యమాల ఊయలగా ఊరు.. నిజాం రాజులను తరిమిన పోరు.. బాంచన్ దొర నీ కాల్మొక్కుత అనే బానిసత్వానికి చరమగీతం పాడుతూ మట్టి మనుషులు చేసిన మహా యుద్ధం.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం'. వీర తెలంగాణ విప్లవ పోరాటంలో ఊరుకో రక్త చరిత్ర ఉంది. ఆ కోవకు చెందినదే బోనకల్ మండలం గోవిందాపురం ఉదంతం.. రేపల్లెవాడ అమరవీరుల గాథ.. ఒకే చితిపై 8 మంది దహనం అప్పట్లో ఓ సంచలనం. వివరాల్లోకి వెళ్తే..

రేపల్లెవాడ అమరుల గాథ

నిజాం వ్యతిరేక పోరాటంలో గోవిందాపురం నడిబొడ్డులో ఒకే చితిపై 8 మందిని దహనం చేశారు. వీరిని వేర్వేరు ప్రాంతాల్లో పట్టుకున్న నిజాం ముష్కరులు చింతహింసలు పెట్టారు. రేపల్లె వాడ ఊరిబయట వీధుల్లో కాల్చి చంపారు. ఆళ్లపాడుకు చెందిన యనమందుల చంద్రయ్య, తల్లంపాడు వాసి మందా అచ్చయ్య, వల్లాపురానికి చెందిన గొర్రెముచ్చు అజరయ్య, మద్దులపల్లి వాసి మద్దులపల్లి వీరస్వామి, సామినేని గోపయ్య, రేపల్లెవాడ నుంచి తమ్మినేని బుచ్చయ్య, వెంకటయ్య, మద్దిరాములును వేర్వేరు ప్రాంతాల్లో పట్టుకుని రేపల్లెవాడలో హతమార్చారు. వీరందరినీ గోవిందాపురంలో ఒకే చితిపై వేసి నిప్పుపెట్టారు. గోవిందాపురానికి చెందిన మోటారపు రామచంద్రయ్యను రహస్యాలు చెప్పమని ఇంటికప్పు మీద నుంచి దొర్లించగా మరణించాడు.

ఒకేసారి 8 మంది అంతం..

ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంపై 1948 జనవరి 15న నైజాం రజాకార్లు దాడి చేశారు. గ్రామాన్ని లూటీ చేసి తగులబెట్టారు. ప్రజలు ప్రతిఘటించడంతో కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. తోట వెంకయ్య, బండి వీరయ్య, మెట్టెల శ్రీనివాస్, తోట బాలయ్య, రాంపల్లి రామయ్య, సుఖభోగి ముత్తయ్య, పిల్లి కాటయ్య, రాచకొండ వెంకయ్య అశువులు బాసారు. సరిహద్దు గ్రామంలో రూ.లక్షల విలువైన ఆస్తులు దోచారు. ఈ మృతవీరుల జ్ఞాపకార్థం మీనవోలు గ్రామంలో అమరవీరుల స్థూపాన్ని నిర్మించారు. ప్రతియేటా మృతుల సంస్మరణ సభ నిర్వహిస్తున్నారు.

పోరుగల్లు బోనకల్లు..

వీర తెలంగాణ సాయుధ పోరాట గడ్డ బ్రాహ్మణపల్లి కమ్యూనిస్టు నాయకులకు తల్లిలాంటిది. సాయుధ పోరాట పులి, దళ కమాండర్ గాదె మాధవరెడ్డిని రజాకార్ల ఏజెంట్లయిన రౌడీలు హతమార్చారు. ఆయనతో పాటు పిచ్చిరెడ్డి, నారాయణరెడ్డి, నల్లమల గోపయ్య, పగిడిపల్లి జోగయ్య, అచ్చయ్య, ప్రముఖ దళ నాయకుడు గంగసాని వీరయ్య ఇలా ఏడుగురిని బలిగొన్నారు. వైరా మండలంలో 1947 డిసెంబర్ 29న రజాకార్ల కిరాతక దాడిని ఎదురించి నిలిచింది సిరిపురం. రజాకార్ల దాడిలో ఒకేసారి ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. తాళ్లూరి అప్పయ్య, బంగా నాగయ్య, మాచా పిచ్చయ్య అమరులయ్యారు. 50 పశువులను రజాకార్లు విచక్షణారహితంగా కొట్టి కొట్టి చంపారు.

'గృహలక్ష్మి' లబ్దిదారుల ఎంపికలో అవకతవకలు

- లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి
- 11న తహసీల్దార్ కార్యాలయాల లెదుట ధర్నా చేస్తాం : కాంగ్రెస్ పార్టీ జాతీయనేత, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క



నవతెలంగాణ-ములుగు

గృహలక్ష్మి పథకంలో లబ్దిదారుల ఎంపికలో అవకతవకలు జరుగుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, ఎంపికలు పారదర్శకంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. శనివారం ములుగులో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహలక్ష్మి పథకం అమలు చేయాలని కోరుతూ ఈనెల 11న ములుగు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గడిచిన పదేండ్లలో కేసీఆర్ పాలనలో ఇండ్లు వస్తాయని గుడిసెల మీద పరదాలు వేసుకొని ఎదురు చూస్తున్న పరిస్థితి ఉందన్నారు. డబ్బా ఇల్లు వద్దు డబుల్ బెడ్‌రూమ్ కట్టించి ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ పేద ప్రజలను మోసం చేశారని, మళ్లీ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ఇప్పుడు గృహలక్ష్మి పథకంతో మరోమారు ప్రజలను మోసం చేయడానికి సిద్ధమయ్యారని విమర్శించారు. ములుగు నియోజకవర్గంలో పేదల నుంచి దరఖాస్తులు తీసుకుని అధికారులతో సర్వే చేయించారు కానీ బీఆర్ఎస్ నాయకులతో లబ్దిదారుల ఎంపిక చేయిస్తున్నారని ఆరోపించారు. గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు పేదల ఇండ్లకు వెళ్లి ఇల్లు మంజూరు చేయిస్తామంటూ డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. పేదవారి ఆత్మగౌరవ ప్రతీక అయిన మన ఇల్లు కోసం పోరాటం చేద్దాం అన్నారు. బీఆర్ఎస్ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మొద్దని, డబ్బులు అడిగితే.. ఎందుకివ్వాలని నిలదీయాలని సూచించారు. గృహలక్ష్మి పథకంలో లబ్దిదారుల ఎంపిక గ్రామ సభల ద్వారా చేయాలని, అప్పుడే నిజమైన లబ్దిదారులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. కలెక్టర్ స్పందించి అనుమానాలపై నివృత్తి చేయాలని కోరారు.

కేసీఆర్‌వి మాయమర్మాల స్కీములు

పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయినట్టు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా..

- ఎన్నికల్లో లబ్ది కోసమే ప్రారంభోత్సవం : జూపల్లి కృష్ణారావు
- అనంతరం ప్రాజెక్టు సందర్శనకు బయలుదేరిన జూపల్లి అరెస్ట్
- ఎక్కడికక్కడ నాయకుల గృహనిర్బంధం



నవ తెలంగాణ -మహబూబ్‌నగర్

పోరాటాల గడ్డ తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వానివి మాయ మర్మాల స్కీములని మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం నుంచి హైడ్రామా కొనసాగింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలను పరిశీలించేందుకు వెళ్లడానికి సిద్ధమవ్వగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఈ నేపథ్యంలో జూపల్లి హైదరాబాదు నుంచి నేరుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ విలేకరులతో మాట్లాడారు. తొమ్మిదేండ్ల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం ఒక్క స్కీమును కూడా ప్రజలకు నిర్దిష్టంగా అందించలేదని, మాయ మాటలు చెప్పి మోసం చేస్తూ అధికారాన్ని అనుభవిస్తున్నారని విమర్శించారు. ఈనెల 16వ తేదీన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు మోటర్లు ఆన్‌చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించడం అన్యాయమన్నారు. వాస్తవాలను కప్పి పుచ్చి వచ్చే ఎన్నికల్లో లబ్ది పొందే ప్రయత్నం బీఆర్ఎస్ పార్టీ చేస్తోందన్నారు. "మేము ధర్నాలు చేయడం లేదు.. మీరు పూర్తి చేశామన్న ప్రాజెక్టును ప్రజలకు చూపించడానికి వెళుతుంటే ఎందుకు అరెస్టులు చేస్తున్నారు" అని ఆయన పోలీసులను ప్రశ్నించారు. ఇప్పటికీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులు 30 శాతం మిగిలి ఉన్నాయని, వాటిని పూర్తి చేయలేదని అన్నారు. 2015లో శంకుస్థాపన చేసిన పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 7 సంవత్సరాలు గడుస్తున్నా కాలువలు కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. ఒకటి రెండు మోటార్లు బిగించి ప్రాజెక్టు పనులు పూర్తి చేశామని చెప్పడం ఇది కేసీఆర్ ప్రభుత్వానికి మాత్రమే చెల్లుతుందన్నారు. ఆ మోటార్ల కొనుగోలులో కోట్ల రూపాయల అవనీతి జరిగిందని ఆరోపించారు. ఇప్పటివరకు మొదటి లిఫ్ట్ పనులు మాత్రమే పూర్తయ్యాయని, వాటిలో కూడా కాల్వలకు టెండర్లు పిలువ లేదన్నారు. ఇప్పటికీ ప్రాజెక్టు సెంట్రల్ అనుమతులు లేవని, కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయని చెప్పారు. బాహుబలి -1 రూ.2500 కోట్లకు ప్రయివేటు కంపెనీకి అనుమతి ఇచ్చిందని, ఇదే మోటార్‌కి బీహెచ్‌ఈఎల్ 8 కోట్లకే టెండర్ వేసినా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మోటార్ల కొనుగోలులో 1600 కోట్ల అవినీతి జరిగిందన్నారు. ఇది తప్పని నిరూపిస్తే ప్రగతిభవన్ గేటు ముందు ముక్కు నేలకు రాసి రాజకీయాల నుంచి తప్పుకుంటా అని ముఖ్యమంత్రికి సవాలు విసిరారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి కోట్లాది రూపాయలు దండుకున్నారని ఆరోపించారు. అనంతరం ప్రాజెక్టు దగ్గరకు బయలుదేరిన జూపల్లి కృష్ణారావు, వీర్లపల్లి శంకర్‌ను పోలీసులు అడ్డుకున్నారు. కొద్దిసేపు నాయకులకు పోలీసుల మధ్య వాదన జరిగింది. అనంతరం అరెస్టు చేసి మహమ్మదాబాద్ పోలీస్ స్టేషనుకు తరలించారు.

'ఎస్ఎస్ఏ'ల పోరు ఉధృతం

9వ రోజుకు చేరిన ఉద్యోగుల రిలే దీక్షలు

- పెరుగుతున్న ప్రతిపక్ష, ప్రజా, ఉద్యోగ సంఘాల మద్దతు
- ఉద్యోగభద్రత, మినిమం టైం స్కేల్ కోసం ఆందోళన
- ఉమ్మడి కరీంనగర్‌లో అన్ని జిల్లాల కలెక్టరేట్ల ఎదుట కొనసాగుతున్న రిలే దీక్షలు
- మాట ఇచ్చి పాలకులు మరిచారంటూ ఆవేదన

విద్యావ్యవస్థకు వెన్నెముకగా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు, బాలికల విద్య అంటేనే కేజీబీవీలు అనే విధంగా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నాయి.. అందులో సేవలందిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగ, ఉపాధ్యాయులు 19 ఏండ్లుగా వెట్టిచాకిరీ చేస్తున్నారు. ప్రాథమిక స్థాయి విద్యాసమాచారాన్ని జిల్లాకు చేరవేయాలన్నా.. జిల్లాస్థాయి విద్యా సమాచారాన్ని ప్రాథమిక స్థాయికి చేరవేయాలన్నా.. సమగ్ర శిక్ష అభియాన్‌లో పని చేస్తున్న సీఆర్పీలు కీలకం. 2004 నుంచి 19ఏండ్లుగా పని చేస్తున్న వీరికి ప్రభుత్వ నుంచి వచ్చే అరకొర జీతం తప్ప ఏ సౌకర్యానికీ నోచుకోవడం లేదు. ఉద్యోగం రెగ్యులరైజేషన్ ఏమోగానీ మినిమం టైం స్కేల్ కూడా ఇవ్వడం లేదని వారు వాపోతున్నారు. తమ సమస్యలపై వారంతా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 1971 మంది సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు 9 రోజులుగా సమ్మెలో ఉన్నారు.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

గత అసెంబ్లీ సమావేశాల్లోనే స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉండకూడదని ప్రకటించిన విషయం తెలిసిందే. వనపర్తిలో నిర్వహించిన ఓ సభలో సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని మాట ఇచ్చి మరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. 40 శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగ, అధ్యాపక, వీఆర్ఏ, పంచాయతీ సెంక్రటరీలను, ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన ముఖ్యమంత్రి తమను పట్టించుకోకుండా వదిలేయడం సరికాదంటున్నారు. 9 రోజులుగా కలెక్టరేట్ల ఎదు నిర్వహిస్తున్న వీరి రిలే దీక్షలకు మొదట్నుంచీ వామపక్ష పార్టీలు, ఇతర రాజకీయ పార్టీలు, విద్యార్థి, ఉద్యోగ, కార్మిక సంఘాలు మద్దతు తెలుపుతున్నాయి.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంట్రాక్టు పద్ధతిన సర్వశిక్ష అభియాన్ కింద పని చేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది వివరాలు

విభాగం	కరీంనగర్	సిరిసిల్ల	జగిత్యాల	పెద్దపల్లి	మొత్తం
డీపీఓ కాంట్రాక్టుస్టాఫ్	9	5	6	9	29
కేజీబీవీ, యుఆర్ఎస్	326	406	329	232	1293
ఎంఐఎస్ కో ఆర్డినేటర్	10	12	16	13	51
ఎంఆర్‌సీ కంప్యూటర్ ఆపరేటర్	10	10	18	12	50
ఐఈఆర్పీలు	28	9	28	23	88
సీఆర్పీలు	80	50	69	49	248
పీటీఐలు	80	24	59	41	204
ఎంఆర్‌సీ మెసెంజర్లు	12	9	15	11	47
కేర్ గీవర్స్	--	--	4	3	7
టీఎస్ఎంఎస్ గర్ల్స్‌హాస్టల్‌స్టాఫ్	--	--	--	42	42
మొత్తం	555	425	544	447	1971



ఉమ్మడి జిల్లాలో 1971 మంది కాంట్రాక్టు ఉద్యోగులు, సిబ్బంది

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సమగ్ర శిక్ష అభియాన్‌లో 2023 లెక్కల ప్రకారం కాంట్రాక్టు పద్ధతిలో 1971 మంది పని చేస్తున్నారు. ఇందులో డీపీఓ కాంట్రాక్టు స్టాఫ్ 29మంది, కేజీబీవీ, యుఆర్ఎస్‌లోని టీచింగ్, నాన్‌టీచింగ్, ఇతర టెక్నికల్ స్టాఫ్ 1293, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు 51, ఎంఆర్‌సీ కంప్యూటర్ ఆపరేటర్లు 50, ఐఈఆర్పీలు 88, సీఆర్పీలు 248, పీటీఐలు 204, ఎంఆర్‌సీ మెసెంజర్లు 47, కేర్ గీవర్లు 7, టీఎస్ఎంఎస్ గర్ల్స్ హాస్టల్ స్టాఫ్ 42 మంది ఉన్నారు. ఇందులో కరీంనగర్ జిల్లాలో 555మంది, సిరిసిల్ల జిల్లాలో 425, జగిత్యాల జిల్లాలో 544, పెద్దపల్లి జిల్లాలో 447 మంది ఉన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. మినిమం టైం స్కేల్ అమలు చేయాలి. హెల్త్ ఇన్సూరెన్స్, ఎక్స్‌గ్రేషియా కల్పించాలి. విద్యాశాఖ నియామకాల్లో వెయిటేజ్ కల్పించాలి. ప్రభుత్వం చేయనిపక్షంలో 2014లో రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో వీరిందరినీ రెగ్యులర్ చేస్తాం.

- మేడిపల్లి సత్యం, కాంగ్రెస్ చొప్పదండి సెగ్మెంట్ ఇన్‌చార్జి

మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలి



సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. కాం ట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వకుండా శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు. మా కాంట్రాక్టు ఉద్యోగు లందరినీ రెగ్యులరైజ్ చేయాలి. అప్పటి వరకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలి.

- బెజ్జంకి అంజనేయులు, టీఎస్ఎస్ కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు

ప్రసూతి సెలవులు ఇవ్వాలి



ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్టు మహిళా ఉద్యోగులకు 180 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలి. హెల్త్‌కార్డులు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలి. మా ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలి.

- వైద్య దీప్తి, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ల జిల్లా అధ్యక్షులు



గొప్ప లౌకిక రాష్ట్రం మనది

- ఇమామ్లకు గౌరవ వేతనం అందిస్తున్న సర్కార్ మనదే..
- ఖురాన్ చదివే నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి అజాన్ పోటీలు : హోంమంత్రి మహమూద్ అలీ

నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్

"తెలంగాణ రాష్ట్రం గొప్ప లౌకిక రాష్ట్రం.. ముఖ్యమంత్రి కేసీఆర్ సర్వ మతాలను, కులాలను గౌరవిస్తూ.. తగిన ప్రాధాన్యత ఇస్తూ అందర్నీ కలుపుకుపోతున్నారు. సీఎం గొప్ప సెక్యులర్ వ్యాధి" అని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మదీనా మస్జిద్‌లో జరుగుతున్న రెండో అఖిల భారత ఖురాన్, అజాన్ పోటీలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటుకు ముందు మత ఘర్షణలు జరిగేవని, నేడు ఆ పరిస్థితి లేదన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ ముస్లింలకు సముచిత గౌరవం కల్పించి ఆ దిశగా రాజకీయ రంగంలో ప్రాధాన్యత కల్పిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న 17వేల మసీదుల్లోని ఇమామ్‌లకు, మౌజాలకు ప్రతినెలా రూ.5000 గౌరవ వేతనం ఇస్తున్న సర్కార్ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఒక్కటే అన్నారు. ఈ వేతనాలను రూ.10 వేలకు పెంచి ఇప్పిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ముస్లిం విద్యార్థుల కోసం రెండేండ్లలో 204 మైనార్టీ గురుకులాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యా వసతి వారికి అందిస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి నల్లగొండ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు.

ఇస్లాం మతం పవిత్ర గ్రంథంగా పరిగణించబడే ఖురాన్ పోటీ అనేది ఖురాన్ చదివే నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి జరిగే కార్యక్రమని చెప్పారు. పోటీలో పాల్గొనే అభ్యర్థులు లెక్కలేనన్ని గంటలు సాధన చేస్తారని, వారిని హాఫిజ్ అని సంభోదిస్తారని అన్నారు. అతి చిన్న వయస్సు నుంచే ఖురాన్ పట్ల అభిరుచి, అంకితభావం ప్రదర్శించి నేర్చుకుంటారని చెప్పారు. ఈ పోటీలలో కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ తదితర రాష్ట్రాల నుంచి దాదాపు 150 మంది అభ్యర్థులు పాల్గొంటున్నారని తెలిపారు. అంతకుముందు హోంమంత్రిని జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, జాయింట్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, ఎస్బీ డీఎస్పీ సామ్ నారాయణ్ సింగ్, తెలంగాణ హజ్ కమిటీ సభ్యులు, 26వ వార్డ్ కౌన్సిలర్ అజీజుద్దిన్ బషీర్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రెగట్టే మల్లికార్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'దళితబంధు' ఎమ్మెల్యేలకు బంధుగా మారింది : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-జగిత్యాల

గృహలక్ష్మి, బీసీ, మైనార్టీ, దళితబంధు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎమ్మెల్యేలకు బంధుగా మారాయని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. డబుల్ బెడ్రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో ప్రజాప్రతినిధుల జోక్యం లేకుండా, అవినీతికి తావులేకుండా పారదర్శకత కోసం కంప్యూటర్ ఆధారంగా అర్హులను ఎంపిక చేయాలన్నారు. దళితుల సంక్షేమం కోసం నిధులు కేటాయించి, బడ్జెట్లో ఆమోదించిన రూ.40వేల కోట్ల నిధులను ఖర్చు చేయకుండా దళితుల హక్కులు కాలరాశారని విమర్శించారు. దళితబంధు పథకం అర్హుల ఎంపిక ప్రక్రియలో కలెక్టర్‌తోపాటు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండేలా ఉత్తర్వులు జారీ చేసి రెండున్నర నెలలు గుడుస్తున్నా ఇంకా స్పష్టత ఇవ్వడం లేదన్నారు. ప్రజాప్రతినిధులు అంటే ఎమ్మెల్యేనా ఎంపీనా, సర్పంచా ఎవరో చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ సభ ఏర్పాటు చేసి అర్హులను ఎంపిక చేస్తారా లేక ఎంపిక ప్రక్రియలో జిల్లా కలెక్టర్ పాత్ర ఏమిటీ, వంటి అంశాలపై బహిరంగ ప్రకటన చేయాలన్నారు.. ఈ సమావేశంలో పీసీసీ ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యులు బండ శంకర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దర రమేశ్‌బాబు, కాంగ్రెస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు బొల్లి శేఖర్, సీనియర్ నాయకులు తాటిపర్తి దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్ఎంపీ వైద్యం వికటించి పసికందు మృతి

నవతెలంగాణ-పిట్లం

వైద్యం వికటించి రెండు నెలల పసికందు మృతిచెందగా.. స్థానిక నాయకులు ఆస్పత్రి యాజమాన్యంతో మాట్లాడి ఆ ప్రాణానికి రూ.లక్ష 20వేలు ఖరీదు కట్టారు. వివరాల్లోకి వెళితే.. కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని తిమ్మానగర్ గ్రామానికి చెందిన కొక్కొండ అనితకు సంగారెడ్డి జిల్లా మానూర్ మండలంలోని ఏలుగోయా గ్రామానికి చెందిన జైపాల్‌తో వివాహమైంది. కాగా ఆమెకు మొదటి కాన్పులో ఒక బాబు ఉండగా, రెండో కాన్పు నిమిత్తం రెండు నెలల కిందట అమ్మగారి ఇంటికి వచ్చింది. సుఖ ప్రసవం అయి పండంటి బాబుకు జన్మనిచ్చింది. ఇటీవల స్వల్ప అనారోగ్యానికి గురికావడంతో మండల కేంద్రంలోని శ్రీభవాని ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ ఆర్ఎంపీ డాక్టర్ రాజు వైద్యం చేశారు. అది వికటించి బాలుడు మృతిచెందాడు. దీంతో కుటుంబీకులు ఆస్పత్రి ముందు బైటాయించి నిరసన తెలిపారు. వారికి స్థానిక యువకులు మద్దతుగా నిలిచారు. విషయం తెలిసిన వెంటనే ఎస్ఐ విజయ్ కొండ తన సిబ్బందితో ఆస్పత్రికి చేరుకున్నారు. ఇంతలోనే గ్రామ, మండల నాయకులు ఆస్పత్రి సిబ్బందితో చర్చలు జరిపి చివరకు ఓ ఒప్పందం చేశారు. బాధిత కుటుంబానికి ఆస్పత్రి యాజమాన్యం రూ.లక్ష 20 వేలు ఇచ్చేలా నిర్ణయించారు.

తోడు దొంగల' పోస్టర్ ఆవిష్కరణలో ఉద్రిక్తత

- అనుమతి లేదని అడ్డుకున్న పోలీసులు
- వాగ్వాదం.. తోపులాట
- మధ్యలో నుంచే మాణిక్‌రావ్ థాక్రే వెనక్కి
- ఇతర నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

నవతెలంగాణ-ధూల్ పేట్

హైదరాబాద్‌లోని చార్మినార్ వద్ద శనివారం సాయంత్రం ఏఐసీసీ ఇన్‌చార్జి మాణిక్‌రావ్ థాక్రే, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మాధుయాష్కిగౌడ్ తలపెట్టిన తోడుదొంగలు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు. వివరాల్లోకెళ్తే.. ఏఐసీసీ ఇన్‌చార్జి మాణిక్ రావ్ థాక్రే, మాధుయాష్కిగౌడ్ హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు సమీర్ వలీవుల్లా, ఇతర నాయకులతో కలిసి 'తోడు దొంగలు' పోస్టర్‌ను విడుదల చేసేందుకు బయల్దేరారు. అయితే వారిని చార్ కమాన్ వద్దనే పోలీసులు అడ్డుకున్నారు. చార్మినార్ వద్ద ఎలాంటి కార్యక్రమాలు చేయడానికి అనుమతి లేదని చెప్పారు. కారులోంచి పోస్టర్‌ను తీసుస్తుండగా పోలీసులు లాక్కోవడంతో ఇరువురి మధ్య కాసేపు వాగ్వివాదం, తోపులాట జరిగింది. దీంతో కాంగ్రెస్ కార్యకర్తలు పోలీస్ జులూం నశించాలి అంటూ నినాదాలు చేశారు. తాము శాంతియుతంగా పోస్టర్ ఆవిష్కరించి వెళ్లి పోతామన్నా పోలీసులు వినిపించుకోలేదు. మాణిక్‌రావ్ థాక్రేను అక్కడి నుంచి వెనక్కి పంపించేశారు. మధుయాష్కి గౌడ్‌తోపాటు కె.వెంకటేష్, బోయ నగేష్, పలువురు కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకుని.. తర్వాత వదిలేశారు.బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటేనని, సగం ముఖం కేసీఆర్, సగ ముఖం నరేంద్రమోడీ చిత్రంతో అర్ధాకృతితో 'తోడు దొంగల' పేరుతో పోస్టర్‌ను రూపొందించారు.



ధర్మా ధర్మాలు

సంపాదకీయం

> నేడు వీరంగం వేస్తున్న సనాతన ధర్మ పరులందరూ మణిపూర్‌లో మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతుంటే నోళ్ళు విప్పనేలేదు. హర్యానా విధ్వంసం వారిని కదిలించలేదు. దళితులపై, ఆదివాసీలపై దాడులు వారికి కనిపించనే లేదు. ఒక రాష్ట్రంలో మూడు నెలలుగా మంటలు లేస్తుంటే మాటపెకలని నాయకులు, విభజన మతోన్మాద చిచ్చుకు వెంటనే ఆజ్యం పోస్తున్నారు. నిజమైన దైవారాధకులు, ధర్మాచరణులు సహనంతో కూడిన శాంతి కాముకులు. అశేష ప్రజానీకం శాంతి సమానత్వాల వైపే నిలుస్తారు. ఉన్మాదాలను నిర్మూలిస్తారు.

ఏది ధర్మం! ఏదధర్మం! ఓ మహాత్మా... అని తెలుసుకోవాల్సిన సందర్భం ముందుకొచ్చింది. అసలు ధర్మం అంటే, న్యాయం, స్వభావం, ఆచారం, వేదోక్తివిధి, యజ్ఞము, విధి, ఆచారము, పుణ్యము అంటూ నిఘంటువులు సెలవిస్తున్నాయి. ఇక సనాతన ధర్మమంటే మారకుండా శాశ్వతంగా ఉండేదని, ప్రాచీనం నుండి ఆచరిస్తున్నదనీ దాని భావం. ఇప్పుడు గొడవంతా సనాతన ధర్మం చుట్టూ తిరుగుతున్నది. తమిళనాడు మంత్రి డి.ఎం.కె నాయకుడు ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు పెద్ద చర్చకు పురికొల్పాయి. చర్చవరకయితే ఫర్వాలేదు. ఏకంగా ఉదయనిధి తలకు వెలకట్టి, నరికి తెమ్మనేదాకా వెళ్ళింది. అంతేకాదు దీన్ని రాజకీయాలలోకి తెచ్చి ప్రయోజనాలను పొందాలనే కుటిల ప్రయత్నాలూ మొదలయ్యాయి. తాత్విక, నైతిక, సామాజిక, నీతి నియమాలపై చర్చలు, భిన్న అభిప్రాయాలు ఇప్పటివేమీకాదు. అనాదిగా ఉన్నవే. వాటిని ఆయా సందర్భాలను బట్టి వాదము, ప్రతివాదము కొనసాగాల్సిందే. చార్వాకులు, లోకయుతులు నుండీ ఉన్న సంప్రదాయమది. కానీ ఇప్పుడెందుకు ఇంతటి సహించలేనితనం! భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేసినవారిని హతమార్చేందుకే పిలుపునివ్వడం ఎంతటి అనాగరికం!

అసలు ఉదయనిధి అన్నదేమిటి! "సమానత్వానికి, సామాజిక న్యాయానికి అడ్డుగా నిలుస్తున్న సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి" అని తమిళనాడు రచయితల సంఘం, ద్రవిడ కజగం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సనాతన ధర్మ నిర్మూలనా మహానాడులో ప్రసంగిస్తూ చెప్పాడు. ఆయన చెప్పినట్లుగానే మన రాజ్యాంగం సమానత్వాన్ని, సామాజిక న్యాయాన్ని సాధించాలనే చెప్పింది. కానీ ఈ వ్యాఖ్యలను ఆసరా చేసుకుని మతతత్వాన్ని, విభజనను రెచ్చగొట్టేందుకు, దీన్ని హిందూ మతం మీద దాడిగా చిత్రీకరించటం వెనకాల ఉన్మాద చర్యలు దాగున్నాయి. ఒక వేళ హిందూ ధర్మంలోని దయినా మారకుండా ఉన్నది, ఆది నుండి ఉన్న ఆచారము నేటి ఆధునిక ప్రజాస్వామిక వ్యవస్థకు పనికిరాదనేది వాస్తవం.అసలు మారకుండా ఏదైనా ఉంటుందా? ప్రతిదీ మారుతుంది. ఏదీ స్థిరం కాదు. సనాతన ధర్మాలను పాటించడమూ అంటే, సామాజిక మార్పులను, ఆధునిక భావనలను తిరస్కరించడమనే అర్థం. పురాతనమైనవి, నేటి పరిస్థితులకు సరిపోనివి ఎన్నో ధర్మాలను ప్రతి మతమూ తొలగించుకోవటం చరిత్రలో మనం చూస్తాము. హిందూ మతము కూడా అనేక మార్పులకు గురయిందని అంబేద్కర్ చెబుతారు. యజ్ఞయాగాదుల్లో జంతువులను బలివ్వటాన్ని, హింసను వ్యతిరేకించి బుద్ధుడు అహింసను ముందుకు తెచ్చాడనీ, అలా ఎన్నో మార్పులకు గురవుతూ వచ్చిందని వివరిస్తాడు.

అయితే సనాతనము అనే అంశంలో వేదము, ఉపనిషత్, మనుస్మృతి ప్రామాణికమైన ధర్మాలని చెబుతుండటాన్ని చూస్తే అది బ్రహ్మసృష్టి అని విధిగా పాటించాలని ఘోషిస్తారు. ముఖ్యంగా మనుధర్మాన్ని భుజాన వేసుకోవటమే సనాతన ధర్మంలోని ప్రధానాంశం. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలను హీనంగా చూడటాన్ని మనం త్యజించాల్సిందే కదా! "పితా రక్షతి కౌమారే, భర్తా రక్షతి యవ్వనే, పుత్రస్తు స్థావిర్భావే నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి" అన్న ధర్మం అధర్మ ధర్మమే కదానేడు! భర్త చనిపోతే అతనితో పాటు భార్యనూ తగలేసే సతీసహగమనం సనాతన ధర్మమైతే నిర్మూలించుకున్నాము కదా! ఇక ప్రధాన సమస్య బ్రాహ్మణులకు, క్షత్రియులకు, వైశ్యులకు సేవ చేసేందుకే శూద్రవర్ణం ఉందని, వారికి చదువును నిషేధించిన ధర్మం నశించవలసిందే! నిర్మూలించవలసిందే కదా! దేవదాసి, జోగినీ, బానిస వ్యవస్థలను నిర్మూలించడం కోసం ప్రభుత్వాలే ప్రయత్నం చేస్తున్నాయి. ఇవన్నీ సనాతనమైనవే! అంబేద్కర్ మహాశయుడు కుల నిర్మూలన కోసం జీవితమంతా కృషి చేశాడు. ఇప్పటికీ ఈ రక్కసి మనల్ని పట్టి పీడిస్తున్నది. మొన్న రంగారెడ్డి జిల్లాలో ఊరి బొడ్రాయి దగ్గర దళితులు వేడుక చేసుకుంటే అంటరాని వాళ్ళు గుడివద్దకు రావొద్దని దాడిచేసి కొట్టటం సనాతన ధర్మంలో భాగమైతే నిజంగా తక్షణం నిర్మూలించాల్సిందే!

ఉదయనిధి స్టాలిన్ మాటలపై విరుచుకుపడే పెద్దలు, సన్యాసులు, మత ప్రవచనకారులు పై ఆచారాలేవీ సనాతన ధర్మంలో లేవని వాటికి మేం వ్యతిరేకమని ప్రకటించాలి. మనుధర్మంలోని మనుషుల విభజన, స్త్రీలపైన వివక్షత సనాతన ధర్మ సమ్మతం కాదని చెప్పగలగాలి! లేదా సనాతన ధర్మంలోని మంచి నేటి సమాజానికి ఎలా ప్రయోజనకారో వివరించాలి. అదేమీ లేకుండా తలలు తీసేయమని తాలిబన్ ఉగ్రవాదుల్లా మాట్లాడటం మూర్ఖత్వమే. ఉదయనిధి పరుషవ్యాఖ్యలపై ఆగ్రహమా! అసలు విషయంపైనే వ్యతిరేకమా! స్పష్టపరచాలి.

నేడు వీరంగం వేస్తున్న సనాతన ధర్మ పరులందరూ మణిపూర్‌లో మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతుంటే నోళ్ళు విప్పనేలేదు. హర్యానా విధ్వంసం వారిని కదిలించలేదు. దళితులపై, ఆదివాసీలపై దాడులు వారికి కనిపించనే లేదు. ఒక రాష్ట్రంలో మూడు నెలలుగా మంటలు లేస్తుంటే మాటపెకలని నాయకులు, విభజన మతోన్మాద చిచ్చుకు వెంటనే ఆజ్యం పోస్తున్నారు. నిజమైన దైవారాధకులు, ధర్మాచరణులు సహనంతో కూడిన శాంతి కాముకులు. అశేష ప్రజానీకం శాంతి సమానత్వాల వైపే నిలుస్తారు. ఉన్మాదాలను నిర్మూలిస్తారు.

ఐలమ్మ ఓ కొనసాగుతున్న చరిత్ర...



ప్రొ॥ కాత్యాయని విద్మహే

ఐలమ్మ ఒక సాధారణమైన పేరే... కానీ 1940లలో తెలంగాణలో భూస్వామ్య వ్యతిరేక రైతాంగపోరాట నిర్మాణంలో కీలకమైన ప్రయోగానికి కేంద్రంగా నిలిచిన వ్యక్తి. ఎనభై ఏండ్ల క్రితపు వాస్తవం. ఆమె మరణించి నేటికి ముప్పయి ఎనిమిదేళ్లు. ఆజాదీ క అమృత్ మహోత్సవాల సందర్భంలో అసలు తలచుకోవలసిన భూమి బిడ్డలు ఐలమ్మ వంటివాళ్లే. ఒక వైపు మా దేశాన్ని వదిలివెళ్ళండి అంటూ భారతదేశ ప్రజలు బ్రిటిష్ వారికీ వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమం నిర్వహిస్తున్న కాలంలో మా భూములను వదిలి వెళ్ళండి అంటూ ఐలమ్మ వంటివాళ్లు దేశీయ భూస్వామ్య పెత్తందారీతనానికి వ్యతిరేకంగా దేశంలో ఎక్కడెక్కడో బతుకు స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేశారు. అయితే ప్రచారంలో ఉన్న స్వాతంత్ర్య ఉద్యమచరిత్ర ముఖచిత్రంలో వీళ్లకు చోటులేదు. అలాంటివాళ్లను చేర్చుకొంటూ పోతేనే స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర బహువర్ణ ముఖచిత్రమై భాసిస్తుంది. ఆ క్రమంలోనే భారత దేశ స్వాతంత్ర్యం ఈ డెబ్బై అయిదేళ్ల చరిత్రలో ఎవరికి అమృతాన్ని పంచింది? ఎవరి పాలుకు కాలకూటాన్ని మిగిల్చిందన్న విషయం అర్థం చేసుకొనటానికి వీలవుతుంది.


ఐలమ్మ గురించి నేను తెలుసుకున్నది 1981,1982లోనో. నేను అప్పటికి కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలిగా చేరి నాలుగైదేళ్లు.అటు 'విరసం' ఇటు విద్యార్థులు నన్ను ప్రభావితం చేస్తూ నా అధ్యయన మార్గాన్ని సూచిస్తున్న కాలం. ఆ సమయంలో కాలేజీలో బిఎ, బిఎస్సీ , బికామ్ విద్యార్థులకు ప్రజలమనిషి నవల, మాభూమి నాటకం పాఠం చెప్పే అవకాశం వచ్చింది.

> ఆంధ్రమహాసభ హత్యాయత్నం కేసులో నిర్బంధంలో ఉన్నవాళ్ళ కోసం న్యాయపోరాటం చేయటం, ఐలమ్మ పొలంలో పంట కోసుకొని పోవటానికి గుండాలను పంపి విసునూరి రామచంద్రారెడ్డి చేసిన ప్రయత్నాన్ని తిప్పికొట్టటం అనే రెండు కార్యక్రమాలను తీసుకొని విజయం సాధించింది. చుట్టుపక్కల ఊళ్ళనుండి ఐలమ్మకు మద్దతుగా సంఘం కార్యకర్తలు వచ్చి నిలబడటం, భీమిరెడ్డి నరసింహారెడ్డి, కట్కూరి రామచంద్రారెడ్డి మొదలైనవాళ్లు స్వయంగా కోసిన పంట మూటలను వీపున మోసి ఐలమ్మ ఇంటికి చేర్చటం, అన్నిటికన్నా మిన్నగా శ్రమ ఫలితాన్ని దక్కించుకొనే తీరాలన్న పట్టుదలతో ఐలమ్మ నిలబడటం నల్లగొండ అంతటా భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు ఎక్కడికక్కడ రాజుకొని మండటానికి ఉత్ప్రేరకాలయ్యాయి. దేశముఖ్‌ల అధికారానికి, అహంకారానికి పెను సవాళ్ళై నిలిచాయి.

అందుకు అవసరమైన సైద్ధాంతిక చారిత్రక అవగాహన ఏర్పరచుకొనటం కోసం తెలంగాణ రైతాంగ పోరాటచరిత్ర గురించి వచ్చిన పుచ్చలపల్లి సుందరయ్య గారి 'వీరతెలంగాణ విప్లవపోరాటం - గుణపాఠాలు,' రావి నారాయణరెడ్డి గారి 'వీర తెలంగాణా...నా అనుభవాలు- జ్ఞాపకాలు' వంటి పుస్తకాలు కొని తెచ్చి చదువుకొన్నాను. అప్పుడే తెలంగాణ వ్యవసాయక తిరుగుబాటును రగిల్చిన నిప్పురాళ్లు చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య నాకు తెలిసారు.

ఈ చరిత్ర చదువుకొంటున్న ఒక సెలవురోజున అనుకోకుండా వరవరరావు కిషన్‌పురాలో ఉన్న మా ఇంటికి వచ్చారు. అప్పుడప్పుడు హనుమకొండ చౌరస్తాకు సమీపంలో కుమార్‌పల్లిలో వున్న వాళ్ళింటికి వెళ్ళటం, సాహిత్య సంభాషణలు చేయటం, రాసిన ఏదో ఒక వ్యాసం చూపించి ఆయన అభిప్రాయాలు తెలుసుకొని రావటం నాకు అలవాటే. కానీ ఆయన మా ఇంటికి రావటం అదే మొదలు. ఆశ్చర్యం, ఆనందం ఆ రోజు మా సంభాషణ అంతా తెలంగాణ రైతాంగ పోరాటం గురించే. ఐలమ్మ క్రియాశీల వ్యక్తిత్వానికి, దొడ్డి కొమురయ్య ఆత్మార్పణకు ఉన్న రాజకీయ ప్రాధాన్యత గురించి నాకొక స్పష్టమైన అవగాహనను ఇచ్చిన సంభాషణ అది. ఆ క్రమంలోనే వరంగల్‌కు సమీపంలో పాలకుర్తిలోనే ఆనాటి తెలంగాణ రైతాంగపోరాట చరిత్రకు సజీవ సాక్ష్యంగా మిగిలిన ఐలమ్మ ను1982 ఏప్రిల్ 25న కలిసి మాట్లాడి రావటం కూడా జరిగింది.

ఐలమ్మ 1895లో వరంగల్ జిల్లా కిష్టాపురంలో చాకలి కుటుంబంలో ఓరుగంటి మల్లమ్మ సాయిలు దంపతులకు పుట్టింది. పది, పదకొండేళ్ల వయసులో పాలకుర్తికి చెందిన చిట్యాల నరసింహతో పెండ్లయింది. పదిహేనేళ్లకు కాపురానికి వచ్చిందనుకున్నా 1910 నాటికి పాలకుర్తికి వచ్చింది. కులవృత్తి బట్టలు ఉతకటం, వృత్తి మాన్యంగా లభించిన నాలుగుమళ్ల భూమిసాగు చేయటం వాళ్లకు బతుకు తెరువు మార్గాలు. అయిదుగురు కొడుకులు, ఒక కూతురు పుట్టి పెద్దవాళ్లవుతుంటే పాలకుర్తికి ఆనుకొని ఉన్న మల్లంపల్లిలో ఉత్తమరాజు కొండలరావు అనే 'కరణపు దొర' దగ్గర 40ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని సాగు చేయటం మొదలు పెట్టారు. పెద్ద కొడుకు లిద్దరితో కలిసి భూమి మీద పాటుపడుతూ ఐలమ్మ దంపతులు వ్యవసాయానికి స్వంత నాగళ్లు ఏర్పరచుకొనటమే కాక నలు గురు జీతగాళ్లను పెట్టుకొని మరింత భూమిని సాగుచేసుకొనే స్థితికి ఎదిగారు. కొంతబంగారం కూడా సంపాదించుకొన్నారు.



ఆ సమయానికి తెలంగాణ గొప్ప పరివర్తనకు లోనవుతున్నది. 1930ల నుండి నైజాం ప్రభుత్వంలో తెలుగువాళ్ళ భాష సంస్కృతులు, విద్యా విషయక అభివృద్ధి, వ్యాపార ప్రయోజనాలు మొదలైన లక్ష్యాలతో పనిచేస్తున్న ఆంధ్రమహాసభ 1940 నాటికి ఆర్థిక రాజకీయ అంశాలను సంబోధించే స్థాయికి వచ్చింది. ముఖ్యంగా 1941లో చిలుకూరులో జరిగిన ఎనిమిదో ఆంధ్రమహాసభ తరువాత రెండు, మూడేండ్ల కాలంలో ఆంధ్రమహాసభ కార్య కలాపాలు గ్రామీణ ప్రాంతాలకు బాగా విస్తరించాయి. మహాసభలో మితవాదుల ప్రాబల్యం తగ్గి కమ్యూనిస్టుల ప్రాబల్యం పెరిగింది. రావినారాయణ రెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, ఆరుట్ల రామచంద్రారెడ్డి మొదలైనవాళ్లు నల్లగొండ జిల్లా గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి స్థానిక రైతాంగంతో సంబంధాలు ఏర్పరచుకొని, సంఘం సభ్యులుగా చేర్చుకొని పోరాటాలకు సంసిద్ధం చేశారు. ఆ క్రమంలో పాలకుర్తిలో కూడా సంఘం ఏర్పడింది. చిట్యాల ఐలమ్మ, ఆమె భర్త, పెద్ద కొడుకులిద్దరు కూడా అందులో సభ్యులే. ఆ సంఘం చైతన్యంతోనే ఐలమ్మ కుటుంబం పటేల్ శేషగిరిరావుకు వెట్టికి నాగళ్లను, పశువులను ఇయ్యటానికి నిరాకరించింది. మూడుతులాల బంగారం కానుకగా చెల్లించాలంటే లేదని నిలబడ్డది. ఈ ధిక్కారాన్ని సహించలేక పటేల్ ఐలమ్మ కుటుంబం అంతా సంఘ సభ్యులని చెప్పి విసునూరి రామచంద్రారెడ్డిని వాళ్ళమీదకు ఉసి గొలిపాడు. దాంతో ఐలమ్మ కుటుంబం శ్రమించి సాగుచేసిన కౌలుభూమి నుండి వాళ్ళను బేదఖల్ చేసి ఆ భూమిని స్వంతం చేసుకొనటానికి రామచంద్రారెడ్డి కుట్ర పన్నాడు. అందుకు 1944లో ఆరుట్ల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తిలో జరిగిన సంఘం సభ అతనికి కలిసివచ్చిన అవకాశమైంది. తన జమీ గ్రామాలలో తిరుగుతూ రైతాంగాన్ని తనకు వ్యతిరేకంగా, తన అధికారానికి సవాల్‌గా తయారు చేస్తున్న ఆరుట్ల రామచంద్రారెడ్డిని చంపించటం, ఆ సభను భగ్నం చేయటం లక్ష్యంగా విసునూరి రామచంద్రారెడ్డి పంపిన గుండాలు అక్కడికి వచ్చారు. అయితే 'దొరవారి కుట్రలు కుతంత్రాలను జీవితంలో భాగంగా అనుభవిస్తున్న ఐలమ్మ భర్త, కొడుకులు ఆ విషయాన్ని ముందుగానే పసిగట్టి వేదికకు కాపలాగా నిలబడి, ఆరుట్ల రామచంద్రారెడ్డి మీద దాడికి లేస్తున్న వారిని నిరోధించగలిగారు. తరిమివేయగలిగారు' అని భీమిరెడ్డి నర్సింహారెడ్డి చెప్తారు. గుండాల నాయకుడు ఓనమాల వెంకన్నను కొట్టి తరిమికొట్టిన ఈ ఘటనను సుంకర వాసిరెడ్డి 'మా భూమి' నాటకం నాలుగో అంకంలో దేశముఖ్ జగన్నాథ రెడ్డి, మస్తాన్‌ల మధ్య సంభాషణ నెపంగా నమోదు చేశారు కూడా.

ఆరుట్ల రామచంద్రారెడ్డి పై ఈ దాడి ఘటన వైఫల్య పరిణామాలు ఏమిటి? ఊళ్లోకి పోలీసులను దింపారు. ఐలమ్మ భర్త నర్సింహ, కొడుకులు సోమయ్య, లచ్చయ్యలతో సహా ఆరుట్ల రామచంద్రా రెడ్డి, గంగుల సాయిరెడ్డి మొదలైన మొత్తం పన్నెండు మంది మీద ఓనమాల వెంకన్నను హత్యచేయటానికి ప్రయత్నించినట్లు కేసు మోపి అరెస్టు చేశారు. హింసించారు. జైళ్లలో పెట్టారు. పాలకుర్తి కుట్రకేసుగా ఇది ప్రసిద్ధం. ఐలమ్మ భర్తను, ఇద్దరు కొడుకులను అరెస్టు చేయించి జైలులో పెట్టించిన విసునూరి రామచంద్రారెడ్డి ఒంటరిగా ఉన్న ఆమెను గుండాల నిత్య నిఘాలో భయాందోళనలకు లోను చేసి భూమి నుండి బయటకు పంపాలని అనుకొన్నాడు. అయితే సంఘం ఆదర్శాలను



ఆచరించేవారి నైతిక ధైర్యం జారిపోకుండా నిలబెట్టటం మీదనే ఉద్యమ విస్తృతి, కొనసాగింపు ఉన్నాయని తెలిసిన సంఘం నిర్ణయం ప్రకారం ఐలమ్మకు అండగా నిలబడటానికి భీమిరెడ్డి నరసింహారెడ్డి, చకిలం యాదగిరి రావు కొంతమంది స్వచ్ఛంద కార్యకర్తలతో కలిసి ఒకదళంగా ఏర్పడి పాలకుర్తి వెళ్లారు. వాళ్ల భూస్వామ్యవర్గపు దాడులను ఎదుర్కొనటానికి, ఆత్మరక్షణకు అవసరమవుతాయని కర్రలు పట్టుకొని పోయారని, వాళ్లతో పాటు అక్కడ జరిగే సంఘం సభల్లో పాడటానికి వెళ్లిన భీమిరెడ్డి నరసింహారెడ్డి చెల్లెలు మల్లు స్వరాజ్యం చెప్పారు. అలాగే ఐలమ్మకు కౌలుకు భూమి ఇచ్చిన ఉత్తమరాజు కొండలరావు అండ కూడా ఉన్నది అని గుర్తించి చెప్పింది. పాలకుర్తి అయినా, మల్లంపల్లి అయినా జనగామ తాలూకాకు చెందిన విసునూరి రామచంద్రారెడ్డి జమీ గ్రామాల్లోవే. పాలకుర్తిలో పెద్ద భూస్వామి అయిన నరసింహారెడ్డి కానీ, ఐలమ్మకు 40 ఎకరాలు కౌలుకు ఇయ్యగలిగిన ఉత్తమరాజు కొండల రావు కానీ అతని అధికార పరిధిలో వారే. అందువల్ల

> నిజాం రాజ్య పాలనకాలపు ఈ భూసంబంధాల వ్యవస్థ డెబ్బై అయిదేండ్ల స్వతంత్ర భారతంలో మరింత సంక్లిష్టంగా మారటం చూస్తాం. భూమి మీద వ్యవసాయం కోసం కాక, భూమి లోపలి ఖనిజాలతో వ్యాపారానికి ఈనాడు బహుళ జాతి కంపెనీలు, బడాపెట్టుబడి దారులు భూ బకాసురులయ్యారు. దేశీయ ప్రజాప్రభుత్వాలు విదేశీ పెట్టుబడులను ఆహ్వానించే సంబరంలో ఆ భూబకాసురుల పక్షం వహించాయి. ఈ పరిస్థితులలో ఆంధ్రా ఒడిషా సరిహద్దుల నుంచి మణిపూర్ వరకు దేశమంతటా భూమి కోసం, ఉనికి కోసం ఐలమ్మ వారసులు అనేక మంది ఆరాట పడుతున్నారు. పోరాటాల్లో ఉన్నారు. ఐలమ్మ కొనసాగుతున్న చరిత్ర.

ఐలమ్మ భూమి విషయంలో అతని జోక్యాన్ని ప్రత్యక్షంగా వాళ్ళెవరూ నిరోధించలేకపోయారు. అయితే దేశముఖ్‌లతో తమకు ఉన్న వైరుధ్యాల పరిష్కారానికి సంఘాన్ని ఆహ్వానించటం స్థానిక భూస్వాములకు అనివార్యమైంది. ఉత్తమరాజు కొండలరావు ఐలమ్మకు అండగా నిలబడటంలో ఆ ప్రయోజనం ఉండే ఉంటుంది.

ఆ సమయంలో ఆంధ్రమహాసభ హత్యాయత్నం కేసులో నిర్బంధంలో ఉన్నవాళ్ళ కోసం న్యాయపోరాటం చేయటం, ఐలమ్మ పొలంలో పంట కోసుకొని పోవటానికి గుండాలను పంపి విసునూరి రామచంద్రారెడ్డి చేసిన ప్రయత్నాన్ని తిప్పికొట్టటం అనే రెండు కార్యక్రమాలను తీసుకొని విజయం సాధించింది. చుట్టుపక్కల ఊళ్ళనుండి ఐలమ్మకు మద్దతుగా సంఘం కార్యకర్తలు వచ్చి నిలబడటం, భీమిరెడ్డి నరసింహారెడ్డి, కట్కూరి రామచంద్రారెడ్డి మొదలైనవాళ్లు స్వయంగా కోసిన పంట మూటలను వీపున మోసి ఐలమ్మ ఇంటికి చేర్చటం, అన్నిటికన్నా మిన్నగా శ్రమ ఫలితాన్ని దక్కించుకొనే తీరాలన్న పట్టుదలతో ఐలమ్మ నిలబడటం నల్లగొండ అంతటా భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు ఎక్కడికక్కడ రాజుకొని మండటానికి ఉత్ప్రేరకాలయ్యాయి. దేశముఖ్‌ల అధికారానికి, అహంకారానికి పెను సవాళ్ళై నిలిచాయి. తమ భూమి తాము నిలుపుకోవటం కోసం విసునూరి రామచంద్రారెడ్డికి వ్యతిరేకంగా ఐలమ్మ కుటుంబం ప్రారంభించిన పోరాటం నాలుగైదేండ్ల పాటు సాగింది. భర్త, కొడుకులు జైళ్ళకు వెడుతూ, విడుదలవుతూ కోర్టుల చుట్టూ తిరుగుతుంటే ఐలమ్మ సంసారాన్ని నెట్టుకొస్తూ తనను తాను రక్షించుకొంటూ సంఘం కార్యకలాపాలకు మద్దతునిస్తూ సంఘం కోసం పనిచేస్తూ బతికింది. ఈ క్రమంలో ఇల్లు, వాకిళ్ల ధ్వంసం చేయ బడినా, పిల్లలు అవస్థల పాలైనా ఐలమ్మ వెనుకడుగు వేయలేదు. ఐలమ్మ ఉనికి, ఆమె భూమి సమస్య తెలంగాణా పోరాటాన్ని సాయుధ రైతాంగ పోరాటంగా పరిణమింప చేయటానికి రంగం సిద్ధం చేస్తే, దొరల గుండాల దోపిడీ దౌర్జన్యాలకు నిరసనగా కడివెండిలో 1946 జులై 4న జరిగిన ప్రజల ఆగ్రహ ప్రదర్శనపై విసునూరి గుండాలు జరిపిన కాల్పులకు దొడ్డి కొమురయ్య మరణించటం దాన్ని తక్షణ అవసరం చేసింది.

నిజాం రాజ్య పాలనకాలపు ఈ భూసంబంధాల వ్యవస్థ డెబ్బై అయిదేండ్ల స్వతంత్ర భారతంలో మరింత సంక్లిష్టంగా మారటం చూస్తాం. భూమి మీద వ్యవసాయం కోసం కాక, భూమి లోపలి ఖనిజాలతో వ్యాపారానికి ఈనాడు బహుళ జాతి కంపెనీలు, బడాపెట్టుబడి దారులు భూ బకాసురులయ్యారు. దేశీయ ప్రజాప్రభుత్వాలు విదేశీ పెట్టుబడులను ఆహ్వానించే సంబరంలో ఆ భూబకాసురుల పక్షం వహించాయి. ఈ పరిస్థితులలో ఆంధ్రా ఒడిషా సరి హద్దుల నుంచి మణిపూర్ వరకు దేశమంతటా భూమి కోసం, ఉనికి కోసం ఐలమ్మ వారసులు అనేక మంది ఆరాట పడుతున్నారు. పోరాటాల్లో ఉన్నారు. ఐలమ్మ కొనసాగుతున్న చరిత్ర.

సెల్:9440550379

సెల్ఫీ...



జంధ్యాల రఘుబాబు
9849753298

సెల్ఫీ అంటే ఎవరి ఫొటో వాళ్ళు తీసుకోవడం. ఇక పక్కనున్నవాళ్ళు, స్థలాలు కూడా పడతాయందులో. ఈ సెల్ఫీలో కుడి ఎడమగా, ఎడమ కుడిగా కనిపిస్తుంది. ఎందుకంటే సెల్లు వెనుకనున్న కెమెరాకు బదులుగా ముందరున్న దానితో తీస్తారు కాబట్టి. కొన్ని సెల్లుల్లో అది మామూలుగానే వస్తుంది. అదంతా టెక్నాలజీకి సంబంధించిన అంశం. ఏమన్నా అంటే కుడి ఎడమైతే పొరబాటులేదోయ్ అంటారు. కుడి ఎడమల దగా దగా అన్నాడు ఓ కవి. కాబట్టి రెండూ ఒకటే కొన్ని విషయాల్లో.

సూర్యుడి మీద పరిశోధనకు పోయిన ఆదిత్య భూమి, చంద్రుడు వచ్చేలా ఒక ఫొటో తీసి పంపింది. తన సెల్ఫీ కూడా పంపింది. ఒక గ్రహం తన మీదినుండి నవగ్రహాలకూ సెల్ఫీ తీసిందనుకుందాం మనం పంపిన ఆదిత్య. వెనుకనున్న గ్రహాలు కాని గోళాలు మమ్మల్ని గ్రహాల్లో కలిపారెందుకు ఇవేనా మీచదువులు అని అడగొచ్చు. మా చదువులే కాదు మా ఆచారాలు, వ్యవహారాలు అన్నీ ఇంకా ఇంకా వెనక్కి వెనక్కి తీసుకుపోయున్నాము అన్నప్పుడు మరి చేతిలో ఈ కొత్త సెల్లు ఎందుకు అని ప్రశ్నిస్తే అన్ని యాపులు, గ్రాఫిక్సు దీనిలోనే కదా ఉండేది, వాటిని ఉపయోగించి వెనక్కి ఎలా పోవాలో తెలుసుకుంటున్నాము అనే సమాధానం రావచ్చు.

సెల్ఫీలు రాక ముందు కెమెరాకు సమయం పెట్టి తీసుకునేవాళ్ల ఫొటోలు. కొన్ని సెకన్ల తరువాత అది క్లిక్కుమని కొట్టే లోపు ఫొటో తీస్తున్న మనిషి గ్రూపులో నిలబడాలి. మనిషి లేకుండానే రోబోలతో పనులు చేయిస్తూ, ఎ.ఐ. ఆధారంగా అంటే కృత్రిమ తెలివితో వాహనాలు నడపడం, వంట చేయడం, విద్యార్థులకు క్లాసులు చెప్పడం మొదలైనవన్నీ కూడా చేయిస్తున్న రోజులు. ఇలాంటివాటితో పోల్చితే సెల్ఫీ అంత పెద్దదేమీ కాదనిపిస్తుంది. ఓ నాయకుడు తన సెల్ఫీ తీసుకుంటుంటే అనుకోకుండా ప్రతిపక్ష నేత వెనుకనుండి వచ్చాడనుకుందాం. మర్యాద కోసమన్నా అతణ్ణి కూడా తీయాలి ఫొటోలో. లేకుంటే సభ్యత ఉండదు. ఒకానొక కాలంలో పెద్ద నాయకుడితో ఫొటో దిగుదామన్నా వీలులేని రోజుల్లో కనీసం సెల్ఫీ అన్నా దిగుంటే బాగుండేది అనుకునే రోజులు పోయి ఆయన నమస్కారం పెడుతున్నా పట్టించుకోకుండా ముందుకు పోయే రోజుల్లో ఉండే నాయకుణ్ణి ప్రజలు గమనిస్తుంటారు.

ఎన్నికల సెల్ఫీ తీసిన నాయకుడికి రాష్ట్రాల ఎన్నికలు, కేంద్రంలో ఎన్నికలు



రెండూ వస్తాయి దాంట్లో. రాష్ట్రాల ఎన్నికల సెల్ఫీలో కేంద్రం, కేంద్ర ఎన్నికల సెల్ఫీలో రాష్ట్రం కనిపిస్తాయి. అంటే రెండు ఎన్నికలు ఒకేసారి రావడం తనకిష్టమని నాయకుల ఆలోచనగా గుర్తుపెట్టుకోవాలి. ఈసారి ఎన్నికల్లో ఎవరితో కలవాలి, ఎవరితో కలవకూడదు ఏయే రాష్ట్రాల్లో ఎలా ఉండాలి అని ఆలోచిస్తూ ఉంటే ఓ ఐడియా వచ్చినట్టుగా ఆ రాష్ట్రంలో మన నాయ కులు దిగిన సెల్ఫీలు పంపండి చూస్తాం అంటే పంపారనుకుందాం. సినిమా నాయకుడేమో మిత్రుడు, మిత్రునికి మిత్రుడు మిత్రుడే.



శత్రువుకు శత్రువు శత్రువా మిత్రుడా అన్న అనుమానం వస్తుంది. తమాషా ఏమిటంటే శత్రువు లిద్దరూ ఒకరికొకరు శత్రువులే కాని తనకు మిత్రులు. సెల్ఫీల్లోనూ అదే తేలుతుంది. అందుకే వాటిని వదిలిపెట్టి ఇంకో మార్గం వెదుక్కోవాలి. ఈ సెల్ఫీల్లో మన ఎడమపక్క ఉన్నవాళ్ళు శత్రువులు కుడి పక్క ఉన్నవాళ్ళు మిత్రులు అని చెప్పేసి సహాయకుడు వేరే పనిమీద పోయాడనుకుందాం. అవి ఎడిట్ చేసిన సెల్ఫీలా లేదా తారుమారుగా చూపించే సెల్ఫీలా అని అనుమానం వస్తే ఇంకా ప్రమాదం.

హాయిగా కెమెరాలో నలుపు తెలుపు లేదా రంగుల రీల్ వేసుకొని ఫొటోలు తీసుకున్న కాలమే మేలు రీలు లేని, ప్రింటు తీసుకోని ఫొటోలు ఎక్కువైపోయి స్టోరేజి అంతా నిండిపోతుందని జనాలు బాధపడే కాలం. ఫొటోలు ఎక్కువవుతున్నాయి కాని మిత్రులు తక్కువవుతున్నారు అనే బాధ కనిపిస్తుంది. ఫొటోల్లోని మొహాల్లో ఉత్తుత్తి నవ్వే కాని నిజమైన నవ్వులు లేవు. కృత్రిమ మేధ అనే తెలివిని ఉపయోగించి ఏడుపు మొహం ఉన్నవాళ్ళ మొహాలను నవ్వే మొహాలుగా, నవ్వుతున్న మొహాలను ఏడ్చేవిగా కూడా చేయవచ్చు. మానవుని తెలివి రోబోల్లోకి పోయి వాటి తెలివి మానవుల్లోకి వస్తోంది.

ఇకపోతే ఇండియా అన్న పేరున్న పటం ముందు నిలబడి సెల్ఫీ తీసుకుంటే అది కాస్తా భారత్ అని కనిపించవచ్చు. అదేమిటి ఇండియా అన్నా భారత్ అన్నా మన దేశమే కదా అన్న అనుమానం రావచ్చు. కాని అటువంటి సందేహాలు మామూలువాళ్ళకు రాకూడదు. నాయకులకే రావాలి. సరే మనకి ఎవరో పెట్టిన పేరు, ప్రతిపక్షాల కూటమి ఇండియా కాబట్టి భారత్ అని చేశారనుకుందాం. బిల్లు పాస్ ఐపోయి పేరు భారత్ అని మారిపోయినాక ఆ ప్రతిపక్ష కూటమి తన ఇండియా అన్న పేరుని భారత్ అని మార్చుకుంటే పరిస్థితేంటి అధ్యక్షా...? అప్పుడు మళ్ళీ సమావేశాలు మళ్ళీ కొత్త బిల్లా...!!

రాగం మారింది...

నిన్న మొన్నటి వరకు గవర్నర్ హోదాలో సమాంతర ప్రభుత్వం నడుపుతున్నారంటూ విమర్శలు మూటగట్టుకున్న తమిళిసై సౌందరరాజన్ ఇప్పుడు సుస్వరాల సన్నాయి రాగం అందుకొని సర్కారును సమ్మోహితం చేస్తూ, ఆహా...ఓహో అంటూ నొక్కి'వణక్కం' అనేస్తున్నారు. ఇక ఆమెపై ఆ విమర్శలు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ నేతలు కూడా కొత్త పల్లవి అందుకొని, గవర్నర్‌ను వేనోళ్ల పొగిడేస్తున్నారు. గవర్నర్‌గిరీ పూర్తయ్యి నాలుగేండ్లయిన సందర్భంగా తమిళిసై 'కాఫీ టేబుల్' అంటూ ఓ పుస్తకాన్ని ఆవిష్కరించారు. సీఎం కేసీఆర్ నుంచి చాలా నేర్చుకున్నానంటూ 'తామంతా ఒకతానులో ముక్కలమే' అని స్పష్టత ఇచ్చేశారు. నిన్న మొన్నటి వరకు రాష్ట్రంలో ప్రజలకు... ముఖ్యంగా గిరిజనానికి వైద్యమందట్లేదని గుండెలు బాదుకున్న గవర్నర్... ఇప్పుడు మాత్రం రాష్ట్రంలో వైద్యారోగ్యం భేష్ అని కితాబిచ్చేశారు. అసలు ఈ సంధి కుదుర్చుకోవడం కోసమే పట్నం మహేందర్‌రెడ్డి మంత్రివర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం పెట్టుకున్నట్టున్నారు. ఎందుకంటే అక్కడి నుంచే గవర్నర్, సీఎం మధ్య సయోధ్య రాజకీయం చెట్టాపట్టాలేసుకుంది. నిన్నటిదాకా ఒకరిలో ఒకరికి కనిపించిన తప్పులన్నీ ఇప్పుడు మాఫ్ అయిపోయి, 'అంతా ఓకే' అని నల్లకళ్లద్దాల్లోంచి స్టేట్‌మెంట్లు ఇచ్చే స్థితికి బీజేపీ-బీఆర్ఎస్ ఫెవికాల్ బంధం ధృఢపడినట్టుంది... అంతేనంటారా సారూ... సారీ... మేడమ్!!

- ఎస్ఎస్ఆర్ శాస్త్రి

నాయాల్ది కత్తందుకో జానకీ...

'పార్టీలో క్రమశిక్షణ కట్టుతప్పితే తీవ్ర చర్యలుంటాయి. ఎంతటి వాళ్లయినా, అది పెద్దోడయినా, చిన్నోడయినా ఏ మాత్రం చూసేది లేదు. తీసి అవతల పారేస్తాం...' గులాబీ బాస్ కేసీఆర్ బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులనుద్దేశించి పలుమార్లు చెప్పిన మాటలివి. నిజమే మరి... అధినేత ఆదేశాలను పాటించే 60 లక్షల మంది సైన్యం, ఆయన మాటలను తూ.చా.తప్పకుండా పాటించే మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులు. సారు గీసిన గీతదాటని లక్ష్మణుల్లాంటి పరివారం, అనుయాయులు, మద్దతుదారులు. హైదరాబాద్‌లో ఒక్క జీవోను విడుదల చేయగానే రాష్ట్రవ్యాప్తంగా పోరగాళ్లకు తాగటానికి కూడా దొరక్కుండా పాలన్నింటినీ బిందెలకు బిందెలుగా పోసి ఫొటోలకు క్షీరాభిషేకం చేసే లక్షలాది మంది అభిమానగణం బీఆర్ఎస్ అధినేత సొంతం. అందుకే గత పదేండ్లుగా అటు పార్టీలో, ఇటు ప్రభుత్వంలో వచ్చే సమస్యలు, ఆటుపోట్లు, ఒడిదుడుకులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ ఢిల్లీ నుంచి గల్లీ దాకా ఎక్కడా అదరకుండా, బెదరకుండా ముందుకు సాగుతున్నారు కారు సారు. అలా దూకుడు మీదున్న 'కారు'కు ఈ మధ్య ఓ సీనియర్ నేత బ్రేకులేశారు. మొన్నటిదాకా ఎమ్మెల్సీగానే ఉన్న ఆయనకు కాకుండా 2018లో ఆయనపై గెలిచిన ఓ యువ ఎమ్మెల్యే (కాంగ్రెస్‌లో గెలిచి, ఆ తర్వాత కారెక్కారు)కే సీఎం సాబ్ ఈసారి కూడా టిక్కెట్‌ను కేటాయించారు. దాంతో తిరుగుబాటు జెండా ఎగరేసిన ఈ సీనియర్... 'నాయాల్ది కత్తందుకో జానకీ...' అంటూ రెబల్ స్టార్ కృష్ణంరాజు లెవల్లో ఆగ్రహోదగ్రుడయ్యారు. 'నాకు టిక్కెట్ ఇవ్వకుండా వేరే వారికి ఇస్తారా..? ఈ జిల్లాలో పార్టీ ఎలా గెలుస్తుందో చూస్తా..? నా తడాఖా చూపిస్తా...' అంటూ అధిష్టానికే సవాల్ విసిరారు. అంతే... క్షణాల్లో సీన్ మారిపోయింది. ఆ ఎమ్మెల్సీని మంత్రి పదవి వరించింది. రాజ్‌భవన్‌లో అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకారం పూర్తయింది. ఎంతైనా ఎన్నికల సమయం కదా..?

-బి.వి.యన్.పద్మరాజు

నేనొచ్చేశా...

శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో జోరువాన. రోడ్లన్నీ జలమయం. కిలోమీటర్ల పొడవునా ట్రాఫిక్ జాం. ఇలాంటి పరిస్థితుల్లో ఓ దగ్గర మాత్రం ఓ యాభై మంది యువతీ యువకులు డప్పు చప్పుళ్లు, మేళ తాళాలు, మిరుమిట్లు గొలిపే విద్యుత్ వెలుగులు, బాణాసంచా పేలుళ్ల మధ్య ఆనందోత్సాహాలతో నృత్యాలు చేస్తున్నారు. వారికి ముందు ఓ పది వాహనాలు, వెనుక మరో పది వాహనాలు. అదేదో పెద్దోళ్ల ఇంట్లో పెండ్లి లేదా మరేదైనా వేడుక అనుకున్నా. అలా ఆ రద్దీని తట్టుకుంటూ, తోసుకుంటూ కొంచెం ముందుకెళితేగానీ అసలు విషయం అర్థం కాలేదు. అక్కడి కోలాహలం ఏదో పెండ్లో, వేడుకకు సంబంధించింది కానే కాదు. మరో వారం రోజుల్లో ప్రారంభం కాబోయే వినాయక చవితి సందర్భంగా 'బొజ్జ గణపయ్య' నేనొచ్చేశానంటూ చేస్తున్న హడావుడి అదంతా. అద్భుతమైన రంగులతో ఉన్న గణేషుడి విగ్రహాన్ని ఓ భారీ వాహనంలో తరలిస్తున్నారు. అందుకే ఈ హంగామా. అయితే గతంలో హైదరాబాద్‌లో, మరేదైనా జిల్లాలోగానీ వినాయక చవితి వేడుకలు పూర్తయిన తర్వాత... నిమజ్జనం రోజున్నే ఇలా విగ్రహాలను తరలించే సంప్రదాయం ఉండేది. కానీ అందుకు భిన్నంగా ఈసారి కొత్త ఆనవాయితీకి తెరతీస్తూ పండుగ ప్రారంభానికి ముందే ప్రదర్శనగా తీసుకెళ్లటం కొంగొత్తగా అనిపించింది.

-కేఎన్ హరి

మంత్రి గారూ...హామీలు నెరవేర్చకపోతే

- ఈ నెల 15 నుంచి సమ్మెతోసహా ఆందోళనలు : గ్రామ పంచాయితీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ నిర్ణయం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పంచాయతీరాజ్ శాఖ గారు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ఈనెల 15 నుంచి సమ్మెతోసహా ఆందోళనలు నిర్వహించాలని గ్రామ పంచాయితీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ నిర్ణయించింది. ఆలోపు మంత్రి కలవాలని నిర్ణయించింది. కార్మికుల డిమాండ్లపై మంత్రి ఆదేశాలు ఇస్తే కార్మికులకు ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొంది. 'చేస్తాం...చూస్తాం' అని హామీ ఇస్తే అంగీకరించేది లేదని పేర్కొంది. ఈనెల 16 లోపు డిమాండ్లను పరిష్కారం చేస్తూ జీవోలను జారీ చేయకపోతే, అదే రోజు నుంచి ఆందోళన చేయాలని సమావేశం నిర్ణయించింది. శనివారం హైదరాబాద్‌లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో జేఏసీ చైర్మెన్ పాలడుగు భాస్కర్ అధ్యక్షతన గ్రామ పంచాయితీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీస్థాయి సమావేశం జరిగింది. సమావేశంలో జేఏసీ సలహాదారులు యండి. యూసఫ్, కె. సూర్యం (ఐఎఫ్‌టీయూ), కన్వీనర్లు, కో కన్వీనర్లు గ్యార పాండు, పాలడుగు సుధాకర్ (సీఐటీయూ), నర్సింహారెడ్డి, జయచంద్ర (ఏఐటీయూసీ), పి. అరుణ్ కుమార్, కుర్మయ్య (ఐఎఫ్‌టీయూ), పి. శివబాబు, యాదయ్య (ఐఎఫ్‌టీయూ), వెంకన్న (ఐఎఫ్‌టీయూ) తదితరులు పాల్గొన్నారు. అందుకు గ్రామ పంచాయతీ ఉద్యోగులంతా సన్నద్ధం కావాలని జేఏసీ పిలుపునిచ్చింది. జేఏసీ ప్రధాన కార్యదర్శిగా యండి. యూసఫ్ (ఏఐటీయూసీ)ను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

కార్యాచరణ ఇలా...

- ఈనెల 15, 16 తేదీల్లో మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ వద్ద ధర్నాలు
- 20, 21, 22, 23 తేదీల్లో డిమాండ్ బ్యాడ్జీలు ధరించి, ప్రజల నుంచి సంతకాల సేకరణ
- 21 మళ్ళీ సమ్మె నోటీసు ఇవ్వాలి.
- 22 నుంచి 24 వరకు జిల్లాల్లో డీపీఓ, కలెక్టర్లకు సమ్మెలోకి వెళ్తున్నట్టు వినతిపత్రాలు
- 25,26,27 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో మూడు రోజులు ధర్నాలు - సభలు
- అక్టోబర్ 1న 20 వేల మందితో చలో హైదరాబాద్
- అక్టోబరు 2 నుంచి మళ్లీ రాష్ట్రవ్యాప్త సమ్మె.

పేదరికాన్ని దాచిన మోడీ

(మొదటిపేజీ తరువాయి)

వాస్తవికతను మన అతిథుల కంటపడకుండా దాచిపెట్టాల్సిన అవసరం లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సదస్సుకు ముందుగా, కొన్ని మురికివాడలను గ్రీన్ షీట్‌లతో కప్పివుంచిన దృశ్యాన్ని, వీధి జంతువుల పట్ల క్రూరంగా వ్యవహరించిన తీరును కాంగ్రెస్ సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసింది. ఇదే విషయమై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ కూడా ప్రధానిపై ధ్వజమెత్తారు. సదస్సుకు ముందుగానే మురికివాడలను కూల్చడమో లేదా కప్పి వుంచడమో చేశారని, దీంతో వేలాదిమంది పేదలు నిర్వాసితులయ్యారని పేర్కొన్నారు. 'ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు' అన్న థీమ్‌తో జి-20 సదస్సు జరుగుతోందని, కానీ ప్రధాని మోడీకి 'ఒక వ్యక్తి, ఒక ప్రభుత్వం, ఒక బిజినెస్ గ్రూపు' పట్లే నమ్మకం వున్నట్లు కనిపిస్తోందని కాంగ్రెస్ విమర్శించింది. గౌతమ్ అదానీ గ్రూపు ఆర్థిక లావాదేవీలను కాంగ్రెస్ ప్రశ్నించింది. అవినీతి, మనీ లాండరింగ్ కార్యకలాపాలను అణచివేయాలం టూ మోడీ అంతర్జాతీయ సమాజానికి గతంలో ఇచ్చిన పిలుపులను ఈ సందర్భంగా కాంగ్రెస్ గుర్తు చేసింది.

మోడీ ఎదుట భారత్ కార్డు

(మొదటిపేజీ తరువాయి)

జొప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం సంకల్పించినట్లు దీంతో స్పష్టమైంది. ఈ దస్సులో 'భారత్' తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నది ప్రధాని నరేంద్ర మోడీ అని కూడా పేర్కొనడం మరో విశేషం. జి-20 అధికార పత్రాలన్నింటిలోనూ ప్రభుత్వం 'భారత్' అనే మాటనే ఉపయోగించడం సభ్యదేశాల్లోనూ చర్చనీయాంశమైంది.

'ప్రజాస్వామ్య ఆరోగ్యమే' కీలకాంశం

- వైట్‌హౌస్

న్యూఢిల్లీ : భారత్-అమెరికా సంబంధాల్లో అత్యంత ముఖ్యమైన అంశం 'ప్రజాస్వామ్య ఆరోగ్యం' అని వైట్‌హౌస్ సీనియర్ అధికారులు వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోడీతో అమెరికా అధ్యక్షులు బైడెన్ జరిపే ప్రతి సమావేశంలోనూ ఈ అంశాలు చర్చకు వస్తాయని అన్నారు. శుక్రవారం రాత్రి బైడెన్, మోడీ ద్వైపాక్షిక సమావేశం అనంతరం మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. కర్ణాటక రాష్ట్ర ఎన్నికల గురించి వారు ఆ సమావేశంలో ప్రస్తావించారు. తమ పాలనలో వున్న కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించగానే మోడీ ఆ పార్టీకి బహిరంగంగా శుభాకాంక్ష లు అందచేయడాన్ని గుర్తు చేస్తూ, ప్రజాస్వామ్యంలో ఇదొక సానుకూల సంకేతమని వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షులు బైడెన్ సదస్సుకు హాజరవుతున్నందుకు సంతోషించినా రష్యా, చైనా అధినేతలు పుతిన్, జిన్‌పింగ్ రాకపోవడంతో భారత్ తీవ్రంగా నిరాశ చెందిందని అధికారులు వ్యాఖ్యానించారు. జీ-20 సదస్సు ముగింపులో సంయుక్త డిక్లరేషన్ వెలువడే అవకాశాల గురించి మాట్లాడుతూ, ముఖ్యంగా ముసాయిదాలో వాతావరణ అంశాలపై కొంత పురోగతి వుందని చెప్పారు.

భారత్-అమెరికా-సౌదీ అరేబియా-యురోపియన్ యూనియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కారిడార్ గురించి మాట్లాడుతూ, జి-20 సదస్సుకు ఢిల్లీకి వచ్చిన పక్షాలతో ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. అమెరికా నావికాదళ ఆస్తులు, ఇతర విమానాలు, నౌకల నిర్వహణ, మరమ్మత్తులకు భారత్‌ను ఒక కేంద్రంగా ఉపయోగించుకోవడానికి ఇరు పక్షాలు కట్టుబడి వున్నాయని సమావేశం అనంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటన పేర్కొంది. భారత్‌లో విమానాల నిర్వహణ, మరమ్మత్తుల కేంద్రాల్లో అమెరికా పరిశ్రమలు మరింతగా పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన హామీలను నేతలు స్వాగతించారని పేర్కొంది. ఈ ప్రకటనను విమర్శిస్తూ సీనియర్ కాంగ్రెస్ నేత, ఎంపి మనీష్ తివారీ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

వ్యవసాయ పరిశోధనా కేంద్రాన్ని సందర్శించిన నేతల సతీమణులు

ఒకపక్క నేతలు చర్చల్లో మునిగితేలుతుండగా, వారి సతీమణులు భారత్ హరిత విప్లవానికి కేంద్ర స్థానమైన న్యూఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐఎఆర్ఐ) కేంపస్‌ను సందర్శించారు. భారతీయ వ్యవసాయ రంగం సాధించిన ప్రగతిని వీక్షించారు. పొలంలో చిరుధాన్యాల పంటలను, వాటితో పలు రకాల వంటలను వారు ఆస్వాదించారు. జీ-20 నేతల సతీమణుల ప్రతినిధి వర్గంలో బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ భార్య అక్షతా మూర్తి, ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బంగా భార్య రితూ బంగా వున్నారు. మిల్లెట్ల రంగోలితో వారికి బ్రహ్మాండంగా స్వాగతం పలికారు. 18 దేశాలకు చెందిన వివిధ రకాల చిరు ధాన్యాల ఎగ్జిబిషన్‌ను వారు వీక్షించారు.

సీపీయస్ రద్దు- ఓపీఎస్ అమలుపై నివేదిక

- ఆర్థికమంత్రి హరీశ్‌రావుకు అందజేత

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కొత్త పెన్షన్ విధానాన్ని (సీపీఎస్) రద్దుచేసి పాత పెన్షన్ పద్ధతి (ఓపీఎస్) అమలుపై పూర్తిస్థాయి నివేదికను ఆర్థికమంత్రి టీ హరీశ్‌రావుకు అందచేసినట్టు కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ తెలిపారు. రాష్ట్రంలో 1.72 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇదే డిమాండ్ చేస్తున్నారని వివరించారు. విషయాన్ని ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించాలని కోరామన్నారు. పాత పెన్షన్ అమలును ప్రారంభించిన రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్ ,ఝార్ఖండ్, పంజాబ్ రాష్ట్రాల అనుభవాలను కూడా ఈ నివేదికలో సమగ్రంగా పొందుపర్చామన్నారు. ఆర్థికమంత్రిని కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్‌గౌడ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు పాల్గొన్నారు.

కాళోజీ డాక్యుమెంటరీ అద్భుతం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రజాకవి కాళోజీ నారాయణరావుపై వరంగల్‌కు చెందిన దర్శకులు ప్రభాకర్ జైని నిర్మించిన డాక్యుమెంటరీ అద్భుతంగా ఉందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా శనివారంనాడాయన హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో ఈ చిత్రాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజీ ప్రజా జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శంమనీ, ఆయన ఆశయాలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని అన్నారు.

ప్రజా విముక్తి పోరాటానికి మత రంగు పులమాలనే కుట్ర

ఐలమ్మ పోరాట తెగువ స్ఫూర్తిదాయకం

- ఆ ఉద్యమంలో అజ్ఞాత వీరవనితలెందరో.. : ఐద్వా సీనియర్ నాయకులు పుణ్యవతి

తెగబడి, తిరగబడ్డ ఉద్యమం..



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతతత్వ సంఘ్‌పరివార్ శక్తులు మత రంగు పులుముతున్నారనీ, 'బాంచెను నీ కాల్మొక్తా అనే స్థాయి నుంచి దొర ఏందిరో..వాడి జులుమేందిరా'? అనగలిగే ధైర్యాన్నిచ్చిన ఆ మహత్తర పోరాటానికి వక్రభాష్యాలు చెప్పడం విడ్డూరంగా ఉందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జాతీయ కోశాధికారి ఎస్ పుణ్యవతి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని వీరనారి ఐలమ్మ భవన్(ఐద్వా కార్యాలయం)లో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ అరుణజ్యోతి, మల్లు లక్ష్మి, ఉపాధ్యక్షులు బి హైమావతి, కేఎన్ ఆశాలతతో కలిసి విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాచరికానికి వ్యతిరేకంగా తెగబడి, తిరగబ్డ పోరాటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని చెప్పారు. ఆ పోరాటంలో మహిళల పాత్ర విడదీయలేనిదన్నారు. చిట్యాల ఐలమ్మతో పాటు అజ్ఞాత వీర వనితలు ఎందరో ఉన్నారని చెప్పారు. చల్లపల్లి జమిందారుకు వ్యతిరేకంగా, మందస రైతాంగ పోరాటంలోనూ వియమ్మగున్నమ్మ లాంటి పోరాట యోధుల చరిత్ర నేటి తరానికి స్ఫూర్తినిస్తాయని తెలిపారు. భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన రైతాంగ సాయుధ పోరాటానికి ఆర్ఎస్ఎస్, బీజేపీ శక్తులు మత ప్రాతిపదికన జరిగిన పోరాటంగా చిత్రీకరించే కుయుక్తులకు పాల్పడుతు న్నారని విమర్శించారు. నాటి పోరాటంలో బీజేపీ, దాని పరివారం పాత్రం కించిత్తు కూడా లేదని తెలిపారు.

ఆ పోరాటంలో మఖ్దూం మొహియుద్దీన్, సయ్యద్ ఆలంఖుంద్‌మీర్, షోయబుల్లాఖాన్, ముర్తుజా హైదర్, సయ్యద్ ఇబ్రహీం,బందగి తదితరులు ఎందరో నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరు నడిపారని గుర్తు చేశారు."దొడ్డికొమరయ్య" వీర మరణం తర్వాత.. మల్లు స్వరాజ్యం కడివెండి గ్రామంలో తమ ఉపన్యాసాలు, ఉయ్యాల పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించారని చెప్పారు. కుల, మత భేదాలకు అతీతంగా వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం జరిగిన ఆ పోరాటంలో సబ్బండ కులాలు పాల్గొన్నాయని తెలిపారు. ఆ పోరాటంలో నాలుగు వేల మంది విప్లవ వీరుల ప్రాణాలు, 10వేల మంది నిర్బంధం, దారుణమైన చిత్రహింసలు, సామూహిక లైంగిక దాడులు, అయినా మొక్కవోని ధైర్యంతో సాగిన ఆ పోరాటాలను ముస్లింలకు వ్యతిరేకంగా హిందువులు జరిపిన పోరాటంగా చరిత్రకు వక్రభాష్యాలు చెబుతున్న మతతత్వ వాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఈ నేపథ్యంలోనే సెప్టెంబర్ 10న వీరనారి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించుకుంటు న్నామని తెలిపారు.

ఈ నెల 17నుంచి ఐదు రోజుల పాటు ఐద్వా జాతా..

'స్వేచ్ఛగా జీవించే హక్కు కోసం, మహిళల్లో చైతన్యం రగిలించే దిశగా ఈ నెల 17 నుంచి 22వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఐద్వా ఆధ్వర్యంలో జాతా నిర్వహించనున్నట్టు మల్లు లక్ష్మి తెలిపారు. రాష్ట్రంలో, దేశంలో మహిళలపై రోజురోజుకు లైంగిక దాడులు, హింస పెరుగుతున్నదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అశ్లీల వీడియోలు, మద్యం, మత్తు పదార్థాలు విచ్చలవిడిగా యువతకు చేరువవుతున్నాయని తెలిపారు. వీటిని అరికట్టాల్సిన పోలీసు యంత్రాంగం మాటలతో సరిపెట్టుకుంటుందని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలను ఎండగడతామన్నారు. ప్రతి జిల్లాలో మహిళా పారిశ్రామిక కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకానికి రాష్ట్రం రూ.5లక్షలు, కేంద్రం రూ.15లక్షలు ఇవ్వాలన్నారు. ఇంటి స్థలాలు లేని వారికి 125 గజాల స్థలాన్ని ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జి-20 కాదు 21

(మొదటిపేజీ తరువాయి)

శాశ్వత సభ్యత్వం పొందడంతో జి20లో 19 దేశాలు, రెండు యూనియన్లు సభ్యులుగా మారాయి. 1999లో జి-20 ఏర్పడిన తర్వాత మొట్టమొదటి విస్తరణ ఇదే. జి-20లో శాశ్వత సభ్యత్వ దేశాల్లో యురోపియన్ యూనియన్ తర్వాత 55 దేశాలతో రెండో అతిపెద్ద గ్రూపుగా ఆఫ్రికన్ యూనియన్ వుంది. భారత్ వ్యాప్తంగా 60కి పైగా నగరాల్లో 200కి పైగా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా భారత్‌లో ప్రజా జి-20గా మారిందని మోడీ వ్యాఖ్యానించారు.

న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు ఆమోదముద్ర

ఉక్రెయిన్ ఘర్షణపై ఉద్రిక్తతలు, భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో యుద్ధాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ రూపొందించిన న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు జి20 శిఖరాగ్ర సదస్సు తొలిరోజే ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు ప్రధాని మోడీ ప్రకటించారు. ఉక్రెయిన్ ఘర్షణను వివరిస్తూ జి-20 దేశాలకు భారత్ కొత్త ముసాయిదాను పంపిణీ చేసిన కొద్ది గంటల తర్వాత ఈ డిక్లరేషన్‌పై ఏకాభిప్రాయం నెలకొన్నట్లు, ఆ తర్వాత ఆమోద ముద్ర పొందినట్లు ప్రకటన వెలువడింది.

ఉక్రెయిన్ ఘర్షణపై ఉపయోగించిన పదజాలంపై నేతలంద రూ ఏకాభిప్రాయానికి రావడంతో ఆమోదం పొందింది. 'ప్రపంచంలోని భిన్న ప్రాంతాల్లో యుద్ధాల వల్ల ప్రజలు అనుభవించే తీవ్రమైన బాధ, ప్రతికూల ప్రభావాలపై ఆందోళన చెందుతున్నాం' అని డిక్లరేషన్ మొదటి వ్యాక్యంలోనే పేర్కొనడం విశేషం.

అయితే బాలి శిఖరాగ్ర సదస్సులో మాదిరి 'ఉక్రెయిన్‌పై రష్యా దాడి' వంటి పదజాలాన్ని ఇందులో ఉపయోగించకుండా మెతక పదజాలాన్ని వినియోగించినందునే రష్యా దీనిపై సంతకం చేసినట్లు పేర్కొంటున్నారు. అణ్వాయుధా ల గురించి కూడా ఇందులో ప్రస్తావించారు. అయితే ఏ దేశం పేరునూ నేరుగా ప్రస్తావించలేదు. 'ఐక్యరాజ్యసమితి నిబంధనలు అన్ని దేశాలూ అనుసరించాలి. ఇతర దేశాల సార్వభౌమాధికారం, రాజకీయ స్వతంత్రత, ప్రాదేశిక సమగ్రతలను గౌరవించాలి. ఇక్కడ ఎలాంటి బలప్రయోగాలకూ దిగకూడదు' అని డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. అయితే న్యూఢిల్లీ డిక్లరేషన్‌లో వినియోగించిన పదజాలం కరువుగానే ఉందని బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ పేర్కొన్నారు. ప్రధానంగా ఆహార ధరలపై యుద్ధం చూపుతున్న ప్రభావాన్ని ప్రస్తావించారని చెప్పారు. ఉక్రెయిన్ ఆహార ధాన్యాలు ప్రపంచ మార్కెట్లోకి వచ్చేందుకు 'బ్లాక్ సీ గ్రెయిన్ ఇన్షియేటివ్'ను పక్కాగా అమలు చేయాలని డిక్లరేషన్‌లో పిలుపునిచ్చినట్లు ఆయన తెలిపారు.

వాతావరణ మార్పులపై విభేదాలు

ఐక్యరాజ్యసమితి వాతావరణ మార్పుల సమావేశాల తరహా లో జి20 సదస్సుల్లో సాధారణంగా అభివృద్ధి చెందిన, వర్ధమాన దేశాల మధ్య విభేదాలు కనిపించవు. కానీ ఈ దఫా శిఖరాగ్ర సదస్సులో అందుకు భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. శిలాజ ఇంధనాల వినియోగాన్ని క్రమంగా తగ్గించుకోవడం, పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను పెంచడం, హరిత వాయు ఉద్గారాల కట్టడి వంటి అంశాలపై ఉమ్మడి డిక్లరేషన్‌లో విభేదాలు కనిపించాయి. జి20 దేశాలు ప్రపంచ హరిత వాయు ఉద్గారాల్లో 75 శాతానికి కారణం అన్న సంగతి తెలిసిందే. అయితే 2030 నాటికి పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచాలనే అభివృద్ధి చెందిన దేశాల వాదనకు రష్యా, చైనా, సౌదీ అరేబియా, భారత్ తీవ్ర అభ్యంతరాలు తెలియ జేశాయి. రెండు రోజుల్లో 15కి పైగా ద్వైపాక్షిక సమావేశాల్లో మోడీ పాల్గొంటున్నారు. శుక్రవారం అమెరికా అధ్యక్షులు బైడెన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.సదస్సుకు హాజరైన నేతల్లో జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్, ఫ్రాన్స్ అధ్యక్షులు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్, బ్రిటీష్ ప్రధాని రిషి సునాక్, టర్కీ అధ్యక్షుడు రెసెప్ తైయిప్ ఎర్డోగన్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడెయు, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, దక్షిణ కొరియా అధ్యక్షులు యూన్ సుక్ యోల్, బ్రెజిల్ అధ్యక్షులు లూయిస్ డసిల్వా వున్నారు.

చైనా అధ్యక్షులు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ సదస్సుకు హాజరుకాలేదు.

ఎన్ని అడ్డంకులొచ్చినా బహిరంగ సభ నిర్వహిస్తాం

- 17న తుక్కుగూడలో 10 లక్షల మందితో సభ : టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి



నవతెలంగాణ-మహేశ్వరం

సోనియాగాంధీ భిక్షతోనే కేసీఆర్‌కు సీఎం పదవి దక్కిందని.. 17వ తేదీన ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా బహిరంగ సభ నిర్వహించి తీరుతామని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. ఈనెల 16, 17వ తేదీల్లో సీడబ్ల్యూసీ సమావేశం ఉంటుందని తెలిపారు. తుక్కుగూడ బహిరంగ సభ నుంచే దేశ రాజకీయాలను ప్రభావితం చేసే చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటామన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ పరిధి ఫ్యాబ్‌సిటీ దగ్గర ఈనెల 17న కాంగ్రెస్ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం సభ ఏర్పాట్లను రేవంత్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 17న నిర్వహించే బహిరంగ సభ కోసం ముందుగా సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్‌లో అనుమతి తీసుకున్నట్టు తెలిపారు. కానీ బీజేపీ కుట్ర వల్ల కేంద్ర ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహిస్తుందనే సాకుతో అక్కడ సభకు అనుమతి ఇవ్వలేమని అధికారులు చెప్పారన్నారు. అనంతరం గచ్చిబౌలిలో బహిరంగ సభ కోసం అడిగితే రాష్ట్ర ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వలేదన్నారు. చివరగా తుక్కుగూడలో బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో బహిరంగ సభ కోసం పర్మిషన్ అడిగామని.. ఇక్కడా అనుమతి ఇవ్వలేదని.. చివరకు ఫ్యాబ్ సిటీ సమీపంలో రైతులు ముందుకొచ్చి తమ స్థలంలో బహిరంగ సభ ఏర్పాటు చేసుకోవచ్చని ఇచ్చారన్నారు.

రైతులు స్థలం ఇవ్వడంతో ఇక్కడ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఎన్ని కుట్రలు చేసినా ఖమ్మం సభ కన్నా పెద్దఎత్తున పది లక్షల మందితో తుక్కుగూడ సభను విజయవంతం చేస్తామన్నారు. బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒకటేనని, కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్‌కు కాంగ్రెస్ పార్టీని చూస్తే వణుకు మొదలైందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో కూటమి ఏర్పాటు చేసిన తరుణంలో మోడీకి భయం పట్టుకుని దేశం పేరునే మారుస్తూ భారత్‌గా పెట్టాలని చూస్తున్నారని అన్నారు. కానీ గత సంవత్సరం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర పేరులో భారత్ ఉందని, మరి ఇప్పుడు ఏం చేస్తారని ప్రశ్నించారు. మోడీ ఎన్ని కుట్రలు చేసినా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధించడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 59,840	▼	160
22 క్యారెట్లు	- 54,850	▼	150
కిలో వెండి	- 77,000	▼	500



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 136
రిటైల్ (లైవ్)	రూ. 158
స్కిన్‌తో	రూ. 229
స్కిన్‌లెస్	రూ. 261

బహుజన చైతన్యానికి ఐలమ్మ ప్రతీక

- సీఎం కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ బహుజన చైతన్యానికీ, మహిళా శక్తికి చిట్యాల ఐలమ్మ ప్రతీక అని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తెలిపారు. ఐలమ్మ 38వ వర్ధంతి (సెప్టెంబర్ 10) సందర్భంగా సాయుధ తెలంగాణ పోరాట కాలంలో వారు కనబరిచిన ధైర్య సాహసాలను సీఎం స్మరించుకున్నారు. వివక్షను ఎదురిస్తూ సాగిన నాటి పోరాట స్ఫూర్తి, తెలంగాణ సాధన ఉద్యమంలో ఇమిడి వున్నదని తెలిపారు. ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ , తెలంగాణ పోరాట యోధులను సమున్నత రీతిలో స్మరించుకుంటున్నదని తెలిపారు. సబ్బండ కులాలు, మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశానికి ఆదర్శవంతంగా నిలిచాయని సిఎం తెలిపారు.

తెలంగాణ కీర్తి పతాక కాళోజీ :మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-కల్చరల్

కర్ణాటకలో పుట్టి తెలంగాణ గడ్డపై ఎదిగిన కాళోజీ నారాయణరావు ఈ నేలను అత్యంత అభిమానించారని.. తెలంగాణ కీర్తి పతాక కాళోజీ అని సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పొరుగువాడు తెలంగాణకు ద్రోహం చేస్తే పొలిమేర దాకా కొడతామని, మనవాడే ద్రోహం చేస్తే ఇక్కడే పాతర వేస్తామన్న గొప్ప మహామనిషి కాళోజీ అని కొనియాడారు. హైదరాబాద్ రవీంద్రభారతి ప్రధాన వేదికపై భాషా సాంస్కృతిక శాఖ నిర్వహణలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు 109వ జయంతిని అధికారికంగా నిర్వహించారు. ఆయన పేరిట ఏర్పాటు చేసిన పురస్కారాన్ని ఉద్యమ కవి జయరాజ్‌కు అందజేశారు.


రూ.లక్ష వేయి నూట పదహారుతో పాటు జ్ఞాపికను మంత్రి బహూకరించి సన్మానించారు. ఈ నేలపై పుట్టిన ఎందరో కవులు, కళాకారులకు రాష్ట్రం ఏర్పడక ముందు గుర్తింపు రాలేదన్నారు. జయరాజ్ ఉద్యమ గీతాలే కాకుండా ప్రకృతి ఆరాధకుడు అని, నేల, వానపై ఆయన రాసిన పాటలు మనస్సుకు హత్తుకుంటాయనని తెలిపారు. ఆత్మ గౌరవంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కన్నీళ్లు, పేదల బాధలు లేకుండా ముందుకు సాగిపోతోందన్నారు. జయరాజ్ వంటి కవులు రాష్ట్ర ప్రగతిపై కవితలు రాసి ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఎందరో పుట్టి గిట్టి పోతారు కానీ సమాజానికి హితం చేసిన వారు చరిత్రలో నిలిచి పోతారన్నారు. అలాంటి మహా మనిషి కాళోజీ అని కొనియాడారు.

తెలంగాణ గడ్డపై ఆయన ప్రతి ఉద్యమంలో భాగస్వామి అయ్యారని, నాటి మహనీయులు గ్రంథాలయ ఉద్యమ నాయకులు మాడపాటి హనుమంతరావు, తెలంగాణ నేతలు సురవరం ప్రతాపరెడ్డి, పివి.నర్సింహారావు వంటి వారితో కాళోజీ కలిసి పని చేశారని గుర్తు చేశారు. ఆయన కృషికి సాహిత్య సేవకు గుర్తింపుగా పద్మభూషణ్‌తో కేంద్రం సత్కరించిందన్నారు. వరంగల్ వైద్య కళాశాలకు కాళోజీ పేరు పెట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన పట్ల గౌరవం చూపారని చెప్పారు. వరంగల్‌లో కాళోజీ పేరిట విజ్ఞాన కేంద్రం త్వరలో ప్రారంభం కానున్నట్టు తెలిపారు. సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేయగా సాంస్కృతిక సారథి బృందం పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. వేదికపై శాసనమండలి ఉపాధ్యక్షులు బండ ప్రకాష్, ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణ, సాహిత్య అకాడెమీ చైర్మెన్ జూలూరి గౌరీశంకర్, సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ దీపిక రెడ్డి, గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ ఆయాచితం శ్రీధర్, అధికార భాషా సంఘం చైర్‌పర్సన్ మంత్రి శ్రీదేవి, ఎమ్మెల్సీ దేశతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

హిందూత్వ భావజాలాన్ని జొప్పించేందుకే ఎన్ఈపీ

నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలి

- విద్యా రంగానికి కేంద్ర బడ్జెట్‌లో అరకొర నిధులు : ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు వీపీ సాను
- ప్రారంభమైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు
- సంఘం జెండావిష్కరణ ,అమరులకు జోహార్లు



మోడీ జమానాలో విద్య కాషాయికరణ, కార్పొరేటీకరణ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

హిందూత్వ భావజాలాన్ని పిల్లల మెదల్లో జొప్పించేందుకే నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొస్తున్నారని, కుట్రపూరితమైన ఎన్ఈపీని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు వీపీ సాను డిమాండ్ చేశారు. సంగారెడ్డి పట్టణంలోని సెయింట్ ఆంథోని డిగ్రీ కళాశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను ఆయన శనివారం ప్రారంభించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి అధ్యతన జరిగిన ప్రారంభ సభలో సాను మాట్లాడుతూ.. విద్యను వ్యాపారీకరణ, కాషాయీకరణ, కార్పొరేటీకరణ చేసేందుకే మోడీ నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొస్తున్నారని విమర్శించారు. విద్యారంగంలో హిందూత్వ భావజాలాన్ని జొప్పించే జ్యోతిష్యం, వాస్తు పేరిట పాఠ్యాంశాలను తీసుకొస్తున్నారని విమర్శించారు. బడా బహుళజాతి కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసేందుకు ఈ విద్యా విధానం ఉపయోగపడుతుందన్నారు. మోడీ పాలనలో కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించడం లేదన్నారు. అవసరాలకు సరిపడా బడ్జెట్ కేటాయించకుండా ఎన్ఈపీని ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు.

రిజర్వేషన్లు పొందుతున్న సామాజిక తరగతులపై, స్వయం ప్రతిపత్తి గల సంస్థలపై, పరిశోధక విద్యార్థుల ఫెలోషిప్‌పై ఎన్ఈపీ రూపంలో పరోక్ష దాడి జరుగుతోందన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారీ వరకు మతం పేరిట విద్వేషాల్ని రెచ్చగొట్టి రాజకీయంగా అధికారాన్ని పదిలం చేసుకుంటున్న బీజేపీ విధానాల పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. మణిపూర్‌లో అల్లర్లకు బీజేపీ ఆజ్యం పోయడం వల్లే అమానవీయ సంఘటనలు జరిగాయన్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక, ఒకే చట్టం పేరిట భారత దేశ భిన్నత్వాన్ని ధ్వంసం చేసేందుకు బీజేపీ పూనుకుంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ మరింత సమరశీలంగా పోరాడేందుకు తెలంగాణ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు దోహదపడతాయని ఆకాంక్షించారు.

తీవ్ర సంక్షోభంలో విద్యారంగం
టి.నాగరాజు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి

రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా ప్రభుత్వ విద్యారంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు అన్నారు. ప్రభుత్వం పాఠశాల, ఉన్నత విద్యను గాలికి వదిలేసిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అవసరమైన నిధులు కేటాయించడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను మన ఊరు-మన బడి కింద చేపట్టిన పనులు నత్తనడకన సాగుతున్నాయని చెప్పారు. కేజీబీవీలో మౌలిక సదుపాయాల్లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అద్దె భవనాల్లో సంక్షేమ హాస్టల్స్ నడపడంతో కనీసం స్నానాలు చేసేందుకు కూడా నీటి వసతి లేని దుస్థితి ఉందన్నారు.ఈ సమావేశాల్లో ఆహ్వాన సంఘం చైర్మెన్ విజయసాయిరెడ్డి, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు గొల్లపల్లి జయరాజు, అతిమేల మాణిక్యం, కె.రాజయ్య, సాయిలు, ఆర్‌కె, అనిల్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి, ఆఫీస్ బేరర్స్ శంకర్, సంతోష్, రజినీకాంత్, దాసరి ప్రశాంత్, అనిల్, అశోక్‌రెడ్డి, పూజ, మిశ్రీన్ సుల్తాన్, రాష్ట్ర నాయకులు పూజ, శంకర్, అరవింద్, సంతోష్, రమ్య, సాక్షి, నల్లవల్లి రమేష్, ఎర్రోళ్ల మహేష్, సతీష్ పాల్గొన్నారు.

సంఘం జెండావిష్కరణ.. అమరులకు జోహార్లు

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాల ప్రారంభం సందర్భంగా సంఘం జెండాను రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి ఎగురవేశారు.స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాల కోసం అంకితమై పనిచేసి ఉద్యమంలో అశువులుబాసిన అమరులను స్మరిస్తూ స్థూపానికి జోహార్లు అర్పించారు. సంఘం జాతీయ అధ్యక్షులు వీపీ సాను, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు, ఆఫీస్ బేరర్స్, రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన ప్రతినిధులు జోహార్లు అర్పించారు. ఓ అమరులారా..! త్యాగధనులారా..!! అంటూ పీఎన్ఎం కళాకారులు గీతాలాపన చేశారు.

వరుణుడు ఆడనిస్తాడా?

భారత్, పాకిస్థాన్ సమరం. అదే జోరు, అంతకుమించిన ఉత్సాహం. భారీ అంచనాలు, భావోద్వేగాలతో పాటు వరుణుడు సైతం దాయాదుల ఢీకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాడు!. కొలంబోలో నేడు భారత్, పాకిస్థాన్ సూపర్ 4 సమరానికి సై అంటుండగా.. మ్యాచ్‌కు తీవ్ర వర్షం సూచనలు ఉన్నాయి. పొరుగు దేశాల పోటీ చూసేందుకు ప్రపంచ క్రికెట్ ప్రియులు ఆసక్తిగా ఎదురు చూస్తుండగా.. ఆశలపై నీళ్లు చల్లేందుకు వరుణుడూ ఎదురు చూస్తున్నాడా?! భారత్, పాకిస్థాన్ ఆసియా కప్ సూపర్ 4 పోరు నేడు.



- నేడు భారత్, పాకిస్థాన్ సూపర్ 4 పోరు
- విజయంపై టీమ్ ఇండియా గురి

మధ్యాహ్నం 3 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

నవతెలంగాణ-కొలంబో

ప్రపంచ క్రికెట్ దాయాదులు భారత్, పాకిస్థాన్. ఈ రెండు జట్లు బరిలో నిలిస్తే.. ఉత్కంఠ, నాటకీయత, భావోద్వేగాలు ఆకాశాన్ని అంటుతాయి. ఆసియా కప్ సూపర్ 4 దశ అందుకు మినహాయింపు కాదు. గ్రూప్ దశలో వరుణుడి రంగప్రవేశంతో అసంపూర్తిగా ముగిసిన మ్యాచ్ ఇరు జట్లను నిరాశకు గురి చేసినా.. నేడు సూపర్ సమరంతో ఆ లోటు భర్తీ చేసేందుకు రోహిత్, బాబర్ సేనలు రంగం సిద్ధం చేసుకున్నాయి. 90 శాతం వర్షం సూచనలు ఉండటంతో భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కు రిజర్వ్ డే సైతం కేటాయించారు. దీంతో వరుణుడు అడ్డుతగిలినా.. సోమవారం మ్యాచ్ మళ్లీ మొదలు కానుంది.

రాహుల్‌కు చోటుందా?!

గ్రూప్ దశ మ్యాచులకు దూరమైన వికెట్ కీపర్ బ్యాటర్ కెఎల్ రాహుల్.. నేడు పాక్‌తో పోరుకు అందుబాటులో ఉన్నాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో అద్భుత ఇన్నింగ్స్ ఆడిన ఇషాన్ కిషన్‌ను పక్కనపెట్టి రాహుల్‌కు తుది జట్టులో చోటు దక్కుతుందా లేదా అనేది సస్పెన్స్‌గా మారింది. ఇదే సమయంలో పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రా సైతం తిరిగి జట్టుతో చేరాడు. దీంతో బుమ్రా కోసం పేస్ విభాగంలో ఎవరు తమ స్థానం త్యాగం చేస్తారనే ఆసక్తి సైతం నెలకొంది. మహ్మద్ షమి బెంచ్‌కు పరిమితం అవుతాడా, లేదంటే మరో పేసర్‌ను తప్పిస్తారో చూడాలి. బ్యాటింగ్ లైనప్‌లో రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి సహా శ్రేయస్ అయ్యర్‌లు పాకిస్థాన్ పేసర్లకు దాసోహం అయ్యారు. నేడు సూపర్ 4 మ్యాచ్‌లో భారత టాప్-4 బ్యాటర్లు ప్రతీకార ఇన్నింగ్స్‌లు ఆడాలని ఎదురు చూస్తున్నారు. పాక్‌తో మ్యాచ్‌లో జట్టులో నిలిచినా.. బుమ్రాకు బౌలింగ్ చేసే అవకాశం రాలేదు. దీంతో జులై తర్వాత తొలిసారి బుమ్రా వన్డేలో బౌలింగ్ చేయనున్నాడు. స్పిన్నర్లు రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్‌లు పాక్‌పై మాయజాలం చేస్తారేమో చూడాలి.



పాక్‌కు పేసర్లే అండ

పాకిస్థాన్‌కు ఆ జట్టు పేసర్లే గొప్ప బలం. లెఫ్టార్మ్ పేసర్లను ఎదుర్కొవటంలో భారత బ్యాటర్ల బలహీనత అందరికీ తెలిసిందే. నాణ్యమైన పేసర్లతో కూడిన పాకిస్థాన్.. ఆ బలహీనతను ప్రతిసారీ సొమ్ముచేసుకుంటుంది. షహీన్ షా అఫ్రిది, హరీశ్ రవూఫ్, నసీం షాలు మంచి ఫామ్‌లో ఉన్నారు. సీమ్‌తో షహీన్ షా, స్పీడ్‌తో రవూఫ్ మెరుస్తుండగా.. ఈ రెండింట మేళవింపుతో నసీం షా జోరు చూపిస్తున్నాడు. నేటి మ్యాచ్‌లోనూ పాకిస్థాన్‌కు ఈ ముగ్గురు పేసర్లే కీలకం కానున్నారు. కొత్త బంతితో పవర్‌ప్లేలో, డెత్ ఓవర్లలోనే షహీన్ షా పెద్దగా ప్రభావం చూపించటం లేదు. దీంతో కొత్త బంతితో షహీన్ షాను నిలువరిస్తే.. మిడిల్ ఓవర్లలో బ్యాటర్లు పరుగుల వేటపై దృష్టి సారించవచ్చు. అందుకే ఆరంభంలోనే భారత్‌ను దెబ్బతీయాలనే వ్యూహంతో పాకిస్థాన్ కనిపిస్తుంది. కెప్టెన్ బాబర్ ఆజామ్, మహ్మద్ రిజ్వాన్ సహా ఇమామ్ ఉల్ హక్ ఫామ్‌లో ఉన్నారు. ఓపెనర్ ఫకర్ జమాన్ సైతం ఫామ్‌లోకి వస్తే పాకిస్థాన్ బ్యాటింగ్ లైనప్ సైతం బలోపేతం కానుంది.

వర్షార్పణమేనా?! :

2019 వరల్డ్‌కప్ తర్వాత తొలిసారి భారత్, పాకిస్థాన్‌లు ఓ వన్డేలో తలపడటం ఈ ఆసియాకప్‌లోనే. కానీ గ్రూప్ దశ మ్యాచ్‌లో దాయాదుల సమరం అసంపూర్తిగా ముగిసింది. ఎడతెగని వర్షంతో మ్యాచ్‌లో ఫలితం తేలలేదు. దీంతో అభిమానులు, ప్రసారదారు తీవ్ర నిరాశకు గురయ్యారు. మరోమారు దాయాదులు ధనాధన్‌కు సిద్ధమవుతుండగా.. వరుణుడు అడ్డుగా నిలుస్తున్నాడు. నేడు కొలంబోలో 90 శాతం వర్షం కురిసే అవకాశం ఉంది. మధ్యాహ్నం 3 గంటలకు మ్యాచ్ ఆరంభం కానుండగా.. ఆ సమయానికి జోరు వాన కురిసే ప్రమాదం ఉంది. వర్షం ముప్పుతోనే భారత్, పాక్ సూపర్ 4 సమరానికి ఆసియా క్రికెట్ కౌన్సిల్ ప్రత్యేకంగా రిజర్వ్ డే కేటాయించింది. అయితే, ఆదివారంతో పాటు సోమవారం సైతం ఇక్కడ అంతే తీవ్ర వర్షం సూచనలు ఉన్నాయి. సోమవారం సైతం 80-90 శాతం వర్షం కురువనుందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో రిజర్వ్ డే లభించినా.. భారత్,పాకిస్థాన్ సూపర్ 4 సమరం జరిగేనా? అనే అనుమానాలు అప్పుడే మొదలయ్యాయి!.

తుది జట్లు (అంచనా)

భారత్ : శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ (కెప్టెన్), విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, శార్దుల్ ఠాకూర్, కుల్దీప్ యాదవ్, జశ్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్.

పాకిస్థాన్ : ఫకర్ జమాన్, ఇమామ్ ఉల్ హక్, బాబర్ ఆజామ్ (కెప్టెన్), మహ్మద్ రిజ్వాన్ (వికెట్ కీపర్), ఆగా సల్మాన్, ఇఫ్తీకార్ అహ్మద్, షాదాబ్ ఖాన్, మహ్మద్ నవాజ్, షహీన్ షా అఫ్రిది, నసీం షా, హరీశ్ రవూఫ్.



చెస్‌లో మన ముద్ర పడాలి!

- శాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్
- డక్కన్ క్లబ్ ఎలైట్ చెస్ పోటీలు షురూ

హైదరాబాద్ : ప్రపంచ చెస్‌లో అతి త్వరలోనే భారత్ ఆధిపత్యం చెలాయించేందుకు రంగం సిద్ధమైంది. ప్రపంచ చెస్‌ను టీమ్ ఇండియా శాసించే తరుణంలో.. తెలంగాణ ముద్ర ప్రస్ఫుటంగా ఉండేలా ముందుకు సాగాలని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. హైదరాబాద్‌లోని డక్కన్ క్లబ్ ఎలైట్ చెస్ పోటీలను రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ యాదవ్‌తో కలిసి ప్రారంభించిన ఆంజనేయ గౌడ్.. తెలంగాణ రాష్ట్రానికి చెందిన టాప్ చెస్ మాస్టర్లు ఒక వేదికపై పోటీపడటంతో ఉత్తమ ప్రదర్శనకు ఆస్కారం ఏర్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. క్రీడాకారులకు ప్రోత్సాహం అందించేందుకు డక్కన్ క్లబ్ ఎప్పుడూ ముందుంటుందని డీజీపీ అంజనీకుమార్ యాదవ్ అన్నారు. రెండు రోజుల ఎలైట్ చెస్ పోటీల ఆరంభం సందర్భంగా శాట్స్ చైర్మెన్, డీజీపీ చెస్ ఆడుతూ క్రీడాకారులను ఉత్తేజపరిచారు.



కరాటే పోటీలు ఆరంభం

హైదరాబాద్ : తెలంగాణలో క్రీడా రంగం నవ్య పథంలో పయనిస్తుందని శాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జాతీయ కరాటే, కుంగ్‌ఫూ చాంపియన్‌షిప్స్‌ను ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. 'స్వరాష్ట్రంలో క్రీడా రంగంలో విప్లవాత్మక మార్పులు జరిగాయి. మౌళిక వసతులు, ఆధునాతన సదుపాయాల కల్పనతో గ్రామీణ ప్రాంతాల నుంచి చాంపియన్లు తయారయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం బాట వేసింది. తెలంగాణలో క్రీడా రంగం నవ్య పథంలో పయనిస్తుందని' ఆంజనేయ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో సినీ హీరో సుమన్, టోర్నీ నిర్వాహకులు కరాటే రాజు తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్స్ గేమ్స్ అధ్యక్షురాలిగా సంగీత



హైదరాబాద్ : మాస్టర్స్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ తెలంగాణ నూతన అధ్యక్షురాలుగా ఎం. సంగీత ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని ఒలింపిక్ భవన్‌లో శనివారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా సంగీత ఎన్నిక కాగా.. కార్యదర్శిగా సంతోశ్ కుమార్ ఎన్నికయ్యారు. మాస్టర్స్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ తెలంగాణ నూతన ఆఫీస్ బేరర్లను తెలంగాణ ఒలింపిక్ సంఘం కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్ అభినందించారు.

నవచిత్రం



'చంద్రముఖి 2'లో ఒక దృశ్యం

ఈనెల 28న రిలీజ్‌కి రెడీ

రాఘవ లారెన్స్ హీరోగా, బాలీవుడ్ నటి కంగనా రనౌత్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'చంద్రముఖి 2'. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తోన్న ఈ చిత్రాన్ని సీనియర్ డైరెక్టర్ పి.వాసు తెరకెక్కిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతోన్న ఈ చిత్రం తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా మూవీగా ఈనెల 28న విడుదలవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని రాధాకృష్ణ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ ఉప్పుటూరి, వెంకట రత్నం శాఖమూరి రిలీజ్ చేస్తున్నారు.

ఈ సినిమాను ముందుగా ఈనెల 15న రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటన చేశారు. అయితే కొన్ని సాంకేతిక కారణాలతో సినిమాను ఈనెల 15న విడుదల చేయటం లేదని, ఈనెల 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ తెలియజేస్తూ ఓ వీడియోను విడుదల చేశారు. రీసెంట్‌గా రిలీజైన ట్రైలర్ సినిమాపై ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్‌ను నెక్స్ట్ రేంజ్‌కి తీసుకెళ్లింది. 17 సంవత్సరాల క్రితం లక లక అంటూ చంద్రముఖి తాను బందీగా ఉంటున్న గది తలుపులు తెరుచుకుని వేట్టయ రాజాపై పగ తీర్చుకోవటానికి ప్రయత్నించి విఫలమైంది. ఇన్నేళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు తన పగ తీర్చుకోవటానికి చంద్రముఖి మరోసారి రెడీ అయ్యింది.


విశ్వక్ సేన్ ముఖ్య అతిథిగా ప్రీ రిలీజ్

అభయ్ నవీన్ హీరోగా నటిస్తూ, దర్శకత్వం వహించిన సినిమా 'రామన్న యూత్'. ఎంటర్‌టైనింగ్ పొలిటికల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఫైర్ ఫ్లై ఆర్ట్స్ సంస్థ నిర్మించింది. ఈ సినిమా ఈ నెల 15న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో ఈ నెల 11న సోమవారం ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించబోతున్నారు. ఈ వేడుకకు యువ కథానాయకుడు విశ్వక్ సేన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

ఈ సినిమా నుంచి రీసెంట్‌గా హీరో సిద్ధార్థ్ చేతుల మీదుగా రిలీజ్ చేసిన ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. 'బలగం' వంటి సహజమైన మన నేటివ్ కథలు ఆదరణ పొందుతున్న నేపథ్యంలో విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో సాగే పొలిటికల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమా కూడా ఆకట్టుకుంటుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి. ఈ చిత్రానికి ఎడిటర్ : రూపక్ రొనాల్డ్ సన్, అభయ్ నవీన్, సంగీతం : కమ్రాన్, సినిమాటోగ్రఫీ : ఫహద్ అబ్దుల్ మజీద్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : శివ ఎంఎస్ కే.



విశ్వక్ సేన్



రాహుల్ విజయ్

సందడికి శ్రీకాకుళం ఫోక్ సాంగ్

జీఏ2 పిక్చర్స్ బ్యానర్ ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రం 'కోట బొమ్మాళి పిఎస్'. మలయాళ సూపర్ హిట్ చిత్రం 'నాయాట్టు'కి ఇది రీమేక్. ఈ సినిమాకి బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మాతలు. శ్రీకాంత్ మేక ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో వరలక్ష్మి శరత్‌కుమార్ ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర మోషన్ పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. లేటెస్ట్‌గా ఈ చిత్ర మ్యూజిక్ ప్రమోషన్లను మేకర్స్ ప్రారంభించారు. ఇందులో భాగంగా ఈనెల 11న మాస్సీ శ్రీకాకుళం ఫోక్లోర్ ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేస్తున్నట్టు శుక్రవారం చిత్ర బృందం ప్రకటించింది. ఇంట్రెస్టింగ్ పోస్టర్‌తో ఈ అప్డేట్ అందించారు. పూర్తిస్థాయి ఫోక్ సాంగ్‌తో రానున్న ఈ పాట ప్రేక్షకుల్ని అలరిస్తుందని దర్శక, న్మాతలు చెప్పారు. 'జోహార్, అర్జున ఫాల్గుణ' వంటి చిత్రాలతో దర్శకుడిగా మంచి గుర్తింపు పొందిన తేజ మార్ని ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి సహ నిర్మాతలు: భాను ప్రతాప, రియాజ్ చౌదరి, డిఓపీ: జగదీష్ చీకాటి, డైలాగ్స్: నాగేంద్ర కాశి, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్,

ఆర్ట్ డైరెక్టర్: గాంధీ నడికుడికర్, సంగీత దర్శకుడు: రంజిన్ రాజ్, మిధున్ ముకుందన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అజయ్ గద్దె.

దళితులకు 300యూనిట్ల ఉచిత విద్యుత్‌కోసం ఉద్యమం

అక్టోబర్ 2నుంచి కేవీపీఎస్ ఆవిర్భావ వారోత్సవాలు : కేవీపీఎస్



మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దళితులకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం రాబోయే కాలంలో పోరాటాలు నిర్వహించనున్నట్టు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్‌వెస్లీ, టి స్కైలాబ్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ సంఘం రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో పలు అంశాలపై చర్చించినట్టు పేర్కొన్నారు. 10ఏండ్లలో బీజేపీ అనుసరించిన మనువాద విధానాల ఫలితంగా దళితుల్లో అభద్రత పెరిగిందని విమర్శించారు. దళితులపై 300రేట్లు దాడులు పెరిగాయని పేర్కొన్నారు. ఢిల్లీ కేరళ తమిళనాడు రాష్ట్రాల తరహాలోనే మన రాష్ట్రంలో దళిత, గిరిజనులకు 300యూనిట్ల ఉచిత విద్యుత్ కొరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 342 జివో ప్రకారం దళిత గిరిజనులకు 101 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో లబ్ధిదారులు ఉచిత విద్యుత్ పొందలేక పోతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 300 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివారం నుంచే గ్రామాల్లో సర్వేలు,సెప్టెంబర్ 20నుంచి 25మధ్య మండల విద్యుత్ ఆఫీసుల వద్ద ధర్నాలు 28,29న జిల్లా విద్యుత్ ఆఫీసుల వద్ద ధర్నాలు చేపట్టనున్నట్టు తెలిపారు. కేవీపీఎస్ ఏర్పడి25ఏండ్లు నిండుతున్న సందర్భంగా అక్టోబర్ 2నుంచి9వరకు ఆవిర్భావ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం కురుమయ్య, పాలడుగు నాగార్జున పల్లెర్ల లలిత, ఉపాధ్యక్షుడు నందిపాటి మనోహర్, డి రాధాకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు తిప్పారపు సురేష్, కోట గోపి, ప్రకాష్ కారత్, డి రాం మూర్తి, రవికుమార్, దుర్గం దినకర్, వివిధ జిల్లాల కార్యదర్శులు పాల్గొన్నారు.

సాంకేతికత సమాజానికి ఉపయోగపడాలి

- బాసర ఆర్ జీకేయూటీ స్నాతకోత్సవంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, కేంద్ర ఉన్నత విద్యాశాఖ మాజీ కార్యదర్శి ఆర్.సుబ్రహ్మణ్యం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సాంకేతికత సమాజానికి ఉపయోగపడాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, కేంద్ర ఉన్నత విద్యాశాఖ మాజీ కార్యదర్శి ఆర్.సుబ్రహ్మణ్యం ఆకాంక్షించారు. బాసర రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం(ఆర్ జీకేయూటీ) 6వ స్నాతకోత్సవం శనివారం గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారిస్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్.లింబాద్రి, ఆర్‌జీకేయూటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.సుబ్రహ్మణ్యం స్నాతకోత్సవ ప్రసంగం చేస్తూ, బాసర ఆర్‌జియుకెటిలో విజయవంతంగా డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో ఆకాశమే హద్దుగా పయనించాలని సూచించారు. ఆర్‌జీకేయూటీ డిగ్రీ పొందిన విద్యార్థులు భారతీయ సంస్థలో గ్రాడ్యుయేట్లు మాత్రమే కాదని, ప్రపంచ స్థాయిలో మార్పును ప్రభావితం చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్న పౌరులు అని పేర్కొన్నారు. పట్టుదల, సమగ్రత, వినయం విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి ఉపయోగపడతాయని తెలిపారు.

దేశాన్ని చీకట్లోకి నెడుతున్న మోడీ

తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కార్పొరేట్‌కు దోచిపెట్టేందుకు దేశాన్ని చీకట్లోకి నెట్టేందుకు ప్రధాని మోడీ ప్రయత్నిస్తున్నారని తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలోని విద్యుత్ కేంద్రాల్లో బొగ్గు నిల్వలు అడుగంటిపోతుంటే కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని విమర్శించారు. థర్మల్ కేంద్రాల్లో 20 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు అందుబాటులో ఉండాలని కానీ ఒకట్రెండు రోజులకు సరిపడా మాత్రమే ఉన్నాయని విమర్శించారు. వందేండ్లకు సరిపడా బొగ్గు మన నేలలో ఉన్నా... వాటిని వెలికి తీయడంలో కేంద్ర సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని తెలిపారు.

వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. ఈ మేరకు శనివారం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. వచ్చే ఎన్నికల్లో బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీల మధ్య పొత్తు కుదిరే అవకాశముందని కొన్ని టెలివిజన్ ఛానళ్లలో వచ్చిన వార్తా కథనాలు అవాస్తవమని తెలిపారు. తెలంగాణలో దొరల గడీల పాలనను అంతమొందించి బహుజన రాజ్య స్థాపనే పార్టీ అంతిమ లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలన్నారు.

సుధీర్ రెడ్డి, అరవింద్ రెడ్డిలకు కృతజ్ఞతలు



నవతెలంగాణ- వనస్థలిపురం

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డిలకు శనివారం పాపిరెడ్డి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాలనీలో మిగిలిన వాటర్ పైపులైన్ వర్క్ ప్రారంభించాలని అరవింద్‌రెడ్డిని కలిసినట్లు తెలిపారు. దీంతో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సహాయ సహకారాలతో వర్క్ కంప్లీట్ చేయించారని తెలిపారు. అందుకే మా కాలనీ తరపున వారిద్దరికి కృతజ్ఞతలు తెలియజేసినట్లు తెలిపారు.

ఘనంగా మాజీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - చైతన్యపురి

ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు వాజిద్ పటేల్ జన్మదిన వేడుకలను శనివారం కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు కార్యకర్తలు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రహీం, అక్బర్, ప్రవీణ్ కుమార్, ఇర్ఫాన్, అంజద్, ఖాజ, కమర్, అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఐవీఎఫ్ ఆర్థిక సాయం



నవతెలంగాణ- నాగోల్

ఐఏఎస్ ప్రిలిమ్స్ పాస్ అయి..మెయిన్స్ కోచింగ్‌కు గాను ఆర్యవైశ్య పేద విద్యార్థికి ఐవీఎఫ్ ఆధ్వర్యంలో ఐవీఎఫ్ కమిటీ నాయకులు ఆర్థిక సాయం అందజేశారు. హైదరాబాద్‌లోని వాసవి వసతి గృహంలో ఉంటున్న పేద విద్యార్థి గురు సాయి మంజునాథుకు మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, వాసవి వసతి గృహ ట్రస్ట్ ముఖ్య సలహాదారులు గెల్లి రమేష్, ఐవీఎఫ్ ఎఫ్ జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షులు గంజి రాజమౌళి గుప్త, తెలంగాణ రాష్ట్ర విభాగం అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్తాలు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చందా భాగ్యలక్ష్మి, అష్ట ప్రధాన కార్యదర్శి పబ్బా చంద్రశేఖర్, బెనారస్ ఆనంద నిలయం కోశాధికారి ఉడత పురుషోత్తం, పలువురు ఐవీఎఫ్, ఆర్యవైశ్య నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ ఇంకా అభివృద్ధి చెందాలి

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ- నాగోల్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో ప్రధాన సమస్యలను పరిష్కరించుకోవడం జరిగిందని.. ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. నాగోల్ డివిజన్ ఆత్మీయ సమ్మేళనాన్ని కాత్యాయని గార్డెన్స్ నాగోల్ (గౌడ సంఘం) నందు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఇంకొంత అభివృద్ధి చేయాల్సి ఉందని గుర్తు చేశారు. ఎస్ఎన్‌డీపీ పనులు ఇప్పుడు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. ఇంకా కొన్ని కాలనీలకు వరదనీటి ముంపు ఉందని..వాటిని కూడా అతి త్వరలోనే అధిగమిస్తామని హామీ ఇచ్చారు. దాదాపుగా అన్ని కాలనీల రోడ్ల నిర్మాణ పనులు పూర్తైనట్లు తెలిపారు. ప్రణాళికబద్ధంగా అన్ని కాలనీవాసులకు డ్రైన్స్ సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు. అలాగే స్ట్రీట్ లైట్స్ లేని కాలనీలు గుర్తించి కొన్ని రోజుల్లో లైట్స్ పెట్టిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ నియోజక వర్గాన్నీ అన్ని రంగాల్లో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్, సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు తూర్పాటి.చిరంజీవి, మహిళా అధ్యక్షురాలు ప్రమీల, సీనియర్ నాయకులు సతీష్, ఆజాద్, రమేష్ రాజు, మైసయ్య, ఈశ్వరయ్య, జంగయ్య గౌడ్, మోహన్ రెడ్డి, సుధాకర్ చారి, వివిధ కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన ఉప్పల, సామ





నవతెలంగాణ- నాగోల్

రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్య క్షుడు కేటీఆర్‌ను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలం గాణ రాష్ట్ర సచివాలయం లో శనివారం రాష్ట్ర పర్యా టక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస గుప్త మాట్లాడుతూ ఇటీవల అమెరికా పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకున్నందుకు కలిసినట్లు తెలిపారు.

సంతోష్ నగర్ :

ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ను బీఆర్ఎస్ యకుత్ పురా నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్ రెడ్డి శనివారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. యాకుత్ పురా నియోజకవర్గం సమస్య, పాతబస్తీ, డ్రయినేజీ సీసీ రోడ్డు, పరిశుభ్రత పరిరక్షణ, లబ్ధిదారులకు డబల్ బెడ్రూంలు, నిరు పేదలకు అందేలా చూడాలని, నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘ చర్చలు నిర్వ హించినట్టు సమాచారం. సామ సుందర్ రెడ్డి మంత్రిని కలిసి నియోజకవర్గ సమస్యలపై చర్చించడంతో ఎంత మేరకు లాభం చేకూరుతుందో వేచి చూడాల్సిందే. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ సామా స్వప్న సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అషు సిల్క్స్‌ను ప్రారంభించిన టాలీవుడ్ నటి దక్ష నాగర్కర్



నవతెలంగాణ- చైతన్యపురి

నగరంలోని ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీ వేదికగా 'అషు సిల్క్స్ ఎంపోరియం'ను ప్రముఖ సినీతార దక్ష నాగర్కర్ (రావణాసురుడు, బంగార్రాజు, జాంబీ రెడ్డి సినిమాల ఫేమ్) శనివారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా టాలీవుడ్ నటి మాట్లాడుతూ సమ్మోహన పరిచే భారతీయ వస్త్ర కళ, హస్తకళలకు నిలయమైన అషు సిల్క్స్ ఎంపోరియం ప్రారంభోత్సవంలో భాగమవ్వడం థ్రిల్లింగ్‌గా ఉందన్నారు. ఇందులోని కలెక్షన్ సం ప్రదాయ, ఆధునికతల సోయగాల కలయికతో నేటి తరం ఫ్యాషన్ ప్రియుల వైవిధ్యమైన అభిరుచులకు అను గుణంగా ఉన్నాయన్నారు. అషు సిల్క్స్ ఎంపోరియం ప్రొప్రైటర్ ఉమా దేవి మాట్లాడుతూ స్వచ్ఛమైన పట్టు చీరలు, కంచి పట్టు చీరలు, పెళ్లి చీరలు, లైట్ వెయిట్ పట్టు చీరలు తదితర వెరైటీలకు ప్రసిద్ధి చెందిందన్నారు. నాణ్యత, మన్నికలతో వినియోగదారులకు మంచి సేవలు అందించడానికి తామే స్వయంగా సొంత మగ్గాలు వినియోగిస్తున్నామని అన్నారు.

ప్రజా సమస్యలపై విస్తృతంగా పాదయాత్ర ప్రచారం



నవతెలంగాణ - వనస్థలిపురం

ప్రజా చైతన్య పాదయాత్రలో భాగంగా మూడో రోజు కాంగ్రెస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి వనస్థలిపురం డివిజన్ గుంటి జంగయ్య కాలనీలో జంగయ్య విగ్రహానికి పూలమాలలు వేసి, కష్టానగర్, శక్తి నగర్, వెంకటరమణ కాలనీ, శ్రీనివాసపురం కాలనీ, ప్రభుత్వ ఆస్పత్రి, రెడ్ ట్యాంక్ ఏరియా, ప్రశాంత్ నగర్, అభ్యుదయ నగర్, ఎస్ఎఫ్ఐ కాలనీ మీదుగా జాంగిర్ నగర్ వరకు పాదయాత్ర శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వన స్థలిపురం హుడా ఓపెన్ ఆడిటోరియం మినీ రవీంద్ర భారతిగా మారుస్తానన్న సుధీర్ రెడ్డి హామీ నేటికీ ఆచరణ సాధ్యం కాలేదన్నారు. వనస్థలిపురం ఏరియా ఆస్పత్రిలో అదనపు అంతస్తు నిర్మించి లిఫ్ట్ సౌకర్యం కల్పించి రోగులకు మెరుగైన సేవలందించాల్సింది పోయి, సరిపోను వైద్య సిబ్బంది లేకపోయినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.అదేవిధంగా గుంటి జంగయ్య కాలనీలో డ్రయినేజీ సమస్యలు ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్నాయని అన్నారు.వచ్చే ఎన్నికల్లో ఈ దగాకోరు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి సరైన బుద్ధి చెప్పి, కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని, ప్రతి సమస్యలను పరిష్కరించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో గుంటి జంగయ్య కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, మహిళా నాయకులు భాను, రాణి, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

కొత్త కాపు రవీందర్ రెడ్డి దరఖాస్తు సమర్పణ



నవతెలంగాణ-సంతోష్ నగర్

బీజేపీ మలక్ పేట్ నియోజకవర్గం అభ్యర్థిగా రానున్న ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ఎకొత్త కాపు రవీందర్ రెడ్డి దరఖాస్తు శనివారం సమర్పించారు. అంతకుముందు సైదాబాద్ డివిజన్ వద్ద నుంచి ర్యాలీగా ఆయన బయలుదేరి బీజేపీ రాష్ట్ర కార్యలయం వరకు స్థానిక నాయకులతో భారీ ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. కొత్తకాపు రవీందర్ రెడ్డి కి మద్దతుగా బీజేపీ మలక్‌పేట్ నియోజకవర్గం 6 డివిజన్ల నాయకులు, మోర్చాల నాయకులు, కార్యకర్తలు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నాలపై రిటైనింగ్ వాల్



- ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- నాలాకు ఆనుకుని ఉన్న నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి
- కమిషనర్ రోనాల్డ్ రోస్
- శిథిలావస్థకు చేరుకున్న భవాలను వెంటనే తొలగించాలని ఆదేశం

నవతెలంగాణ -సిటీబ్యూరో

హుస్సేన్‌సాగర్ సర్ ప్లస్‌నాలలో ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. నాలాకు ఆనుకొని నిర్మించిన ఇండ్లను, శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల హుస్సేన్ సాగర్ సర్ ప్లస్ నాలాలో పడి మహిళ మృతి చెందిన ప్రాంతాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, టౌన్ ప్లానింగ్ సీసీపీ రాజేంద్ర ప్రసాద్ నాయక్‌తో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హుస్సేన్ సాగర్ సర్ప ప్లస్ నాలాకు ఇరువైపులా ఉన్న మారుతి నగర్, దామోదర్ సంజీవయ్య నగర్‌తోపాటు గాంధీ నగర్ అశోక్ నగర్ కాలనీ వరకు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ రెండు వైపులా రిటర్నింగ్ వాల్ నిర్మించాలని గతంలో ఉన్న రిటైనింగ్ వాల్ పైనే ఎత్తుగా చేపట్టాలని కోరగా, కమిషనర్ స్పం దిస్తూ వెంటనే ప్రతి పాదనలు సిద్ధం చేయాలని లేక్స్, జీహెచ్ఎంసీ అ ది కా ౦ ౧ ల న ౦ ఆదేశించారు. నాలాకు అనుకొని నిర్మించిన ఇండ్లను, శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించాలన్నారు. దామోదర్ సంజీవయ్య నగర్ వైపు నాలా కు అనుకొని ఉన్న కొన్ని భవనాలు శిథిలావస్థలో ఉన్న ఇండ్లు, వరదకు కొట్టుకొని పోయి పునాది లేకుండావున్న భవనాలను గుర్తించిన కమిషనర్ వెంటనే తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

గాంధీనగర్ సబర్మతి బ్రిడ్జి వద్ద నాలాను పరిశీలిస్తుండగా యస్.ఎన్.డీ.పీ ద్వారా చేపట్టిన రిటైనింగ్ వాల్‌పైన కొందరు ఇంటి యజమానులు ఎక్స్ టెన్షన్ పనులను గమనించిన కమిషనర్ వెంటనే తొలగించాలని సర్కిల్ ,జోనల్ టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ ఆదేశాలతో కొన్ని నిర్మాణాలను వెంటనే తొలగించారు. ఇందిరా పార్క్ అభివద్ధి పనులను వెంటనే చేపట్టాలని యూ.బీ.డీ. అధికారులను కమిషనర్ ఆదేశించారు. కమిషనర్‌వెంట సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్ లేక్స్ సీ.ఈ, హౌసింగ్ ఓ యస్ డీ సురేష్ కుమార్, డీ.సీ. తిప్పర్తి యాదయ్య, లేక్స్ యస్.సీ ఆనంద్ ఈఈలు తదితరులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ మర్చిపోయిన మేయర్



- కార్పొరేటర్ సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్డు పరిశీలన కోసం వచ్చిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి స్థానిక కార్పొరేటర్ లేకుండానే ప్రోటో కాల్‌కు విరుద్ధంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఏ విధంగా శంకుస్థాపన చేస్తారని కార్పొరేటర్ సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడారు. గత మూడు సంవత్సరాలుగా షిర్డీ నగర్,మధురా నగర్ కాలనీల్లో ప్రజలకు రాకపోకలకు ఇబ్బంగా ఉండడంతో.. మేయర్ స్పందించక పోవటంతో మంత్రి సబితా ఇంద్రారెడ్డి దష్టికి తీసుక పోవడం జరిగిందన్నారు. అందుకు మంత్రి స్పందించి రోడ్డు నిర్మాణ పనులకు హెచ్ఎండీఏ ప్రత్యేక నిధులు రూ. 26 లక్షలు మంజూరు చేయటంతో పాటు పనులు ప్రారంభించటం జరిగిందన్నారు. అయితే రాజకీయ లబ్దికోసమే సీసీ రోడ్డు నిర్మాణ పనులను మేయర్ ప్రారంభించటం జరిగిందన్నారు.ఈ విధానాన్ని అన్ని డివిజన్ల కార్పొరేటర్లు పార్టీలకు అతీతంగా ప్రశ్నించాలన్నారు. కార్పొరేటర్‌కు అధికారాలు తక్కువని,బాధ్యతలు ఎక్కువని అవేదన వ్యక్తం చేశారు. మంత్రి అభివద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాల సమయంలో ప్రోటోకాల్ రగడ చేసే మేయర్ ఎందుకు ఇలా చేశారని మండి పడ్డారు. రాజకీయంగా, కక్ష పూరితంగా దెబ్బ తీయటం కోసమే ఈ విధంగా చేశారని తెలిపారు. ఈ విధంగా మళ్ళీ జరిగితే కార్పొరేటర్లు ఎవ్వరికీ కేటాయించిన నిధులను వారే పనులు ప్రారంభిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కర్మన్ ఘాట్ శ్రీ చైతన్యలో

ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం



నవతెలంగాణ -సంతోష్‌నగర్

ఎల్బీనగర్ పరిధిలోని కర్మన్ ఘాట్ శ్రీ చైతన్య పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు విశేషంగా ఆహూతులను అలరించాయని ప్రిన్సిపల్ సయ్యద్ ఖాసీం అలీ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏజీఎం సతీష్ మాట్లాడుతూ శ్రీ చైతన్య యాజమాన్యం విద్యార్థులను సాంస్కృతిక కార్యక్రమాలలో అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. విద్యార్థులు ప్రాచీన కవులు, పోతురాజుల వేషధారణల్లో, విభిన్న తెలంగాణ సాంస్కృతిక , జానపద కళారూపాలలో కనిపించి కన్నుల పండగ చేశారు. కాళోజీ నారాయణరావు జన్మదినాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ భాషా దినోత్సవం గా జరపడం వెనక ఉన్న కషిని, కాళోజీ నారాయణరావు తెలంగాణ గాంధీగా, వైతాళికుడిగా, తెలంగాణ సాహితీ ఉద్యమ పితామహుడుగా ఎలా కీర్తి శిఖరాలను చేరుకున్నారు అనే విషయాల గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉపన్యాసించారు. వీనుల విందుగా జరిగిన ఈ కార్యక్రమంలో ఎకడమిక్ కో-ఆర్డినేటర్ రఘు వంశీ, రీజనల్ ఇన్‌చార్జ్ రవీందర్ రెడ్డి,వైస్- ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి, అకాడమిక్ డీన్ వెంకటరమణ, ప్రైమరీ ఇంచార్జ్ లక్ష్మి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ పద్మావతి, క్యాంపస్ ఇన్‌చార్జ్ సతీష్, ఇతర ఇన్‌చార్జిలు సంధ్య, సతీష్, పీఈటీలు రాఘవేందర్, అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రేయాస్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

తట్టిఅన్నారంలోని శ్రేయాస్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కాగ్నిజెంట్ క్యాంపస్ రిక్రూట్మెంట్ హెచ్ఆర్ జేసీ మేనేజర్ జితేందర్ సింగ్, విర్టుస యూనివర్సిటీ రిలేషన్స్ ,క్యాంపస్ హైరింగ్ లీడ్ అభిషేక్ దోయిజోడే హాజరై ప్రసంగించారు. మారుతున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని తన నైపుణ్యతతో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపుతో పాటు, హెూదా, గౌరవం దక్కుతుందని అభిప్రాయం పడ్డారు. విద్యా రంగంలో తన సత్తా చాటాలని సూచించారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. అనంతరం గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ అనంతుల వినయ్ కుమార్ రెడ్డి, కార్యదర్శి చింతల రవీంద్రనాథ్ యాదవ్, వైస్ చైర్మెన్ హదయ్ రెడ్డి, ప్రిన్సిపల్ సాయి సత్యనారాయణ రెడ్డి,ఏవో రాజు, వివిధ విభాగాల అధిపతులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'నేడు 90శాతం ఇండ్లల్లో మట్టి గణతులే'





నవతెలంగాణ -వనస్థలిపురం

జాగృతి అలుపెరగని ప్రయత్నం ద్వారా నేడు ఇండ్లలో 90శాతం మట్టి వినాయక విగ్రహాలను పూజించడం సంతోషించాల్సిన విషయమని జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 ఏండ్ల కిందట కేవలం 10శాతం మాత్రమే పూజించేవారని తెలిపారు. ప్రవాస భారతీయులు కూడా మట్టి విగ్రహాల ఆవశ్యకతను గుర్తించి.. ప్రతిమలు చేసే అచ్చులు(మౌల్డ్)ను తమ వద్ద నుండి కొరియర్, షిప్పింగ్‌ల ద్వారా తీసుకెళ్తున్నారని వెల్లడించారు. నగరంలో అతి పెద్ద వినాయకుడిని ప్రతిష్ఠించే ఖైరతాబాద్ గణపతిని కూడా మట్టితో చేయించడం శుభ పరిణామం అని ఆనందం వ్యక్తం చేశారు. కాలనీలు,అపార్ట్మెంట్ల అసోసియేషన్ లు మండపాల్లో ప్రతిష్ఠించే పెద్ద వినాయక విగ్రహాల్లో కూడా గణనీయమైన మార్పుకనబడుతుందని, కానీ వీధుల్లో యువత కూర్చోబెట్టే పెద్ద విగ్రహాల్లో ఇంకా మార్పు రావాల్సి ఉందన్నారు. ఈ సంవత్సరం చిన్న, పెద్ద పరిమాణంలో, విభిన్న ఆకృతులతో ఆకర్షణీయంగా 10,000 విగ్రహాలు పైగా భక్తుల సౌకర్యార్థం వనస్థలి పురం గురుద్వారా రోడ్‌లో ఉన్న రామాలయం షెడ్ లో అందుబాటులో ఉన్నాయన్నారు. వివరాల కోసం 86862 59007 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు. లేదా **www.gogreen-withjagruti. blogspot.com** నందు వీక్షించవచ్చునని భావన శ్రీనివాస్ తెలియజేశారు.

కుల, మత మౌఢ్యంలేని సమసమాజ నిర్మాణమే లక్ష్యం

- సీపీఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎంపీ అజీజ్ పాషా

నవతెలంగాణ- చైతన్యపురి

దేశంలో పెరిగిపోతున్న కుల, మత మౌఢ్యం లేని సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్) కృషి చేస్తుండడం అభినందనీయమని మాజీ ఎంపీ, సీపీఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యుడు అజీజ్ పాషా అన్నారు. శనివారం కొత్తపేటలోని ఇస్కఫ్ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఇస్కఫ్ ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో కొన్ని అరాచక శక్తుల వల్ల ప్రజల్లో అభద్రతా వాతావరణం నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. కుల, మత విద్వేషాలను రెచ్చగొడుతూ పలు శక్తులు స్వార్థ రాజకీయాలకు పాల్పడుతూ పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. మణిపూర్ హింసకు ముమ్మాటికీ కేంద్రంలోని బీజేపీ సర్కార్, అక్కడి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. బీజేపీ పాలనలో అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్లే లబ్ధి పొందారే తప్ప..ఏ ఒక్క పేదవానికి కూడా సంక్షేమ ఫలాలు అందలేదని విమర్శించారు.సెప్టెంబర్ 10న జరిగే ఇస్కఫ్ తొలి రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ జాతీయ కార్యదర్శి సభ్యుడు, మాజీ ఎంపీ అజీజ్పాషా, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఇస్కఫ్ జాతీయ కార్యదర్శి విజయ పదిహరి, రాష్ట్ర కార్యదర్శి అరుణ్ కుమార్ తదితర ప్రముఖులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కఫ్ రాష్ట్ర మహాసభ రిసెప్షన్ కమిటీ కన్వీనర్ ఆర్. గోపాల్, ఇస్కఫ్ రాష్ట్ర కార్యదర్శి అరుణ్ కుమార్, సీపీఐ శంకర నగర్ శాఖ కార్యదర్శి శంకర్, ఇన్సాఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మునీర్ పటేల్, హైదరాబాద్ ప్రధానకార్యదర్శి నజీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

జియో ట్రూ 5జి పై అవగాహన



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

పెద్ద అంబర్ పేట మున్సిపాల్టీ, తట్టిఅన్నారంలోని శ్రేయాస్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం హై స్పీడ్ టెక్నాలజీకి సంబంధించిన ఈవెంట్స్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జియో డిజిటల్ లైఫ్ వైస్ ప్రెసిడెంట్ నందిరాజు శ్రీధర్ హాజరై మాట్లాడుతూ జియో ట్రూ 5జి ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు సాంకేతిక సమాచార పరిజ్ఞానాన్ని పున:నిర్మించవచ్చని అభిప్రాయపడ్డారు. కాలానికి అనుగు ణంగా సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్, నెట్వర్క్‌కు పరిణతి చెందే కొద్ది సమా చార పరిజ్ఞానం వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మెన్ అనంతుల హదయ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి సత్యనారాయణ రెడ్డి, ఏవో రాజు

దశల వారీగా సమస్యలు పరిష్కరిస్తా : కార్పొరేటర్



నవతెలంగాణ - వనస్థలిపురం

డివిజన్ పరిధిలోని సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాయత్రీ నగర్ బ్యాంక్ కాలనీ సభ్యులు శనివారం కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కాలనీలోని ప్రధాన సమస్యలైనా రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు, త్రీఫేస్ కరెంట్ తదితర సమస్యలను కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరలోనే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షురాలు సరస్వతి, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, ఉపాధ్యక్షులు రవీందర్ గుప్తా, మధు, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రెస్టారెంట్‌ను ప్రారంభించిన కార్పొరేటర్



బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్‌లో ఎఫ్ వన్ డ్రైవింగ్ నూతన రెస్టారెంట్‌ను శనివారం కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యత, రుచికరమైన ఆహారం అందించాలని సూచించారు. ఈ ప్రారంభంలో యజమానులు రాజు వర్ధన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, సురేష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు జలంధర్ రెడ్డి, శివ కుమార్, సంజీవరెడ్డి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మేడ్చల్ అభ్యర్థిగా పోటీకి రూపారెడ్డి దరఖాస్తు



నవతెలంగాణ- కాప్రా

మేడ్చల్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తానని బీజేపీ సీనియర్ నాయకురాలు నాంపల్లి రూపారెడ్డి శనివారం బీజేపి రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. మల్కాజిగిరి, లేదా మేడ్చల్ నియోజకవర్గం అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని ఆమె కోరారు. బీజేపీలో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు. రెండు స్థానాల్లో ఎక్కడ అవకాశం ఇచ్చినా గెలిచి వస్తానని ఆమె తెలిపారు. ఆమె వెంట నాయకులు రాఘవేందర్‌రెడ్డి, సంధ్యారెడ్డి, నాంపల్లి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్ బీకాలనీ డివిజన్ పరిధిలోని డైమండ్ హిల్స్, న్యూ నరసింహానగర్, తిరుమలా నగర్ కాలనీలను రెసిడెన్షియల్ జోన్‌లోకి మార్పు చేస్తూ ప్రభుత్వం జీవో తేవడంతో ఆయా కాలనీల నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షులు మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా ఇబ్బందులకు గురవుతున్న ప్రజల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికిందన్నారు. దీంతో 1000 కుటుంబాలకు మేలు జరిగిందని పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించిన సీఎం కేసీఆర్, ఐటీమంత్రి కేటీఆర్, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బాలరాజు, నరసింహ, మల్లేష్, శ్రీనివాస్, శివ, చంద్రకాంత్ పాల్గొన్నారు.

రక్తదానం చేయండి.. ప్రాణ దాతలు కండి

- డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్



నవతెలంగాణ-బోడుప్పల్

ఆపదలో ఉన్న వారికి ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలని పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్ అన్నారు. శనివారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నగర పాలక సంస్థ పరిధిలోని 17వ డివిజన్ ఆదర్శ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మల్లారెడ్డి ఇలాంటి పుట్టిన రోజులు మరిన్ని జరుపుకోవాలని కోరారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ధృవీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొల్తురు మహేష్, బీఆర్ఎస్ నాయకులు అంజిరెడ్డి, కుర్ర శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

తెలంగాణ భాషలోని మాధుర్యాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి కాళోజీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ భాషలోని మాధుర్యాన్ని ప్రపంచాని కి చాటిన మహనీయులు కాళోజీ నారాయణ అని టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీఎండీ జి.రఘుమారెడ్డి అన్నారు. ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవరం రఘుమారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కాళోజీ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ కాళోజీ తమ కవిత్వంతో తెలంగాణ రాష్ట్ర సాధనకు స్ఫూర్తి కలిగించారన్నా రు. తెలంగాణ యాసలో తనదైన శైలిలో కవిత్వాలు రాశారని పేర్కొన్నారు. కాళోజీ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ భాషా దినోత్సవం"గా ప్రకటించిందన్నారు. వినియోగదారులకు, తెలంగా ణ ప్రజలకు సీఎండీ తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు టి.శ్రీనివాస్, జె.శ్రీనివాసరెడ్డి, జి.పర్వతం, సీహెచ్.మదన్ మోహన్ రావు, ఎస్.స్వామిరెడ్డి, జి.గోపాల్, సీజీఎంలు సాయిబాబా, నందకుమార్, జాయింట్ సెక్రెటరీ ప్రభాకర్, ఎస్ఈ శ్రీనివాస్, డీఈ లక్ష్మి నారాయణ, ఇతర అధికారులు కాళోజీ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

ఉప్పల్ ఎమ్మెల్యే టికెట్ కోసం గడ్డం సాయికిరణ్ దరఖాస్తు



నవతెలంగాణ-ఉప్పల్

వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఉప్పల్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని గడ్డ సాయికిరణ్ శనివారం దరఖాస్తు చేశారు. ఉప్పల్ నుంచి బీసీ వర్గానికి చెందిన నేతగా తనకే అవకాశం ఇవ్వాలని అన్ని డివిజన్ల నాయకులు, బీసీ, ఎంబీసీ, వివిధ యువజన సంఘాలు సాయికిరణ్‌కు మద్దతుగా వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పండితులు మహాదేవభట్ల లక్ష్మణ ప్రసాద్ శర్మ, నాయకులు వెంకట్ రెడ్డి, హనుమంతరావు, శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డి, శంకర్, సత్యనారాయణ గౌడ్, సుధాకర్, కొండల్ గౌడ్, అనిల్ గౌడ్, నాగరాజు, రాఘవేంద్ర రెడ్డి, ధనరాజ్ , సంపత్, శేఖర్, గడ్డం వెంకట్ సాయి, నవీన్ రెడ్డి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బండారి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ గాంధీనగర్‌కు చెందిన యాదమ్మ (70) అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలతో బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు శనివారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బండారి లక్ష్మారెడ్డి అనునిత్యం ప్రజల్లో ఉంటూ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా, సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో గూడ ఇంద్రయ్య మహేష్, భిక్షపతి, కృష్ణ, ప్రవీణ్, బాలయ్య విజయ్, రామకృష్ణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టు నిరసిస్తూ ఏపీ సీఎం దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-కాప్రా

టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మౌలాలీ హౌసింగ్ బోర్డు ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ శ్రేణులు ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్‌మోహన్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు టీజీకే మూర్తి, మల్కాజిగిరి పార్లమెంట్ అధ్యక్షులు కందికంటి అశోక్ కుమార్ గౌడ్, రాష్ట్ర నాయకులు సాంబమూర్తి గౌడ్, నిర్మలాగౌడ్, రాంబాబు, శ్రీరాములు, రాములు యాదవ్, సీహెచ్ సాంబశివ రావు, యాదగిరి, కృష్ణ మూర్తి, అమర్ కుమార్ తదితరులున్నారు.

అనాథకు శ్రీనివాస్ నగర్ యువత ఆర్థిక సాయం



నవతెలంగాణ-కాప్రా

జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ డాక్టర్ ఏఎస్‌రావు నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీ యువత ఓ అనాథ చిన్నారికి ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్నారు. సాయికుమార్ తన భార్య, తన కూతురు అద్విక (మూడు నెలలు), తన తల్లిదండ్రులు చంద్రమ్మ, బాలయ్యతో కలిసి శ్రీనివాస్ నగర్ కాలనీ సమీపంలోని బస్తీలో నివసించేవారు. భార్యాభర్తల మధ్య గొడవతో సాయికుమార్ ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో ఆయన భార్య చిన్నారి అద్వికను తన అత్తామామలు చంద్రమ్మ, బాలయ్య వద్ద వదిలి తన పుట్టింటికి వెళ్లింది. నానమ్మ ఇండ్లలో పాచిపని చేసి అద్వికను, బాలయ్యను సాకుతుంది. ఈ విషయం తన ఇంట్లో పని చేస్తున్న నర్సమ్మ ద్వారా తెలుసుకున్న శ్రీనివాస్ నగర్ కాలనీ కార్యదర్శి నాగు కాలనీ యువతతో జమచేయించిన రూ.27.200 డబ్బును సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా చిన్నారి అద్విక నానమ్మకు ఇవ్వాలని నర్సమ్మకు అందజేశారు. చిన్నారికి అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. సోమన్న యువసేన ఫౌండేషన్ ద్వారా అద్వికకు చేయూతనిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సాంబయ్య, మోహన్, ఉపేందర్, సద్గురు చారి, ఆనంద్, బిబి శర్మ, ఎమ్ ఎన్ చారి, దశరథ, సుభాష్ చంద్రబోస్, రాజు రెడ్డి, కుమార్, నాగూర్, బి నరసింహ రెడ్డి, జే నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి

- అధిక ధరలు తగ్గించాలి
- నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి
- సీపీఐ(ఎం) హైదరాబాద్ మాజీ కారదర్శి పీ.ఎస్.ఎన్ మూర్తి



నవతెలంగాణ-కాప్రా

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని సీపీఐ(ఎం) హైదరాబాద్ మాజీ కారదర్శి పీ.ఎస్.ఎన్ మూర్తి అన్నారు. అధిక ధరలు తగ్గించి, నిరుద్యోగాన్ని అరికట్టి, ఉపాధి సౌకర్యాలు కల్పించాలని సీపీఐ(ఎం) కాప్రా సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో శనివారం నిరసన చేశారు. ఈ సందర్భంగా పీ.ఎస్.ఎన్. మూర్తి మాట్లాడుతూ.. దేశంలో రోజురోజుకూ నిత్యావసర సరుకుల ధరలు అడ్డూ అదుపు లేకుండా పెరుగుతున్నాయని వాపోయారు. బియ్యం, పప్పులు, నూనెలు, కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని మండిపడ్డారు. ధరల పెరుగుదలతో కోట్లాది మంది పేదరికంలో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలపై పన్నుల భారం పెంచడంతో మరింత దారిద్ర్యంలోకి వెళ్తున్నారని పేర్కొన్నారు. పెట్రోల, డీజిల్, గ్యాస్ పాల ధరలు ప్రజలను మరింత పేదలుగా చేస్తున్నాయని చెప్పారు. అధిక ధరలతో ప్రజలకు కొనుగోలు శక్తి తగ్గిందన్నారు. కరోనా నుంచి ఇప్పటిదాకా ఉపాధి అవకాశాలు లేక కోట్లాదిమంది ప్రజలు నిరుద్యోగులుగా ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని 65 శాతం యువతకు ఉద్యోగం, ఉపాధి లేక డిగ్రీ, పీజీలు చదివి కూలీ పనులకు వెళుతున్న దుర్భర పరిస్థితి దేశంలో నెలకొన్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014 ఎన్నికల సందర్భంగా మోడీ ప్రతీ సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్పులు చేసి నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మికులను కట్టు బానిసలుగా కార్పొరేట్ యాజమాన్యాలకు అప్పజెప్పుందన్నారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తూ ఉన్మాదుల్లా పాలిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేసి కారుచౌకగా తన కార్పొరేట్ మిత్రులకు కట్టబెడుతున్నాడని ఎద్దేవా చేశారు. పేదల పైన భారాలను మోపుతూ దళిత, గిరిజన, మైనార్టీలపై దాడులకు తెగబడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానలను ప్రశ్నించిన వారిపై దాడులకు ఉసిగొల్పడం సిగ్గు చేట్టన్నారు. కేంద్రం విధానాలను సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాబోయే కాలంలో మతోన్మాదులకు ప్రజలు బుద్ధి చెప్పాల న్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె. చంద్రశేఖర్, కాప్రా సర్కిల్ కార్యదర్శి జి. శ్రీనివాసులు, నాయకులు ఎన్. శ్రీనివాసు, పి.గణేష్, సీహెచ్.వరప్రసాద్, యాదగిరి రావు, దేవిరెడ్డి,శోభ, ఉన్నీకృష్ణ, శ్రీనివాస్ బి. లక్ష్మీనారాయణ, కే .ప్రసాద్, సోమయ్య చారి, పోతురాజు,రాజు, గౌసియా ఉన్నారు.

'ధరల నియంత్రణలో కేంద్రం విఫలం'



ఉప్పల్

నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సీపీఐ(ఎం) మేడ్చల్ జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యురాలు వినోద అన్నారు. నిత్యావసర సరుకుల ధరలను కేంద్ర ప్రభుత్వం తగ్గించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఉప్పల్ చౌరస్తాలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) ఉప్పల్ నాయకులు వెంకన్నతో కలిసి ఆమె మాట్లాడుతూ.. నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయని మండిపడ్డారు. కూరగాయలు, నూనెలు, పప్పుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని వాపోయారు. కేంద్రం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పద్మ, సుగుణమ్మ, దివ్య వెంకటేష్, జోసఫ్, జంగయ్య, ఎల్లయ్య, నరసింహ, కృష్ణ, అంజయ్య మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సిటీ సివిల్ కోర్టులో లోక్ అదాలత్





నవతెలంగాణ-సిటీబ్యూరో

సిటీ సివిల్ కోర్టు సికింద్రాబాద్‌లో శనివారం లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. మూడో సీనియర్ సివిల్ జడ్జి కే. స్వప్నారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ మేరకు జడ్జి కే సంధ్యారాణి మాట్లాడుతూ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు తప్పని సరిగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత కోర్టు అధికారులను సంప్రదించాలని కోరారు. బ్యాంకుకు సంబంధించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియావి మొత్తం 37 కేసులు పరిష్కరించామన్నారు. ఒక కేసుకు సంబంధించి మాత్రం కాంప్రమైజ్ అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బందితో పాటు బ్యాంకు సిబ్బంది, అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పరిపాలనా సౌలభ్యం కోసమే పున:వ్యవస్థీకరణ



నవతెలంగాణ-ఉప్పల్

పరిపాలనా సౌలభ్యం కోసమే పున:వ్యవస్థీకరణ చేస్తున్నామని, సీఎం కేసీఆర్ నేతృత్వంలో పంచాయితీరాజ్ శాఖను ప్రక్షాళన చేశామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పంచాయితీరాజ్ శాఖ ఇంజినీరింగ్ విభాగం పున:వ్యవస్థీకరణలో భాగం గా ఉప్పల్‌లో ఏర్పాటు చేసిన పీఆర్ డివిజనల్ కార్యాలయాలను మంత్రి ఎర్రబెల్లి ప్రారంభించా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తం గా 87 కొత్త కార్యాలయాలలో సీఈ, సర్కిల్, డివిజన్, సబ్ డివిజన్ కార్యాలయాల అధికారులు శనివారం బాధ్యతలు తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో 237 ఇంజనీరింగ్ కార్యాలయాలు ఉండగా మిషన్ భగీరథతో పాటు ఇతర కార్యక్రమాల ద్వారా పంచాయతీరాజ్ కార్యకలాపాలు విస్తరించామని తెలిపారు. నాలుగు చీఫ్ ఇంజనీరింగ్ కార్యాలయాలు, 12సర్కిల్, 11డివిజన్లు, 60 సబ్ డివిజన్లు 4 రోజుల్లో అందుబాటులోకి వస్తాయన్నారు. సీఈ కార్యాలయంను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసి, సర్కిల్ కార్యాలయాలు పలు జిల్లాలో ప్రారంభం కాబోతున్నాయని చెప్పారు. ఏఈ స్థాయితో పాటు జూనియర్ అసిస్టెంట్ పోస్టులు మొత్తం 740 ఖాళీ అయ్యాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, చీఫ్ ఇంజనీర్ సంజీవ రావు తదితరులున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని మంత్రి ఎర్రబెల్లికి వినతి



నవతెలంగాణ -ఉప్పల్

పంచాయతీ రాజ్ శాఖ లో విజిలెన్స్ కంట్రోల్ విభాగంలో పదేండ్లుగా పనిచేస్తున్న వారిని మూడో పార్టీ ఉద్యోగుల భద్రత కల్పించాలని శనివారం రాజు రజనీకాంత్ ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఇస్తున్న జీవితంతో కనీస వేతన స్కేలు అమలుచేయాలని కోరారు. ఆహార భద్రత కార్డు ఇవ్వాలని విన్నవించారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ - శామీర్‌పేట

మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన సింగం నర్సింలు, గౌటే రాజు ఇటీవల మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మంత్రి మల్లారెడ్డి బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన తరపున సర్పంచ్ ఆంజనేయులు మృతుల కుటుంబాలకు చెరో ఐదు వేల చొప్పున నగదు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఎల్లగౌని చిత్తయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు గౌటే గోపాల్, ఉపాధ్యక్షుడు సింగం నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి బండి నవిందర్, గ్రామ మాజీ అధ్యక్షుడు సాయి శ్రీనివాస్ చారి, చిలకొల్ల ఎల్లం, వటెం వేణుగోపాల్, రవి పాల్గొన్నారు.

సంబురంగా మంత్రి మల్లారెడ్డి జన్మదిన వేడుకలు



జవహర్‌నగర్‌లో మల్లారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు



కీసరలో నవతెలంగాణ సంచికను ఆవిష్కరిస్తున్న మంత్రి



కేక్‌కట్ చేస్తున్న మల్లారెడ్డి



మేడ్చల్‌లో హోమం చేస్తున్న మల్లారెడ్డి



కీసరలో



మేడ్చల్‌లో..



మేడ్చల్‌లో..

నవతెలంగాణ-బోడుప్పల్

రాష్ట్ర కార్మిక మంత్రి చామకూర మల్లారెడ్డి జన్మదినం సందర్భంగా బోడుప్పల్, పీర్జాదిగూడ నగర పాలక సంస్థలకు చెందిన నేతలు మల్లారెడ్డి వ్యవసాయ యూనివర్సిటీకి వెళ్లి మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, మేయర్ సామల బుచ్చిరెడ్డితో పాటు కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు పుష్పగుచ్ఛాలు అందజేశారు.

పీర్జాదిగూడ నుండి..

మంత్రి మల్లారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మల్లారెడ్డి వ్యవసాయ యూనివర్సిటీలో నిర్వహించిన వేడుకలకు పీర్జాదిగూడ నగర అధ్యక్షుడు, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ దర్గా దయాకర్‌రెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పాశం రాజు యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మళ్లీ గెలవాలి..అభివృద్ధి సాగించాలి..

మల్లారెడ్డి మరోసారి ఎమ్మెల్యేగా గెలిచి మేడ్చల్ అభివృద్ధిని కొనసాగించాలని జంట కార్పొరేషన్ల నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆకాంక్షించారు. మల్లారెడ్డి శాసన సభ్యుడిగా మేడ్చల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ రోల్ మోడల్‌గా మారుస్తున్నారని చెప్పారు.

జవహర్‌నగర్‌లో..

మంత్రి మల్లారెడ్డి జన్మదినం సదర్భంగా పలువురు నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్పొరేటర్ ఏకే మురుగేష్ ఆధ్వర్యంలో 1000 మందికి అన్నదానం, 300 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. జిట్టా శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి ఆదర్శ ఓల్డేజ్ హోంలో వృద్ధులకు అల్పాహారం అందజేశారు. మైనార్టీ వెల్ఫేర్ యువకులు రక్తదానం చేశారు. మేయర్ మేకల కావ్య మంత్రి మల్లారెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు, జిల్లా నాయకులు మేకల అయ్యప్ప, బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, యుజన విభాగం అధ్యక్షుడు భార్గవ్రామ్, ఉద్యమకారులు పిన్నోజు సుధాకరా చారి, సింగన్న బాలరాజ్, ప్రకాశ్, మహేష్, సోమయ్య పాల్గొన్నారు.

కీసరలో..

మంత్రి మల్లారెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కీసర మండలంలో నాగారం ,దమ్మాయిగూడ మున్సిపాలిటీ నాయకులు మంత్రి మల్లారెడ్డితో కేక్ కట్ చేయించి శాలువతో సన్మానించారు. అనంతరం నవతెలంగాణ పత్రిక ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. అనంతరం చీర్యాల లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఫౌండర్ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మంత్రి కి స్వామివారి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలతో ఆశీర్వచనం అందజేశారు .కార్యక్రమంలో హైద్రాబాద్ రీజినల్ మేనేజర్ లింగారెడ్డి ,ఎడిషన్ కమిటీ సభ్యుడు జహంగీర్ ,జర్నలిస్టులు ఎల్లయ్య ,యాదగిరి ,ఎడివిటీ సభ్యులు గోపి ,ఉపేందర్, కీసర మండల్ ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మి నారాయణ గౌడ్ ,సర్పంచ్ ధర్మేందర్ , శివలింగాల శ్రీనివాస్ గౌడ్ ,పులగుర్ల శ్రీనివాస్ , కొల్ల విజయ్ కుమార్ ,రామిడి రామిరెడ్డి రామిడి శ్రీనివాసరెడ్డి

మేడ్చల్‌లో..

మంత్రి మల్లారెడ్డి జన్మదినం సందర్భంగా గుండ్లపోచంపల్లి ఇన్‌చార్జి చామకూర మహేందర్ రెడ్డితో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహరెడ్డి మల్లారెడ్డిని గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



బోడుప్పల్‌లో శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



బోడుప్పల్‌లో శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



బోడుప్పల్‌లో శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

సంక్షేమ సంఘాలు కాలనీ అభివృద్ధికి వారధులు

• కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సంక్షేమ సంఘాలు కాలనీ అభివృద్ధికి వారదులు కావాలని చింతల్ డివిజన్ కార్పొరేటర్ రషీద మొహమ్మద్ రఫీ అన్నారు. శనివారం డివిజన్‌లో గల శ్రీనివాస్ నగర్ కాలనీ నూతన సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీని కుత్బుల్లాపూర్ అంబేద్కర్ నగర్‌లోని ఆమె నివాసం వద్ద కలిసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడు తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. కమిటీ సభ్యులు కాలనీ సమస్యలు దృష్టికి తీసుకురావాలని వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దాసరి నర్సింగ్ రావు ,కార్యదర్శి నాగరాజు, కోశాధికారి శంకర్, సీనియర్ నాయకులు రవీందర్, నర్సింహా, బస్వారాజు, వెంకటేష్, శ్రీనివాస్, శ్రీహరి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాథలిక్ ఫాథర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శనివారం ఎమ్మెల్యే కె.పి వివేకానంద్‌ని నివాస కార్యాలయం వద్ద కలిశారు. ఎమ్మెల్యే 100 రోజుల ప్రగతియాత్ర దిగ్విజయంగా పూర్తిచేసిన సందర్భంగా వారికీ అభినందనలు తెలిపారు. రానున్న ఎన్నికలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో హ్యాట్రిక్ విజయాన్ని సాధించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కాథలిక్ ఫాథర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోలమారి ప్రభాకర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ సి.ఎచ్ బుచ్చయ్య, ఫాదర్స్ బెంజిమెన్, చెన్నయ్య, జోగి రెడ్డి, జోసెఫ్, రాజశేఖర్, సి.ఎచ్ జయరాజ్, సంగం పెద్దలు తదితరులు పాల్గొన్నారు. నవతెలగాణ-కుత్బుల్లాపూర్/ దుండిగల్



రగిలే నిప్పు కణిక చాకలి ఐలమ్మ
నేటి మహిళా లోకానికి స్ఫూర్తి ఐలమ్మ

• వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం అలుపెరుగని వీరోచిత పోరాటం



నవతెలంగాణ-మల్కాజిగిరి

బాంచేన్ దొరా...నీ కాళ్లు మొక్కుతా..అన్న మట్టి మనుషులతో బంధూకులు ఎత్తించిన ఘట్టం...వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం అలుపెరుగని వీరోచిత పోరాటాన్ని నిర్వహించిన వీర వనిత, దొర అహంకారాన్ని ఎదిరించి,దొరతనంపై తిరుగుబాటు బావుటా ఎగుర వేసిన నిప్పు కణిక చిట్యాల(చాకలి) ఐలమ్మ. నాడు నిజాం నవాబు అండదండలతో రజాకారు నాయకునిగా వెలుగొందుతూ 60 గ్రామాలకు దేశ్‌ముఖ్‌గా ఉన్న విస్నూర్ రామచంద్రారెడ్డిని అతని అనుచరులను, ముష్కర రజాకారు మూకలను తరిమి 60 గ్రామాల్లో ఎదురులేని పెత్తనం చెలాయించే దేశ్‌ముఖ్ విస్నూర్ రామచంద్రానెడ్డిని ముప్పు తిప్పలు పెట్టి తెలంగాణలో వ్యవసాయక విప్లవం రగిల్చిన నిప్పు కణం చాకలి(చిట్యాల) ఐలమ్మ. భూమిని దున్ని పండించిన పంటను దోచుకుంటున్న రజాకారు ముష్కరులను, రామచంద్రారెడ్డిని తన్ని తరిమిన వీర వనిత ఐలమ్మ. మీసాలున్న మగాల్లే నీ బాంచేన్ కాళ్ల మొక్కుతా దొరా.. అని వెట్టి చేసే రోజుల్లోనే దేశ్‌ముఖ్ అనుచరులను తరిమికొట్టిన తెలంగాణ పోరు బిడ్డ ఐలమ్మ. ఓరుగంటి మల్లమ్మ-సాయిలు పుణ్యదంపతులకు 1895లో జన్మించింది. మల్లమ్మ సాయిలుకు ఆరుగురు కుమార్తెలు, నలుగురు కుమారులు, నాలుగవ సంతానంగా ఐలమ్మ జన్మించింది. ఐలమ్మకు పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన చిట్యాల నర్సింహతో వివాహం జరిగింది. వీరికి ఐదుగురు కుమారులు వారు వారి వృత్తి(చాకలి) చేసుకునేవారు.1944లో దేవరుప్పుల మండలం కడవెండిలో నల్ల నర్సింహులు, దొడ్డి మల్లయ్య, మచ్చ రామయ్య, మాచర్ల కొండయ్య, రావి నారాయణరెడ్డి ప్రోత్సాహంతో ఆంధ్రమహాసభను ప్రారంభించి తమ కార్యక్రమాలను ప్రారంభించారు. మహాసభ ఆర్గనైజేషన్ కొరకు కడవెండి, దేవరుప్పుల, పాలకుర్తి కేంద్రాలను స్థావరాలుగా ఎంచుకొని వాటి చుట్టు ఉన్న పరిసర గ్రామాల్లో పార్టీ కార్యక్రమాల కోసం రావి నారాయణరెడ్డి, కట్కూరి రామచంద్రారెడ్డి, చకిలం యాదగిరిరావులను నియమించి కార్యక్రమాలు,పోరాటాలు సాగించారు.60 గ్రామాల దేశ్‌ముఖ్ విస్నూరి రామచంద్రారెడ్డికి కేవలం నాలుగు కిలోమీటర్ల దూరం ఉత్తర దిశలో పాలకుర్తి ఉంది. కడవెండి పాలకుర్తి గ్రామాల మద్యల ఉన్న విస్నూర్‌ను కేంద్రంగా చేసుకొని దేశ్‌ముఖ్ పెత్తనం చెలాయించేవాడు. ఇతనికి బాబుదొర (జగన్మోహన్‌రెడ్డి)అనే 18 సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. ఆనాడు తెలంగాణ ప్రాంతాన్ని నైజాం నవాబు పరిపాలిస్తున్నాడు ఇతను విస్నూర్ రామచంద్రారెడ్డిని ఉప సేనాదిపతిగా నియమించారు. దుశ్‌ముఖ్ కుమారుడు బాబుదొరకు రజాకార్లతో కలిపి గ్రామంలో దేశ్‌ముఖ్ తల్లి జానకమ్మ కొడుకుకు సహకారం అందిస్తుండేది వెట్టి చాకిరి, బానిసత్వంతో ప్రజలు మగ్గిపోతున్న సమయంలో 1944లో కడవెండి గ్రామంలో నల్లా నర్సింహులుతో పాటు కొంత మంది ఆంధ్రమహాసభను ప్రారంభించి వెట్టి చాకిరిని వ్యతిరేకిస్తు భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం ప్రారంభించారు. పార్టీని విస్తరించే క్రమంలో చకిలం యాదగిరిరావు పాలకుర్తిని సందర్శించిన క్రమంలో ఐలమ్మ అమె భర్త నర్సింహతో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం ఆంధ్రమహాసభ సంఘం వైపు నడిపించింది. పాలకుర్తిలో దొరల ఆగడాలను నిలువరించేందుకు ఐలమ్మ తన ఇంటినే పార్టీ కార్యాలయంగా మార్చి అక్కడి నుండే కార్యక్రమాలు నిర్వహించేది. కడవెండిలో దొడ్డి కొమరయ్య బలిదానం ప్రజలలో ఆవేశాన్ని, ఆలోచనలను రేకెత్తించింది. దీంతో ప్రతి గ్రామంలో ఆంధ్రమహాసభ సంఘం బలోపేతమైంది.

ఐలమ్మ భూపోరాటం

విస్నూర్ దేశ్‌ముఖ్ గూండాలను తరిమికొట్టిన కేసులో ఐలమ్మ భర్త నర్సింహ వారి ఇద్దరు కుమిరులు సోమయ్య, లచ్చయ్యను అరెస్టు చేసి సెంట్రల్ జైలుకు తరలించడంతో వ్యవసాయానికి సంభందించని పొలం ఎండిపోయింది. అంతకు మందే మల్లంపల్లి గ్రామానికి చెందిన ముక్తేదారు కొండల్‌రెడ్డి పట్టా భూమిని కొన్ని సంవత్సరాల క్రితమే ఐలమ్మ కుటుంబం కౌలుకు తీసుకొని సాగు చేస్తుండేది. ఐలమ్మ భర్త కుమారులు జైలుకు వెళ్లడంతో ఐలమ్మ సాగుచేసుకునే భూమిని స్వాదీనం చేసుకోవాలని దేశ్‌ముఖ్ భావించారు. దేశ్‌ముఖ్ గూండాలు తుక్కువ సంఖ్యలో ఉన్న సంఘం కార్యకర్తలపై దాడిరి దిగారు. దీంతో సంఘం కార్యకర్తలు కర్రలు ఎత్తి ఎదురు దాడికి దిగడంతో దేశ్‌ముఖ్ గూండాలు దిక్కుతోచని స్థితిలో పారిపోయారు. ఆంధ్రమహాసభకు జై,,కమ్యూనిస్టు పార్టీకి జై..అంటూ గూండాలపై దాడి చేసుకుంటు మరోవైపు కొడవళ్లతో వరిపంటను కోసి ఐలమ్మ ఇంటికి చేర్చారు. పంటను ఎత్తుకొచ్చే పథకం భగ్నం కావడంతో దేశ్‌ముఖ్ విస్నూర్ పోలీస్ స్టేషన్‌లో పంటను ధ్వంసం చేశారని సంఘం నాయకులు, కార్యకర్త లపైన కేసు పెట్టారు. ఈ కేసులో వారికి శిక్ష పడకుండా కోర్టు నుండి జామీన్‌పై వారిని విడుదల చేసి తన పంటను పాకాడుకుంది.

కేంద్ర,రాష్ట్ర వ్యతిరేక విధానాలను ఖండించాలి



• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి

నవతెలంగాణ-మల్కాజిగిరి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ప్రతిఘటించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి ప్రజలకు పిలుపునిచ్చారు. (సీపీఐ(ఎం) కేంద్ర, రాష్ట్ర, కమిటీల పిలుపులో భాగంగా శనివారం సి.పి.యం.మల్కాజిగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో అధిక ధరలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కోమటి రవి పాల్గొన్నారు. కోమటి రవి ప్రసంగిస్తూ, కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక దేశ వ్యాప్తంగా అన్ని తరగతుల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం గొప్పగా ప్రకటించిన అనేక హామీల్లో ఏ ఒక్కటి అమలు కాలేదు. ప్రజలు నిత్యం వాడుకునే ప్రత్తి వస్తువులధరలు గణనీయంగా పెరిగి పోయినాయని తెలిపారు. ప్రతి సంవత్సరం చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులు లక్షల్లో ఉన్నారు, కాని వారికి ఉపాధీ కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యయని పేర్కొన్నారు. తద్వారా యువత నిరాశ, నిస్పృహలకు లోనై ఆత్మ హత్యలు చేసుకుంటూ, తల్లి తండ్రులను దిక్కు లేని వాళ్లను చేస్తున్నారు. దీనికి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణం కాదా అని దుయ్యబట్టారు. రోజు కూలీలకు పనులు లేకుండా పోయినాయి.ఫలితంగా తిండికి, ఇంటి అద్దెలకు ఇబ్బంది పడుతున్నారు అని ప్రసంగించారు. వీటన్నిటినీ ప్రశ్నించకుండా, చరిత్రను వక్రీకరించే వాదనలను జనం ముందుకు తెచ్చి, సమస్యలను పక్కదారి పట్టి స్తున్నారు. మతోన్మాద ఎజెండా ను ముందు కు తీసుకు వస్తున్నారు. సమాజ పురోగతి ని అడ్డుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం. పార్టీ మండల కమిటీ కార్యదర్శి కృపాసాగర్ ప్రసంగిస్తూ, కేంద్రంలో ఉన్న ప్రధాని మోడీ, విదేశాల్లో అవినీతి నల్ల డబ్బులు వెనక్కి తెచ్చి ఇంటికి రూ.15 లక్షల మన బ్యాంకు ఖాతాలో వేస్తానన్నాడు, ఎవ్వరికీ ఒక్క పైసా రాలేదు. మతోన్మాదం ,కాశాయీకరణ పెంచుతూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్నారు. శాస్త్రీయ ఆలోచనేలేదు. కర్మ సిద్ధాంతం, సనాతన ధర్మం, మూఢనమ్మకాలను ప్రోత్సాహిస్తున్నారు. ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలను అదానీ, అంబానీ లాంటి దేశ ద్రోహుల చేతుల్లో పెడుతున్నది మోడీ సర్కారు. మండల కమిటీ సభ్యులు బంగారు నర్సింగ్ రావ్ అధ్యక్షత వహించి ప్రసంగించారు. మండల కమిటీ సభ్యులు గుంటి లక్ష్మన్, కొండల్, మంగ, సుమిత్ర, శ్రీనివాస్, జగదీష్, షాహిన్, నర్సింగ్ రావ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

30వ రోజు పాదయాత్ర ఎమ్మెల్యే



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి డివిజన్‌లో 30 వ రోజు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారయణతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకుంటూ అధికారులతో వెంటనే సమస్యలను పరిష్కరింపజేస్తు పాదయాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్‌పల్లిలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు నీరాజనం పలుకుతున్నారనీ అన్నారు. గత 10 సంవత్సరాల క్రితం వర్షం వస్తే అనేక ఇబ్బందులు పడ్డారని కానీ నేడు ఆ పరిస్థితిలేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక లోతట్టు ప్రాంతాలలో 90 శాతం సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. ఇన్ని సంవత్సరాలు వర్షాలు వస్తే కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎక్కడ కనిపించలేదు కానీ ఇప్పుడు ఫోటోల ఫోజులు కోసం తప్ప ప్రజల గురించి ఆలోచించనీ బీజేపీ కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మరు అని ఎమ్మెల్యే తెలిపారు.

కాంగ్రెస్ నుంచి పోటీ చేయడానికి విజయ్ చంద్ర

• కూకట్‌పల్లి నియోజకర్గం నుంచ,ఇ దరఖాస్తు
• ఏకతాటిపైకి బీసీ సామాజిక వర్గం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి ఆశనహల్లి విజయ్ చందర్ ప్రయత్నాలు మొదలు పెట్టారు. కాంగ్రెస్ అధిష్టానం కూడా ఆయనపట్ల సానుకూలంగా ఉన్నట్టు సమాచారం. సీనియర్ లీడర్, బలమైన బీసీ సామాజిక వర్గానికి చెందిన విజయ్ చందర్ బరిలో నిలబడితే కూకట్‌పల్లిలో బీఆర్ఎస్‌కు ఓటమి తప్పదన్న అభిప్రాయం కాంగ్రెస్ శ్రేణుల్లో వ్యక్తం అవుతుంది. విజయ్ చందర్‌కు కూకట్‌పల్లి కాంగ్రెస్ టికెట్ ఇవ్వాల్సిందేనని ఆయన అభిమానులు హస్తం పార్టీని డిమాండ్ చేస్తున్నారు. విజయ్ చందర్ విద్యార్థి దశనుండే ఉద్యమ నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో కీలకంగా వ్యవహరించారు. కూకట్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ చాలాకాలంగా అధికారానికి దూరంగా ఉండటంతో మంచిపేరున్న విజయ్ చందర్ యాదవ్‌ను బరిలో నిలబెడితే ఆయనను గెలిపించుకుంటామని అభిమానులు స్పష్టం చేస్తున్నారు. ఈ క్రమంలో విజయ్ చందర్ కాంగ్రెస్ అధిష్టానానికి టికెట్ కోసం దరఖాస్తు చేసుకుని ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలు, రాష్ట్ర పీసీసీ నేతలతో కూడా ఆయనకు సత్సంబంధాలు ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ విజయ్ చందర్ యాదవ్ కే దక్కుతుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రస్తుతం మాధవరం కృష్ణారావు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. టీడీపీ నుంచి రాజకీయాల్లోకి వచ్చిన ఆయన రెండుసార్లు గెలిచారు. ఈసారి కూడా బీఆర్ఎస్ టికెట్ ఆయనకే కన్ఫమ్ అయింది. అయితే ఈసారి బీసీ సామాజిక వర్గానికి చెందిన విజయ్ చందర్‌కు టికెట్ దక్కితే బీసీలు అందరూ కాంగ్రెస్ వైపు మల్లే అవకాశం ఉందని, విజయ్ చందర్ గెలుపు తథ్యమని కాంగ్రెస్ శ్రేణులు తెలిపారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట



• కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

హైదర్ నగర్ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని హైదర్నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని అడ్డగుట్టలో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ సీసీ రోడ్డు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానన్నారు. కాలనీలో, బస్తీ లలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తనను, కార్పొరేటర్ కార్యాలయంలో సంప్రదిస్తే పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్, కాలనీ వాసులు వల్లభనేని సుబ్బారావు, వేణు మనోహర్ రెడ్డి, శ్రీనివాస రాజు, పరమేశ్వర్, మాధవ్, నిరంజన్ గౌడ్, రాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా 118వ వ్యవస్థాపక దినోత్సవం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

బ్యాంక్ అఫ్ ఇండియా 118 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బాలానగర్‌లోని బ్రాంచ్‌లో బ్యాంక్ వినియోగదారులు, బ్యాంకు సిబ్బంది వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన మానస టూల్ టెక్ అధినేత, ప్రముఖ కవి వాకిటి రామ్ రెడ్డితోపాటు పలువురు సూక్ష్మ చిన్న తరహా పారిశ్రామికవేత్తలు, కేక్ కట్ చేయించారు. బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణ అధికారి అరుణ్ కుమార్ , మునిరా బేగం, సునిత ,ఉదయ్ కార్తిక్ ,శాంతి భూషణ్ రెడ్డి , కల్పన ,శృతి ,శ్యామల మొదలగు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వాకిటి రామ్ రెడ్డి మాట్లడుతూ సూక్ష్మ చిన్న, మధ్యతరగతి పరిశ్రమలకు బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణాలు ఇస్తూ , చిన్న తరహా పారిశ్రామిక రంగాన్ని పోత్సహిస్తుందన్నారు. అనంతరం బ్యాంక్ ఆఫ్ ఇండియా ముఖ్య కార్యనిర్వహణాధికారి అరుణ్ కుమార్ తో పాటు బ్యాంక్ సిబ్బందిని శాలువతో సన్మానించి ,పుష్ప గుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లడుతూ వినియెగదారుల ప్రొత్సహంతొనే బ్యాంక్ ఆఫ్ ఇండియా పురోగతి సాదించి వినియెగదారుల అభిమానాన్ని చూరగొన్నదని పేర్కొన్నారు. ఖాతాదారులకు మెరుగైన సేవలందించినప్పుడే బ్యాంకు మునగడ సాధిస్తుందని తెలిపారు . ఈ కార్యక్రమములో బ్యాంక్ ఆఫ్ ఇండియా విశ్రాంత ఉద్యోగి అక్కులప్ప, పలువురు పారిశ్రామిక వేత్తలు, వినియోగదారులు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్‌లో కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజా కవి కాళోజీ నారాయణరావు 109వ జన్మదినాన్ని పురస్కరించుకుని నిమ్స్ లెర్నింగ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ డాక్టర్ శాంతివీర్‌తో కలిసి నివాళలర్పించారు. ఈ సందర్భంగా నిమ్మ సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ వైతాళికుడిగా, ప్రజాకవిగా, రచయితగా, ఉద్యమకారుడిగా అన్యాయంపై ధర్మ గ్రహం ప్రకటించిన నిత్య చైతన్య శైలిగా జీవితమే ఉద్యమంగా ఉద్యమమే ఊపిరిగా జీవించిన మహా మనిషి కాళోజీ అన్నారు. ప్రజల పక్షాన ప్రజల కోసం , ప్రజాస్వామ్య ధర్మ సంస్థాపనార్థం, మానవ హక్కుల పరిరక్షణ నిమిత్తం కలం పట్టిన కవి కాళోజీ నారాయణరావు అని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ కె.వి.కష్టారెడ్డి, నిమ్స్ నాన్ ఫ్యాకల్టీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు, తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, పారా మెడికల్ ఉద్యోగ సంఘం నాయకులు, వైద్యులు, పారామెడికల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పనశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుట్ల జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాల్టీ బౌరంపెట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన హ్యాపీవర్స్ పాల్టీ, ప్లే స్కూల్ ను శనివారం ప్రభుత్వ వీప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-దుండిగల్



వికలాంగులు స్వయం ఉపాధిని సద్వినియోగం చేసుకోవాలి



• చైర్మెన్ వినీత్

నవతెలంగాణ- నేరేడ్‌మెట్

వికలాంగులు కోసం స్వయం ఉపాధి (సెల్ఫ్ ఎంప్లాయి మెంట్) పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చైర్మెన్ వినీత్ అన్నారు. శనివారం వికలాంగులకు ఐదు రోజులు ట్రెనింగ్ కార్యక్రమానికి ఆయన హజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యవస్థాపకత అభివృద్ధి కార్యక్రమం (ఐడియా) తెలంగాణలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వికలాంగులు తమ నైపుణ్యత, వారి ఇష్టానుసారం ఏదైనా వ్యాపారం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వారు ప్రావీణ్యత సంపాదించి, దానిని ఉపయోగించి జీవనోపాధికి తగిన చర్యలు పొందే విధంగా ఐదు రోజులు ట్రెనింగ్ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. దివ్యాంగులు తీసుకునే స్థాయి నుంచి, ఇచ్చే స్థాయి వరకు ఎదగాలన్న ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఐడియా ద్వారా ఇప్పటికే ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో 750 మందికి ప్రావీణ్యంలో ట్రెనింగ్ ఇచ్చి ఆర్థికంగా ఎదుగుదలకు తోడ్పడేందుకు కృషి చేస్తామని తెలిపారు. అల్వాల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... అవసరమైన వారికి తమ వంతు సహాయ కారం అంద చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మూర్తి, చంద్రమౌళి, రాహుల్ రావు, కాశీనాథ్ ,కృష్ణ నాయక్ ,ప్రకాష్ వినయ పాల్గొన్నారు.

పైప్ లైన్ పనులు పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-మల్కాజిగిరి

డివిజన్ పరిధిలో జరుగుతున్న పైప్ లైన్ పనులను కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్‌లో రూ. 38 లక్షల వ్యయంతో జరుగుతున్న పైప్ లైన్,బాక్స్ స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పనులను పర్యవేక్షించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పార్టీ నాయకులు, మేకల రాము యాదవ్, ఇన్స్పెక్టర్ నరేందర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డికి మర్రి జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్, కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి జన్మదినం సందర్భంగా మైసమ్మగూడలోని సీఎంఆర్ అగ్రికల్చర్ క్యాంపస్‌లో నిర్వహించిన త్రైలోక్య మోహన చండీ హోమ పూజలో మర్రి రాజశేఖర్‌రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పరితపిస్తూ, ప్రజల్లోనే తన జీవనం అంటూ జన సైనికులందిరిలో స్ఫూర్తిని నింపుతూ ముందుకు సాగుతున్న జనహృదయ నేతకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వరరెడ్డి, పాండుయాదవ్, నళినీకిరణ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముప్పిడి మధుకర్, ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అనునిత్యం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి : శంభీపూర్ క్రిష్ణ



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ, బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణని నియోజకవర్గ పరిధిలోని ప్రజలు శనివారం శంభీపూర్‌లోని కార్యాలయంలో కలిశారు. వారు వెంటనే సంబంధిత అధికారులతో ప్రజల సమస్యలు మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారంలో ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీ పరిధిలోని మైసమ్మగూడలోని మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీలో త్రైలోక్య మోహన చండీ హోమం నిర్వహించారు. మంత్రి మల్లారెడ్డి, కుటుంబ సభ్యులు ఈ త్రైలోక్య మోహన చండీ హోమం కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, సురభివాణి దేవితో పాటు పలువురు నాయకులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మతోచరణాలతో మల్లారెడ్డి కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మేడ్చల్ నియోజకవర్గ డ్వాక్రా మహిళలందరికీ తన బర్త్ డేను పురస్కరించుకుని మంత్రి మల్లారెడ్డి ఫ్రీ మెడికల్ హెల్త్ కార్డ్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తన బర్త్ డే సందర్భంగా చండీ యాగం నిర్వహించామనీ, మళ్లీ సీఎం కేసీఆర్ భారీ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని యాగం చేసినట్టు తెలిపారు. మల్లారెడ్డి మెడికల్ హబ్ డైరెక్టర్ ప్రీతిరెడ్డి మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చి బాధల నుంచి విముక్తి కలిగించే అమ్మవారిని దేశ ప్రజలను చల్లగా చూడాలని యాగం చేసినట్టు తెలిపారు. మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మెన్ డాక్టర్ భద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని మంత్రి మల్లారెడ్డి చండీ హోమం చేపట్టారని తెలిపారు. మంత్రి పుట్టినరోజు సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గంలోని డ్వాక్రా మహిళలకు భద్రారెడ్డి హెల్త్ కార్డులు అందజేశారు. భక్తులు, బీఆర్ఎస్ నాయకులు, మల్లారెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

వరల్డ్ టెన్నీస్ పోటీలకు ఎంపికైన క్రీడాకారుడికి సన్మానం

నవతెలంగాణ-బేగంపేట్



సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బండి మెట్‌కు చెందిన పొన్నాల సిద్దార్ధ్ ఈ నెల 18 నుండి 25 వరకు వరల్డ్ రైల్వే ఆధ్వర్యంలో జరిగే టెన్నీస్ పోటీలకు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా శనివారం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని నివాసంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సిద్దార్ధ్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సాయిమహేశ్వర్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

ప్రతిష్టాపన పూజలలో పాల్గొన్న మంత్రి తలసాని

నవ తెలంగాణ-కంటోన్మెంట్



200 సంవత్సరాల చరిత్ర కలిగి శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ దేవస్థానం అభి వృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శని వారం మోండా మార్కెట్ డివిజన్ శివాజీ నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ ఆలయంలో జరుగుతున్న బాలా లయ ప్రతిష్ట పూజలలో శనివారం మంత్రి పాల్గొన్నారు. ముందుగా మంత్రికి ఆలయ చైర్మన్ నర్సారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజల అనంతరం మంత్రికి వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటేష్, నరేందర్ రెడ్డి, అజయ్ యాదవ్, నరేష్, గోవిందన్, బీఆర్ఎస్ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, మహేందర్, జయరాజ్, మహేందర్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ నాయకులకు మంత్రి పరామర్శ

నవతెలంగాణ-బేగంపేట్



అమీర్‌పేట డివిజన్‌కు చెందిన ఇద్దరు బీఆర్ఎస్‌పార్టీ నాయకులను శనివారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. బీజేఆర్‌నగర్‌కు చెందిన కట్టా బలరాం, చైన్‌సింగ్‌లు గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొంది డిశ్చార్జి అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వారి నివాసాలకు వెళ్ళి పరా మర్శి ంచి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసు కున్నారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, కూతురు నర్సింహా, సంతోష్, సుమిత్ సింగ్, ప్రవీణ్ రెడ్డి, ఉమానాథ్ గౌడ్, శివ తదితరులు ఉన్నారు.

హైదరాబాద్‌లో కోయంబత్తూర్ ఫిల్టర్ కాఫీ అవుట్‌లెట్ ప్రారంభం

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



హైదరాబాద్‌లో కోయంబత్తూర్ ఫిల్టర్ కాఫీ కార్యాల యాన్ని శనివారం అమీర్‌పేట మెట్రో సమీపంలోని వాసవి ఎంపీఎం గ్రాండ్‌లో కార్పొరేట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసీపీ ప్రదీప్ కుమార్ రెడ్డి, స్వదేశ్ నెట్‌వర్క్స్ ఎల్ఎల్ పి - ఇండియా వ్యవస్థాపకుడు పి. వెంకట రామి రెడ్డి, శ్రీనిధి ఎడ్యుకేషనల్ గ్రూప్ చీఫ్ హెచ్ఆర్‌ఓ ఆశిష్ మిట్టల్, ఫెమినా మిస్ ఇండియా తెలంగాణ-2023 ఊర్మిళ చౌహాన్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రా, తెలంగాణలో కోయంబత్తూర్ ఫిల్టర్ కాఫీ అవుట్‌లెట్స్ ఫ్రాంచైజీలను వ్యాపారస్తులకు అందుబాటులోనికి తీసుకొని వచ్చారని, 2021 సంవత్సరంలో ప్రారంభమైన కోయంబత్తూర్ ఫిల్టర్ కాఫీ ఇప్పుడు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో అంతటా 65 అవుట్‌లెట్‌లను కలిగి ఉందన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ కోయంబత్తూర్ ఫిల్టర్ కాఫీ దక్షిణ భారత రాష్ట్రాల అంతటా విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందిన్నారు. దేశంలో ఆర్థిక వృద్ధికి, ఆవిష్కరణలకు వ్యవస్థాపకత కీలకమైన చోదకమని ఆశిష్ మిట్టల్ అన్నారు. ఇటీవలి కాలంలో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గణనీయమైన ప్రభావాన్ని సృష్టించింది,సాఫీగా వ్యాపార కార్యకలాపాలు, వేగంగా నిర్ణయం తీసుకోవడాన్ని సులభతరం చేస్తుందన్నారు. పి.వెంకట రామిరెడ్డి ఫిల్టర్ కాఫీతో తన అనుభవాన్ని పంచుకుంటూ, వచ్చే ఏడాది నాటికి 600 స్టోర్లకు విస్తరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కోయంబత్తూర్ ఫిల్టర్ కాఫీ ప్రయివేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడుగోపి మాట్లాడుతూచిన్న బడ్జెట్‌లో అవకాశాలను కోరు కునే వారికి ఇది ఆదర్శవంతమైన వ్యాపారమని, నిర్వహణ కోసం ఉచితంగాఅందిస్తామని, మొదటి 25రోజుల పదార్థాలతో పాటు,ఎటువంటిరాయల్టీఛార్జీలు లేకుండా 3లక్షలకు కోయంబత్తూర్ ఫిల్టర్ కాఫీ ఫ్రాంచైజీని పొందవచ్చు అని తెలిపారు.

అధికారంలో ఉండి ఎవరికి న్యాయం చేశారో చెప్పండి



కార్పొరేటర్ విజయరెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్ నియోజకవర్గంలో అధికారంలో ఉండి ఇప్పటివరకు ఎంమందికి న్యాయం చేశారు చెప్పాలని, ఎవరికి సహకారం అందించారో చెప్పాలని ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ నియోజకవర్గ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయరెడ్డి ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు సవాల్ విసిరారు.శనివారం నియోజకవర్గ పరిధిలోని వెంకటేశ్వర నగర్ డివిజన్‌లో గల సింగాడ బస్తీ వెల్ఫేర్ కమిటీకి చెందిన కమిటీ సభ్యులు బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్,సుధీర్, విక్కీ, వెంకట్, కృష్ణ, సుబ్బయ్య, కోటయ్య,కేశప్ప, కమల్ తదితరులు అధికార పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో ఆమె ఆధ్వర్యంలో చేరారు. కాంగ్రెస్ నాయకులు మూర్తి, గంగరాజు పాల్గొన్నారు.

కాళోజీ వ్యక్తి కాదు.. మహాశక్తి



- కాళోజీ స్ఫూర్తితోనే తెలంగాణ ప్రగతిపథం,
- నివాళులు అర్పించిన డిప్యూటీ మేయర్ దంపతులు మోతె శ్రీలత శోభన్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

కాళోజీ ఒక వ్యక్తి కాదు మహాశక్తి అని, ప్రజల పక్షం వహించిన ప్రజాకవి అని జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి కొనియాడారు. ఆధిపత్యాన్ని ప్రశ్నించిన స్వభావం గలవారని, అందుకే నేటి తరానికి ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని చెప్పారు. తార్నాకలోని తమ క్యాంపు కార్యాలయంలో కాళోజి చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సమస్యలను అన్యాయాలను తట్టుకోలేక ప్రజలకోసం 'తన గొడవ'ను కవిత్వం ద్వారా సున్నితంగా ఆవిష్కరించిన కాళోజీ స్ఫూర్తి, తెలంగాణ సాధనలో, ప్రగతిలో ఇమిడి ఉన్నదన్నారు. కాళోజీ ఆకాంక్షల మేరకు సాకారమైన తెలంగాణలో నారాయణరావు గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేసేలా సీఎం కేసీఆర్ అనేక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

మ్యాన్ హెూల్స్ తెరిస్తే కఠిన చర్యలు



సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్

నవతెలంగాణ-ఓయూ

డివిజన్ పరిధిలో మాన్‌హెూల్స్ తెరవడం వల్ల వాహన దారులు, రోడ్లపై నడిచే ప్రజలు ప్రమాదాలకు గురువుతున్నారని, అవి మూసే ఉంచాలని మ్యాన్ హెూల్స్ తెరువ వద్దని తెరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సికింద్రాబాద్ జోనల్ కమిషన్ రవి కిరణ్ తెలిపారు. నార్త్ జోన్ పరిధిలోని రోడ్లపై, కాలనీలలో ఉన్న రౌండ్, నాలుగు మూలల మ్యాన్ హెూల్స్‌ను కొంతమంది తెరిచి ఉంచడం ద్వారా వాటిలో పిల్లలు, పెద్దలు పడి మరణించే ప్రమాదం ఉందిని, ఎట్టి పరిస్థి తుల్లో ఎవరు మ్యాన్ హెూల్స్ తెరచి ఉంచకూడదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మ్యాన్ హెూల్స్ ఎవరైనా తెరిచి పెడితే వాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కేసులు నమోదు చేస్తామన్నారు. మ్యాన్ హెూల్స్ వల్ల ఎవరికైనా ఇబ్బందులు ఏర్పడితే వెంటనే జీహెచ్ఎంసి, జలమండలి అధికా రులకు ఫిర్యాదు చేయాలన్నారు. అధికారులు ప్రజలు వెంటనే తెరిచి ఉన్న మ్యాన్ హెూల్స్ ఎక్కడ ఉన్న మూసివేయాలని తెలిపారు.వర్షాకాలంలో స్థానికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

బండపల్లి ఎమ్మెల్యేగా దరఖాస్తు దాఖలు

నవతెలంగాణ- ఓయూ



అసెంబ్లీ అభ్య రులు దరఖాస్తు స్వీకరణ లో భాగంగా శని వారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండపల్లి సతీష్ సికింద్రాబాద్ నియోజకవర్గ అభ్యర్థిగా దరఖాస్తు అందజేశారు. గత ఎన్నికల్లో అయిన బీజేపీ నుండి పోటీ చేసి ఓటమి చూసిన ఈ మారు అవకాశం ఇస్తే తప్పకుండా సికింద్రాబాద్ నియో జక వర్గం నుండి బీజేపీ జెండా ఎగుర వేస్తాననిధీమావ్యక్తం చేశారు.

ఇల్లు కోల్పోయిన కుటుంబానికి అండగా ఉంటాం

- కూలిన ఘటనలో గాయపడ్డవారికి డిప్యూటీ మేయర్ పరామర్శ
- డబుల్ బెడ్ రూం ఇల్లు ఇప్పించేలా చూస్తామని హామీ

నవతెలంగాణ-ఓయూ



గత రెండు రోజుల కింద కురిసిన భారీ వర్షాల కారణంగా తార్నాక డివిజన్ చంద్రబాబునాయుడు నగర్‌లో శిథిలావస్థలో ఉన్న ఓ ఇల్లు కూలిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు గాయపడ్డారు. విషయం తెలుసుకున్న గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డితో కలిసి శనివారం ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం ఎలా జరిగిందో స్థానికులను అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డ మహిళను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వెళ్లి పరామర్శిం చారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్‌ను అడిగి తెలుసుకొని తమవంతు ఆర్థిక సాయం చేశారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న ఇండ్లల్లో ఉండొద్దని, వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మొన్నటి ఘట నలో ఇల్లు కోల్పోయిన బాధిత కుటుంబానికి డబుల్‌బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానికులు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కోలా వెంకటేశ్ యాదవ్, కొలసురేష్, మల్లేష్, శివశంకర్ పాల్గొన్నారు.

మైలర్ గడ్డలో కార్పొరేటర్ పర్యటన

నవతెలంగాణ-ఓయూ



మైలర్‌గడ్డ ప్రాంతంలో కార్పొరేటర్ సామలహేమ శనివారం పర్యటించారు. మైలర్‌గడ్డలో స్థానికుల ఫిర్యాదు మేరకు రోడ్లపై నీరు నిలుస్తుండటంతో స్థానికులు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించి ఆమె సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ సమస్యకు పరిష్కారం అయ్యేలా చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం వారి సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఎలాంటి సమస్యా ఉన్న మా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీ ర్ ఎస్ నాయకులు మురళి,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ ఆందోళన



నవతెలంగాణ-ఓయూ

ఏపీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం వారాసిగూడా చౌరస్థలో తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి వల్లారపు శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో ఏపీ ప్రభుత్వం సైకో జగన్ రెడ్డి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని, నిరసన తెలుపుతుండగా వారాసిగూడ పోలీసులు అరెస్ట్ చేసి వారాసిగూడ పోలిస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ నగర్ డివిజన్ అధ్యక్షులు గరిగే ప్రవీణ్ కుమార్, తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్, రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి శశిరేఖ, పొట్టి శ్రీను, వెంకటస్వామి, చిరంజీవిరాజు పాల్గొన్నారు.

బేగంపేటలో టీడీపీ శ్రేణుల ఆందోళన

తెలంగాణ-బేగంపేట్



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి అరెస్టులను నిరసిస్తూ సికింద్రాబాద్ బేగంపేటలోని రసూల్‌పుర కూడలి ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ శ్రేణులు ఆందోళన చేశారు. అక్రమంగా అరెస్ట్ చేసిన చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుల, శ్రీపతి సతీష్, పద్మవతి, బక్కని నర్సిహులు, ప్రవీణ్,రాజు తదితరులు పాల్గొన్నారు

నగరంలో సూత్రా ట్రై డేస్ సందడి

నవతెలంగాణ-బంజారాహిల్స్



నగరంలోని నోవోటెల్ హెచ్ఐసీసీలో ప్రీమియం ఫ్యాషన్ అండ్ లైఫ్‌స్టయిల్ ఎగ్జిబి షన్‌ను సూత్రా పరిచయం చేస్తుందనీ భారతదేశం అంతటా ఉన్న ప్రతిభావంతులైన దేశ ఫ్యాషన్ డిజైనర్లు తమ డిజైన్లను ప్రీమియం వినియోగదారులకు ప్రదర్శించడానికి సూత్రా ఒక వేదికగా నిలువనుందని సూత్ర నిర్వహకులు తెలిపారు. శనివారం బంజా రాహిల్స్‌లోని వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సూత్ర ప్రదర్శనకు సంబంధించిన బ్రోచర్‌ని ప్రముఖ నటి మందులు మోడల్స్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ షాపింగ్ ఫెయిర్లో మహిళల జాతి దుస్తులు, సందర్భానుసరంగా వినియోగించే దుస్తులు, సాంప్రదాయ దుస్తులు,ఫ్యూజన్ దుస్తులు, అలాగే ఆభరణాలు, ఉపకర ణాలు, గిఫ్ట్ ఐటమ్స్, హెూమ్మేర్, హస్తకళలు వంటి ఇతర ఉత్పత్తుల విభాగాలు ప్రదర్శించబడతాయని వారు తెలిపారు. ప్రముఖ వ్యాపారవేత్తలు,సెలబ్రిటీలు ఫ్యాషన్ రంగ నిపుణులు మక్కువ ఉన్నవారు, చూపుతున్న శ్రద్ధను సాధారణ ప్రజానీకం సైతం చూపుతూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూత్రా ఎగ్జిబిషన్ ఆధునిక రంగు పాలెట్స్ యొక్క ట్విస్ట్తో ఒక లగ్జరీ సాంప్రదాయ భారతీయ దుస్తులను తెస్తుందన్నారు.! అన్ని ఫ్యాషన్ లేడీస్, ఈ సీజన్లో ఒక చల్లని పిల్ తీసుకోవాలని, ఈ ఎగ్జిబిషన్లో కలిసి పాల్గొనాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

ఆలయంలో మంత్రి మల్లారెడ్డి పూజలు

నవతెలంగాణ-కంటోన్మెంట్



కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి తన జన్మదినాన్ని పురస్క రించుకొని శని వారం తాడుబండ్ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టింకుగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన చేసిన ఈ పూజలకు మంత్రి మల్లారెడ్డి తన సతీమణితో హాజరై పూజలు చేశారు. అంతకుముందు టింకు గౌడ్ మంత్రి మల్లారెడ్డి నివాసం వద్ద భారీ కేకను కట్ చేసి శుభాకాంక్షలు చెప్పారు.మంత్రికికార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఓయూలో క్లిన్ అండ్ గ్రీన్

నవతెలంగాణ-ఓయూ



ఓయూ గ్రంధాలయం ఒక సరస్వతి నిలయంలో శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా భాగంగా ఓయూలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ లైబ్రరీ ఎదుట నాలుగో కార్యక్రమం కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఇస్లావత్ వెంకన్న, బానోతు శ్రీను, కొర్ర భౌసింగ్ వర్షాకాల ప్రభావంతో గ్రంథాలయ పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలు చెత్తాచెదారం తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్లీన్‌అండ్ గ్రీన్ కార్యక్రమము నిర్వహిస్తూ యూనివర్సిటీ లైబ్రరీ ఎదుట ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టించడానికి తమకు రెండో శనివారం సెలవు కావడంతో క్లిన్ అండ్ గ్రీన్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్డీ స్కాలర్స్ పీజీ స్టూడెంట్స్‌తో పాటుగా బి. బాలసుబ్రహ్మణ్యం, శ్రీకాంత్, రాజీవ్ , తదితరులు పాల్గొన్నారు.

మాయ మాటలతో మోసం చేస్తున్న సీఎం కేసీఆర్

ప్రేమ్ కుమార్

నవతెలంగాణ-బేగంపేట్



త్వరలో జరగబోయే ఎన్నికల్లో బీజేపీ తప్పకుండా ఘనవిజయం సాధిస్తుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జి హరీష్, ప్రేమ్ కుమార్ అన్నారు. బేగంపేటలో శనివారం చాయ్‌పై చర్చ కార్యక్రమంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని , ఉచిత పథకాల పేరుతో ప్రజలను మాయమాటలు చెప్పి వారికి ఎటువంటి పథకాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని, ఈసారి ప్రజలు గట్టిగా గుణపాఠం చెప్తారని అని తెలిపారు. ఈసారి కూకట్పల్లిలో కూకట్‌పల్లి యోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో మహాదీక్ష ప్రారంభం

నవతెలంగాణ-కంటోన్మెంట్



మంద కృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు కంటోన్మెంట్ ఇంచార్జ్ ఇటుక శ్రీ కిషన్ మాదిగ ఆధ్వర్యంలో శనివారం తిరుమలగిరి మొదటి రోజు మహా దీక్షలు ప్రారం భించారు. శీతాకాల సమావేశంలో బీజేపీ ప్రభుత్వం వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని, లేని యెడల మాదిగల విశ్వరూపం చూడాల్సి వస్తుందని శ్రీకిషన్ మాదిగ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ బోయినపల్లి డివిజన్ ఇన్‌చార్జి మంద మధుకర్ మాదిగ, అధ్యక్షుడు బ్యాగరీ నరసింహ, కాంపల్లి శ్రీకాంత్,విష్ణు మాదిగ, నరసింహ పాల్గొన్నారు

మేనిఫెస్టో కమిటీ మెంబర్‌గా మర్రి ఆదిత్యరెడ్డి

నవతెలంగాణ-బేగంపేట్



ఎంసీఆర్ఎఫ్ చైర్మన్, టీపీసీసీ సభ్యులు మర్రి ఆదిత్య రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో కీలక పదవీ దక్కింది. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీని నియమించింది. ఈ కమిటీలో మర్రి ఆదిత్య రెడ్డిని మెంబర్‌గా చేర్చింది. ఈ కమిటీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, అభిప్రాయాలకు అనుగుణంగా మేనిఫెస్టో రూపొందించడంలో కీలక పాత్ర పోషించనుంది. ఈ సందర్భంగా మర్రి ఆదిత్యరెడ్డి మాట్లాడుతూ..పార్టీ అప్పగి ంచిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహి స్తామన్నారు. రానున్న ఎన్నికల్లో కాం గ్రెస్ ప్రభుత్వం గెలిచేలా విధివిధానాలు రూపొంది స్తామని పేర్కొన్నారు. పార్టీలో గౌరవ ప్రదమైన పదవీ అప్పగిం చినం దుకు అధిష్టానానికి ధన్యవాదాలు తెలి పారు. ఈ సందర్భంగా సనత్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.

బన్సిలాల్ పేట్ డివిజన్‌లో ఉచిత కంటివైద్య శిబిరం

- డాక్టర్ రవీందర్ గౌడ్

నవతెలంగాణ-బేగంపేట్



సనత్‌నగర్ నియోజకవర్గంలో అందులు లేకుండా చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు శంకర నేత్రాలయం నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ రవీందర్ గౌడ్ తెలియజేశారు. బన్సీలాల్‌పేట డివిజన్లోని మేకలమండి శనివారం ఉచిత వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. మేకలమండిలో వెల్డింగ్ చేసే 150 మంది కార్మికులకు కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలను పంపిణీ చేశారు. ఇక అవసరమైన వారికి ఆపరేషన్లు కూడ నిర్వహిస్తామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సనతనగర్ నియోజకవర్గంలోని చాల బస్తీలలో ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి ఉచితంగా మందుల పంపిణీతోపాటు వందలాది మందికి శస్త్ర చికిత్సలను కూడ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం కళ్ళకలక వ్యాధి విజృంబిస్తున్న నేపధ్యంలో ప్రజలంతా జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చె పాడుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదు, కమాల్రాజ్, రమేష్. సి. బాబు, అనిఫ్ తదితరులు పాల్గొన్నారు.

విష్ణు భగవాన్ ఆలయంలో ఘనంగా వార్షికోత్సవం



నవతెలంగాణ-కంటోన్మెంట్

బొల్లారం, కొత్త బస్తీ విష్ణు భగవాన్ దేవాలయం వార్షికోత్సవం కార్యక్రమం శని వారం ఆలయ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి శ్రీగణేష్ ఫౌం డేషన్ చైర్మన్ శ్రీగణేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. విష్ణు భగవాన్ ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని కోరుకున్నారు.

మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా అదే విధంగా తాగి వాహనాలు నడిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 17 మంది డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని నాంపల్లి 10ఎంఎం కోర్టులో ప్రవేశపెట్టారు. వారికి రూ.12,800 రూపాయలను జరిమానా విధించినట్లు వారు తెలిపారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ మద్యంతాగి వాహనాలు నడిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా జైలకు కూడా పంపిస్తామని వాహనదారులను హెచ్చరించారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా : లాస్య నందిత




నవతెలంగాణ-కంటోన్మెంట్

మహిళలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నివేళలా అండగా ఉంటారని కంటోన్మెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందిత అన్నారు. శనివారం కంటోన్మెంట్ నియో జకవర్గ చెందిన పలు వార్డుల మహిళలు లాస్య నందిత ఆధ్వర్యంలో గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా లాస్య నందిత మాట్లాడుతూ మహిళల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని, మహిళా అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని అని చెప్పారు.

చంద్రబాబు అరెస్ట్ హాస్యాస్పదం

టీడీపీ తార్నాక డివిజన్ అధ్యక్షుడు గండికోట విజయ్ కుమార్

నవతెలంగాణ-ఓయూ



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్ట్ హాస్యాస్పదంగా ఉందని తార్నాక డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గండికోట విజయ్ కుమార్ ఒక ప్రకటనలో ఖండించారు.జగన్మోహన్ రెడ్డి ఎక్కడ తన అక్రమాలు ఎక్కడ బయటపడతాయని ప్రజల దృష్టి మళ్లించడానికి ఆడిన నాటకం ఇది.తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి తను చేసిన లక్షకొట్ల అవినీతిని కప్పి పుచ్చుకోవడనికి ఇతరులమీద అక్రమ కేసులు పెట్టడం దారుణమన్నారు. చంద్రబాబు నాయుడుని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

మంత్రి మల్లారెడ్డికి సీఎం కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగా శనివారం సీఎం కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మంత్రి మల్లారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

జలమండలిలో ఘనంగా కాళోజీ జయంతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజా కవి, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు కాళోజీ నారాయణరావు జయంతిని జలమండలిలో ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు. కాళోజీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ తన కవితలు, రచనల ద్వారా తెలంగాణ ప్రజలను చైతన్యపరిచి, వారి ఆవేదనను బయటి ప్రపంచానికి చాటి చెప్పారని ఆయన సేవల్ని కొనియాడారు.

జవహర్‌నగర్‌లో వ్యక్తి దారుణ హత్య





వేణు (ఫైల్ ఫోటో)

- కారుతో గుద్ది.. కిరాతకంగా గొంతుకోసి..
- హత్యకు పాతకక్షలు, భూ లావాదేవీలే కారణమా?
- భయందోళనకు గురైన స్థానికులు
- క్లూస్ టీంతో వివరాలు సేకరిస్తున్న జవహర్ నగర్ పోలీసులు

నవతెలంగాణ-జవహర్ నగర్

ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తు తెలియని దుండగులు కారుతో గుద్ది... అతి కిరాతకంగా గొంతుకోసి హత్యచేసి పరారయ్యారు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... జవహర్ నగర్‌లోని లక్ష్మీనర్సింహాకాలనీలో వేణు, భార్య కూతురుతో కలిసి నివాసముంటున్నాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవాడు. శనివారం రాత్రి 7 గంటల సమయంలో చెన్నాపురం నుంచి లక్ష్మీనర్సింహాకాలనీకి బైక్‌పై వెళ్తుండగా చెన్నాపురంచెరువు వద్ద గుర్తు తెలియని దుండగులు వెనుక నుంచి వచ్చి కారుతో గుద్ది కిరాతకంగా కత్తితో మెడను కశారు. దాంతో వేణు అక్కడికక్కడే మృతి చెందాడు. భూ వివాదాలు, పాత కక్షల కారణంగానే హత్య జరిగిందని ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దుండగులు స్విఫ్ట్ కారును అక్కడే వదిలేసి పారిపోయారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూసీటీంతో వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాం ధీ దవాఖానాకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

హయత్‌నగర్‌లో కుంగిన రోడ్డు..



నవతెలంగాణ-హయత్‌నగర్

ఇటీవల కురుస్తున్న వర్షాలకు హాయత్ నగర్ డివిజన్ పరిధిలో ఉన్న హై వే బావర్చ్ ఎదురుగా ఉన్న రాఘవేంద్ర సమీపంలో రోడ్డుపై భారీ వాహనాలు వెళ్లడంతో రోడ్డు కుంగి పోయింది. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి విచ్చేసి అక్కడ రక్షణ కవచం ఏర్పాటు చేశారు. చిన్న పిల్లలు, వాహనాలు అందులో పడకుండా ఉండేందుకు చుట్టుపక్కల వారికి సూచించారు. అదేవిధంగా ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడిన కార్పొరేటర్ వెంటనే మరమ్మతులు జరిపించాలని విన్నవించారు. ముఖ్యంగా నిత్యం రద్దీగా రోడ్డు మార్గం కనుక వాహనదారులు ఇటు వైపు నుంచి వెళ్లకుండా పోలీస్ శాఖ తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో బీజేపీ నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ, డ్రయినేజీ అసిస్టెంట్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో ఓ తల్లికి సత్వర న్యాయం



నవతెలంగాణ-కాప్రా

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోర్టు భవన సముదాయంలో జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా శనివారం మల్కాజిగిరి జిల్లా ప్రధాన న్యాయ మూర్తి,ఛైర్మన్ బి.ఆర్ మధుసూదన్ రావు, జిల్లా సివిల్ న్యాయమూర్తి, సెక్రటరీ జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ డి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బెంచ్ లో ఓ తల్లికి సత్వర న్యాయం లభించింది. పీర్జాదిగూడకు చెందిన ఓ వృద్ధురాలు తన కొడుకు విదేశాల్లో ఉంటూ పట్టించుకోవడం లేదంటూ ఇంట్లో నుండి పంపించేశారని కోర్టును ఆశ్రయించిన విషయంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా న్యాయ మూర్తుల సమక్షంలో అత్తా కోడళ్ళ మధ్య రాజీ కుదిర్చారు. నెలకు 7 వేల రూపాయలు తన అత్తకు ఇవ్వాలని కోడలికి సూచిస్తూ ఆ వృద్ధురాలికి సత్వర న్యాయం అందించారు. ఇందుకు ఆ వృద్ధురాలు, కోడలు సంతోషం వ్యక్తం చేస్తూ ఇలాంటి అవకాశాన్ని కల్పించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కు కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ సివిల్ న్యాయ మూర్తి డి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ వృద్ధులు వారి పిల్లలకు ఇచ్చిన వాటాల విషయంలో వారి హక్కులను వారు కాపాడుకోవాలని తెలిపారు.

గోషామహల్‌లో దూసుకుపోతున్న ఆర్‌వీ మహేందర్



- ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజల్లోకి..
- చురగొంటున్న అన్ని వర్గాల ప్రజలు..
- అంతర్గతంగా దూసుకుపోతున్న ఆర్వీ
- అధిష్టానం ఆర్వీ వైపు మొగ్గు చూపుతున్నట్టు ప్రచారం..

నవతెలంగాణ - ధూల్ పేట్

గోషామహల్‌లో ఉద్యమ కారుడు ఆర్వి మహేందర్ కుమార్ ప్రజల్లో తమదైన శైలిలో ముద్ర వేసుకుంటున్నారు. నాడు తెలంగాణ కోసం ఉద్యమించిన పోరాడిన ఆయన నేడు కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తున్నాడు. నియోజకవర్గంలో వాడ వాడలా తిరుగుతూ ప్రజల మన్ననలు చూరగొన్నాడు. స్థానిక నాయకుల, కార్యకర్తల, ఉద్యమకారులను ఐక్య పరచుకొని ప్రజలతో మమేకమై ప్రజలతో ఉంటున్నాడు. ఈ సమాచారం అధిష్టానం దృష్టికి వెళ్లినట్టు, గోషామహల్ నుంచి ఆర్వికి ఇచ్చే యోచనలో జరుగుతున్నట్టు ఆయా ప్రాంతాల్లో వారు చర్చించుచున్నట్టు తెలుస్తుంది.



గోషామహల్ నియోజక వర్గం ప్రజల్లోకి ఆర్వీ మహేందర్ కుమార్ బీఆర్ఎస్ ప్రచారంతో దూసుకుపోతున్నాడు. నాడు తెలంగాణ రాష్ట్ర సాధనయే ధ్యేయంగా పోరాడిన ఆయన గోషామహల్ గులాబీ జెండా ఎగుర వేస్తానని అన్ని వర్గాల ప్రజలను సమయత్తపరుస్తున్నారు. నియోజక వర్గంలోని డివిజన్‌ల వారిగా స్థానిక నాయకులతో కలిసి బస్తిలలో పర్యటిస్తున్నారు. అన్ని సామాజిక వర్గాల మద్దతు పొందుతూ, అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తున్నారు. స్థానిక రాజకీయాలు ఎవరికి వారే ఏమునాతీరే పరిస్థితులు ఉన్నాయని పలువురు అనుకోవడం విశేషం. గోషామహల్ పరిణామాల బట్టి అధిష్టానం గోషామహల్ టికెట్ పెండింగ్ పెట్టిన విషయం తెలిసిందే. అయితే మీరే పోటిచేయండని పలువురు ప్రోత్సహించడంతో ఆర్వీ మహేందర్ కుమార్ స్థానికంగా బీఆర్ఎస్ జెండా ఎగుర వేస్తానని ధీమా.వ్యక్తం చేస్తున్నారు.

గోషామహల్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుడు సీనియర్ నాయకులు ఆర్ వి మహేందర్ కుమార్ సీఎం కేసీఆర్‌ను కోరుతున్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. గత 24 ఏండ్లుగా పార్టీనే నమ్ముకుని పని పనిచేస్తున్నానని చెప్పారు. ఎలాంటి పదవులు ఆశించకుండా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశానన్నారు. నియోజకవర్గంలో అన్ని వర్గాల మద్దతు తనకు ఉందని అన్నారు. అవకాశం ఇస్తే ప్రభంజనం సృష్టిస్తానన్నారు. తెలంగాణ ఉద్యమంలో అప్పటి ఒత్తిడి లను తట్టుకొని నిలబడ్డానన్నారు. ప్రజలు ఉద్యమ కారులు తన వెంటే ఉన్నారని చెప్పారు. అన్ని సామాజిక వర్గాల ప్రజలు, కుల సంఘాలు తనకు అధిష్టానం టికెట్ ఇస్తే గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. సీఎం కేసీఆర్. మంత్రి కేటీఆర్‌లను కలిసి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరినట్టు తెలిపారు. తనకు టికెట్ ఇస్తే ఉద్యమ కారులకు న్యాయం చేసినట్టు అవుతు ందని చెప్పారు. దేశంలోనే సంక్షేమ పథకాల్లో తెలంగాణ నెంబర్ వన్ అని, రాష్ట్రంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.





నిమ్స్‌లో ఎథిక్స్ అండ్ రెగ్యులేషన్స్‌పై వర్క్ షాపు

నవతెలంగాణ-సిటీబ్యూరో

పంజాగుట్ట నిమ్స్‌లోని క్లినికల్ ఫార్మకాలజీ అండ్ థెరాప్యూటిక్స్ విభాగం ఇండియన్ సొసైటీ ఫర్ క్లినికల్ రీసెర్చ్‌తో కలిసి శనివారం గుడ్ క్లినికల్ ప్రాక్టీస్ (జీసీపీ), ఐసీఎంఆర్ ఎథికల్ గైడ్‌లైన్స్, ఎన్‌డీసీటీ రూల్స్‌పై వర్క్‌షాపు నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌ను నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.బీరప్ప, డీన్ డాక్టర్ అజా రాజశేఖర్, అసోసియేట్ డీన్ డాక్టర్ పద్మజదుర్గ, ప్రొఫెసర్ అండ్ హెచ్‌ఓడీ క్లినికల్ ఫార్మకాలజీ డాక్టర్ పి.ఉషారాణి, ఐసీఎంఆర్‌కి చెందిన డాక్టర్ గౌరవ్ మాథుర్, డాక్టర్ నంజరాజేఉర్స్, డాక్టర్ సుమనాసేన్ అధికారికంగా ప్రారంభించారు. ఈ వర్క్ షాప్‌లో ముఖ్యంగా ఎథిక్స్ కమిటీ, పరిశోధకుల బాధ్యతలు ఇంకా పరిశోధన సమయంలో మానవ విషయాల రక్షణపై చర్చించారు. కొవిడ్ సమయంలో కొత్త ఔషధాలు, వ్యాక్సిన్‌పై పరిశోధన కీలక పాత్ర వహించిందని డైరెక్టర్ డాక్టర్ బీరప్ప తెలిపారు. ఎథిక్స్ కమిటీ సభ్యులు 4 పరిశోధనలకు నైతికంగా పరిశోధన చేయడానికి ఈ వర్క్‌షాప్ ఎంతగానో తోడ్పడుతుందని డాక్టర్ పి.ఉషారాణి తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో 100పైగా విభిన్న సంస్థల సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.




చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పి.సాయిబాబా నేతృత్వంలో శనివారం అశోక్‌నగర్ చౌరస్తాలో ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ప్రధాన కర్యదర్శులు నలెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఇన్‌చార్జ్ బిల్డర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-సిటీబ్యూరో



సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న సెల్ ఫోన్లను ట్రేస్ అవుట్ చేసి 10 సెల్ ఫోన్ లు శనివారం క్రైమ్ టీం సిబ్బంది ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ -చైతన్యపురి

నిశంత్ కథల్లో దేశ సంస్కృతుల మధ్య సంఘర్షణకు దర్పణం



- సాహిత్య అకాడెమీ చైర్మెన్ జూలూరి గౌరీ శంకర్

నవతెలంగాణ-కల్చరల్

దేశాల సంస్కృతులు, సామాజిక సంబంధాల మధ్య జరిగే ఘర్షణను రచయిత నిశాంత్ ఇంజమ్ శక్తివంతమైన కథలుగా మలిచారని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరు గౌరీ శంకర్ అన్నారు. శనివారం రవీంద్ర భారతి సమావేశ మందిరంలో నిశాంత్ ఇంజమ్ రాసిన 'ది బెస్ట్ పాజిబుల్ ఎక్స్‌పీరియన్స్' "కథల సంపుటిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాలలో స్థిరపడిన వారి సంఘర్షణలను, అస్తిత్వ వేదనను ఆంగ్లంలో అద్భుతంగా కథలుగా అందించారని అన్నారు. నిశాంత్ కథల సంపుటి ద్వారా తెలంగాణ ప్రాంత చైతన్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని పేర్కొన్నారు. అమెరికాలో నివసిస్తున్న నిశాంత్ తెలంగాణ నేలతో తన అనుబంధాన్ని, అనుభూతులను, విదేశీ అనుభవాలను కథలుగా రాశారని తెలిపారు. భవిష్యత్‌లో మన దేశానికే పేరు తెచ్చే ప్రఖ్యాత రచయితగా ఎదుగుతారన్న విశ్వాసాన్ని జూలూరు వ్యక్తం చేశారు.

నిశాంత్ రాసిన 'ది బెస్ట్ పాసిబుల్ ఎక్స్‌పీరియన్స్' పుస్తకం పై పలువురు సాహితీవేత్తలు ముఖాముఖి చర్చ జరిపారు. ఈ చర్చా కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు సమన్వయ కర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సాహితీవేత్త శ్రీధల స్వామి, ప్రముఖ రచయిత్రి పింగళి చైతన్య అడిగిన ప్రశ్నలకు నిషాంత్ జవాబిస్తూ తన అనుభవాల ఆధారంగా వివరించి చెప్పారు. నిశాంత్ మాట్లాడుతూ ఈ పుస్తకంలో పదకొండు కథలు ఉన్నాయని అందులో ఆరు కథలు తన విదేశీ జీవితానికి సంబంధించిన కథలని తెలిపారు. మరో ఐదు కథలు మానవ సంబంధాలు ఉద్వేగాలను తెలియజేస్తూ సాగిన కథలుగా విశ్లేషించి చెప్పారు. ప్రవాసులు కుటుంబ సభ్యులతో కలిసి గడిపే జీవితాన్ని కోల్పోతారని, వాళ్ళు పోగొట్టుకున్న కుటుంబ జీవితాలను కేవలం జ్ఞాపకాలలో నిక్షిప్తం చేసుకుని, ఆ అనుభూతుల తృప్తి పడతారని, కాని ఆ వెలితి ఎన్నటికీ పూరించలేనిదని తెలిపారు. తన రచనలు ఎంతోకొంత భారతీయ సమాజంపై ప్రభావం చూపిస్తే తన రచనలకు సార్థకత చేకూరినట్లేనని, అందుకే ఈ మట్టిపై ఈ పుస్తకాన్ని ఆవిష్కరించుకుంటున్నానని అన్నారు.

ఈ కార్యక్రమంలో రచయిత్రి పింగళి చైతన్య మాట్లాడుతూ నిశాంత్ రాసిన కొన్ని కథలు దు:ఖాన్ని కలిగించాయని తెలిపారు. సాధారణంగా ఇతర దేశాలకు వెళ్ళినవారు రాసే పద్ధతులకు భిన్నంగా మానవ సంబంధాలను సున్నితంగా స్పృశించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి కార్యాలయ ప్రజా సంబంధాల అధికారి వనం జ్వాలా నర్సింహారావు, సామాజిక విశ్లేషకులు ఐ.వి. రమణరావు, తెలంగాణ సాహిత్య అకాడమి సెక్రటరీ నామోజు బాలాచారి, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, తెలంగాణ బుక్‌ట్రస్ట్ కార్యదర్శి కోయ చంద్రమోహన్, కొండపల్లి పావన్ జర్నలిస్ట్ నెల్లూరు నర్సింహారావు, కొండూరి వీరయ్య, జతిన్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణం వందే జగద్గురుమ్ నయనానందకరం



నవతెలంగాణ-కల్చరల్

ఇదేమా గోకులం కాకుటూరి పద్మావతి రచించిన గీతాన్ని నర్త కీ మణులు లాస్య నర్తనం తో అరభించి వాగ్గేయకారుడు వెంకటసుబ్బయ్యర్ కీర్తన స్వాగతం కృష్ణా ను మనోహరంగా నర్తించారు. తెలుగు విశ్వవిద్యాలయం లోని ఎన్.టీ.అర్.కళా మందిరంలో నత్య కిన్నెర సంస్థ నిర్వహణ లో కృష్ణం వందే జగద్గురుమ్ పేరిట వాగ్గేయకారుల కీర్తనలు నత్య రూపంలో ప్రదర్శించారు.గురువు డాక్టర్ ఉషాగాయత్రి శిష్య బృందం వాసవి,నీరజ,వైష్ణవి,దీపిక, సహస్ర, లౌక్య తదితరులు అన్నమయ్య కీర్తన ముద్దుగారే యశోద, నారాయణ తీర్థ తరంగం కష్ణంకలయ సఖీ సుందరం లను రస బంధు రం గా నర్తించారు

IN THE COURT OF THE II ADDL DISTRICT JUDGE AT WARANGAL
O.S. NO. 25/2003

Between :
Pabbathi Krishna Murthy ...Plaintiff
And
Pabbathi Viswanadham @ Prakasham 85 Others ...Defendants

SUMMONS

To,
(D12) **Pulluri Vimala,** D/o. late. Laxminarayana, W/o. Srinivas, Age: 47 years, Occ: Housewife, R/o. Tolichouki, Hyderabad.

Please take summons that the above suit is filed by the plaintiff against you and others for partition and separate possession of the schedule property. The said case is posted on 27-09-2023 for your appearance. Therefore, you are hereby requested to appear before the said court on the said date at 10:30 AM either in person or through an advocate, failing which the matter will be decided exparte.

(By the order of the Hon'ble court)
Y. SHYAM SUNDER REDDY, B.Sc.,LLB
AP/319/1987
ADVOCATE - HANAMKONDA
Cell: 98483 89334
Counsel for Plaintiff

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE,MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT : KUKATPALLY
O.S. No. 6 OF 2021

Between:
Sri Kyasa Harieshwar, S/o Kyasa Srinivasa Rao,Aged about 32 years, Occ – Business
2. Smt. Amar Jyothi, W/o Kyasa Srinivasa Rao,Aged about 53 years, Occ – Housewife
3. Shri. Kyasa Muralidhar,S/o Kyasa Srinivasa Rao,Aged about 36 years, Occ – Business
4. Smt. Kyasa Vani, W/o Kyasa Muralidhar,Aged about 35 years, Occ – Housewife
5. Kyasa Raghunath, S/o Kyasa Srinivasa Rao,Aged about 34 years, Occ – Business
6. Kyasa Keerthi, W/o Kyasa Raghunath,Aged about 30 years, Occ – Housewife
Plaintiffs No. 2 to 6 are being Represented by their GPA Holder Sri Kyasa Harieshwar, S/o Kyasa Srinivasa Rao,Aged about 32 years, Occ – Business
All R/o 1-33-149, Lake Ville Extension,Gun Rock Road, TSRTC Colony,Tirumalagiri, Secunderabad – 500015 ...Plaintiffs
AND
1. Mr. K. Rajagopal Rao, S/o Late K. Thirupathi Rao,Aged about 57 years,R/o Villa No. 108, Ashoka-Ala-Maison,Dhulapally Road, Kompally, Hyderabad – 500014
2. M/s Hinduja Leyland Finance Ltd.3-11-14/1, Third Floor, Sivaganga Colony,LB Nagar – Uppal Road, Sai Nagar, Chanakyapuri,Hyderabad, Telangana – 500074
3. Canara Bank, Basheerbagh Branch, Avanthi Nagar, Basheerbagh Hyderabad ...Defendants

To,
Canara Bank,
Basheerbagh Branch,
Avanthi Nagar, Basheerbagh
Hyderabad ...Defendant No.3

Please take notice that the above said O.S. has been filed by the Plaintiff seeking Specific Performance.

The Hon'ble Court has posted the above said matter on 27-09-2023 for your appearance, if any. Please appear at 10:30 A.M. before the above mentioned court on 27-09-2023 with any objections failing which the above said matter will be decided in your absence and on merits.

(By Order of Hon'ble Court)
Sd/- Ashish Samat - Advocate
Plot No.6, H.No.1-8-91/14 First Floor,Above Dr. Mahesh's Office, Jawahar Nagar, P.G. Road, Secunderabad 500009
Ph +919885085951

IN THE COURT OF THE HON'BLE 1ST ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
O.S.N.O 1339 of 2021

Between :
Cheruvugari Bhagyamma. ...Plaintiff / Petitioner.
AND
KavaliSreenu & Others. ...Defendant's/ Respondents.

To,
S. Manasa D/o. S.Ram Babu Aged 27 years, Occ: Household, R/o. H.No. 1-1-3890/20/A/1, Ashok Nagar, Extensions, Hyderabad

Where as the plaintiff have filed the above suit for partition and separatepossession against the defendants in respect of the suit said scheduled Land, the case is posted to 25.09.2023for objection. If any person having any interest may approach before theHon'ble Court on the day at 10:30 AM., either in person or through pleader, failing which the matter will be decided as per Law.

// BY ORDER OF THE COURT //
M. SRINIVAAS
Advocate,
Sangareddy.

IN THE COURT OF THE HON ' BLE I st ADDL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: RAJENDRANAGAR
O.S No. 196 OF 2023

BETWEEN:
Mohammad Wajeed and another ...Plaintiff
AND
1.The Tahsildar, Rajendranagar mandal, Ranga Reddy District
2.The Rajendranagar Municipality, Rep. by its Municipal Commissioner,Rajendranagar mandal, Ranga Reddy District
3. TO ALL CONCERNED .....Defendants

PUBLIC NOTICE

It is hereby informed that Mohammad Wajeed and Smt. Shaheen Begum have filed a Suit with O.S No. 196 of 2023 on the file of the Hon'ble Ist Addl Junior Civil Judge, Ranga Reddy District at Rajendranagar, for Declaration to declare Sri.Mohammad Saleem who is the father of Plaintiff No.1 and husband of Plaintiff No.2 as dead as he has been missing since 2015 and the Hon'ble Ist Addl Junior Civil Judge, R.R.District at Rajendranagar has ordered to issue publication for Appearance, as such if any person/s is/are having any objections they may appear before this court on 25.09.2022 at 10.30 AM either in person or through an Advocate failing which the matter will be decided on merits.

BY ORDER OF THE COURT
N.MADHURI

IN THE COURT OF THE HON' BLE I SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT:HYDERABAD
S.O.P No. 80 OF 2023

Between:
Smt. Kotha Anuradha others ....Petitioners
AND
Punjab National Bank & others
4. All Concerned .....Respondents

NOTICE

To
All Concerned
Take notice that my clients Smt. Kotha Anuradha & others has filed the above Succession O.P. seeking to grant Succession certificate in their favour in respect of the schedule property i.e., collection of original documents and other related linked documents from the Respondent bank, of deceased Late Kotha Vinay Kumar, died on 10.07.2018, against you in General and the above case is posted on 04.10.2023, if anyone has any objections may appear on 04.10.2023 at 10.30 am before the Hon'blel Senior Civil Judge City Civil Court at Hyderabad with material evidence by person orthrough counsel, else the matter will be heard as per law.

(BY THE ORDER OF THE COURT)
K.S.SUNEEL
ABHISHEK AGARWAL
ADVOCATES
Flat No.G3, Vishwapriya Castle,Rd.No.3 St.No.13,Vijayapuri Colony, Kothapet, Hyderabad

NOTICE TO GENERAL PUBLIC

The General public hereby informed that Smt. **N. SAVITHA W/o. Sri. N. CHANDRA SHEKAR,** aged bout 42 years, Occ: House Wife, R/o. Plot No. 60, Chilkanagar, Uppal,Medchal-Malkajgiri District, Telangana State., has approached the Maredpally Branch,Shriram Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Smt. N. SAVITHA** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the piece and parcel of the Plot No.122 Southern Part, Phase-I, in Survey No. 148 part, admeasuring 200 Sq. yds, or 167.2 Sq. mts., Situated at Ankushapur Village and Grampanchayath, Gahatkesar Mandal, the then Ranga Reddy District, present Medchal-Malkajgiri District, Telangana State and bounded by: NORTH Plot No. 122 Northern Part,SOUTH:30 Wide Road, EAST: Plot No. 123, WEST: Plot No. 121.

P. SRINIVASA RAO
ADVOCATE
FLAT No. A-14, G.F. SRINIVASA HEIGHTS APTS ADARSHNAGAR, UPPAL, HYDERABAD — 39
(M) 93466 66438

IN THE COURT OF THE HON'BLE 1ST ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
I.A.N.O 784 of 2021
IN
O.S.N.O 1339 of 2021

Between :
Cheruvugari Bhagyamma. ...Plaintiff / Petitioner.
AND
KavaliSreenu& Others. ...Defendant's/ Respondents.

To,
S. Manasa D/o. S. Ram Babu Aged 27 years, Occ: Household, R/o. H.No. 1-1-3890/20/A/1, Ashok Nagar, Extensions, Hyderabad

Where as the plaintiff have filed the above suit for partition and separate possession against the respondent's in respect of the suit said scheduled Land, the case is posted to 25.09.2023 for objection. If any person having any interest may approach before the Hon'ble Court on the day at 10:30 AM., either in person or through pleader, failing which the matter will be decided as per Law.

// BY ORDER OF THE COURT //
M. SRINIVAAS
Advocate,
Sangareddy.

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL-JUDGE, CITY CIVIL COURTS, AT : HYDERABAD, TELANGANA STATE
O.S.NO. 4993 OF 2022

Between
Union Bank of India, Banjarahills Branch, Road No.4, opposite to GVK Mall,represented by its Chief Manager .....Plaintiff
And
Sri Talasila Anil Kumar ....Defendant

To
Sri Talasila Anil Kumar, S/o Sri T Nageswara Rao, aged about 39 years, R/o.8-3-234/30,Lakshmi Narasimha Nagar, Yousufguda, Hyderabad-500045 ....Defendant

The plaintiff has filed the above numbered suit against you, for recovery of Rs.5,63,408-58P's. (Rupees five lakhs sixty three thousand four hundred and eight and paise fifty eight) together with subsequent interest @10.45% Per annum with monthly rests from the date of suit till realization and by way of sale of hypothecated vehicle Maruthi Dzire for realization of the suit claim and costs and the same stands posted to 29-09-2023 for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/-
(S.MUJIB KUMAR)
Advocate,
High Court, Telangana State,
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5.
West Prasanthnagar Colony,
Moosarambagh, Hyd-500 036

IN THE COURT OF THE HON'BLE I ADDL DISTRICT JUDGE AT BHONGIR
OS NO 63 OF 2016

BETWEEN:
M/s Narne Estates Pvt Ltd . . . PLAINTIFF
AND
Kandadi Narsi Reddy (died) per LRs &others ...DEFENDANTS

DEFENDANT NO 5
Smt S Mounika, w/o Raji Reddy, aged about 50 years,R/o Medipally, Pirzadiguda, Uppal, Hyd

The above named Plaintiff has filed a suit for Specific Performance. You are Defendant No 5 in the suit and you are hereby directed to appear before the Hon'ble I Addl District Judge at Bhongir on 11-09-2023 at 10:30 am either in person or through an Advocate failing which the matter will be decided in accordance with Law.

BY ORDER OF THE COURT
V V L Sujatha
-Advocate
Ph: 9440412044

IN THE COURT OF THE HON'BLE SPECIAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS (MOBILE) FOR TRIAL OF CASES UNDER PCR ACT-CUM-II ADDITIONAL JUNIOR CIVIL JUDGE, SANGAREDDY AT SANGAREDDY
O.S. No. 766 OF 2021

Between:
Sadula Narasimha Murthy & 2 Others ....Plaintiffs
AND
Jeripeti Yadagiri & 6 Others ...Defendants

To,
D1. Jeripeti Yadagiri, S/o. J. Narsimha, Aged about 50 Years, Occ: Business, R/o. Flat No. 404-D, Jayabheri Orange Country, Nanakramguda, Near Kapil Towers, Financial District, K.V. Ranga Reddy District, Telangana State- 500032.
D3. S.Pankala Rao, S/o. S. Rama Rao, Aged about 40 Years, Occ: Proprietor of M/s. Senthan Properties, R/o. Villa No. 32, Indu Fortune Fields, 13 th Phase, KPHB Colony, Kukatpally, Hyderabad-500072.

Whereas the plaintiffs herein have filed the above O.S. for Declaration and Perpetual Injunction in respect of the open Plot No. 110, admeasuring 150 Sq. Yds or 125 Sq. Mtrs and open Plot bearing No. 112 admeasuring 150 Sq. Yds or 125.4 Sq. Mtrs in Survey No. 343/10, situated at Ameenpur Village and Mandal, Sangareddy Distrcit, and the matter is posted to 12-09-2023 for your appearance before the Hon'ble Court.

Hence you are hereby directed to appear in person or through your counsel before the Hon'ble Court at 10-30 A.M. on 12-09-2023, with your defence if any failing which the matter will be decided Ex-Parte.

//BY ORDER OF THE COURT//
M/s. T. RATAN SINGH, B.Com, LL.B
T. RAMESH SINGH, B.Com, LL.B
Advocates,
Off.: 24-43/2, Ashok Nagar, Beside Triveni Talent School, R.C. Puram, Sangareddy District, Hyderabad-502 03
Cell: 9912428035.

ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జయింట్ సెక్రెటరీ నగరానికి చెందిన అంబర్‌పేట నియోజవర్గానికి చెందిన పోలినేని పద్మ రామ్మోహన్ రావు నియమి తులయ్యారు. ఈ సందర్భంగా నా నియమా కానికి సహకరించిన మాజీ రాజ్యసభ సభ్యులు విహెచ్ హనుమంతరావు బీఎ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తదితర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

-నవతెలంగాణ-అంబర్‌పేట



అప్రజాస్వామిక అరెస్టులు మానుకోవాలి : షేక్ ఆరీఫ్



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రజాస్వామ్యంలో అప్రజాస్వామిక అరె స్టులు మాను కోవాలని తెలంగాణ తెలు గుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్ ఏపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసనగా ఖైరతాబాద్ నియో జకవర్గ బంజర హిల్స్ డివిజన్ పరిది లోని సిటీ సెంటర్ దగ్గర ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసినట్లు తెలిపారు. షేక్ ఆరిఫ్ మాట్లా డుతూ ఎపి సీఎం జగన్ మోహన్‌రెడ్డి నారా చంద్రబాబు నాయుడికి వస్తున్న ప్రజల ఆదరణ తట్టు కోలేక 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలో వస్తదని మచ్చలేని మా నాయకుని అక్రమ అరెస్టు చేశారనీ ఏద్దేవ చేశారు.అక్రమ అరె స్టు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రజలు నిరసన తెలుపు తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బీసీ సెల్ బాలాజీ గోస్వామి, జూబ్లీహిల్స్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ఎంనర్సింలు,వెంకటేశ్వర కాలనీ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ మాసారం ప్రవీణ్,బి మల్లేష్,ఆటో సలీం, నాగరాజ్,రవికుమార్,రాజు పాల్గొన్నారు.

బిల్లులో బీసీలకు 50శాతం వాటా కల్పించాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ



నవతెలంగాణ-ముషీరాబాద్

కేంద్ర ప్రభుత్వం తీసుకు రాబోతున్న మహిళ 33 శాతం రిజర్వేషను బిల్లులో బీసీలకు 50శాతం వాటా, కోటా లేకుంటే ఎట్టి పరిస్థితుల్లో ఆమోదించబోమని, వ్యతిరే కంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు శనివారం విద్యానగర్ బీసీ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. జనగణన, బీసీ గణన చేసి జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాలలో బీసీలకు రిజర్వేషన్లు పెంచి ఆర్టికల్ 340కు సార్థ కత తేవాలని బీసీ సంక్షేమ సంఘం ప్రభావిత ఉద్యమం చేస్తుంటే ఏమాత్రం పట్టించుకోని కేంద్రం బీసీలకు అన్యాయం చేసే మరో చర్చకు పాల్పడుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 56 శాతం పైగా ఉన్న బీసీలు పార్లమెంటులో 18 శాతం మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తుండగా ఈ బిల్లు ఆమోదమైతే అందులో 100శాతం అగ్రకులాలే రావడం కారణంగా వారి స్థూల ప్రాతినిధ్యం 10 శాతంకు పడిపోయే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. ఎస్సీ/ఎస్టీలు వారి జనాభా ప్రకారం పూర్తి వాటా పొందుతుంటే 7 శాతం లోబడిన అగ్రకులాలు 55 నుండి 65శాతం అవకాశాలు పొం దటం కారణంగా రాజ్యాంగ లక్ష్య ఘోరం దెబ్బ తిన్నదని తెలిపారు. హిందూ పరిరక్షకులుగా చెప్పుకునే బీజేపీ ఆ భావాజలాన్ని, ఆ పల్లకిని ఆది నుండి మోస్తున్న బీసీల ధర్మ నిరతిని ఇప్పటికైనా గుర్తెరిగి అన్ని రంగాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్, మహిళా బిల్లులో బీసీలకు 50 శాతం వాటా జనాభా దామాషా ప్రకారం బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీల వలె సమ నిష్పత్తి కేటాయించాలన్నారు. ఈ డిమాండ్ల సాధనకై ఈ నెల 12న ఇందిరా పార్క్ వద్ద నిరాహార దీక్షా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నీల వెంకటేష్, రాజేందర్, పి. సుధాకర్, అనంతయ్య, మహేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో వైఎస్ జగన్ దిష్టిబొమ్మ దహనం

- టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమం, అప్రజాస్వామికం

నవతెలంగాణ- ముషీరాబాద్

తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమం, అప్రజాస్వామికం అని ఆ పార్టీ శ్రేణులు అన్నారు. చంద్రబాబు అరెస్టు నిరసిస్తూ తెలుగుదేశం తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సికింద్రాబాద్ పార్లమెంటు అధ్యక్షులు పి.సాయిబాబా ఆదేశాల మేరకు ఈ అరెస్టును ఖండిస్తూ సికింద్రాబాద్ పార్లమెంటు ఆధ్వర్యంలో అశోక్‌నగర్ చౌరస్తాలో ఏపి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ దిష్టి బొమ్మను దహనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శులు నల్లెల కిషోర్, పి.బాలరాజ్ గౌడ్, ముషీరాబాద్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి తలారి శ్రీకాంత్ ముదిరాజ్, అంబర్‌పేట ఇన్‌ఛార్జి బిల్డర్ ప్రవీణ్ లు మాట్లాడుతూ... స్కిల్ డెవలప్మెంట్ లో అక్రమం జరిగింది అని తల, తోక లేని కేసులు పెట్టి జగన్మోహన్ రెడ్డి పైచాశిక ఆనందం పొందుతున్నారని, ఈ అక్రమ అరెస్టు పై ప్రజా ఆగ్రహాన్ని, నిరసనను ఎదుర్కొనడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా ఉండాలన్నారు. జగన్మోహన్ రెడ్డి తనపై ఉన్న కేసులకు ఎదో ఒక రోజు జైలుకు పోవడం ఖాయమని అన్నారు. పూర్తి నీతి నిజాయితీతో చంద్రబాబు బయటకు వస్తారని అన్నారు. దాదాపు 16 నెలలు జైల్లో ఉన్న వ్యక్తి, 32 కేసుల్లో ప్రథమ ముద్దాయిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అధోగతి పాలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్.టియిసి రాష్ట్ర అధ్యక్షులు ఎంకె.బోసు, ఆర్.భాస్కర్, జి.మధు సూధన్, నల్లా అనిల్, అశోక్, సిహెచ్. ప్రదీప్ గౌడ్, బాను ప్రకాష్, సుధాకర్, సత్యనారాయణ, సత్తన్న రాజు, యాదగిరి, పాల్గొన్నారు.





ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ ఓర్వలేకే చంద్రబాబుపై అక్రమ అరెస్టులు'

- ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ ఓర్వలేకే తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ అరెస్టులు బనాయిస్తున్నారని పలువురు టీటీడీపీ నాయకులు ఆరోపించారు. చంద్రబాబుపై సీఐడీ పోలీసుల అక్రమ అరెస్టును నిరసిస్తూ శనివారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట అనేక మంది టి టిడిపి నాయకులు, కార్యకర్తలు నిరసన ప్రదర్శన చేపట్టారు.ఈ సందర్భంగా టీటీడీపీ నాయకులు టి.అనిల్, మహ్మద్ అజీజ్, ఊర్మిళాదేవి, నందకిషోర్, వినోద్ కుమార్, నర్సింహాలు తదితరులు మాట్లాడుతూ గత 14 సంవత్సరాలు పాటు ముఖ్యమంత్రిగా పని చేసి, ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. టీడీపీకి రోజు రోజుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి సీఎం వై.ఎస్.జగన్ ఓర్వలేక కక్షపూరితంగా చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నా రు.దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.రామన్న రోజుల్లో ఇలాంటి చర్యలకు సీఎం జగన్ పాల్పడితే ప్రజలే తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు.

గంగపుత్రులు రాజకీయంగా ఎదగాలి



- గంగపుత్ర చైతన్య సమితి అధ్యక్షులు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర

నవతెలంగాణ-ముషీరాబాద్

గంగపుత్రులు రాజకీయంగా ఎదగాలని గంగపుత్ర చైతన్య సమితి అధ్యక్షులు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర అన్నారు. శనివారం గంగపుత్ర చైతన్య సమితి ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గంగపుత్ర రాజకీయ ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి అధ్యక్షులు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర, యువ నాయకులు ముఠా జైసింహ గంగపుత్ర, హాజరై మాట్లాడుతూ గంగపుత్రులందరూ రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని, ఏ పార్టీల నుండి పోటీ చేసినా ఒకరికొ కరం సహకరించుకుందామని పిలుపునిచ్చారు. జన సంఖ్య తక్కువగా ఉన్నదని మనం రాజకీ యంగా బలంగా లేమని కొన్ని సామాజిక వర్గాలు,పార్టీలు మనకు అన్యాయం చేస్తున్నాయని, పార్టీలకతీతంగా సంఘటితం అయ్యి ఐకమత్యంతో కనీసం అయిదు అసెంబ్లీ స్థానాల్లో ఖచ్చితంగా గెలుద్దామని నినదించారు.ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కైరంకొండ నర్సింగ్ గంగపుత్ర,మెట్టు సాయి కుమార్ గంగపుత్ర,మద్దెర్ల శ్యామ్ సుందర్ గంగపుత్ర, సింగారం రవీందర్ గంగపుత్ర, కాపూరి వెంకటేష్ ,గడ్డం సాయి ,పూస సత్యనారాయణ ,పల్లికొండ నర్సయ్య ,అంసోల్ లక్ష్మణ్ ,పూస బాలకిషన్ ,తవిడబోయిన గిరిబాబు ,భైరు శేఖర్ ,ఉట్నూర్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు

11 నుంచి అభినయ నేషనల్ థియేటర్ ఫెస్టివల్-2023

ఆహ్వానపత్రాన్ని ఆవిష్కరించిన అభినయ థియేటర్ ట్రస్ట్ ప్రధాన సలహాదారులు, తెలంగాణ స్టేట్ ఎలక్షన్ కమిషనర్ పార్థసారథి

నవతెలంగాణ- సిటీబ్యూరో



తెలంగాణ స్టేట్ ఎలక్షన్ కమిషన్ కార్యాలయంలో సంస్థ కమిషనర్ సి.పార్థసారథి 17వ జాతీయ బహుభాషా నాటకోత్సవాల ఆహ్వాన పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 17సంవత్సరాలుగా జరుగుతున్న ఈ బహుభాషా నాటకోత్సవం బయట రాష్ట్రాలలోని నాటకరంగ తీరుతెన్నులు తెలుసుకునేందుకు దోహదపడుతుందని, కళాభిమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా , సాంస్కృతిక శాఖ, తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ, అభినయ థియేటర్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న అభినయ నేషనల్ థియేటర్ ఫెస్టివల్-2023 జాతీయ స్థాయిలో పేరెన్నికగన్న నాటకాలు సెప్టెంబర్11,12,13తేదీలలో ప్రతిరోజు సాయంత్రం 6గంటలకు హైదరాబాద్ రవీంద్రభారతిలో నృత్య నాటికలతో ఉత్సవాలు మొదలవు తాయని నిర్వాహకులు అభినయ థియేటర్ ట్రస్ట్ అధ్యక్షులు అభినయ శ్రీనివాస్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ క్రోసూరి సుబ్బారావు పాల్గొన్నారు.

టికెట్ కోసం గానుగపాటి సూర్యనారాయణశర్మ దరఖాస్తు

నవతెలంగాణ- ముషీరాబాద్



ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీ టికెట్ తనకు కేటాయించాలని బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ గానుగపాటి సూర్యనారాయణ శర్మ దరఖాస్తు చేసుకున్నారు. శనివారం అడిక్ మెట్ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రాంనగర్ చౌరస్తాలో అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి నాంపల్లిలోని బిజెపి స్టేట్ కార్యాలయం వరకు మద్దతుదారులతో ర్యాలీగా వెళ్లారు. ఈ సం దర్భంగా బిజెపి రాష్ట్ర అసెంబ్లీ అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ కమిటీ సభ్యులైన రంగారెడ్డి, సుభాష్ చందర్జి దాసరి మల్లేష్, ఆకుల విజయలను కలసి బిజెపి పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని సూర్యనారాయణ శర్మ దరఖాస్తును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ముషీరాబాద్ నియోజకవర్గం నుండి గత అనేక పర్యాయాలుగా పోటీ చేస్తున్న డాక్టర్ కే లక్ష్మణ్ ఈసారి పోటీ చేయని పక్షంలో ఆ టికెట్ ను తనకు కేటాయించాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

సరికొత్త సోనీ జెడ్ వి-ఈ1 వ్లాగ్ కెమెరా విడుదల

- సోనీ ఇండియా డిజిటల్ ఇమేజింగ్ హెడ్ ముఖేష్ శ్రీవాస్తవ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

అత్యుత్తమ కంటెంట్ సృష్టి అనుభవాన్ని అందించనున్న సరికొత్త సోనీ పూర్తి-ఫ్రేమ్ వ్లాగ్ కెమెరా జెడ్ వి-ఈ1ను నూతనంగా విడుదల చేసినట్లు సోనీ ఇండియా డిజిటల్ ఇమేజింగ్ బిజినెస్ హెడ్ ముఖేష్ శ్రీవాస్తవ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సోనీ జెడ్ వి-ఈ1 కెమెరా అధిక పనితీరు గల 35 ఎంఎం పుల్-ఫ్రేమ్ ఇమేజ్ సెన్సార్‌తో మార్చుకోగలిగిన లెన్స్ వ్లాగ్ కెమెరా కలిగి ఉందని, ఇది సోనీ వ్లాగ్ కెమెరా లైనప్‌లో ఎగువన ఉంచబడిన ఈ కెమెరాలో సోనీ ఈ-మౌంట్, ఆధునాతన సాంకేతికత, గొప్ప స్థాయి, పనితీరు, తక్కువ శబ్దం, అధిక సున్నితత్వంతో కూడిన సిని మాటిక్ చిత్రాలను అందిస్తుందని, ప్రపంచంలోని అత్యంత కాంపాక్ట్, తేలికైన శరీరం అత్యుత్తమ చలనశీలత, అదే సమయంలో శుద్ధి చేయబడిన ఆపరేషన్ వ్లాగర్‌లకు గరిష్ట సృజనాత్మక స్వేచ్ఛ, బహుముఖ ప్రజ్ఞను అందిస్తు ందని, వ్లాగర్‌లు, కంటెంట్ సృష్టికర్తల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన జెడ్ వి-ఈ1 కెమెరాను పరిచయం చేయం తాము ఎంతో సంతోషిస్తున్నామన్నారు. జెడ్ వి-ఈ1 విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తుందని తాము నమ్ముతున్నామని, ఈ పరిణామంలో అగ్రగామిగా ఉన్నందుకు గర్విస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

ఉపాధి అవకాశాల కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎండీ అబ్బాస్, ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శి ఏం అడివయ్య

నవతెలంగాణ-ముషీరాబాద్



ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందుతు న్నాయనీ, రాజ్యాంగ మౌలిక సూత్రాలను మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని అవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎండీ అబ్బాస్ పిలుపునిచ్చారు. ఎన్ పీఆర్‌డి రాష్ట్ర శిక్షణ తరగతులు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగాయి. ఈ తరగ తులకు ముఖ్యఅతిథిగా ఆవాస్ రాష్ట్ర కార్యదర్శి ఎండి అబ్బాస్, ఎన్ పీఆర్‌డి రాష్ట్ర కార్యదర్శి ఎం అడివయ్యా హాజర య్యారు. ఈ సందర్భంగా ఎండి అబ్బాస్ మాట్లా డుతూ నిత్యావసర సరుకుల ధరలు 2014తో పోలిస్తే 200 శాతం పెరిగాయని, కూరగాయల ధరలు 37 శాతం, పప్పుల ధరలు 45 శాతం ఆగస్ట్ నెలలో పెరిగాయని అన్నారు.40 శాతం మంది ప్రజలకు పౌష్టిక ఆహారం లోపంతో బాధపడుతున్నారని మహిళల్లో 57శాతం, పిల్లలో 67 శాతం రక్త హీనత ఉందని అన్నారు. ఏట 2 కొట్లా ఉద్యోగాలు ఇస్తా మని చెప్పి అధికా రంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం గడిచిన 9 ఎండ్లల్లో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని పిలు పునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి ఏం అడివయ్య మాట్లాడుతూ 2016 వికలా ంగుల హక్కుల పరిరక్షణ చట్టం సెక్షన్ 89 ప్రకారం విక లాంగుల కమిషన్ ఏర్పా టు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయా పార్టీలన్నీ వికలాంగుల సమస్యలపై డిక్లరేషన్స్ ప్రకటించాలని కోరారు. రాజకీయ పార్టీలు వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేయాలని లేని ఎడల ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జే రాజు, యశోద, బస్వరాజు, మధుబాబు, సహాయ కార్య దర్శులు ఉపేందర్, దశరథ్, కళప్ప, రాష్ట్ర కమిటి సభ్యులు గోపాల్, రంగారెడ్డి, రాధమ్మ, స్వామి, లింగన్న, జంగయ్య, చంద్రమోహన్, గంగారం, పాటు వివిధ జిల్లాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

టెట్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ- సిటీ బ్యూరో

ఈనెల 15వ తేదీన నిర్వహించనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం నారాయణగూడ లోని కేశవ మెమోరియల్ హైస్కూల్లోనీ రాణి రుద్రమ వేదిక హాల్లో జిల్లా విద్యాశాఖ అధికారిని రోహిణి ఆధ్వర్యంలో టెట్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై జరిగిన సమావేశం అదనపు కలెక్టర్ మధుసూదన్ ఆర్డిఓ వెంకటాచారి అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయ అర్హత పరీక్షను ఎలాంటి అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించే విధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని వారు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో మొత్తం 99 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని , మొదటి పేపర్ ఉదయం 9:30 నుండి 12:00 గంటల వరకు, రెండవ పేపర్ 2: 30 గంటల నుండి 5:00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకోసం కేటాయించిన అధికారులు పనులను సమర్ధవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీవో బాలునా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట ప్రజల సహకారం మర్చిపోలేనిది



- సేవ కోసం నిరంతరం కృషి : ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట

నిరుపేదల దహన సంస్కారాలకు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రతి నెల, హిందూ స్మశాన వాటికలో సొంత నిధులను అందించి తోడ్పడే కార్యక్రమంలో భాగంగా, ఆగస్టు నెలలో జరిగిన 29 అంత్యక్రియలకు సంబంధించి 1,30,500/- రూపా యలను హిందూ స్మశాన వాటిక ఇన్‌చార్జి కుమార్‌కి అందజేశారు. ఈ సందర్భంగా స్మశాన వాటిక ఇన్‌చార్జి కుమార్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే గత 4 సంవత్సరాలుగా సాయం చేస్తూ, సుమారు 1100 దహన కార్యక్రమాలకు సంబంధించి 49.50 లక్షల సొంత నిధులను అందించారని, ప్రజలు ఎమ్మెల్యే సేవా గుణాన్ని కొనియాడుతున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ కరోనా టైంలో ప్రజలకు దహన సంస్కారాలకి చుట్టుపక్కల వారు రావాలంటేనే ఇబ్బంది పడేవారు నేను ఆ టైంలో చూసిన ఇబ్బంది తట్టుకోలేక ప్రతి పేదవాడికి ప్రతి కార్యకర్తకి నాసొంత డబ్బులతో దహన సంస్కారాలను చేస్తున్నానని, అదేవిధంగా నా సొంత డబ్బులతోనే నిరుపేదలను ఆదుకుం టున్నానని, ఎవరికైనా ఎలాంటి ఇబ్బం దులు వచ్చినా నేరుగా నన్ను కలవచ్చు అని వారికి తగిన సాయం చేస్తానని తెలిపారు.



'గుంజ శ్రీనివాస్‌కు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి'

- కాంగ్రెస్ అధిష్టానానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల విజ్ఞప్తి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

అత్యంత వెనుకబడిన వడ్డెర సామజిక వర్గానికి చెందిన గుంజ శ్రీనివాస్ కు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నేతలు కాంగ్రెస్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా, అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ప్రధాన కార్యద ర్శిగా కొనసాగుతున్న గుంజ శ్రీనివాస్ గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీతో పాటు పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు.శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ బీసీ సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ జి.ఐలయ్య గౌడ్, దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జె.బి.రాజు, జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు వేముల వెంకటేష్, ప్రముఖ కార్మిక నేత గొల్లపల్లి దయానంద్, దళిత సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ బి.సంజీవరావు, మైనార్టీ సంఘం నేత ఎంఏ.హమీద్, రాష్ట్ర బీసీ సంఘం నేతలు ఓగిరాల సృజనమ్మ, నూనె కోటి, బీసీ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి.సాయికృష్ణ, అఖిల భారత వడ్డెర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజ నరసింహ, తెలంగాణ గౌడ సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ కె.బాలరాజ్ గౌడ్, తెలంగాణ పద్మశాలి సంఘం నేత డి.యాదయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జె.బి.రాజు మాట్లాడుతూ దేశ సంపదను సృష్టించేది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లేనని, ముఖ్యంగా 50 శాతం జనాభా కలిగిన బిసిలు చట్ట సభల్లో రిజర్వేషన్ లు లేక రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నారన్నారు. బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థులను ప్రకటించి అందులో బీసీలకు మొండి చేయి చూపిందని, కాంగ్రెస్ పార్టీ బీసీలకు 60 ఎమ్మెల్యే టికెట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిందని, అందులో భాగంగానే బిసి వడ్డెర సామాజిక వర్గానికి చెందిన గుంజ శ్రీనివాస్‌కు కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఇస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాలు ఖచ్చితంగా గుంజ శ్రీనివాస్ ను గెలిపించడానికి కృషి చేస్తాయని ఆయన కాంగ్రెస్ అధిష్టానానికి హామీ ఇచ్చారు. వేముల వెంకటేష్, జి.ఐలయ్య గౌడ్ మాట్లాడారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలందరు కలసికట్టుగాఉండి శ్రీనివాస్ ను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బహుమతిగా ఇస్తామని ఐలయ్య గౌడ్ హామీ ఇచ్చారు.

మోడీ, కేసీఆర్‌లు తెలంగాణ ఆత్మ గౌరవం తాకట్టు పెట్టిన ద్రోహులు

- ఎమ్మెల్యే శ్రీధర్ బాబు



నవతెలంగాణ- ముషీరాబాద్

ప్రధాని మోడీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టిన ద్రోహులు అని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు శనివారం రాత్రి మోడీ కెసిఆర్ తెలంగాణ ద్రోహులు అనే పోస్టర్ ముషీరాబాద్ నియోజక వర్గంలోని రాంనగర్ చౌరస్తాలో ఆవిష్కరించారు. అనంతరం రామ్ నగర్ లోని పలు బస్తీ లో పర్యటించి ప్రజలకు కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





అంధులు అందిస్తున్న వైద్యం

నూరున్నిస్సా.. అయేషా బాను...
పుట్టుకతోనే కంటిచూపు కోల్పోయారు. కానీ ఏదో చేయాలనే తపన. అందుకే ఇద్దరూ డిస్కవరింగ్ హ్యాండ్స్‌లో భాగంగా ఎనేబుల్ ఇండియా ద్వారా శిక్షణ పొంది మెడికల్ ట్యాక్టైల్ ఎగ్జామినర్‌లుగా పని చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని జర్మనీలో డాక్టర్ ఫ్రాంక్ హాఫ్‌మన్ ప్రారంభించారు. ప్రారంభదశలోనే రొమ్ము క్యాన్సర్ కణితులను గుర్తిస్తూ ఎంతో మంది ప్రాణాలను కాపాడుతున్నారు.

నూరున్నిస్సాకు డాక్టర్ కావాలని కోరిక. కానీ అది ఆమెకు సాధ్యం కాదని తెలుసు. ఎందుకంటే పుట్టుకతోనే ఆమె అంధురాలు. దాంతో నూర్ బెంగళూరులోని జ్యోతి నివాస్ కళాశాల నుండి చరిత్ర, ఆర్థిక శాస్త్రం, సామాజిక శాస్త్రంలో బీఏ చదివారు. అంతటితో ఆగిపోక తన విద్యను మరింత కొనసాగించింది. ఇప్పుడు వేలాది మంది మహిళల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. నూర్ ఒక మెడికల్ టాక్టైల్ ఎగ్జామినర్ (MTE), డిస్కవరింగ్ హ్యాండ్స్ ప్రోగ్రామ్‌లో భాగంగా రొమ్ము క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం కోసం మహిళలను పరీక్షించడానికి ఇస్తున్న శిక్షణ ఇది. అందులో ఆమె కూడా శిక్షణ పొందారు.

మొదటి బ్యాచ్‌లో...

'నేను ఇటీవల కర్ణాటకలోని గ్రామీణ ప్రాంతంలో వైద్య శిబిరంలో భాగంగా మహిళలను పరీక్షించాను. వాళ్లు నన్ను 'డాక్టర్' అని పిలవడం మొదలుపెట్టారు. చాలా సంతోషంగా అనిపించింది' అని నూర్ చెప్పారు. భారతదేశంలో ప్రతి నాలుగు నిమిషాలకు ఒక మహిళ రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతోంది. ప్రతి 13 నిమిషాలకు ఒక మహిళ రొమ్ము క్యాన్సర్‌తో మరణిస్తోంది. నూర్, అయేషా బాను ఇద్దరూ స్నేహితులు. అంధులు కాబట్టి వీరు వైద్య విద్య చేసే అవకాశమే లేదు. కానీ ఇప్పుడు వారు ఎంతో మంది మహిళల ప్రాణాలను కాపాడుతున్నాడు. రొమ్ము క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించి చికిత్స చేయడంలో సహాయపడుతున్నారు. బెంగళూరులోని ఎస్ఏబుల్ ఇండియా ఆధ్వర్యంలో డిస్కవరింగ్ హ్యాండ్స్ ప్రోగ్రామ్‌లో శిక్షణ పొందిన మొదటి బ్యాచ్‌లో వీరు ఉన్నారు.

ప్రత్యేక స్పర్శ ద్వారా...

జర్మనీకి చెందిన గైనకాలజిస్ట్ డాక్టర్ ఫ్రాంక్ హాఫ్‌మాన్ ఆలోచనే ఈ ట్రైనింగ్. అంధులైన మహిళలకు పరికరాలు, గాడ్జెట్‌లు, యంత్రాలను ఉపయోగించకుండా మెడికల్ టాక్టైల్ ఎగ్జామినర్‌లుగా (MTE) శిక్షణ ఇస్తారు. ఈ పద్ధతి ద్వారా MTEలు వారి ప్రత్యేక స్పర్శ నైపుణ్యాల నుండి 0.3 మిమీ కంటే తక్కువ రొమ్ము క్యాన్సర్ కణితిని ప్రారంభ దశలోనే గుర్తించగలరు. డిస్కవరింగ్ హ్యాండ్స్ ప్రోగ్రామ్‌ను భారతదేశంలో నేషనల్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్, ఢిల్లీ ప్రవేశపెట్టింది. ఇది ఇప్పటికే నాలుగు బ్యాచ్‌ల MTE లకు శిక్షణనిచ్చింది. ఎనేబుల్ ఇండియా నుండి నూర్, ఆయేషా బెంగళూరులోని సైట్‌కేర్ క్యాన్సర్ హాస్పిటల్‌లో MTEలుగా పని చేస్తున్నారు. అయితే ఐదుగురు మహిళలతో కూడిన రెండవ బ్యాచ్ ప్రస్తుతం నగరంలోని సైట్‌కేర్, అపోలో హాస్పిటల్‌లో ఇంటర్నింగ్‌లో ఉన్నారు.




అశ్విని రావు

MTE లుగా మారే దిశగా ప్రయాణం...

ఎనేబుల్ ఇండియా సీనియర్ మేనేజర్ రితుపర్ణ సారంగి మాట్లాడుతూ దృష్టిలోపం ఉన్నవారికి వారి దైనందిన జీవితంలో, విద్యలో లేదా జీవనోపాధిలో అవసరమైన సహాయం చేయడం ఎన్‌జీఓ లక్ష్యం' అన్నారు. డిస్కవరీ హ్యాండ్స్ ప్రోగ్రాం ట్రైనర్ అశ్విని రావు మాట్లాడుతూ 'ఇది తొమ్మిది నెలల శిక్షణా కార్యక్రమం. ఆరు నెలల తర్వాత వారు థియరీ పరీక్షకు హాజరు కావాలి. తర్వాత మూడు నెలల పాటు గైనకాలజిస్ట్ లేదా బ్రెస్ట్ ఆంకాలజిస్ట్ కింద పని చేయాలి. ఇంటర్న్‌షిప్ తర్వాత డాక్టర్ హాఫ్‌మన్ స్వయంగా పర్యవేక్షిస్తున్న వారి ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కావాలి. మానవ శరీర నిర్మాణ శాస్త్రం, స్త్రీ పునరుత్పత్తి వ్యవస్థ గురించి కూడా మేము బోధిస్తాం. అంధులైన మహిళలకు కంప్యూటర్, ఉపాధి, జీవన నైపుణ్యాలు, కౌన్సెలింగ్ అందించడానికి ఎనేబుల్ ఇండియా శిక్షణా కాలానికి మరో మూడు నెలలు చేర్చాం' అన్నారు.

పరిస్థితులను తట్టుకునేలా

'MTE కావడం వల్ల నా భావోద్వే గాలను నేను నియంత్రించుకోగలుగుతు న్నాను. సవాళ్లను ఎదుర్కొనే ఆత్మ విశ్వాసం నాకు వచ్చింది' అని నూర్ చెప్పారు. 'వైద్య శిబిరాల ప్రయాణం నన్ను వివిధ రకాల పరిస్థితులను తట్టుకునేలా చేస్తుంది, నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది'అని అయేషా చెప్పారు.

ప్రారంభ సంకేతాల కోసం స్క్రీనింగ్...

ఆయేషా, నూర్ చాలా చిన్న వయసులో ఉన్నప్పుడే బెంగళూరులోని జ్యోతి సేవా రెసిడెన్షియల్ ఫర్ ది బ్లైండ్ స్కూల్‌లో చేరారు. అండర్ గ్రాడ్యుయేట్ చదువు పూర్తయిన తర్వాత మిత్ర జ్యోతి నుండి కంప్యూటర్ కోర్సు చేసారు. కోర్సు సమయంలో ఎనేబుల్ ఇండియా ద్వారా MTE కోర్సు గురించి తెలుసుకున్నారు. దరఖాస్తు చేసుకుని 2019 చివరిలో శిక్షణ ప్రారంభించారు. అయితే కరోనా కారణంగా వారు 2022 చివరి నాటికి కోర్సును పూర్తి చేయగలిగారు. తర్వాత సైట్‌కేర్ హాస్పిటల్‌లో ఇంటర్న్‌లుగా చేరారు. అక్కడ సిబ్బందిపై స్క్రీనింగ్ ప్రాక్టీస్ చేశారు. ఓటీకి వైద్యులతో పాటు వెళ్లారు. క్యాన్సర్ గడ్డల మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకున్నారు. వారిద్దరూ ఇప్పుడు ఆసుపత్రిలో పూర్తి సమయం పనిచేస్తున్నారు.

పరీక్ష చేసే విధానం...

మొదట మేము రోగి కుటుంబ చరిత్ర, గత శస్త్రచికిత్సలు, వైద్య చరిత్ర గురించి తెలుసుకుంటాం. కంప్యూటర్ లలో వారి వివరాలన్నీ పూరించి పరీక్ష ఎలా జరుగుతుందో వివరిస్తాం. సందేహాలు ఏవైనా ఉంటే అడగమంటాం. పరీక్ష గదిలో రోగి తనపై వస్త్రాన్ని తీసివేసిన తర్వాత కూర్చోబెడతాం. ఆమె రొమ్ములపై చర్మ మార్పులు, మెడ, కాలర్ ఎముకలపై పరీక్షిస్తాం. రొమ్ము ఆకృతి, రొమ్ము చర్మ ఉష్ణోగ్రత సమరూపతను తనిఖీ చేస్తాం. తర్వాత రోగిని మంచం మీద పడుకోబెట్టి రొమ్ముపై DÖp అని పిలువబడే ఐదు స్పర్శ బ్రెయిలీ టేపులను పెడతాం. రొమ్ము, దాని చుట్టుపక్కల ఉన్న ఛాతీ ప్రాంతం రెండింటిలోనూ పాల్పేటరీ పరీక్షను నిర్వహిస్తాం. దీని కోసం మేము రెండు వేళ్లను (చూపుడు, మధ్య వేలు) ఉపయోగిస్తాం' అంటూ ఆయేషా పంచుకున్నారు.

బంధం పెంచుకుంటాము...

ఈ పరీక్ష MTEకి కణితులు, దాని పరిమాణం, ఆకృతిని తెలుసుకోవడానికి సహాయపడుతుంది. పరీక్షలు పూర్తయిన తర్వాత రిపోర్టులు డాక్టర్‌కు పంపుతాము. అవసరమైతే రోగనిర్ధారణ పరీక్షకు పంపిస్తారు. 35-40 నిమిషాల పాటు ఉండే స్క్రీనింగ్ పూర్తయ్యే వరకు రోగి రిలాక్స్‌గా, సౌకర్యవంతంగా ఉండేలా MTE చూస్తుందని నూర్ చెప్పారు. 'సౌకర్యంగా ఉందా అని మేము వారిని అడుగుతూనే ఉంటాము. ఈ ప్రక్రియలో వారు భయాందోళనలకు గురికాకుండా మాటలతో వారితో బంధం పెంచుకుంటాము. మాకు కండ్లు లేవు కాబట్టి బట్టలు లేని వారిని మేము చూడలేము. దాంతో వారు స్క్రీనింగ్ టెస్టును మరింత సౌకర్యవంతంగా చేయించుకుంటారు' అని ఆయేషా జత చేశారు.

సకాలంలో చికిత్స...

'భారతదేశంలో మనం మూడు, నాలుగు దశల్లో ఉన్న రొమ్ము క్యాన్సర్స్ రోగులను చూస్తున్నాం. పట్టణ ప్రాంతాల్లోని మహిళలు అవకాశం ఉన్నా స్క్రీనింగ్‌కి వెళ్ళడానికి ఇప్పటికీ వెనుకాడతారు. అలాంటి వారికి వీరు అవగాహన కల్పిస్తున్నారు. అలాగే చాలా మంది వైద్యులు స్క్రీనింగ్ క్యాంపులకు హాజరవుతున్నారు. ఇవి మంచి ప్రయోజనాలను అందిస్తున్నారు. ఈ అమ్మాయిలకు కూడా ఉద్యోగం దొరుకుతుంది. అలాగే క్యాన్సర్‌ను ముందే గుర్తించడం వల్ల సకాలంలో చికిత్స అందుతుంది. రోగి జీవించే అవకాశాలను పెంచుతుంది' అని డాక్టర్ జయంతి అంటున్నారు.



మార్పును తీసుకొస్తుంది

నూర్, అయేషా స్క్రీనింగ్ క్యాంపులలో పాల్గొనడానికి కర్ణాటకలోని హొసాకోటే, మదనపల్లికి వెళ్లారు. 'అవగాహన కల్పించడం ద్వారా రొమ్ములో ఏదైనా అసాధారణత ఉన్న మహిళలను త్వరగా ఆసుపత్రికి తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తాం. చాలా మంది మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. కాబట్టి ఇది చాలా పెద్ద మార్పును తీసుకొస్తుంది' అని డాక్టర్ పూవమ్మ అంటున్నారు. రొమ్ము క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం గురించి ఇతరులకు అవగాహన పెంచే వృత్తిలో భాగంగా ఉన్నందుకు అమ్మాయిలు చాలా సంతోషంగా వున్నారు.


డాక్టర్ పూవమ్మ


డాక్టర్ జయంతి

\- సలీమ

రంగారెడ్డి ఎత్తిపోతల.. ప్రజల కష్టాలను తీర్చే ప్రాజెక్టు

(మొదటిపేజీ తరువాయి)

పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సచివాలయంలో మంత్రి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వి. శ్రీనివాస్‌గౌడ్, పి. సబితాఇంద్రారెడ్డి, సత్యవతిరాథోడ్, ఆయా శాఖల ఉన్నతాధికారులు, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ఒకనాడు వలసలతో పడావుపడ్డ పాలమూరు జిల్లాను, ఈ ప్రాజెక్టు పచ్చగా చేస్తుందని పేర్కొన్నారు. ప్రతియేటా లక్షలాది మంది పాలమూరు ప్రజలు వలస పోయే పరిస్థితి గతంలో ఉండేదనీ, కానీ నేడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే స్థాయి ప్రాజెక్టును ప్రారంభోత్సవం చేసుకోబోతున్నామని వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా పాలమూరుతో పాటు రంగారెడ్డి జిల్లా భూములకు సైతం నీళ్ల అందిస్తామని వివరించారు. గోదావరి బేసిన్‌లో కాళేశ్వరం, కష్ణా బేసిన్‌లో పాలమూరు-రంగారెడ్డి లాంటి గొప్ప ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం కట్టిందని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు కూడా పూర్తయితే తెలంగాణ సాగునీటి రంగంలో ప్రాజెక్టులు సంతప్తికరంగా పూర్తయినట్టేనని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో కట్టిన ప్రాజెక్టులను చూస్తుంటే, కేవలం తెలంగాణ బిడ్డగానే కాకుండా భారతదేశ పౌరుడిగా కూడా గర్వంగా ఉందన్నారు. ఉద్యమ కాలం నుంచి కేసీఆర్ ఆలోచనల మేరకు రూపుదిద్దుకున్న గొప్ప ప్రాజెక్టు ఇది అని స్పష్టం చేశారు. అనేక అడ్డంకులను దాటుకుని పూర్తయిన ప్రాజెక్టు ఇదని తెలిపారు. రైతుల పొలాలకు సాగునీటితో పాటు, రాజధాని ప్రజల తాగునీటి అవసరాలు, పరిశ్రమలకు అవసరమైన నీటి సరఫరాను కూడా ఈ ప్రాజెక్టు అందిస్తుందని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవం తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని అభిప్రాయపడ్డారు. ఇంత గొప్ప సందర్భాన్ని సంతోషంగా జరుపుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రాజెక్టు యొక్క విశిష్టతను ప్రజలకు తెలియజేసేలా గొప్పగా సంబరాలు చేసుకోవాలని సూచించారు. కనీసం లక్షన్నర మంది రైతులతో ప్రారంభోత్సవం సభ జరుగుతుందని వ్యాఖ్యానించారు.

రాజద్రోహచట్టంపై 12న సుప్రీం విచారణ

(మొదటిపేజీ తరువాయి)

జస్టిస్ డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబీ పార్థివాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం ఈ నెల 12న విచారణ జరుపుతుంది. ఐపీసీలోని సెక్షన్ 124-ఏ ప్రకారం 'ప్రభుత్వం పట్ల అవిధేయత' ప్రదర్శిస్తే గరిష్ఠంగా యావజ్జీవ కారాగార శిక్ష విధించవచ్చు. స్వాతంత్ర్యం రావడానికి 57 సంవత్సరాల ముందు 1890లో దీనిని ఐపీసీలో చేర్చారు. అప్పటికే ఐపీసీని రూపొందించి దాదాపు 30 సంవత్సరాలు గడిచాయి.

నేడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభ

(మొదటిపేజీ తరువాయి)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 11 గంటలకు బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని ఐలమ్మ ఆర్ట్ గ్యాలరీలో ఫొటో ప్రదర్శనను ఏర్పాటు చేయనున్నారు. ఈ ఎగ్జిబిషన్‌ను సీనియర్ అడ్వకేట్ విద్యాసాగర్ ప్రారంభిస్తారు. 11.30 గంటలకు అక్కడి సుందరయ్య పార్కు వద్ద భారీ బహిరంగ సభను నిర్వహిస్తారు. ఈ సభకు సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ ముఖ్యవక్తగా హాజరుకానున్నారు. అనంతరం సుందరయ్య పార్కు నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వరకూ ప్రదర్శన నిర్వహిస్తామని సీపీఐ (ఎం) హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎమ్.శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

మ్యాన్‌హోల్స్ తెరిస్తే క్రిమినల్ కేసులు

(మొదటిపేజీ తరువాయి)

నిర్లక్ష్యం కారణంగా బాలుడు తెరిచి ఉన్న మ్యాన్‌హోల్‌లో పడి కొట్టుకుపోయి మృతిచెందాడు. ఈ ఘటనకు కారణమైన ఇద్దరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సంఘటనతో మరింత అప్రమత్తమైన అధికారులు మ్యాన్‌హోల్స్ తెరుస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నారు. రోడ్లపై ఉన్న మ్యాన్ హోళ్లు తెరిస్తే కఠిన చర్యలుంటాయని జలమండలి అధికారులు హెచ్చరిస్తున్నారు.

రంగంలోకి ఏస్.పీ.టీ వాహనాలు

నగరంలో ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జలమండలి ఇప్పటికే అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంది. లోతైన మ్యాన్ హోళ్లతోపాటు 22 వేలకు పైగా మ్యాన్ హోళ్లపై సేఫ్టీ గ్రిల్స్ బిగించారు. ప్రధాన రహదారుల్లో ఉన్న వాటిని కవర్స్‌తో సీల్ చేసి, రెడ్ మార్కు ఏర్పాటు చేశారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (ఈఆర్టీ), మాన్‌సూన్ సేఫ్టీ టీమ్ (ఎమ్మెస్టీ), సేఫ్టీ ప్రోటోకాల్ టీమ్ (ఎస్పీటీ) వాహనాలను రంగంలోకి దింపారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బందికి రక్షణ పరికరాలు అందించారు. ఈ బృందాలకు కేటాయించిన వాహనాల్లో జనరేటర్‌తో కూడిన డీ వాటర్ మోటార్ ఉంటుంది. దీని సాయంతో వర్షపు నీటిని తొలగిస్తారు. వీరంతా ఆయా ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండి పనిచేస్తున్నారు. అధికంగా నీరు నిలిచే ప్రాంతాలపై ఈ బృందాలు ప్రధానంగా దృష్టి సారిస్తాయి. వీటితో పాటు ఎయిర్ టెక్ మిషన్లు సైతం అందుబాటులో ఉన్నాయి. మరోవైపు మ్యాన్ హోళ్ల నుంచి తీసిన వ్యర్థాల(సిల్ట్)ని ఎప్పటికప్పుడూ తొలగిస్తున్నారు.

సెక్షన్‌కు ఒక బృందం

మ్యాన్ హోళ్లను పర్యవేక్షించడానికి ప్రతి సెక్షన్ నుంచి సీవర్ ఇన్ స్పెక్టర్ నేతృత్వంలో ఒక సీవరేజీ బృందం ఏర్పాటు చేశారు. వీరు ఉదయాన్నే క్షేత్ర స్థాయిలో వారి పరిధిలోని ప్రాంతాలకు వెళ్లి పర్యవేక్షిస్తున్నారు. చోకేజీ, వాటర్ లాగింగ్ పాయింట్లను జీహెచ్ఎంసీ అధికారుల సమన్వయంతో ఎప్పటికప్పుడూ క్లియర్ చేస్తున్నారు. జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ జలమండలి అధికారులు పనులను పూర్తి చేస్తున్నారు.

మ్యాన్ హోళ్లపై ఉన్న మూత తెరిచినా, తొలగించినా..

ఎవరైనా పౌరులు, అనధికార వ్యక్తులు అధికారుల అనుమతి లేకుండా మ్యాన్ హోళ్లపై ఉన్న మూత తెరచినా, తొలగించినా 'హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ యాక్టు - 1989' సెక్షన్ 74 ప్రకారం నేరం. నిబంధనలను అతిక్రమిస్తే వారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తారు.

కార్మికులకు శిక్షణ

పారిశుధ్య కార్మికులు, సిబ్బంది విధులు నిర్వర్తించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర సమయాల్లో ఎలా వ్యవహరించాలనే పలు అంశాలపై జలమండలి ప్రతియేటా భద్రతా వారోత్సవాలు, పక్షోత్సవాలు నిర్వహిస్తోంది. వర్షాకాలంలో సీవరేజీ నిర్వహణలో సాధారణ పౌరులు ఎలా ప్రవర్తించాలి, ఎలా నడుచుకోవాలనే అంశాలపై జలమండలి విరివిగా ప్రచారం చేస్తోంది. స్థానిక కాలనీల సంఘాలు, ఎస్.హెచ్ గ్రూపుల సభ్యులతో ప్రజలకు అవగాహన కల్పిస్తోంది. మ్యాన్ హోళ్లు తెరిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని జలమండలి ఎండీ దానకిషోర్ హెచ్చరించారు.

చంద్రబాబు అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

అవకాశం ఉంది. అయితే ఎక్కడికక్కడ టీడీపీ కార్యకర్తలు అడ్డుకోవడంతో తొమ్మిది గంటలు పైగా ప్రయాణానికే పట్టింది. సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో ఆయనను గుంటూరు జిల్లా కుంచనపల్లిలోని సీఐడీ కార్యాలయానికి తీసుకువెళ్లి విచారణ ప్రక్రియను ప్రారంభించారు. ఇక్కడే భువనేశ్వరీ, లోకేశ్‌లు బాబును కలిశారు. అంతకుముందు శుక్రవారం అర్ధరాత్రి నుండే నంద్యాలలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బాబును అరెస్ట్ చేయనున్నారన్న సమాచారం బయటకు తెలియడంతో పెద్దసంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన బసనేసిన ఆర్‌కె ఫంక్షన్ హాలువద్దకు చేరుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. శనివారం తెల్లవారుజామున ఫంక్షన్ హాలు వద్దకు సీఐడీ డీఎస్పీ ఎం. ధనుంజయుడు నేతృత్వంలోని ప్రత్యేక పోలీస్ బృందం ఆయనకు సీఆర్‌పీసీ సెక్షన్ 50(1) ప్రకారం నోటీసులు అందచేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ అవినీతికి సంబంధించి క్రైమ్ నంబర్ 29-2021 కింద నమోదైన కేసులో అరెస్ట్ చేస్తున్నట్టు దీనిలో పేర్కొన్నారు. పోలీసులను అడ్డుకోవడానికి టీడీపీ కార్యకర్తలు ప్రయత్నించడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

సిట్ సుదీర్ఘ విచారణ..

అరెస్టులో భాగంగా చంద్రబాబు నాయుడును సిట్ అధికారులు మూడు గంటలపాటు విచారించారు. వాట్సాప్ చాటింగ్ వివరాలను సిట్ అధికారులు ఆయన ముందుంచి ప్రశ్నించారు. దీనిపై స్పందించిన ఆయన కోర్టులోనే తేల్చుకుంటానని సమాధానం ఇచ్చారు. శనివారం ఉదయం ఆరుగంటలకు నంద్యాలలో అరెస్టు చేసిన చంద్రబాబును రహదారి మార్గంలో తీసుకొచ్చి సాయంత్రం 5:10 గంటల సమయంలో కుంచనపల్లిలోని సిట్ కార్యాలయానికి తీసుకొచ్చారు. వారందరినీ నెట్టేసి పోలీసులు చంద్రబాబును సిట్ కార్యాలయంలోకి తీసుకెళ్లారు. అక్కడ లోపలకు తీసుకెళ్లే క్రమంలో ప్రభుత్వం తరపున ఎఏజి పొన్నవోలు సుధాకరరెడ్డి తదితర న్యాయవాదులు వచ్చారు. చంద్రబాబు తరపున న్యాయవాదులను పోలీసులు అడ్డుకున్నారు. లోపలకు వెళ్లిన తరువాత తన తరపున ఐదుగురు న్యాయవాదులకు అనుమతినివ్వాలని కోరుతూ సిట్ అధికారులకు చంద్రబాబు లేఖ ఇచ్చారు. పరిశీలించిన అధికారులు న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్‌తోపాటు మరొకరికి అనుమతినిచ్చారు. అనంతరం విచారణ మొదలుపెట్టారు. సిట్ తరపున ఇద్దరు అధికారులు విచారణలో పాల్గొన్నారు. సీమెన్స్ కుంభకోణానికి సంబంధించి 20 ప్రశ్నలను చంద్రబాబు ముందు ఉంచారు. అసలు ఈ కంపెనీతో ఒప్పందం ఎప్పుడు జరిగింది? క్యాబినెట్లో ఏమి నిర్ణయం తీసుకున్నారు? కంపెనీ వాటా ఇవ్వకుండా డబ్బులు ఎందుకు జమచేశారు? అవి ఎక్కడికి వెళ్లాయి? డొల్ల కంపెనీల్లో పెట్టుబడులు ఎవరు పెట్టారు? వాటి ఖాతాలు మీకు తెలుసా! వంటి అనేక ప్రశ్నలను చంద్రబాబు ముందు ఉంచారు. విచారణ జరుపుతున్న మొత్తం వ్యవహారాన్ని వీడియో తీశారు. సుమారు 10 గంటల పాటు ప్రయాణం చేయించడంతోపాటు మూడున్నర గంటలపాటు ఆయనను సిట్ కార్యాలయంలోనే కూర్చోబెట్టారు. ఆదివారం ఉదయం ఆరుగంటల వరకూ వారికి సమయం ఉండటంతో ఆలోపు ఎప్పుడైనా జడ్జి ముందు ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలిసింది. మరోవైపు వైద్య పరీక్షల కోసం ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లాల్సి ఉండటంతో విజయవాడ ఆస్పత్రి ముందు భారీఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. చంద్రబాబు కోసం ప్రత్యేక రూము సిద్ధం చేశారు. చంద్రబాబు తరపున కోర్టులో వాదనలు వినిపించేందుకు ప్రత్యేక విమానంలో వచ్చిన న్యాయవాది సిద్దార్థ్ లూత్రా ఎసిబి కోర్టులో చంద్రబాబు కోసం ఎదురు చూస్తూ కూర్చుండిపోయారు. ప్రభుత్వం తరపున ఎఏజి వాదనలు వినిపించనున్నారు.

చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా :కేబీఆర్ పార్కు ఎదుట ధర్నా

తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఏపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఆ పార్టీ తెలుగుదేశం రాష్ట్ర శాఖ ఖండించింది. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. హైదరాబాద్‌లో ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్ ఎదురుగా ఉన్న కేబీఆర్ పార్క్‌తోపాటు ట్యాంక్‌బండ్ దగ్గర నిరసన వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు బైఠాయించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దీంతో పోలీసులు టీడీపీ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, పార్లమెంట్ పార్టీ కమిటీల అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు, కోఆర్డినేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు, జాతీయ పార్టీ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన, ఉపాధ్యక్షులు సామా భూపాల్ రెడ్డి, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శులు ఐలయ్య యాదవ్, గడ్డి పద్మావతి, బండారి వెంకటేష్ ముదిరాజ్, జీవీజీ నాయుడు, షేక్ ఆరీఫ్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధులు ఎస్.దుర్గాప్రసాద్ ,సూర్యదేవర లత, తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు షకీలారెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ కమిటీ అధ్యక్షులు సుభాష్ యాదవ్, మల్కాజ్ గిరి పార్లమెంట్ అధ్యక్షులు కందికంటి అశోక్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఓడిపోతామనే భయంతోనే: కాసాని

వచ్చే ఎన్నికల్లో ఏపీలో ఓడిపోతామనే భయంతోనే చంద్రబాబును సంబంధంలేని కేసులో అక్రమంగా అరెస్ట్ చేశారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ విమర్శించారు. ఎన్నికలు రానే లేదు, అప్పుడే జగన్‌లో భయం పుట్టుకుందని వ్యాఖ్యానించారు. అనవసర కేసులతో చంద్రబాబును ఇబ్బందిని పెట్టాలని చూస్తున్నారని తప్పుబట్టారు. చంద్రబాబు అరెస్ట్‌ను రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు, మేధావులు, ప్రజాస్వామ్య శక్తులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ ప్రభుత్వ సైకో చర్యలకు నిరసనగా ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టాలని టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అన్ని నియోజకవర్గాలు, ప్రధాన కేంద్రాల్లో ఆందోళన చేపట్టాలని సూచించారు.

మొరాకోలో తీవ్ర భూకంపం

(మొదటిపేజీ తరువాయి)

సంగతి తెలిసిందే. దాంతో వేలల్లో మరణాలు సంభవించాయి.

ప్రధాని మోడీ దిగ్భ్రాంతి..

మొరాకోలో భూకంపంపై ప్రధాని మోదీ స్పందించారు. ఈ భూకంపం వల్ల వందల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడంపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో మొరాకో ప్రభుత్వంతో కలిసిపనిచేయడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. మొరాకోకు సమష్టిగా సాయం చేయాలని జీ20 ప్రారంభోపన్యాసంలో కూడా మోడీ పిలుపునిచ్చారు.

కాంగ్రెస్‌ను ఎదుర్కొనేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుట్ర

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. వంద రోజులు కష్టపడి 90 లక్షలు ఓట్లు తెచ్చుకుంటే, 90 సీట్లుసాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో కష్టపడి పనిచేయాలని కోరారు. వచ్చేది ఇందిరమ్మరాజ్యమేనన్నారు. అందుకోసం క్షేత్ర స్థాయిలో బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాలని సూచించారు. శనివారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కల్యాణ మండ పంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, జిల్లా అధ్యక్షుల కు శిక్షణ శిబిరాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించారు. జాతీయ నాయకులు కొప్పుల రాజు కార్యకర్తల శిక్షణకు సంబంధించిన అంశాలపై మాట్లాడారు. అనంతరం రేవంత్ మాట్లాడుతూ ఎన్నికల్లో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర కీలకమైందన్నారు. కాంగ్రెస్ జెండాను మోసే నికార్సైన కార్యకర్తలను ఏజెంట్లుగా నియమించాలని సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో 43 లక్షల డిజిటల్ మెంబర్‌షిప్ ఉందని చెప్పారు. వంద రోజులు కాంగ్రెస్ పార్టీ కోసం, రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కేటాయించాలని కోరారు. అయ్యప్ప, శివ మాలధారణలా కాంగ్రెస్ దీక్ష తీసుకుని, సోనియమ్మ మాల వేసుకుని కష్టపడాలని సూచించారు. సీఎం కేసీఆర్ లక్ష కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. రజాకార్లు కూడా ఇంత దోపిడీ, ఇంత విధ్వసానికి పాల్పడలేదని చెప్పారు. తెలంగాణలో సీడబ్ల్యూసీ సమావేశాలు జరగడం ఈ గడ్డకు దక్కిన గౌరవమేన్నారు. ఇక్కడ సమావేశాలు జరగడం పీసీసీ అధ్యక్షుడిగా నా జన్మ ధన్యమైందని వివరించారు. వక్ఫ్ భూమిలో నాంపల్లి విజయ నగర్ కాలనీలో ఎంఐఎంకు అనుమతి ఇచ్చారనీ, మరి తుక్కుగూడలో కాంగ్రెస్ సభకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. దేవుడి భూమి అనే సాకుతో అనుమతి నిరాకరించినా ఆ దేవుడే మనకు దారి చూపారని తెలిపారు. రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి విజయభేరి సభ కోసం వంద ఎకరాలు ఇచ్చారని పేర్కొన్నారు. ధర్మమే కాంగ్రెస్‌ను గెలిపిస్తుందనీ, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శులు శ్రీధర్ బాబు, రోహిత్ చౌదరీ, సంపత్ కుమార్, చిన్నారెడ్డి, వంశీచంద్‌రెడ్డి, మన్సూర్ అలీఖాన్, బలరాం నాయక్, దీపదాస్ మున్షి తదితరులు పాల్గొన్నారు.

అరెస్టు తీరు తీవ్ర అభ్యంతరకరం : సీపీఐ(ఎం)

(మొదటిపేజీ తరువాయి)

అవినీతి ఆరోపణలపై నిష్పక్షపాతంగా, చట్టబద్ధంగా విచారణ జరపాలని కోరారు. అరెస్టును నిరసిస్తూ ఆందోళనకు దిగిన టీడీపీ కార్యకర్తలను రాష్ట్రవ్యాప్తంగా గృహ నిర్బంధం చేసి, ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం, చంద్రబాబు కుమారుడు లోకేష్‌ను అనుమతించకపోవడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. ఈ అరెస్టులను తమ పార్టీ ఖండిస్తుందని, అరెస్టు చేసినవారిని తక్షణమే విడుదల చేయాలని కోరారు.



కార్యకర్తలే మంద బలగం.. ప్రజల కోసమే జీవితం



- జర్నలిస్టుగా ప్రారంభమై.. జనమే కీలకమై..
- బోడుప్పల్ గులాబీ దళపతిగా సంజీవ రెడ్డి ముద్ర
- సమన్వయంలోనూ.. సమస్యల పరిష్కారంలోనూ ఘటికుడు
- పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసే రియల్ లీడర్

నవతెలంగాణ-బోడుప్పల్

అగ్రకులంలో పుట్టినా.. జీవితంలో పేదరికంతోనే సహవాసం..! చిన్నప్పటి నుంచే కష్టాలేంటో నిశితంగా తెలిసి ఒడిదుడుకులను నిర్భయంగా ఎదుర్కొని జీవితంలో పైకి వచ్చిన వ్యక్తి. రాజకీయాలు అంటే కష్టాలని తెలిసినా వాటిని లెక్క చేయకుండా జీవితమే రాజకీయాలుగా మలుచుకుని తానే అనేకమందికి రాజకీయ గురువయ్యాడు. అతనే బీఆర్ఎస్ పార్టీ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు, ఘట్కేసర్ ఉమ్మడి మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు మంద సంజీవరెడ్డి. జర్నలిస్టుగా జీవితాన్ని ప్రారంభించి గ్రామా రాజకీయాల్లోకి ప్రవేశించి నవోదయ యువజన సంఘం ద్వారా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో తలలో నాలుకయ్యాడు. హైదరాబాదు శివారు గ్రామాల్లో ఒకటైన బోడుప్పల్ గ్రామంలో సీపీఎంతోపై సభ్యుడిగా, వార్డ్ మెంబర్, గ్రామ ఉపసర్పంచిగా, అనంతరం ఉమ్మడి ఘట్కేసర్ మండలానికి జెడ్పీటీసీగా, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడిగా పనిచేశారు.

రాజకీయాలే ఫ్యాషన్ గా..

బోడుప్పల్ లాంటి ప్రాంతంలో అనేక వ్యాపార అవకాశాలున్నా కేవలం రాజకీయాలపైనే ప్రధాన దష్టి పెట్టి రాజకీయమే జీవితంగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాడు మంద సంజీవరెడ్డి. బోడుప్పల్ గ్రామంలో రాజకీయాల కంటే ముందే తన తోటి యువకులను పోగేసి నవోదయ యువజన సంఘం స్థాపించి అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించి ఇప్పటికీ సదరు సంఘానికి అన్ని రకాలుగా అండదండలు అందిస్తున్నారు. గ్రామంలో అనేకమంది ధనవంతులు ఉన్నా సమాజానికి సేవా అందించాలనే సంకల్పంతో సేవ కార్యక్రమాలు చేస్తూనే రాజకీయాల్లో వచ్చి టీడీపీలో క్రియాశీలకంగా పనిచేసి బోడుప్పల్ గ్రామానికి



ఉపసర్పంచ్‌గా సేవలందించారు. అనంతరం టీడీపీ ఉమ్మడి ఘటకేసర్ మండలానికి అధ్యక్షుడిగా పనిచేసి దేవేందర్ గౌడ్ గెలుపులో కీలకంగా పనిచేశారు. 2007 లో బోడుప్పల్ మేజర్ గ్రామ పంచాయతీకి సర్పంచ్ అయ్యే అవకాశాన్ని తటిలో కోల్పోయినా ఏనాడూ నిరాశకు గురి కాలేదు.2012 లో ఉధృతంగా సాగుతున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని బలపరుస్తూ టీడీపీకి రాజీనామా చేసిన ఆయన 2014లో ఉమ్మడి ఘట్కేసర్ మండలానికి జెడ్పీటీసీగా ఎన్నికయ్యారు.తద్వారా టీడీపీకి కంచుకోటగా ఉన్న ఈ ప్రాంతంలో టీఆర్ఎస్ బలోపేతానికి అహర్నిశలు కషి చేశారని చెప్పవచ్చు. 2014 సాధారణ ఎన్నికలలో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, 2018 లో రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి గెలుపులో సంజీవరెడ్డి కషి మరువలేనిది.

కుట్రలతో దూరమైన మేయర్ పదవీ..

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు అనంతరం 2020లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో బోడుప్పల్ నగర మేయర్ అభ్యర్థిగా టీఆర్ఎస్ పార్టీ నుండి సంజీవరెడ్డి పేరును రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా ప్రకటించారు. కానీ ఓటమి ఎరుగని నేతగా పేరున్న సంజీవ రెడ్డి గెలుపును అడ్డుకోవడానికి అనేకమంది కుట్రలు చేసి ఓటమి పాలయ్యేలా చేశారు. అయినా నిరాశ నిస్పహలకు లోనుకాకుండా నిరంతరం కార్యకర్తల సంక్షేమం, పార్టీ బలోపేతంపైనే ప్రధానంగా దష్టి పెడుతూ బోడుప్పల్‌లో బీఆర్ఎస్ పార్టీని ఇతర పార్టీలకు అందనంత ఎత్తులో ఉంచారు అంటే అతిశయోక్తి కాదు. 2020 మున్సిపల్ ఎన్నికలలో తాను ఓటమి పాలైన వెంటనే పార్టీమి నిలబెట్టడానికి తానే స్వయంగా రంగంలోకి దిగి ప్రతిపక్ష పార్టీల అంచనాలు తలకిందులు చేస్తూ మేయర్, డిప్యూటీ పదవులు బీఆర్ఎస్ ఖాతాలోకి వచ్చేలా కషి చేశారు.

కరోనా కష్టకాలంలో సేవా కార్యక్రమాలు

2020లో ప్రపంచాన్నే గడగడలాడించిన కరోనా వైరస్‌తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని అవసరమైన పేదలకు నిత్యావసర వస్తువులను అందించారు. అదే విధంగా మీడియా రంగంలో పనిచేసే జర్నలిస్టులకు కరోనా సమయంలో నెలకు సరిపోయే నిత్యావసర వస్తువులను రాష్ట్రంలోనే మొదటి సారిగా అందించిన ఘనత సంజీవరెడ్డికే దక్కుతుంది. టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న చెర్ల ఆంజనేయులు యాదవ్ కరోనా బారిన పడి చనిపోవడంతో అతని జ్ఞాపకార్థం బోడుప్పల్ నగర వేదికగా "ప్రో కబడ్డీ" స్థాయిలో అంతర్ రాష్ట్ర స్థాయి పురుషులు, మహిళల కబడ్డీ పోటీలను తన



స్వంత ఖర్చులతో నిర్వహించి అందరినీ అలోచింప చేశారు.



బోడుప్పల్ అభివృద్ధికి నిరంతరం సూచనలు సలహాలు..



బోడుప్పల్ మేయర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన తనకు పార్టీ పరంగా అవసరమైన సూచనలు సలహాలు ఇస్తుంటారు. బోడుప్పల్ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ ఏం చేయాలో సూచిస్తుంటారు.బోడుప్పల్ ప్రజల అభివద్ధి తన అభివద్ధిగా నిరంతరం ప్రజలు, పార్టీ కోసమే ఆలోచిస్తారు.

- సామల బుచ్చిరెడ్డి, మేయర్ బోడుప్పల్ నగర పాలక సంస్థ

ఆయన అడుగు జాడల్లోనే..



సంజీవరెడ్డి కుటుంబ నేపథ్యం తెలుసు. ఏనాడూ ఆస్తులు కుడ పెట్టుకోవాలమే ఆలోచన లేకుండా నిత్యం ప్రజా సేవలోనే నడుపుతుంటారు. కొన్ని సార్లు ఆర్థిక ఇబ్బందులు ఎదురైన కూడా అది అతను చేసే పనులలో కనపడకుండా చేస్తారు. బోడుప్పల్ లాంటి ప్రాంతంలో అనేక మంది ధనవంతులు, భూ స్వాముల మధ్య తన రాజకీయ చతురతతలో కీలక నాయకుడిగా ఎదిగిన ఆయన తీరుతోనే మేం ఆయన అడుగు జాడాల్లో కొనసాగుతున్నాము.

- మీసాల కృష్ణ, బీఅర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,బోడుప్పల్

యువకులకు నిత్య స్పూర్తి..



ప్రజలకు సేవా చేయడానికి రాజకీయాల్లోకి రావాలనే యువకులకు మంద సంజీవరెడ్డి లాంటి వారే స్పూర్తి. డబ్బులు, ఆస్తులు, రాజకీయ వారసత్వం లేకుండా సామాజిక సేవ చేయాలనే దఢమైన విశ్వాసంతో రాజకీయాల్లోకి వచ్చి జిల్లా స్థాయి వరకు నాయకుడిగా ఎదిగిన సంజీవరెడ్డి తీరు అందరికీ ఆదర్శంగా చెప్పాలి.

- పాండు రంగం,మజీ గ్రేటర్ ఉపాధ్యక్షుడు, బోడుప్పల్ బీఅర్ఎస్ పార్టీ నాయకులు.

ప్రజాసేవకే నా జీవితం అంకితం..



జీవితంలో అనేక ఎత్తుపల్లాలు చవి చూశాను. కోట్ల రూపాయల ఆస్తులు ఉన్న సమాజంలో విలువలేకపోతే ఎలా ఉంటుందో నాకు తెలుసు. ఆస్తులు కాదు ముఖ్యం ఆప్తులను సంపాదించుకోవాలి. నాకు ఉహతెలిసిన నాటి నుంచి నేటి వరకు నన్ను నమ్ముకున్న వారికి ఎదో ఒక రకంగా న్యాయం చేయాడం నేర్చు కున్నా అదే ఇప్పటికీ ఆచరిస్తున్నాను. మనం ఆస్తులెన్ని సంపాదించినా మా వెంట రావు. మనం చేసిన మంచి పనే మనకు ప్రతిష్ఠను తీసుకువస్తుంది. అందుకే జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా ప్రజలకు సేవా చేయాడమే నాకు ఇష్టం.

- మంద సంజీవరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ బోడుప్పల్ నగర పాలక సంస్థ, అధ్యక్షులు, ఉమ్మడి ఘట్‌కేసర్ మాజీ జెడ్పీటీసీ సభ్యులు









Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

రిలయన్స్ రిటైల్ అప్పుల్లో 73 శాతం పెరుగుదల



న్యూఢిల్లీ : ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ రిటైల్ లిమిటెడ్ (ఆర్ఆర్ఎల్) అప్పులు భారీగా పెరిగిపోతున్నాయి. 2022-23లో ఈ సంస్థ రూ.32,303 కోట్ల అప్పులు తీసుకుందని ఎకనామిక్ టైమ్స్ ఓ కథనంలో వెల్లడించింది. వేగంగా వ్యాపార విస్తరణ కోసం ఈ రుణ నిధులను ఉపయోగించినట్లు తెలుస్తోంది. దీంతో సంస్థ మొత్తం అప్పులు 73 శాతం పెరిగి రూ.70,943 కోట్లకు చేరాయి. 2021-22 ముగింపు నాటికి రూ.40,756 కోట్ల అప్పులను కలిగి ఉంది. తాజా వార్షిక నివేదికలో రూ.19,243 కోట్లు దీర్ఘకాల రుణాలున్నాయి.

"గడిచిన ఆర్థిక సంవత్సరంలో రిలయన్స్ రిటైల్ కొత్తగా 3,300 కొత్త అవుట్‌లెట్‌లను తెరవడంతో మొత్తం స్టోర్ల సంఖ్య 18,040కు చేరాయి. ఈ ఏడాది కూడా వేగవంతమైన విస్తరణ కొనసాగనుంది. జనసాంద్రత కలిగిన చిన్న పట్టణాల్లోనూ విస్తరించనున్నాము." అని పేరు చెప్పుకోవడానికి ఆసక్తి చూపని ఓ రిలయన్స్ ప్రతినిధి పేర్కొన్నారు. బ్యాంక్‌ల అప్పులను వచ్చే ఏడాది కాలంలోనే తిరిగి చెల్లించే అవకాశం ఉందని తెలిపారు. ఇటీవల ఆర్ఆర్‌విఎల్‌లో 0.99 శాతం వాటాను విక్రయించడం ద్వారా రూ.8,278 కోట్ల నిధులను సమీకరించింది. వచ్చే కొన్ని నెలల్లో 8-10 శాతం వాటాలను అమ్మే యోచనలో ఉందని సమాచారం. "రిలయన్స్ రిటైల్ యొక్క దీర్ఘకాలిక రుణాల పెరుగుదల కారణంగా స్టోర్‌ల నిర్వహణ సామర్థ్యాన్ని విస్తరించేందుకు, జియోమార్ట్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను అభివృద్ధి చేయడానికి నిధులు సమకూర్చుకుంది." అని బిజినెస్ ఇంటెలిజెన్స్ సంస్థ వ్యవస్థాపకుడు మోహిత్ యాదవ్ అంచనా వేశారు.

సాధారణ బీమా కంపెనీల ప్రీమియంలో వృద్ధి

న్యూఢిల్లీ : ప్రస్తుత ఏడాది ఆగస్టులో సాధారణ బీమా కంపెనీల ప్రీమియం వసూళ్లు 12.8 శాతం పెరిగి రూ.19,290.70 కోట్లకు చేరాయి. 2022 ఆగస్టులో రూ.17,101.72 కోట్ల ప్రీమియం వసూళ్లయ్యింది. గడిచిన నెలలో బజాజ్ అలయంజ్ ఇన్సూరెన్స్ రికార్డ్ స్థాయిలో 64.27 శాతం వృద్ధితో రూ.1677.87 కోట్ల ప్రీమియంను నమోదు చేసింది. ఈ రంగంలో అత్యధిక మార్కెట్ వాటా కలిగిన ప్రభుత్వ రంగంలోని న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ 2.63 శాతం పెరుగుదలతో రూ.2,310.59 కోట్ల ప్రీమియం వసూలు చేసింది. ఎస్‌బిఐ జనరల్ ఇన్స్యూరెన్స కంపెనీ 17 శాతం పతనంతో రూ.1,246.48 కోట్ల వసూళ్లు చేసింది. 2023 ఆగస్టులో జీవిత బీమా కంపెనీలు నూతన ప్రీమియం వసూళ్లలో 18.47 శాతం తగ్గుదలతో రూ.26,788 కోట్లకు పరిమితమయ్యాయి. 2022 ఆగస్టులో ఈ సంస్థలు రూ.32,856.38 కోట్ల నూతన ప్రీమియంను వసూలు చేశాయి.



6,000 ఎటిఎంల్లో క్యూఆర్‌తో నగదు ఉపసంహరణ

- బిఒబి వెల్లడి

ముంబయి : ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా (బిఒబి)కి చెందిన 6వేల ఎటిఎంల్లో క్యూఆర్ కోడ్ ఆధారిత నగదు ఉపసంహరణలను అందుబాటులోకి తెచ్చినట్లు ఆ బ్యాంక్ వెల్లడించింది. డెబిట్ కార్డ్ లేకుండానే యుపిఐ ఆధారిత మొబైల్ యాప్‌ను ఉపయోగించిన నగదును పొందవచ్చని పేర్కొంది. యుపిఐ ఎటిఎంలు చాలా భద్రతతో కూడినవని బిఒబి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జయదీప్ దుత్తా పేర్కొన్నారు. ఈ సర్వీసును కార్డులెస్ క్యాష్ విత్‌డ్రాయల్‌గా బ్యాంక్‌లు పేర్కొంటున్నాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) సహకారంతో దేశంలోనే యుపిఐ ఎటిఎంలను అందుబాటులోకి తెచ్చిన తొలి బ్యాంక్‌గా బిఒబి రికార్డ్‌ను సృష్టించింది.

రాణించిన ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్

ముంబయి : గ్యారెంటీ బెనిఫిట్ ఉత్పత్తుల విక్రయంలో 158 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ తెలిపింది. హామీ ఇవ్వబడిన ప్రయోజన ఉత్పత్తులకు పెరుగుతున్న వినియోగదారుల ప్రాధాన్యతకు ఇది నిదర్శనమని ఆ సంస్థ పేర్కొంది. 2019-20 నుంచి 2022-23 మధ్య కాలంలో హామీ ఇవ్వబడిన పొదుపు ఉత్పత్తుల విభాగంలో 158 శాతం పెరుగుదలను నమోదు చేశామని ఆ సంస్థ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ వినోద్ హెచ్ పేర్కొన్నారు.

అమెజాన్‌లో ప్రీ-ఫెస్టివ్ ఆఫర్‌లు

బెంగళూరు : ప్రస్తుత పండుగ సీజన్‌లో కొనుగోలుదారుల కోసం అమెజాన్ ఫ్యాషన్‌లో ప్రీ-ఫెస్టివ్ ఆఫర్‌లను అందిస్తున్నట్లు ఆ సంస్థ తెలిపింది. ఆకర్షణీయంగా ఉండేందుకు కుర్తాలు, కుర్తా సెట్‌లు, చొక్కాలు, చీరలు, లెహంగాలు, మేకప్, స్కిన్ కేర్ మొదలైనవాటిని ఎంచుకోవచ్చని పేర్కొంది. ఫ్యాషన్ ఔత్సాహికులు తమ పండుగకు ముందు సన్నాహాలను మరింత పెంచుకోవచ్చని తెలిపింది. ఇందుకోసం అమెజాన్ ఫ్యాషన్ 'ది ఎత్నిక్ వీక్' యొక్క మూడవ ఎడిషన్‌ను సెప్టెంబర్ 8 నుండి 12 వరకు నిర్వహిస్తోన్నట్లు వెల్లడించింది. పలు బ్రాండ్‌లపై 80 శాతం వరకు డిస్కౌంట్‌ను కల్పిస్తోన్నట్లు పేర్కొంది.

బ్లాక్‌బెర్రీస్ నుంచి ఆల్ వెదర్ టెక్నాలజీ ఉత్పత్తులు

న్యూఢిల్లీ: భారతీయ దుస్తుల బ్రాండ్ బ్లాక్‌బెర్రీస్ ఆల్-వెదర్ టెక్నాలజీని కలిగి ఉన్న సరికొత్త టెంప్ టెక్ అపెరల్ శ్రేణిని విడుదల చేసినట్లు తెలిపింది. 'వేర్ యువర్ క్లైమేట్' పేరుతో వీటిని అందిస్తోన్నట్లు పేర్కొంది. వీటిలో కోకోనా ల్యాబ్స్ ద్వారా పేటెంట్ పొందిన 37.5 టెక్నాలజీని ఉపయోగిస్తున్నట్లు పేర్కొంది. ఇది శరీర ఉష్ణోగ్రతను ఆదర్శవంతమైన 37.5 సెల్సియస్‌లో క్రమబద్ధీకరించడానికి మద్దతునిస్తుందని తెలిపింది. ఇది ప్రత్యేకంగా పని కోసం లేదా విశ్రాంతి కోసం ఎల్లప్పుడూ ఆరుబయట తిరిగే పురుషుల కోసం రూపొందించబడిందని పేర్కొంది. ఇవి 350కి పైగా నగరాల్లోని అన్ని ప్రముఖ బ్లాక్‌బెర్రీస్ అవుట్‌లెట్‌లలో లభిస్తాయని వెల్లడించింది.

హెల్త్‌వాచ్ టెలిడయాగ్నోస్టిక్స్ విస్తరణ

హైదరాబాద్: హెల్త్‌వాచ్ టెలిడియాగ్నోస్టిక్స్ తన సేవలను విస్తరించేందుకు హైదరాబాద్‌లో నూతన కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపింది. ఇంటి వద్ద టెలి డయాగ్నోస్టిక్స్ సేవలందించే ఈ సంస్థ నగరంలో నివసిస్తున్న రోగులకు కంపెనీ తన ప్రీమియర్ ఎక్స్‌టెండెడ్ హోల్టర్, ఎబిపిఎం పరీక్ష సేవలను విస్తరిస్తున్నట్లు పేర్కొంది. తమ కొత్త కార్యాలయం రోగనిర్ధారణ పరికరాలకు అనుకూలమైన యాక్సెస్‌ను నిర్ధారిస్తుందని తెలిపింది. రోగులు సరసమైన ధరతో ఇంటి వద్దనే రోగ నిర్ధారణ సేవలు పొందవచ్చని పేర్కొంది. రోగులు హెల్త్‌వాచ్ వెబ్‌సైట్‌లో సులభంగా టెస్టును బుక్ చేసుకోవచ్చు లేదా ఏజెంట్‌తో మాట్లాడవచ్చని తెలిపింది.

దిగజారిన పత్రికా స్వేచ్ఛ

- కాంగ్రెస్ విమర్శ

న్యూఢిల్లీ : దేశంలో పత్రికా స్వేచ్ఛ దిగజారిపోతున్నదని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. భారత్ అధ్యక్షతన జరుగుతున్న జి-20 సమ్మిట్‌కు అమెరికా మీడియాను మోడీ ప్రభుత్వం అనుమతించలేదని ఆరోపించింది. అమెరికా అధ్యక్షులు జో బైడెన్ జి-20 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు భారత్‌కు తొలిసారి వచ్చారు. అమెరికా జర్నలిస్టులు కూడా బైడెన్‌తో కలిసి ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో శుక్రవారం ఢిల్లీ చేరుకున్నారు. కాగా, జి-20 సమ్మిట్ కవరేజ్ కోసం వచ్చిన అమెరికా జర్నలిస్టులు జో బైడెన్, మోడీని ప్రశ్నించాలని భావించారని కాంగ్రెస్ పార్టీ తెలిపింది.

రుణమాఫీకి సాంకేతిక సాకు

అమలులో క్షేత్రస్థాయి ఇబ్బందులు

- రకరకాల కారణాలు చూపుతున్న బ్యాంకర్లు
- మొండి ఖాతాలకే మొదటి ప్రాధాన్యత
- నత్తనడకన సాగుతున్న 'రుణమాఫీ'





పంటరుణాల మాఫీ పథకం అమలుకు 'సాంకేతిక' సాకు ఎదురవుతోంది. ప్రభుత్వం చెబుతున్న దానికి భిన్నమైన పరిస్థితులు క్షేత్రస్థాయిలో నెలకొన్నాయి. వివిధ రకాల సాంకేతిక కారణాలను చూపుతూ బ్యాంకర్లు కొర్రీలు పెడుతున్నారు. బకాయిదారులను తగ్గించుకునే ఉద్దేశంతో ఎప్పటికప్పుడూ రెన్యూవల్ చేయించుకున్న రైతులకంటే కూడా డిఫాల్టర్ల (ఎగవేతదారులు)కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.

నవతెలంగాణ-
ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

2018 నవంబర్ 11కు ముందు క్రాప్‌లోన్ తీసుకున్న ఒక్కో కుటుంబానికి రూ.లక్షలోపు పంట రుణం మాఫీ చేస్తామన్న ప్రభుత్వం.. మొదటి నుంచి ఈ స్కీంపై చిత్తశుద్ధి చూపించలేదు. తొలి విడత 25వేలను మాత్రమే అందరికీ మాఫీ చేసిన సర్కారు.. రెండో విడత 40 నుంచి 50శాతం మంది రైతులకు రూ.50వేల వరకు మాఫీ చేసింది. ఎన్నికలు సమీపిస్తుండటంతో మూడో విడత ప్రక్రియలో రూ.లక్షలోపు రుణమాఫీకి ప్రభుత్వం హడావుడి చేస్తున్నా క్షేతస్థాయిలో బ్యాంకర్ల వైపు నుంచి రైతులకు సహకారం లభించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

సాంకేతిక కారణాలు ఇలా..

సాంకేతిక పరమైన చిక్కులతో రుణమాఫీ డబ్బులు నేరుగా రైతుల ఖాతాల్లోకి చేరట్లేదు. కొందరికి క్లోజ్ అయిన అకౌంట్లో డబ్బులు జమై నిధులు తిరిగి వెళ్తుండగా ఇంకొందరికి డబ్బులొచ్చినట్టు మెసేజ్‌లు వచ్చినా ఖాతాల్లో మాత్రం జమ కావట్లేదు. కొందరికి ఒకటి కంటే ఎక్కువ ఖాతాల్లో బకాయిలున్నాయని, మరికొందరివి ఫ్రీజ్ అయ్యాయని బ్యాంకర్లు అనేక కారణాలు చెబుతున్నారు. రుణమాఫీ డబ్బులు వేరే బకాయి కింద జమ చేసుకోవద్దని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలిచ్చినా అమలుకు నోచుకోవట్లేదు.

బ్యాంకర్లు పాతబకాయిల కింద రుణమాఫీ డబ్బులు జమ చేసుకుని మిగిలితే ఇస్తున్నారు. 2018 నవంబర్ 11 నాటికి రూ.లక్ష లోపు రుణం ఉన్నా కొందరికి మాఫీ అమలు కావట్లేదు. కొందరికి రూ.లక్షలోపు రుణం జమైనట్టు సెల్‌ఫోన్‌లకు మెసేజ్‌లు రావడంతో బ్యాంకులకు వెళ్తే పాత బకాయి కింద జమ చేసుకున్నట్టు బ్యాంకర్లు సమాధానం ఇస్తున్నారు.

బ్యాంకర్ల నుంచి రకరకాల కొర్రీలు

నిర్వహణ చార్జీలు, వడ్డీలు, ఇతర బ్యాంకుల్లో బకాయిలు.. ఇలా అనేక కారణాలు చెప్పి రుణమాఫీ డబ్బులను బకాయిల కింద జమ చేసుకుంటున్నారు. బ్యాంకుల విలీనంతో కొందరి ఖాతా నంబర్లు మారాయి. పాత అకౌంట్ స్థానంలో కొత్త ఖాతా తెరిస్తే డబ్బులు పడటం లేదు.పాత ఖాతాలో పడినట్టు మెసేజ్ వచ్చినా బ్యాంకుకు వెళ్లి చూస్తే డబ్బులు ఉండటం లేదు. ఒకే కుటుంబానికి చెందిన రైతులు రూ.లక్ష కంటే ఎక్కువ రుణం తీసుకున్నా లక్ష వరకు మాఫీ చేయాలనే నిబంధన ఉన్నా బ్యాంకర్లు మాత్రం పట్టించుకోవడం లేదు. ఏ కారణం చేత డబ్బులు పడలేదో అర్థం కాని స్థితిలో రైతులు గందరగోళానికి గురవుతున్నారు. ఇప్పటికీ వేలాదిగా రైతుల ఖాతాలున్న బ్యాంకుల్లోనూ వందలోపు మందికి కూడా రుణమాఫీ కాలేదంటే అతిశయోక్తి కాదు.

మంత్రి మాటలూ పెడచెవిన..

రుణమాఫీ విషయంలో బ్యాంకర్లు ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు మాటలను సైతం పెడచెవిన పెడుతున్నారు. ఒకటి కంటే ఎక్కువ బ్యాంకుల్లో రుణాలుంటే మాఫీ సొమ్మును అన్ని ఖాతాల్లో సర్దుబాటు చేయాలని ఆదేశించినా అమలు కావట్లేదు.

పంట రుణం మొత్తం చెల్లించిన రైతుకు నేరుగా డబ్బులివ్వాలని ఉన్నా పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం అందించిన డబ్బును ఏదో ఒక రూపంలో తమ దగ్గరే అట్టిపెట్టుకోవాలనే ఉద్దేశమే బ్యాంకర్లలో కనిపిస్తోందనే ఆరోపణలున్నాయి.

'మాఫీ' గందరగోళం..

ఖమ్మం జిల్లాలో మూడో విడత 53,222 మంది రైతులకు రూ.297.2కోట్ల రుణాలు మాఫీ అయినట్టు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చెప్పారు. పంట రుణ మాఫీ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఐడీవోసీలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో అధికారపక్షం నేతలే అనేక మంది రుణమాఫీ అందలేదనే అంశాన్ని ప్రస్తావించారు. పాస్‌బుక్ లేని రైతుల సమస్యను పరిష్కరించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కోరారు. బ్యాంకర్లు ఏ రైతుకు పంట రుణమాఫీ చేశారో జాబితా కలెక్టర్‌తోపాటు వ్యవసాయ శాఖకు ఇవ్వాలన్నారు.

మాఫీ ఎవరికి అయ్యిందో.. ఎవరికి కాలేదో.. ఇంకా ఎంతమందికి కావాలో తెలియని గందరగోళ స్థితి కనిపిస్తోంది. రైతుబంధు ఖాతాలు, ఆధార్ నంబర్ల ఆధారంగా బ్యాంకర్ల సహకారంతో రుణమాఫీ అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు కలెక్టర్ చెబుతున్నా ఆచరణలో మాత్రం అది ముందుపడటం లేదనే విమర్శలు ఉన్నాయి.

మయన్మార్ సంక్షోభంపై దృష్టి సారించండి



- సైన్యం దూకుడును అడ్డుకోండి
- లేకుంటే పరిస్థితి మరింత విషమిస్తుంది
- జీ-20 సదస్సుకు 44 సంస్థల వినతి

న్యూఢిల్లీ : మయన్మార్‌లో నెలకొన్న సంక్షోభంపై తక్షణమే దృష్టి సారించాలని ప్రపంచ దేశాలకు చెందిన 44 సంస్థలు జీ-20 దేశాధినేతలను కోరాయి. జీ-20 దేశాల అధిపతులు, ప్రభుత్వాధినేతలు న్యూఢిల్లీలో సమావేశమవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయా సంఘాల ప్రతినిధులు శనివారం ఓ బహిరంగ లేఖ రాశారు. 'మయన్మార్‌లో సైనిక జుంటా వేధింపులు పెచ్చుమీరిపోయాయి. దీనిపై తక్షణమే, అందరూ కలసికట్టుగా జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన ఆర్థిక దేశాలుగా మీరు మీ పలుకుబడిని ఉపయోగించి సమస్యను పరిష్కరించాలి. అది మీ నైతిక బాధ్యత. మయన్మార్‌లో నెలకొన్న పరిస్థితి తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. గత 30 నెలల్లో నాలుగు వేల మందికి పైగా చనిపోయారు. ఇరవై నాలుగు వేల మందిని అక్రమంగా నిర్బంధించారు. 145 మందికి మరణశిక్ష విధించారు. ఇవి ఏఏపీపీ సంస్థ విడుదల చేసిన గణాంకాలు. వాస్తవానికి ఈ సంఖ్య మరింత ఎక్కువగానే ఉంటుంది. మయన్మార్ సైన్యం పౌరులను లక్ష్యంగా చేసుకొని 1,400కు పైగా వైమానిక దాడులు జరిపింది. ఈ దాడుల కారణంగా లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. మయన్మార్‌లో 17 లక్షల మంది నిరాశ్రయులయ్యారని ఐరాస అంచనా వేసింది. ఈ సంవత్సరాంతానికి ఆ సంఖ్య 27 లక్షలకు చేరవచ్చు' అని ఆ సంస్థలు వివరించాయి. మయన్మార్ సైనికులు 75 వేల ఇళ్లను తగలబెట్టారని, ఆ దేశంలో 1.7 కోట్ల మంది ప్రజలు మానవతా సాయం కోసం ఎదురు చూపులు చూస్తున్నారని ఆ సంస్థలు తమ బహిరంగ లేఖలో తెలియజేశాయి. 'మయన్మార్ సంక్షోభం ఇప్పుడు సరిహద్దులు దాటింది. దీనిని జీ-20 దేశాలు గుర్తించాల్సిన అవసరం ఉంది. ఐదు కోట్ల మంది ప్రజల ఇబ్బందులను, ప్రాంతీయ భద్రతకు ఎదురవుతున్న ముప్పును కేవలం ఒక దేశం యొక్క ఆంతరంగిక వ్యవహారంగా చూడకూడదు. మయన్మార్ సైన్యానికి సహాయం అందించే ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అంతర్జాతీయ సమాజానిదే. ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం, ఇంధనం, దౌత్యపరమైన బాసట వంటివి అందించడం ద్వారా సైనికుల వేధింపులకు, అకృత్యాలకు సాయపడే వారిని బాధ్యులుగా చేయాలి. మయన్మార్ సైన్యంతో సంబంధాలు తెంపుకొని, నేషనల్ యూనిటీ ప్రభుత్వానికి చేయూత అందించాలి. మయన్మార్‌లో ఐదు కోట్ల మందికి పైగా ప్రజల జీవితాలు గాలిలో దీపంలా మారాయి. సైనికుల అకృత్యాలపై చర్యలు చేపట్టకపోతే రోజురోజుకూ పరిస్థితి మరింత దుర్భరంగా మారుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని జీ-20 దేశాలు సకాలంలో నిర్దిష్టమైన, సమర్థవంతమైన చర్యలు తీసుకొని సైనిక పాలకుల ఆగడాలకు కళ్లెం వేయాలి' అని బహిరంగ లేఖలో ప్రపంచ దేశాలకు చెందిన 44 సంస్థలు కోరాయి.బహిరంగ లేఖ రాసిన సంస్థల్లో మిల్క్ టీ అలయన్స్ ఫ్రండ్స్ ఆఫ్ మయన్మార్, ది యాక్షన్ కమిటీ ఫర్ డెమొక్రసీ డెవలప్‌మెంట్ (14 నెట్‌వర్క్‌ల కూటమి), ఆసియాన్ పార్లమెంటేరియన్స్ ఫర్ హ్యూమన్ రైట్స్, ఇండియా ఫర్ మయన్మార్ ఉన్నాయి.

బీజేపీకి బీ-టీమ్ : సిద్ధరామయ్య



బెంగళూరు: సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ, జేడీఎస్ పొత్తుపై కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఘాటుగా స్పందించారు. జేడీఎస్..బీజేపీకి 'బీటీమ్' అన్న సంగతి దీంతో నిర్ధారణ అయ్యిందని ఆయన చెప్పారు. హుబ్లీ విమానశ్రయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 'మేము వాళ్లను (జేడీఎస్) బీజేపీకి బీ టీమ్ అన్నప్పు డల్లా మాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఊగిపోయారు. ఇప్పుడు వాళ్లే బీజేపీతో పొత్తు అంటున్నారు. పార్టీ పేరులో మాత్రమే 'సెక్యులర్' (లౌకిక వాదం) అని వేసుకున్నారే కానీ మతతత్వ బీజేపీతో అంటకాగుతూనే వున్నారు' అని సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పార్టీ మను గడ కోసం తమ పొత్తులుంటాయని మాజీ ప్రధాని, జేడీఎస్ అగ్రనేత హెచ్‌డి దేవేగౌడ వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ 'అంటే వాళ్లకు ఒక సిద్ధాంత లేదు. నియమం లేదు. అధికారం కోసం ఎవ్వరితోనైనా పొత్తు పెట్టుకుం టారు' అని ఆయన విమర్శించారు.

పొత్తుపై ఎలాంటి చర్చ జరగలేదు : కుమారస్వామి

బీజేపీతో పొత్తుపై ఎలాంటి చర్చలు జరగలేదని మాజీ ముఖ్య మంత్రి, జేడీఎస్ నేత కుమారస్వామి తెలిపారు. బీజేపీ నేత, మాజీ సీఎం యడియూరప్ప చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని తెలిపారు. 'యడ్యూరప్ప వ్యాఖ్యలు పూర్తిగా ఆయన వ్యక్తిగతం. ఇప్పటివరకు బీజేపీ-జేడీ(ఎస్) మధ్య లోక్‌సభ సీట్ల పంపకంపై గానీ, పొత్తుపై గానీ ఎలాంటి చర్చ జరగలేదు. తాము స్నేహపూర్వకంగా రెండు, మూడు సార్లు కలిశాం.

ముున్ముందు ఏం జరు గుతుందో చూద్దాం. ప్రజల ముందుకు వెళ్లడానికి ముందే తాము కలిసి చర్చించుకోవాల్సిన అవసరం ఉంది' అని కుమారస్వామి అన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ-జేడీ(ఎస్) కలిసి పోటీ చేస్తాయని, జేడీ(ఎస్) నాలుగు లోక్‌సభ స్థానాల్లో, బీజేపీ 24 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేసేలా ఒప్పందం కుదిరిందని బీఎస్ యడ్యూ రప్ప పేర్కొన్న సంగతి తెలిసిందే.

ఉత్తర కొరియా 75వ వ్యవస్థాపక దినోత్సవం

- మిలటరీ పరేడ్‌కు రష్యా, చైనా బృందాలు

ప్యాంగాంగ్ : శనివారం ఉత్తర కొరియా 75వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటోంది. ఈ సందర్భంగా రాజధాని ప్యాంగాంగ్‌లో పేరా మిలటరీ పరేడ్ నిర్వహించారు. ట్రక్కులు, ట్రాక్టర్లలో మోసుకువచ్చిన రాకెట్ లాంచర్లను ప్రదర్శించారు. ఈ పరేడ్‌కి రష్యా కళాకారులను, చైనా ప్రతినిధులను ఉత్తరకొరియా ఆహ్వానించింది. చైనా ఉప ప్రధాని లియూ గుయోఝుంగ్ నేతృత్వంలో ఒక ప్రతినిధి బృందాన్ని పంపగా, రష్యా ఒక మిలటరీ గీతాన్ని, నృత్య బృందాన్ని పంపింది. శుభాకాంక్షలు పంపుతూ పుతిన్, జిన్‌పింగ్‌ల నుండి వచ్చిన లేఖలను కిమ్ అందుకున్నారని ప్రభుత్వ మీడియా కెసిఎన్‌ఎ తెలిపింది. ఉత్తర కొరియాతో తమ దేశాల సంబంధాలను బలోపేతం చేసుకుంటామని ఇరువురు నేతలు ఆ లేఖల్లో పేర్కొన్నారు. తద్వారా ఈ ప్రాంత శాంతి సుస్థిరతలకు దోహదపడతామని తెలిపారు. ఆయుధాల అమ్మకాలపై ఒక ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు త్వరలో ఉత్తర కొరియా నేత కిమ్ రష్యాలో పర్యటించనున్నారు.ఇదిలావుండగా, అణు శీర్షాలను మోసుకెళ్లగల ఆయుధ వ్యవస్థలను నిర్వహించే మిలటరీ యూనిట్ల కన్నా ఈసారి పేరా మిలటరీ బలగాలు, ప్రభుత్వ భద్రతా బలగాల పాటవాలను ప్రదర్శించే విధంగా ఉత్తర కొరియా పరేడ్ నిర్వహించింది. మోటార్ సైకిళ్లపై రెడ్ గార్డులతో ప్రదర్శనలు జరిగాయి.

నియంత పాలనను తిరస్కరించిన ప్రజలు : సుప్రియా సూలే



ముంబయి : ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు నియంత పాలనను ప్రజలు తిరస్కరించారని నేషనలిస్ట్ కాన్ఫరెన్స్ పార్టీ (ఎన్‌సీపీ) వర్కింగ్ ప్రెసిడెంట్, లోక్‌సభ సభ్యులు సుప్రియా సూలే అన్నారు. ఇటీవల ఆరు రాష్ట్రాల్లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికల్లో నాలుగు స్థానాలను 'ఇండియా' ఫోరం గెలుచుకోవడంపై ఆమె స్పందించారు. 'ఇండియా' ఫోరం అభ్యర్థులకు ఓటేసి గెలిపించిన ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు దేశంలో ధరలు, నిరుద్యోగం పెరుగుదలకు వ్యతిరేకంగా ఓటేశారని, బీజేపీ నియంతృత్వ పాలనను తిరస్కరించారని వ్యాఖ్యానించారు. అదేవిధంగా మహారాష్ట్రలో కరువు పరిస్థితులు, మరాఠా రిజర్వేషన్‌లపై చర్చించేందుకు తక్షణమే అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు.



స్లీప్ మోడ్ విక్రమ్ ల్యాండర్ ఫొటో విడుదల

బెంగళూరు : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన ప్రతిష్టాత్మక మూన్ మిషన్ చంద్రయాన్-3కు సంబంధించిన తాజా సమాచారాన్ని ఆ సంస్థ ఎప్పటికప్పుడు అందిస్తున్నది. ప్రస్తుతం స్లీప్ మోడ్‌లో ఉన్న విక్రమ్ ల్యాండర్ ఫొటోను ఇస్రో రిలీజ్ చేసింది. చంద్రయాన్-2 ఆర్బిటర్‌లోని డ్యూయల్ ఫ్రీక్వెన్సీ సింథటిక్ ఎపర్చర్ రాడార్ పరికరం ద్వారా చంద్రయాన్-3 ల్యాండర్ ఫొటోను తీసినట్లు తెలిపింది. ఈ నెల 6న తీసిన ఈ ఫొటోను శనివారం ఎక్స్‌లో ఇస్రో షేర్ చేసింది. చంద్రుడిపై లూనార్ నైట్ ప్రారంభం కావడంతో విక్రమ్ ల్యాండర్, దాని నుంచి చంద్రుడి ఉపరితలంపైకి దిగిన ప్రజ్ఞాన్ రోవర్‌ను స్లీప్ మోడ్‌లో ఇస్రో ఉంచింది.మరోవైపు ఈ నెల 22న చంద్రుడిపై తిరిగి లూనార్ డే ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో చంద్రుడిపై సూర్యుడి కాంతి కిరణాలు పడే ఈ సమయం కోసం ఇస్రో ఎదురుచూస్తున్నది. అయితే లూనార్ నైట్ సమయంలో చంద్రుడి ఉపరితలంపై ఉండే మైనస్ 200 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వంటి పరిస్థితులను ల్యాండర్, రోవర్ తట్టుకుని తిరిగి అవి పనిచేస్తాయా అన్నదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

బీహార్‌లో అక్టోబర్ 2న సర్పంచ్‌ల మహా పంచాయత్

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉదాశీన వైఖరిపై నిరసన

పాట్నా : డిమాండ్ల సాధన కోసం బీహార్‌లో వచ్చే నెల 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక సర్పంచ్‌లు మహా పంచాయత్ నిర్వహించబోతున్నారు. తమ డిమాండ్లను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కానీ, రాష్ట్రంలో మహా కూటమి నేతృత్వంలోని ప్రభుత్వం కానీ పట్టించుకోవడం లేదని సర్పంచ్‌లు ఆరోపిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉదాశీన వైఖరులకు నిరసనగా అక్టోబర్ 2న చారిత్రక గాంధీ మైదాన్‌లో పెద్ద ఎత్తున సమావేశం నిర్వహిస్తున్నామని, డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మిథిలేష్ కుమార్ రాజ్ తెలిపారు. శుక్రవారం రాత్రి జరిగిన సర్పంచ్‌ల సంఘం సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

మహా పంచాయత్ సందర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శరవణ్ కుమార్, పంచాయతీరాజ్ మంత్రి మురళీ ప్రసాద్ గౌతమ్ నివాసాలను ముట్టడించాలని నిర్ణయించామని రాజ్ వివరించారు. కాగా 19 డిమాండ్ల సాధన కోసం రాష్ట్రంలోని సర్పంచ్‌లు ఆగస్టు నెల మధ్య నుండి ఆందోళన చేస్తూనే ఉన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను, వివిధ పథకాలకు సంబంధించి నిర్వహించే సమావేశాలను వారు బహిష్కరించారు. ఆగస్టు 22, 29 తేదీలలో ధర్నాలు చేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వినతి పత్రాలు సమర్పించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో పంచాయతీరాజ్ సంస్థల హక్కులు, అధికారాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయని రాజ్ ఆరోపించారు. నెలవారీ అలవెన్సులు పెంచాలని, 15వ ఆర్థిక సంఘం సిఫార్సులకు అనుగుణంగా పంచాయతీలకు గ్రాంట్లు ఇవ్వాలని, ఉపాధి హామీ పథకం నిధులను నేరుగా పంచాయతీలకే అందజేయాలని సర్పంచ్‌లు డిమాండ్ చేస్తున్నారు.

మానవ హక్కుల ఉల్లంఘనలపై మాట్లాడండి!

- రిషి సునాక్‌ను కోరిన అమ్నెస్టీ ఇంటర్నేషనల్

AMNESTY INTERNATIONAL

లండన్ : భారత్‌లో చోటు చేసుకుంటున్న మానవ హక్కుల ఉల్లంఘనలపై మాట్లాడాల్సిందిగా అమ్నెస్టీ ఇంటర్నేషనల్ బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌ను కోరింది. భారత్‌లో మైనారిటీ గ్రూపులపై విద్వేష నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఆ దేశంలో మానవ హక్కుల పరిస్థితులు దయనీయంగా వున్నాయని, వాటిని జి-20 సదస్సులో ప్రస్తావించాల్సిందిగా అమ్నెస్టీ ఇంటర్నేషనల్, సునాక్‌కు విజ్ఞప్తి చేసింది. బిజెపి పాలనలో అక్కడ ముస్లింలు, క్రైస్తవులు, ఇతర మైనారిటీలపై విద్వేష నేరాలు పెరిగిపోయాయని పేర్కొంది. మణిపూర్‌లో లైంగిక వేధింపులు, హింసలకు సంబంధించి తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘటనలు జరిగిన ఘటనలు తమ దృష్టికి వచ్చాయని తెలిపింది. అమ్నెస్టీ ఇంటర్నేషనల్ బ్రిటన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సచా దేశ్‌ముఖ్ మాట్లాడుతూ, జి 20 సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇస్తున్న నేపథ్యంలో అక్కడ మానవ హక్కుల రికార్డు గురించి ప్రధాని మోడీతో బహిరంగంగా, నిర్భయంగా మాట్లాడే అవకాశం రిషి సునాక్‌కి వచ్చిందని అన్నారు. భారత్, బ్రిటన్ మధ్య జరగాల్సిన వాణిజ్య చర్చలు ఈ అవకాశాన్ని, అంశాన్ని అణచివేయరాదని అన్నారు. మోడీ నేతృత్వంలో అధికార యంత్రాంగం జర్నలిస్టులపై, మానవ హక్కుల కార్యకర్తలపై దాడులు, వేధింపులకు పాల్పడుతున్నది. ఎన్‌జిఒ, మీడియా సంస్థల కార్యాలయాలపై దాడులకు దిగుతోంది.

ఎన్ఈపీని వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలి

- తెలంగాణలో అమలు చేయబోమని ప్రకటించాలి
- 48 వేల పోస్టుల భర్తీకి డీఎస్సీ వేయాలి
- అనుమతిలేని యూనివర్సిటీలపై చర్యలేవీ?
- పెండింగ్ స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి
- దాడులకు పాల్పడితే ఊరుకునేది లేదు : విలేకర్ల సమావేశంలో ఎస్ఎఫ్ఐ నేతలు వీపీ సాను, మూర్తి, నాగరాజు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

విద్యను సంపన్న వర్గాలకే పరిమితం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయాలని ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు వీపీ సాను, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్న రాష్ట్ర ప్లీనరీ సమావేశాల సందర్భంగా విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సమావేశాల్లో ఎన్ఈపీని వ్యతిరేకిస్తూ తీర్మానం చేయడంతో పాటు తెలంగాణలో అమలు చేయబోమని కేంద్రానికి తేల్చి చెప్పాలన్నారు. నూతన విద్యావిద్యా విధానంలో తీసుకొస్తున్న డిటెన్షన్ పద్ధతి ద్వారా డ్రాపౌట్స్ పెరుగుతాయని చెప్పారు. విద్యార్థులకు నష్టం చేకూర్చే ఎన్ఈపీని రాష్ట్రంలో అమలు చేయబోమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలన్నారు. అదే విధంగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 40 వేల టీచర్ పోస్టుల్ని భర్తీ చేసే విధంగా డీఎస్సీ వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 32 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. ఇంగ్లీష్ మీడియంలో 22 వేలు, తెలుగు మీడియంలో 24 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఐదేండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపకారవేతనాలు, ఫీజు రియింబర్స్‌మెంట్ రూ.5177 కోట్ల నిధుల్ని వెంటనే విడుదల చేయాలని కోరారు. కేజీ టు పీజీలో భాగమని చెబుతున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించకుండా అద్దెభవనాల్లో అరకొర సౌకర్యాలతో నిర్వహిస్తున్నారన్నారు. సొంత భవనాల్ని నిర్మించాలని ప్లీనరీ సమావేశం డిమాండ్ చేస్తుందన్నారు.

ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోకుండా విద్యార్థుల నుంచి ఫీజులు దండుకుంటున్న ప్రయివేట్ యూనివర్సిటీలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల పేరిట పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తున్నారన్నారు. ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణకు చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్లీనరీ సమావేశాల్లో వివిధ అంశాలపై 29 తీర్మానాలు ఆమోదించి కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు.

సంఘ విద్రోహ శక్తులైన ఏబీవీపీ గుండాలు ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని, ప్రతి దాడులు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తున్న ఎస్ఎఫ్ఐకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ఏబీవీపీ వాళ్లు దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. సంగారెడ్డి, కరీంనగర్‌లో దాడులు చేసిన వాళ్లను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు మమత, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పూజ, సహాయ కార్యదర్శి మిశ్రీ, కిరణ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రోళ్ల మహేష్, నల్లవల్లి రమేష్ పాల్గొన్నారు.



సమాజ్‌వాదీ పార్టీకి ఏచూరి అభినందనలు

న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లోని ఘోషిలో జరిగిన ఉప ఎన్నికలో బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించి ఘన విజయం సాధించిన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పి)కి సిపిఎం ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమాల్లో ఒక పోస్టు చేశారు. మతతత్వ సమీకరణలతో ప్రజల్లో చీలికలు తెచ్చేందుకు బిజెపి చేస్తున్న కుట్రలపై సాధించిన గెలుపుగా ఆయన పేర్కొన్నారు. మైనార్టీలను, దళిత, గిరిజన ప్రజానీకాన్ని లక్ష్యంగా చేసుకొని 'బుల్డోజర్' రాజకీయాలు చేస్తూ మేధావులను, ప్రజాసంఘాల నేతలను వేధింపులకు గురిచేస్తున్న ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వంపై ప్రజలు సాధించిన ఘన విజయంగా అభివర్ణించారు. ఇందుకు సంబంధించి 'బుల్డోజర్'ను లాక్కెళ్తున్న 'సైకిల్'తో కూడిన కార్టున్‌ను ఆయన తన పోస్టుకు జత చేశారు



దేశాధినేతలకు కరీంనగర్ బ్యాడ్జీలు

న్యూఢిల్లీ : జి-20 దేశాధినేతల శిఖరాగ్ర సమావేశంలో తెలంగాణలోని కరీంనగర్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఈ సదస్సులో కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ కళాకారుల కళాత్మక బ్యాడ్జీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సిల్వర్ ఫిలిగ్రీ కళాకారులు వెండి తీగతో ప్రత్యేకంగా రూపొందించిన 'అశోక చక్ర' బ్యాడ్జీలు దేశాధినేతల సూట్‌పై తలుకులీనాయి. కేంద్ర ప్రభుత్వం నాలుగు నెలల కిందటే ఈ సిల్వర్ ఫిలిగ్రీ బ్యాడ్జీల కోసం ఆర్డర్ చేసింది. దీంతో కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ కళాకారులు 200 అశోక చక్ర బ్యాడ్జీలను తయారుచేసి ఢిల్లీకి తీసుకెళ్లారు.

తల్లుల నుండి పిల్లలను వేరు చేయొద్దు : ఎస్ఎన్ఎస్

లండన్ : బ్రిటన్‌లోనూ, ఇతర అభివృద్ధి చెందిన దేశాల్లోనూ కుటుంబ కోర్టులు పిల్లలను, తమ తల్లుల నుండి లాక్కుంటున్నాయని స్వచ్ఛంద సహాయ సంస్థలు, ప్రచార కార్యకర్తలు తెలిపారు. లండన్‌లో భారత హై కమిషన్ కార్యాలయం ముందు వారు శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. సపోర్ట్ నాట్ సెపరేషన్ (ఎస్ఎన్ఎస్) గ్రూపు ఈ ప్రదర్శన నిర్వహించింది.

సంపన్న దేశాల్లో పనిచేసుకుంటూ జీవిస్తున్న ఇమ్మిగ్రెంట్ కుటుంబాలకు చెందిన పిల్లలను ఇలా వేరుర చేయడం ఎక్కువైందని ఆందోళనకారులు పేర్కొంటున్నారు. తక్కువ ఆదాయంతో బతికేవారు, సింగిల్ పేరెంట్, గృహ హింస బాధితులు ఇలాంటి వారి నుండి పిల్లలను వేరు చేయడం ఇటీవల బాగా ఎక్కువైందని ఎస్ఎన్ఎస్ తెలిపింది.

గుంటూరు టు గుజరాత్

- యథేచ్ఛగా రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం



గుంటూరు : పేదలకు అందించాల్సిన రేషన్ బియ్యం యథేచ్ఛగా ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. గుంటూరు కేంద్రంగా గుజరాత్‌కు రవాణా అవుతున్న రేషన్ బియ్యాన్ని విజిలెన్సు అధికారులు నాలుగు రోజుల క్రితం స్వాధీనం చేసుకున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో విజిలెన్సు, ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు ఇటీవల కాలంలో తనిఖీలు ముమ్మరం చేసి రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుంటున్నారు. కార్డులపై సరఫరా చేయాల్సిన బియ్యం తమిళనాడు, గుజరాత్, కర్ణాటక రాష్ట్రాలకు అక్రమంగా ఎగుమతి అవుతున్నా పౌరసరఫరా శాఖ ప్రేక్షక పాత్ర పోషిస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విజిలెన్సు ఉన్నతాధికారుల సూచనల మేరకు జిల్లా అధికారులు నిఘా పెట్టి రేషన్ బియ్యం నిల్వ కేంద్రాలపై దాడులు చేస్తున్నారు. వినియోగదారులకు అందాల్సిన రేషన్‌ను కొంతమంది అక్రమార్కులు ఇతర రాష్ట్రాలకు తరలించి కిలో రూ.30 నుంచి రూ.40కు చొప్పున అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. గుంటూరు నుంచి కాకినాడ, కృష్ణపట్నం ఓడరేవు ద్వారా ఇతర రాష్ట్రాలకు రేషన్ బియ్యం తరలిపోతుండగా ఇప్పటికే పలుమార్లు పోలీసులు, విజిలెన్సు అధికారులు వేర్వేరుగా వీటిని స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. రేషన్ బియ్యం పంపిణీలో గత కొన్నేళ్లుగా అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. ఇంటింటికీ రేషన్ పథకం అమలు చేస్తున్నా ఈ అక్రమాలు ఆగడం లేదు. రేషన్ మాఫియా కొంతమందిని ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని వివిధ మార్గాల్లో బియ్యం సేకరిస్తోంది. గత నెల రోజుల కాలంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో విజిలెన్సు అధికారులు దాదాపు 200 టన్నుల వరకు రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు.

విజిలెన్సు అధికారులకు సమాచారం వచ్చి పట్టుకున్న సరుకు ఈ స్థాయిలో ఉండగా గుట్టుచప్పుడు కాకుండా వేలాది టన్నుల బియ్యం ఇతర రాష్ట్రాలకు తరలిపోతుంది. రేషన్ బియ్యాన్ని రైస్ మిల్లర్లు కిలో రూ.20కు కొనుగోలు చేసి పాలిష్ పట్టి సాధారణ రకం, సోనామసూరిలో కలిపి విక్రయిస్తున్నారు. ఇటీవల బియ్యం ధరలు భారీగా పెరగడం వల్ల తక్కువ ధరకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి కిలో రూ.44 నుంచి రూ.48 మధ్య విక్రయించే సోనామసూరి రకాల్లో కలిపి విక్రయిస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి.

చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికం

- మాజీ మంత్రి తుమ్మల ఖండన

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలుగుదేశం అధినేత చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికమని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. శనివారం హైదరాబాద్‌లో మీడియాతో తుమ్మల మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్‌ను ఖండించారు. అసత్యాలతో ఆయన ప్రతిష్టను దెబ్బతీసే కుట్ర చేశారని ఆరోపించారు. చంద్రబాబు పట్ల రాజకీయ కక్ష్యతో దుర్మార్గంగా వ్యవహరించారని వ్యాఖ్యానించారు. న్యాయప్రమాణాలు పాటించకుండా ఒక మాజీ ముఖ్యమంత్రి పట్ల అమర్యాదగా ప్రవర్తించడం దారుణమని నిరసన తెలిపారు ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో శనివారం తెల్లవారుజామున నంద్యాలలో చంద్రబాబును సీఐడీ అధికారులు అరెస్ట్ చేసిన నేపథ్యంలో తుమ్మల స్పందించారు.

అసోం నుంచి సాయుధ దళాల చట్టాన్ని ఉపసంహరించుకోండి

- కేంద్రానికి రాష్ట్ర మంత్రివర్గం సిఫారసు

గువహతి : సాయుధ బలగాల (ప్రత్యేక అధికారాలు) చట్టం(ఏఎఫ్ఎస్‌పీఏ, అలజడి చెలరేగిన ప్రాంతాల చట్టంలను మొత్తం రాష్ట్రం నుంచి ఉపసంహరించుకోవాలని అసోం రాష్ట్ర క్యాబినెట్ కేంద్రానికి సిఫారసు చేసింది. రాష్ట్రం నుంచి ఏఎఫ్ఎస్‌పీఏను పూర్తిగా ఉపసంహరణకు సంబంధించిన రోడ్‌మ్యాప్‌పై చర్చించడానికి ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసిన నాలుగు రోజుల తర్వాత ఈ పరిణామం చోటు చేసుకోవటం గమనార్హం. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగాఅవసరమైతే శోధించడానికి, అరెస్టు చేయడానికి, కాల్పులు జరపడానికి ఏఎఫ్ఎస్‌పీఏ ఆర్మీ సిబ్బందికి అలజడి చెలరేగిన ప్రాంతాల్లో విస్తృత అధికారాలను ఇస్తుంది. ఈ చట్టం మొదటిసారిగా 1990 నవంబర్‌లో అసోంలో విధించబడింది. భద్రతా పరిస్థితిని సమీక్షించిన తర్వాత ప్రతి ఆరు నెలలకు దీనిని పొడిగిస్తారు.

మురుగునీటి గదిలో ఇద్దరు దళితులు బలి

- శుభ్రం చేస్తూ ఊపిరాడక మృతి
- తమిళనాడులో ఘటన

చెన్నై : తమిళనాడులోని అవడిలోని ఆర్డినెన్స్ బట్టల ఫ్యాక్టరీ సిబ్బంది క్వార్టర్స్‌లో మురుగునీటి గదిని శుభ్రం చేస్తుండగా ఇద్దరు దళితులు ఊపిరాడక మరణించారు. క్వార్టర్స్‌లో ఉన్న మురుగునీటి బ్లాక్‌ను తొలగించేందుకు కె. మోసెస్ (40), సి.దేవన్ (50)లను ఒక ప్రయివేటు కాంట్రాక్టర్ నియమించాడు. అయితే, వారికి ఎలాంటి భద్రతా పరికరాలు అందించకపోవటంతో ఈ దారుణం చోటు చేసుకున్నదని పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనలో కాంట్రాక్టర్, సూపర్‌వైజర్‌ను అరెస్టు చేశారు. కాంట్రాక్టర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతో పాటు ఐపీసీలోని సంబంధిత సెక్షన్ల కింద కేసును నమోదు చేశారు. "ఇతర కార్మికులు, వీక్షకులు వెంటనే అగ్నిమాపక, రెస్క్యూ సిబ్బందిని అప్రమత్తం చేశారు. స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది మురికి గది నుంచి కార్మికులను వెలికితీసి ఆస్పత్రికి పంపింది. దేవన్ అపస్మారక స్థితిలో ఉన్నాడు. కానీ మోషే బయటకు తీసుకువచ్చేటప్పటికి చనిపోయాడు. దేవన్ కూడా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి చనిపోయాడు" అని పోలీసులు వెల్లడించారు.

జాతీయ లోక్‌అదాలత్‌లో

- 5.58 లక్షల కేసుల పరిష్కారం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

జాతీయ న్యాయ సేవా సంస్థ మార్గదర్శకాల మేరకు శనివారం రాష్ట్రంలో నిర్వహించిన లోక్‌అదాలత్‌లో భారీగా కేసులు పరిష్కారమయ్యాయి. ఈ మేరకు లీగల్‌సర్వీసెస్ కమిటీ సభ్యకార్యదర్శి శనివారం ఒకప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరధే, న్యాయ సేవా సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మెన్ జస్టిస్ పి సామ్ కోశీ, హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మెన్ జస్టిస్ టి.వినోద్‌కుమార్ పర్యవేక్షణలో రాష్ట్రవ్యాప్తంగా అన్నికోర్టుల్లో లోక్‌అదాలత్‌లు నిర్వహించారు. హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో జాతీయ లోక్‌అదాలత్‌ను రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటీ చైర్మెన్ జస్టిస్ పి. సామ్‌కోశీ ప్రారంభించారు. లోక్‌అదాలత్ సందర్భంగా మొత్తం 5,58,883 కేసులు పరిష్కారమయ్యాయి. ఇందులో 13,179 ప్రీ-లిటిగేషన్ కేసులు, 55,704 పెండింగ్ కేసులు ఉన్నాయని సభ్యకార్యదర్శి తెలియజేశారు. ఈసందర్భంగా లబ్దిదారులకు రూ.180.10 కోట్లు పరిహారంగా అందజేశారు.

పూర్తి కాని ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం చేయడమేంటి?

సీఎం కేసీఆర్‌కు నాగం ప్రశ్న

- పాలమూరు ప్రజలకు తలవంచి క్షమాపణ చెప్పాలని డిమాండ్
- కృష్ణా జలాల జలదోపిడీపై మౌనం ఎందుకు?

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పూర్తి కాని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ప్రారంభోత్సవం చేయటమేంటని టీపీసీసీ సీనియర్ నేత నాగం జనార్ధన్‌రెడ్డి సీఎం కేసీఆర్‌ను ప్రశ్నించారు. సొంత జిల్లా నేతలే ప్రాజెక్టును అడ్డుకున్నారన్న సీఎం కేసీఆర్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుకు తాను అడ్డుపడ్డట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ విసిరారు. ఒకవేళ నిరూపించకపోతే కేసీఆర్ ఏం చేస్తారని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాజీ మంత్రి జి చిన్నారెడ్డితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. 30 నెలల్లో పూర్తి చేస్తానని చెప్పి 90 నెలలైనా పూర్తి చేయలేదని విమర్శించారు. పాలమూరు నిర్వాసితులకు దేశ చరిత్రలో ఎరుగని పరిహారం, ఇంటికో ఉద్యోగం ఇస్తానని కేసీఆర్ మోసం చేశారని విమర్శించారు. ప్రాజెక్టు ప్రారంభోత్సవం రోజు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే తల నరుక్కుంటానన్న కేసీఆర్ ఇప్పుడు ఏం చేస్తారని నిలదీశారు. మాట తప్పినందుకు తల వంచి పాలమూరు ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు మొత్తంలో 31 పంపులకు గానూ కేవలం ఒక పంపు మాత్రమే వెట్ రన్ చేస్తున్నారని తెలిపారు. ఇంత మాత్రానికే బీఆర్ఎస్ నేతలు మసి పూసి మారేడుకాయ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వట్టెం జలాశయం కోతకు గురైతే 50కి పైగా గ్రామాలు కొట్టుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు ప్రారంభోత్సవం పేరుతో ప్రభుత్వ నిధులతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఏఐసీసీ కార్యదర్శి చిన్నారెడ్డి మాట్లాడుతూ శాస్త్రీయంగా డ్రై రన్ చేపట్టిన నెల రోజుల తర్వాత వెట్ రన్ నిర్వహించాలని చెప్పారు. ఆగ మేఘాల మీద 13 రోజులకే వెట్ రన్ ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిపై చూపిన శ్రద్ధ పాలమూరు రంగారెడ్డిపై ఎందుకు చూపట్లేదని ప్రశ్నించారు.

పేద విద్యార్థులు న్యాయమూర్తులు ఎలా అవుతారు?

ఢిల్లీ వర్సిటీలో లా కోర్సు ఫీజు పెంపుపై ఆందోళన

న్యూఢిల్లీ : ఢిల్లీ విశ్వవిద్యాలయం ఐదు సంవత్సరాల బీఏ ఎల్ఎల్ఎం కోర్సు ఫీజును భారీగా పెంచేసింది. వార్షిక ఫీజును రూ.1.90 లక్షలుగా నిర్ణయించింది. దీంతో పేద విద్యార్థులు న్యాయ శాస్త్రాన్ని అభ్యసించే పరిస్థితి ఉండదని, అలాంటప్పుడు వారు న్యాయవాదులు, న్యాయమూర్తులు ఎలా అవుతారని అధ్యాపకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశంలోని ప్రతిష్టాత్మక కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఢిల్లీ వర్సిటీ ఒకటి. అయితే అక్కడ నిర్వహిస్తున్న సెల్ఫ్ ఫైనాన్సింగ్ కోర్సులపై చాలా కాలంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. తాజాగా ఐదు సంవత్సరాల బీఏ ఎల్ఎల్ఎం ఇంటిగ్రేటెడ్ కోర్సు ఈ జాబితాలో చేరింది. దీనిలో ప్రవేశానికి ఉమ్మడి లా ప్రవేశ పరీక్ష (క్లాట్) నిర్వహిస్తారు. ఫీజు పెంపు నేపథ్యంలో కోర్సు ఏ మేరకు విద్యార్థులను ఆకర్షిస్తుందోనని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎల్ఎల్‌బీ కోర్సు కాలపరిమితి ఆరు సంవత్సరాలు. అయితే బీఏ ఎల్ఎల్ఎం కోర్సు తీసుకుంటే ఒక సంవత్సరం కలిసొస్తుంది. కానీ ఫీజును పేద విద్యార్థులు భరించలేని స్థాయిలో నిర్ణయించారు.

ప్రవేశ పరీక్ష ఫీజునే నాలుగు వేల రూపాయలుగా నిర్దేశించారు. తక్కువ ఫీజుతో ఉమ్మడి యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష (సీయూఈటీ) రాసే అవకాశం ఉన్నప్పుడు క్లాట్‌ను ఎందుకు నిర్వహిస్తున్నారని పలువురు విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రైవేటు యూనివర్సిటీలు వసూలు చేసే ఫీజులను ప్రభుత్వ యూనివర్సిటీలు వసూలు చేస్తున్నాయని, అలాంటప్పుడు వాటి అవసరం ఏముందని నిలదీస్తున్నారు. ప్రభుత్వ విద్యను ప్రైవేటీకరించే దీర్ఘకాలిక వ్యూహంలో భాగంగానే ఇదంతా జరుగుతోందని ఎస్ఎఫ్ఐ కార్యదర్శి మయుక్ బిస్వాస్ విమర్శించారు. నూతన విద్యా విధానంలో భాగంగా విద్యను ప్రైవేటీకరించాలని, వ్యాపారమయం చేయాలని ప్రభుత్వం యోచిస్తోందని, విద్యార్థి వ్యతిరేక విద్యా విధానాన్ని అమలు చేసేందుకే ఐదు సంవత్సరాల న్యాయ శాస్త్ర కోర్సును ప్రవేశపెట్టి అధిక ఫీజులు వసూలు చేస్తోందని దుయ్యబట్టారు.

పరిపాలనా సౌలభ్యం కోసమే పీఆర్ పునర్వ్యవస్థీకరణ

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

- కొత్త ఆఫీసుల ప్రారంభం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రం వచ్చాకే సీఎం కేసీఆర్ నేతత్వంలో పంచాయతీరాజ్ శాఖను పునర్వ్యవస్థీకరించామని ఆ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ విభాగం పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఖైరతాబాద్, ఉప్పల్‌లో ఏర్పాటు చేసిన టెరిటోరియల్ సీఈ, క్వాలిటీ కంట్రోల్ సర్కిల్ కార్యాలయాలను మంత్రి ఎర్రబెల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా పరిషత్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 87 కొత్త కార్యాలయాలను ఏర్పాటు చేయగా సీఈ, సర్కిల్, డివిజన్, సబ్ డివిజన్ కార్యాలయాలలో నేడు సంబంధిత అధికారులు బాధ్యతలు తీసుకున్నారని చెప్పారు. రాష్ట్రంలో మొత్తం 237 ఇంజినీరింగ్ కార్యాలయాలు ఉండగా మిషన్ భగీరథతో పాటు ఇతర కార్యక్రమాల ద్వారా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ కార్యకలాపాలు విస్తరించడంతో కొత్త కార్యాలయం ఏర్పాటు చేయాలని దూరదృష్టితో సీఎం కేసీఆర్ నిర్ణయించారన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు కొత్తగా నాలుగు చీఫ్ ఇంజినీరింగ్ కార్యాలయాలు, 12 కొత్త సర్కిల్, 11 డివిజన్లు, 60 కొత్త సబ్ డివిజన్లు నాలుగు రోజుల్లో అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో రెండు, వరంగల్, నిజామాబాద్‌లో ఒకటి చొప్పున సీఈ కార్యాలయాలు ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఇప్పటికే కొత్త కార్యాలయాల కోసం కింది స్థాయి అధికారులకు పదోన్నతులు కల్పించామని చెప్పారు. దీంతో ఏఈ స్థాయితో పాటు జూనియర్ అసిస్టెంట్ పోస్టులు మొత్తం 740 ఖాళీ అయ్యాయని పేర్కొన్నారు. త్వరలోనే వీటిని భర్తీ చేస్తామని ప్రకటించారు.

పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ పునర్వ్యవస్థీకరణతో అధికారులు, ఉద్యోగులపై బాధ్యత పెరిగిందన్నారు. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. అధ్యక్షత వహించిన ఇంజినీర్ ఇన్ చీఫ్ ఏజీ సంజీవరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టిమేరకు పంచాయతీరాజ్, రోడ్లు, భవనాల శాఖను పునర్వ్యవస్థీకరించినట్టు చెప్పారు. కొత్తగా వందలాది పోస్టుల రాకతో అధికారులు, ఉద్యోగుల పనితీరును మరింత నాణ్యంగా ఉండటానికి వీలవుతుందని అన్నారు. మంత్రులు దయాకర్‌రావు, హరీశ్‌రావు, ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానీయా సహకారం ఎనలేనిదంటూ దన్యవాదాలు చెప్పారు. కొత్త పోస్టులు, కార్యాలయాల రాకతో ప్రజల సేవకు మరింత చిత్తశుద్ధితో కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఈ గజం సీతారాములు, రంగారెడ్డి ఎస్ఈ సురేశ్‌చంద్రారెడ్డి, ఇంజినీర్లు ముజీబ్, రజిత, నరేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరత లేకుండా చూడండి

- సీఎంకు రేవంత్ బహిరంగ లేఖ


నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చూడాలని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. కొరత లేకుండా చూసేందుకు సీనియర్ అధికారులకు బాధ్యతలు అప్పగించాలని కోరారు. శనివారం ఈ మేరకు సీఎం కేసీఆర్‌కు రేవంత్ బహిరంగ లేఖ రాశారు. రైతులు అడిగినంత యూరియాను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేననీ, వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి తెలంగాణలో రైతులు వాడే ఎరువులను వందకు వంద శాతం ఉచితంగా సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. '2017 ఏప్రిల్ 13న ప్రగతి భవన్ సాక్షిగా కేసీఆర్ రైతులకు ఇచ్చిన మాటకు దిక్కు లేకుండా పోయింది. ఆరు నూరు అవుతుందేమో కానీ.. మీరు మాట మీద నిలబడరని మరోసారి నిరూపితమైంది' అని గుర్తు చేశారు. ఉచిత ఎరువులిస్తామంటూ రైతుల చెవిలో మీరు పెట్టిన గులాబీ పూలు అలాగే ఉన్నాయని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎరువులు దొరక్క రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యూరియా కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. సీఎం సొంత జిల్లాలోని తొగుట మండలంలోని రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. వారం రోజులపాటు పడిగాపులు కాసినా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో యూరియా కొరత లేదు

- కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు : మంత్రి నిరంజన్‌రెడ్డి వెల్లడి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



రాష్ట్రంలో యూరియా కొరత లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి వెల్లడించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కోరారు. శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంత్రి యూరియాపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ప్రత్యేక కమిషనర్ హన్మంతు, ఉద్యాన శాఖ సంచాలకులు హన్మంతరావు, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి, అదనపు సంచాలకులు విజయ్ కుమార్, సంయుక్త సంచాలకులు కె. రాములు తదితరులు ఉన్నారు. ఈ వానాకాలం సీజన్‌కు 9.14 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినట్టు తెలిపారు. ఇప్పటి వరకు 7.78 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్టు పేర్కొన్నారు. మార్చి 31 నాటికి 2.15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ముందస్తు నిల్వలు పెట్టినట్టు తెలిపారు. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు అందుబాటులో ఉంచిన యూరియా 9.93 లక్షల మెట్రిక్ టన్నులని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న నిల్వలు 2.50 లక్షల మెట్రిక్ టన్నులు ఉన్నాయని వివరించారు. ఈ ఏడాది రుతుపవనాల ఆలస్యం మూలంగా 10 లక్షల ఎకరాల సాగువిస్తీర్ణం తగ్గిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో కేవలం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నాలుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో కృత్రిమ యూరియా కొరతను సృష్టించి రాష్ట్రంలో యూరియా అందుబాటులో లేదని చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ కాంగ్రెస్ నేతలు రాష్ట్రంలో యూరియా లేదంటూ దుష్ప్రచారానికి తెరలేపారని విమర్శించారు. ఇది అవగాహనా రాహిత్యమే కాదు...దురుద్దేశ పూర్వకంగా చేస్తున్న ప్రయత్నమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.



నల్లరేగడి

పొలంలో ముంచి తీసినట్లుండే
మహేష్ బాబు కాదు
నల్లని వాడు
పద్మనయనంబులు లేనివాడు
క్లాసులో ఎంతో మంది మహేషులు ఉంటే
ఇంటిపేరుతో కలిపి సీతా మహేష్ అని పిలుస్తాము

ఆ చేతులను తాకితే
కంకరరాళ్ళను దోసిట్లోకి తీసుకున్నట్లుంటది
ఆ పెద్దనేలు గోరు కింద
నల్లగా పేరుకుపోయిన రక్తం

తన కండ్లలోకి చూస్తే
కూలిపోతున్న బతుకుగోడకు వేసిన
కలల నిచ్చెనలు కనబడుతుంటయి

మహేష్ ఏం చేస్తాడని అనుకుంటున్నారా ?
మహేష్ ఏదైనా చేస్తడు

పెట్రోలు బంకులో నైట్ డ్యూటీ చేసి
ఇంటికి సెంట్రీలా నిలబడుతాడు
ఫంక్షన్ హాల్లో స్టేజీ డెకరేషన్ చేసేటప్పుడు
ఆవలింతలొస్తుంటే
తన కంటి పుష్పాలను అతికిస్తాడు
పగిలిన పెదవుల మీద
నవ్వుల నదులను పారిస్తూ ఉంటడు

పెయింటింగ్ పనికి పిలిస్తే
పాతబట్టలను దేవులాడుకొని
రంగుల్లో ముంచిన బ్రెషవుతడు

మహేష్ ఏదైనా చేస్తడు
వాకిండ్లు ఊడ్చి చదివించే అమ్మను
నాయినలాగ చూసుకుంటడు
తాటికమ్మల గుడిసె కూలకుండా
ఆసరయ్యే ఒక వాసమైతడు

బడికెందుకు రాలేదని
ఓసారి బయట నిలబెడితే
పూటెల్లాలంటే..
సావు దప్పు కూడా కొట్టబోవాలెగా సార్ అని
దిద్దవలసిన కరడా కాపీని చేతిలో పెట్టిండు

మహేషును ఎప్పుడు చూసినా
అంటరాని వసంతంలోని ఎల్లన్న పాత్ర
కండ్లముందట తిరుగాడుతున్నట్లుంటది

గజం భూమి లేదు
గారువంగా చూసుకునే నాయిన లేదు
మహేష్ అంటే
తమ్ముడి, చెల్లెండ్ల ఆశలను
తన గుండెలో విత్తనాలుగా చల్లుకున్న
పద్దెనిమిదేండ్ల నల్లరేగడి పొలం

- తగుళ్ళ గోపాల్, 9505056316

ప్రవాహం ఆగదు



దాడులతో దూషణలతో రాతలు చెరిపేస్తే
ధిక్కార గొంతుల పీక పిసికేస్తే
అబద్ధాలు నిజమైతాయా
ప్రశ్నించేటోళ్ల పుట్టుకచ్చుడు బంద్జైతర

భయపెట్టో బెదిరించో
ఎదురు తీరుగా ఏసిన తోవ్వలను తవ్వేస్తే
కొత్తదారులు ఎసుకుంటూ అచ్చేటోళ్లను ఆపతరమా

కట్టలు గట్టి పారేనీళ్లను నిర్బంధం చేస్తే
గండ్లువాడుడు మగ్గుతాయా
బీడును తడుపక ఊకుంటాయా

చీకటి గదుల్లో స్వేచ్ఛను బంధించినంత మాత్రాన
ఉబికి వచ్చే ఉడుకు రక్తం ఎదురు తిరుగుడు మానుతద


చీకటి గంగానే అస్తమించిన సూర్యులను చూసి
అయిపోయిందని ఆనందపడితే
తిరిగచ్చే ప్రకాశ కిరణాలను తట్టుకొని నిలదొక్కుకోగలర

గాయి గాయి ఒర్రి గత్తర్లేపి
మర్రవడే గొంతులను తొక్కేస్తామనకుట్రేమో
మీ బొంద మీరే తవ్వుకుంటున్నారు

అనగదొక్కి ఆశ జూపి బొంద పెడదమని భ్రమిస్తున్నారేమొ
భ్రమలను బద్దలు గొట్ట
పిడికిళ్లేత్తే అగ్ని పర్వతాలున్నాయని మరిసిపోతున్నారు

- జి.యం.నాగేష్ యాదవ్ 9494893625

భారత రెస్టారెంట్‌లలోనూ ఎవరైనా ఇది చాలా కారంగా ఉన్నదని చెబుతానే ఒప్పుకోను. అంతేమీ కారం లేదే అనేదే నా వ్యక్తిగత అనుభవంగా ఉంటుంది. కానీ, కారం లేకుండా చప్పటి ఆహారం వీళ్లు ఎలా తింటారా? అని ఆశ్చర్యపోతాను. నేను దాన్ని స్టోరీలో రాయాలని అనుకున్నాను. ఆ కథలో ఇదే పెద్ద వస్తువైంది.



రచనారంగలో యువతరంగం

నిషాంత్ ఇంజమ్

వలస జీవిత అనుభవాలకు అక్షరరూపం

నిషాంత్ ఇంజమ్ మన తెలంగాణ పిలగాడు. అమెరికా వలసవెళ్లాడు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. ప్రస్తుతం మిచిగాన్‌లో ఉంటున్న నిషాంత్ ఇంజమ్ తన వలస జీవితాన్ని, తొలినాళ్లలో ఎదురైన అనుభవాలకు అక్షరరూపం ఇచ్చి చిన్న కథలుగా రాశాడు. ఆ చిన్ని కథల సమాహారాన్ని 'ది బెస్ట్ పాజిబుల్ ఎక్స్‌పీరియెన్స్' పేరిట పుస్తకంగా తీసుకువచ్చాడు. ఈ పుస్తకం ఇప్పుడొక సంచలనం. పుట్టి పెరిగిన సంస్కృతి నుంచి కొత్త ప్రాంతానికి వెళ్లినప్పుడు అక్కడ సాంస్కృతికంగా, మానసికంగా ఎదురయ్యే అంశాలను ఒక్కొక్కటి చిన్న చిన్న కథల రూపాల్లో మన ముందుకు తెచ్చాడు. న్యూయార్క్‌టైమ్స్ సహా దిగ్గజ సంస్థలు ఆయన పుస్తకాన్ని రికమెండ్ చేస్తున్నాయి. కనుచూపులో దొర్లిపోయే అనేక సూక్ష్మ విషయాలను గుర్తించి పెద్ద చర్చకు పెట్టాడు. నిషాంత్ ఇంజమ్‌ను కదిలించినప్పుడు చెప్పిన విషయాలు ఇవి. లేట్ ఎందుకు ఓ లుక్కేద్దాం పదండి..

నిషాంత్ ఇంజమ్: (చదువుతున్నాడు) క్యాబ్‌లో వెళ్లుతుండగా మా నాన్న నన్ను ఎలా ఉన్నావు? బాగున్నావా? వంటి కుశల ప్రశ్నలు అడుగుతాడు. తర్వాత నేను వదిలి వెళ్లినప్పటి నుంచి ఈ నగరంలో మారిన ప్రతి విషయాన్ని ఏకరువు పెడతాడు. నాకు ఇష్టమైన ఆహారం గురించి మా అమ్మ ఆరాలు తీస్తుంది. ఆ క్షణాలను నేను తప్పక ఎంజాయ్ చేస్తాను. చిన్నప్పుడు పొందిన ఈ ఆప్యాయతను నేను చాలా మిస్ అవుతున్నాను.

కొన్ని ప్రశ్నలు.. ఆయన కథల్లోని అంశాలపై సంభాషణలు ఇందులో ఉన్నాయి. పలుమార్లు నిషాంత్ ఇంజమ్ తన పుస్తకంలోని ముఖ్యమైన విషయాలను చదివి వినిపించాడు కూడా.

నిషాంత్ ఇంజమ్ చదువుతున్నదానిలో ఆ క్యారెక్టర్ తన ఇంటికి వెళ్లాక ఏమేమి కోరుకుంటున్నాడో ఈ కథ వివరిస్తున్నది.

ఇంజమ్: (చదువుతూనే) కొన్ని నిమిషాల తర్వాత నా తల్లిదండ్రులు వాదులాడుకోవడం అనివార్యమే. వాళ్ల అలాగే ఉన్నారు. దీనికి పరిష్కారాన్ని వారు కనుగొనలేకపోతారు. నేను మళ్లీ ఆందోళనలో పడిపోతాను. ఇప్పటి క్షణాల వరకున్నంత ఆనందంగా మళ్లీ నేను ఎప్పటికీ ఉండలేను. ఆ మాయాజాలం ముగిసిపోయింది. మళ్లీ ఎప్పటి మంద్రసమయమే. కొన్నేళ్లపాటు గడిపిన దేశానికి మళ్లీ ఎగిరిపోవాలా? అక్కడ మళ్లీ పనికి వెళ్లాలా? అని లిప్తకాలంపాటు ఆలోచిస్తాను. కానీ, నా తల్లిదండ్రుల కోసం ఆ పని చేయలేను. వాళ్ల ముఖాలు ఇంకా నిండుగా ఉన్నాయి. నాకు అప్పుడనిపిస్తుంది.. దూరాలే మన ప్రేమ ద్వీపాన్ని వెలిగిస్తాయేమో.

నిషాంత్ ఆ చివరి వ్యాఖ్య అమోఘం. దూరాలే మన ప్రేమ ద్వీపాన్ని వెలిగిస్తాయేమో. దూరంగా ఉండి దగ్గరుండటాన్ని గురించి చాలా బాగా చెబుతున్నది. ఈ పాత్ర కథలో షికాగో ట్రిబ్యూన్‌కు పని చేస్తున్నది. నీకు కూడా అదే కంపెనీలో పని చేశావు. ఆ పాత్ర గురించి, నీకు ఆ పాత్రకు మధ్య పోలికల గురించి మాకు వివరిస్తావా?

ఈ పాత్ర నా జీవితానికి దగ్గరగా చిత్రితమైంది. నేను కూడా షికాగో ట్రిబ్యూన్‌లో పని చేస్తాను, నేను కూడా ఇంటికి వెళ్లి వస్తుంటాను. అంతేకాదు, నేను కూడా ఇంటికి వెళ్లడానికి ముందే నెలలు లెక్కిస్తాను. ఆ విధంగా నేను ముందుగానే మా ఇంటినైపోతాను. అలా నా కుటుంబానికే కాదు గతంలో ఆ ఇంటిలో పెరిగిన నాలోని నాకు కూడా దగ్గరవుతాను. వలస అనేదే ఒక విధమైన ప్రయాణం.

ఆసక్తికరంగా ఉన్నది. నీవు చెప్పేది నిజం. ఇది నీలోని ఒక వెర్షన్‌కు ముగింపు. ఒక విధంగా నీలోని మరో వెర్షన్‌ను సృష్టిస్తున్నావు.

నిజం. ఈ దేశంలో వలసవచ్చినవారిని గొప్పగా చెబుతుంటారు. కానీ, వలసవచ్చిన వాడు చెల్లించుకునే మూల్యం వ్యక్తిగతస్థాయిలో ఉంటుందని అనుకుంటాను. కేవలం నీలోని నువ్వును కోల్పోవడమే కాదు, నీ జ్ఞాపకాలూ కరిగిపోతుంటాయి. ఎందుకంటే జ్ఞాపకాలనేవి ప్రాంతానికి లంగరు వేసి ఉన్నట్టే ఉంటాయి. నీవు ఎప్పుడైనా వలస వెళ్లినప్పుడు నీ జ్ఞాపకాలను నీవు అంత సులువుగా యాక్సెస్ చేయలేవు. పుట్టిన ప్రాంతంలో పెరిగి ఉంటున్నవారితో పోల్చితే వలసవెళ్లినవారి జ్ఞాపకాలు వారికి దూరంగా జరిగిపోతాయి.

ఈ పుస్తకం చిన్న కథల సంకలనం. అన్ని కథలూ వలస అనుభవాల్లోని ఏదోక అంశాన్ని స్పృశిస్తూనే ఉన్నాయి. అందులో కొన్ని స్వదేశంలోనివైతే.. మరికొన్ని వలసవెళ్లిన దేశంలోని అనుభవాలను చర్చిస్తున్నాయి. ఇది నీ తొలి పుస్తకం. ఈ పుస్తకం వలసపైనే ఎందుకు రాయాలని అనుకున్నావు?

నేను చాలా నిజాయితీగా ఉంటాను. నేను ఫిలడెల్ఫియా అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగినప్పుడు ఒక ఇమ్మిగ్రేషన్ కౌంటర్ వద్దకు వెళ్లాను. అక్కడ ఓ అధికారిని చూశాను. ఆయన నాకేమో చెబుతున్నాడు. ఆ మాటలు అర్థం చేసుకోవడానికి గింజుకున్నాను. వెంటనే నాలో ఓ భావం పొంగివచ్చింది. నా జీవితంలోనే అతిపెద్ద తప్పు చేస్తున్నానేమో అనేది ఆ భావన.

ఓహ్.. అలాగా!

నేను ఇక్కడ జీవించలేననో, అమెరికాకు అలవాటుకాలేనేమోనని కాదు. అది నాకు సాధ్యమే. ఇది నాలో పెరుగుతున్న బాల్యానికి చెందిన భావన. బాల్యంలో మన చుట్టూ ఏం జరుగుతుందో అర్థం కాదు. వాళ్ల అలా ఎందుకు ప్రవర్తిస్తున్నారో తెలియదు. కానీ, ఒక రోజు ఆ దేశంలో, ఆ సంస్కృతిలో నువ్వో భాగమైపోతావు. అప్పుడే నువ్వు ఆ ప్రజలను చదవగలగుతావు. వారిని అర్థం చేసుకోగలుగుతావు. వారి ఆలోచనలనూ విశ్లేషిస్తావు. చిన్నప్పుడు మనం ఇవి నేర్చుకోవడానికి ఎంత కాలం పడుతుందో ఈ కొత్త దేశంలో ఈ స్థాయికి చేరుకోవడానికి నాకు అన్ని సంవత్సరాలు పట్టింది.



ఈ హాస్యభరిత సన్నివేశాలు రాయడం కొన్ని సార్లు సరదాగా.. మరికొన్ని సార్లు థెరపాటికిగానూ ఉండేవి. నేను ట్రిబ్యూన్‌లో పని చేస్తున్నప్పుడు, నన్ను నేను తమాయించుకోవడానికి - ఎందుకంటే నాకు ఊపిరాడనట్టు అనిపించేది. నేను ఇండియాకు తిరిగివెళ్లలేను అనిపించేది. నేను జాబ్ కూడా చేయలేనేమో అనిపించేది. నిష్క్రమించనూ లేను. నా మెడ చుట్టూ ఏదో గొలుసు ఉన్నట్టు అనిపించేది. ఆ భావన నుంచి బయటపడటానికి రాయడం మొదలుపెట్టాను. ఒక ప్రత్యామ్నాయ ప్రపంచాన్ని సృష్టించడం మొదలుపెట్టాను. అందులో నేను స్వేచ్ఛగా ఉండొచ్చు. ఒక విధంగా అందులో నేను నాలోని నాకు, నా ఇంటికి సామీప్యంగా ఉండొచ్చు. ఈ పుస్తకం రాస్తున్నప్పుడు వాస్తవ ప్రపంచంలో చాలా నష్టపోయాను. ఒకదాని వెంట మరొకటి నష్టపోయాను. నేను సృష్టిస్తున్న ప్రపంచాన్ని సాధ్యమైనంత వరకు సజీవంగా ఉంచడానికి ప్రయత్నించాను. ఎందుకంటే నేనొక సౌందర్యాన్ని చూడాలనుకున్నాను. తద్వార నేనొక అర్థవంతమైన జీవితాన్ని జీవించగలను అని అనుకున్నాను.

నీవు రాసిన కొన్ని కథల గురించి అడగాలను కుంటున్నాను. అందులో ది ఇమ్మిగ్రెంట్ అనే కథ ఉన్నది. వలసవచ్చినవారు కొన్ని మర్యాదలు నేర్చుకోవాలని పేర్కొంటావు. ఉదాహరణకు డియోడరెంట్ చల్లుకోవాలని, ప్రజల్లో ఉన్నప్పుడు వట్టి చేతులతో భుజించరాదని వలసవచ్చినవారు నేర్చుకోవాలని చర్చిస్తావు. నీవు కొత్తగా అమెరికా వచ్చినప్పుడు నీకు ఆశ్చర్యకరంగా ఎదురైనా ఇలాంటి అనుభవాలేమైనా ఉన్నాయా?

కచ్చితంగా చాలా ఉన్నాయి. అందులో టాయిలెట్ పేపర్‌కు సంబంధించినది కూడా..

(నవ్వులు) నీ పుస్తకంలో ఈ భాగం చాలా ఫన్నీగా ఉన్నది.

థాంక్యూ. అప్పటి వరకు నా జీవితంలో నేను టాయిలెట్ పేపర్ రోల్ పట్టుకోలేదు.

అంటే నీవు బిడెట్(టాయిలెట్ బేసిన్ వద్ద శుభ్రం చేసుకోవడానికి ఉండే పరికరం) కోసం వెతుకుతున్నావని చెప్పాల్సి వస్తుంది. చాలా మంది అమెరికన్లకు వెనుక భాగాన్ని నీటితో శుభ్రం చేసుకుంటారని తెలియదని నా దృష్టికి రావడం ఫన్నీగా అనిపించింది. మనం మన వెనుకభాగాన్ని పేపర్‌తో తుడుచుకోవాల్సి ఉంటుందటే నమ్మలేం. ఇది రెండు సంస్కృతులు కలిసినప్పుడు ఎదురయ్యే సంఘర్షణ. ఆ కోణంలో ఇంకేమైనా చెప్పాల్సినవి ఉన్నాయా?

అమెరికాలో ప్రజా రవాణ వ్యవస్థపై నాకెప్పుడూ ఆశ్చర్యమే అనిపిస్తుంది. అలాగే.. చాలా మంది ఎందుకు సబర్బ్‌లలో జీవిస్తారో అనే ప్రశ్న కూడా చాన్నాళ్ల నుంచి ఉన్నది. ఎందుకంటే..

ఓహ్.. ఇంట్రెస్టింగ్.

ఇంజమ్: ... నేను ఎన్నడూ దాన్ని ఊహించలేదు.

చాలా సంస్కృతుల్లో అత్యంత ప్రాధాన్యమైన ఆహారం గురించి కూడా నువ్వు రాశావు. చాలా మంది వలసవెళ్లినవారి అనుభవాల్లోనూ ఇది ముఖ్యంగా ఉంటుంది. నువ్వు లంచ్ ఎట్ ప్యాడీస్ అనే హాస్య కథ రాశావు. ఆహారం కూడా కొన్నిసార్లు ఆందోళనకారకంగా ఎలా ఉంటుందో వర్ణించావు

భారత రెస్టారెంట్‌లలోనూ ఎవరైనా ఇది చాలా కారంగా ఉన్నదని చెబుతానే ఒప్పుకోను. అంతేమీ కారం లేదే అనేదే నా వ్యక్తిగత అనుభవంగా ఉంటుంది. కానీ, కారం లేకుండా చప్పటి ఆహారం వీళ్ల ఎలా తింటారా? అని ఆశ్చర్యపోతాను. నేను దాన్ని స్టోరీలో రాయాలని అనుకున్నాను. ఆ కథలో ఇదే పెద్ద వస్తువైంది.

> **నిజం. ఈ దేశంలో వలసవచ్చినవారిని గొప్పగా చెబుతుంటారు. కానీ, వలసవచ్చిన వాడు చెల్లించుకునే మూల్యం వ్యక్తిగతస్థాయిలో ఉంటుందని అనుకుంటాను. కేవలం నీలోని నువ్వును కోల్పోవడమే కాదు, నీ జ్ఞాపకాలూ కరిగిపోతుంటాయి. ఎందుకంటే జ్ఞాపకాలనేవి ప్రాంతానికి లంగరు వేసి ఉన్నట్టే ఉంటాయి. నీవు ఎప్పుడైనా వలస వెళ్లినప్పుడు నీ జ్ఞాపకాలను నీవు అంత సులువుగా యాక్సెస్ చేయలేవు. పుట్టిన ప్రాంతంలో పెరిగి ఉంటున్నవారితో పోల్చితే వలసవెళ్లినవారి జ్ఞాపకాలు వారికి దూరంగా జరిగిపోతాయి.**

లంచ్ ఎట్ ప్యాడీస్ కథలో ఈ ఇండియన్ అబ్బాయి తన వైట్ ఫ్రెండ్‌ను లంచ్‌కు ఆహ్వానిస్తాడు. ఆ బాలుడి తండ్రి అదుర్దాలో పడిపోతాడు. ఆ శ్వేతజాతి బాలుడు ఏం తింటాడా? సాలడ్‌లో ఏం వేయాలా? శాండ్‌విచ్ చేయడం ఎలాగా? ఇదంతా చాలా ఫన్నీగా ఉంటుంది. ఒక సామాన్య భారత కుటుంబం ఆ ఆహారాన్ని తినదు.

అవును. నేను ఇక్కడికి వచ్చే వరకు శాండ్‌విచ్ రుచి ఎరుగను. పాస్తా కూడా తిననేలేదు. సాలడ్‌లో ఏముంటాయో కూడా తెలియదు.

(నవ్వులు)

ఈ పదాల అర్థాలేమిటీ? వాటిలో ఏముంటాయి? ఇవి నేర్చుకోవడం తప్పకుండా నా అనుభవాల్లో భాగమే.

ట్విట్టర్‌లో నువ్వు చేసిన ఓ పోస్టు చూశాను. 'ఈ దేశంలో ఏడేళ్ల క్లిష్ట సమయంలో ఈ పుస్తకం రాశాను. ఈ పుస్తకం రాసే క్రమంలో నేను ఇష్టపడ్డ ఎన్నింటినో కోల్పోయాను. ఏదీ ప్రయోజనంగా కానరాని సమయాల్లో ఈ పుస్తకమే నన్ను ముందుకు నడిపించింది' అని నువ్వు రాసుకున్నావు. ఇది చదివినప్పుడు నేను చాలా ఆశ్చర్యపడ్డాను. ఎందుకంటే ఈ పుస్తకం చాలా అందంగా, సంపన్నంగా ఉన్నది. చదువుతూ చాలా ఎంజాయ్ చేశాను. కానీ, ఈ పుస్తకం బాధాతప్త సమయాల్లో జనించిందని తెలుసుకున్నాను. అలాంటి సమయాల్లో, ఒంటరితనంలో లేదా సంతోషమయ కాలంలోనూ ముందుకు సాగడానికి ఈ పుస్తకం ఊతం ఇచ్చిందా?

కచ్చితంగా. ఉదాహరణకు, ఈ హాస్యభరిత సన్నివేశాలు రాయడం కొన్ని సార్లు సరదాగా.. మరికొన్ని సార్లు థెరపాటికిగానూ ఉండేవి. నేను ట్రిబ్యూన్‌లో పని చేస్తున్నప్పుడు, నన్ను నేను తమాయించుకోవడానికి - ఎందుకంటే నాకు ఊపిరాడనట్టు అనిపించేది. నేను ఇండియాకు తిరిగివెళ్లలేను అనిపించేది. నేను జాబ్ కూడా చేయలేనేమో అనిపించేది. నిష్క్రమించనూ లేను. నా మెడ చుట్టూ ఏదో గొలుసు ఉన్నట్టు అనిపించేది. ఆ భావన నుంచి బయటపడటానికి రాయడం మొదలుపెట్టాను. ఒక ప్రత్యామ్నాయ ప్రపంచాన్ని సృష్టించడం మొదలుపెట్టాను. అందులో నేను స్వేచ్ఛగా ఉండొచ్చు. ఒక విధంగా అందులో నేను నాలోని నాకు, నా ఇంటికి సామీప్యంగా ఉండొచ్చు. ఈ పుస్తకం రాస్తున్నప్పుడు వాస్తవ ప్రపంచంలో చాలా నష్టపోయాను. ఒకదాని వెంట మరొకటి నష్టపోయాను. నేను సృష్టిస్తున్న ప్రపంచాన్ని సాధ్యమైనంత వరకు సజీవంగా ఉంచడానికి ప్రయత్నించాను. ఎందుకంటే నేనొక సౌందర్యాన్ని చూడాలనుకున్నాను. తద్వార నేనొక అర్థవంతమైన జీవితాన్ని జీవించగలను అని అనుకున్నాను.

నిషాంత్ ఇంజమ్ ఈయనే. 'ది బెస్ట్ పాజిబుల్ ఎక్స్‌పీరియెన్స్' పుస్తక రచయిత. థాంక్యూ వెరీ మచ్

థాంక్యూ....

(npr.org సౌజన్యంతో...)

- మహేష్

అశోక్ నగర్

కదిలించకండి
నిశ్శబ్దంగా గమనించండి
ఆ దించిన తలలు
రేపు వేల కుటుంబాలలో వెలిగే దివ్వెలు
వాళ్ళ పుస్తకాలను ముట్టుకొని చూడండి
నెమ్మది, నెమ్మది
అవి తడితడిగా ఉంటాయి
అప్పుడప్పుడూ కన్నీళ్ళతో తడుస్తుంటాయి
ఆ తడిలోనే
మెదళ్ళు మొలకెత్తుతాయి.!

'ఇంకెప్పుడు?' అన్న బాణం దిగని
పోరాట యోధులు
ఈ యుద్ధభూమిలో కనబడరు

తెలియగోరకు.. దిగమింగడంలో
వాళ్ళు సిద్ధహస్తులు
సునామీకి సైతం సిద్ధమై
మెదళ్ళ తెరచాపలెత్తిన వాళ్ళు
ఒప్పుకుందాం పోరాటం జరుగుతుందని
గెలుపు గురించి మాట్లాడితే
నిన్ను వీరుడనను

అలా వీధుల్లో తిరిగొద్దాం రండి
ఎటు చూసినా స్పైరల్ నోట్స్
చేతులకు చుట్టుకొని తిరిగేవాళ్ళే..
కంగారుపడకండి..
గొడవేం జరగట్లేదు
అక్కడ కర్చీఫ్ తక్కువకు దొరుకుతాయ్..

ఖర్చుల బుల్లెట్లను తట్టుకునే జాకెట్లు
ఇక్కడ ఎవరి దగ్గరా లేవు
పండగలకూ, పెళ్ళిళ్ళకు కూడా
ఇంటి ముఖం చూడని వీళ్ళకు
థియేటర్ల సందడి వాతావరణం గుర్తుచేస్తాయి
ఆ అమ్మాయికేం అవ్వలేదులే..!
కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరిగి
కాళ్ళు కమిలిపోయాయి అంతే..
ఇప్పుడు, ఆమె ఇంక్‌ను
ఆయింట్మెంట్‌లా వాడాలి

వస్తుందో రాదో తెలియని ఉద్యోగం వల్ల
ఛిద్రమైన హృదయాలూ లేకపోలేదు
భగ్నమవకుండా చదువుకుంటున్నారు

వాళ్ళనేమీ అడగకండి
ఇప్పటికే కళ్ళు చిత్తడి నేలలయ్యాయి
ఆ స్టెత్ ఇలా తీసుకురా.!
వీళ్ళ కడుపు చెప్పే కథలు రికార్డు చేసుకో..
ఆకలిలో అంతరిక్షం చూసిన వాళ్ళు
రేపటికి అవసరం..!

అక్కడక్కడ
తల మోకాలు మీద ఆనించి
కూర్చున్నవాళ్ళు తారసపడతారు
పదండి, వీలైతే మాట్లాడుదాం
కాస్త ఛాయ్ పంచుకుందాం!

-పి. నర్సింహా రెడ్డి, 98491 50476

